సామాజిక ఆర్థిక విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

విశాఖపట్నం  : fb.com/vaartha

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

20-10-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 262 పేజీలు: 14 వెల: 8.00

ఇండియా కూటమికి సీట్ల కేటాయింపులు
కిమ్ రాజ్యంలోకి ద.కొరియా డ్రోన్
5లో

# విశాఖను ఆర్థిక రాజధాని చేస్తా

## అమరావతిని విశ్వనగరంగా తీర్చిదిద్దుతా

## ఒక చరిత్రను తిరిగి రాస్తున్నాం

## సిఆర్‌డిఎ బిల్డింగ్ పనులను పునఃప్రారంభించిన సిఎం చంద్రబాబు



శనివారం అమరావతి నిర్మాణ పనుల పునః ప్రారంభ కార్యక్రమంలో పూజలు చేస్తున్న చంద్రబాబు

**విజయవాడ అక్టోబరు 19 ప్రభాతవార్త ప్రతినిధి:** అమరావతిలో రాజధాని నిర్మాణ పనులను సిఎం చంద్రబాబు పునఃప్రారంభించారు. సిఆర్‌డీఎ ఆఫీసు పనులను ప్రారంభించి ఈ కార్యక్రమాన్ని మొదలుపెట్టారు. తుళ్లూరు మండలం ఉద్దండ రాయుని పాలెం వద్ద పనులు ప్రారంభించారు. భవన ప్రాంగణంలో సిఎం చంద్రబాబు మంత్రి నారాయణ పూజా కార్యక్రమం నిర్వహించారు. రూ.160 కోట్లతో గతంలో టిడిపి హయంలో ఏడంతస్తుల్లో సిఆర్‌డిఎ కార్యాలయ పనులు చేపట్టారు. ప్రాజెక్టు కార్యాలయ నిర్మాణాన్ని 2017లో ప్రారంభించారు. వైఎస్సార్సీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ పనులను నిలిపేశారు. మొత్తం 3.62 ఎకరాల్లో జీ ప్లస్ 7 భవనాన్ని ఇక్కడ ప్రభుత్వం నిర్మిస్తోంది. అదనంగా పార్కింగ్, ల్యాండ్ స్కేపింగ్‌కు 2.51 ఎకరాల విస్తీర్ణం కేటాయించారు. ఆర్కిటెక్చరల్ ఫినిషింగ్స్ , ఇంటీరియర్స్, ఎలక్ట్రిక్ పనులు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చంద్రబాబు మాట్లాడారు. చరిత్రను తిరగరాసేందుకు మనమంతా ఇక్కడ సమావేశ మయ్యాం. రాష్ట్ర విభజన సమయంలో అనేక ఇబ్బందులు పడ్డాం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో హైదరాబాద్ నగరాన్ని తీర్చిదిద్దిన ఘనత మాదే. శంషాబాద్ విమానాశ్రయానికి 5వేల ఎకరాలు ఎందుకని అందరూ ప్రశ్నించారు. అభివృద్ధికి అడ్డు పడే వారు ప్రతిచోటా ఉంటారు. అమరావతి రైతులను ఒప్పించి భూమి సేకరించాం. రాజధాని సమాజహితం కోసం మీరంతా భూములు ఇచ్చారు. అమరావతి కోసం 54 వేల ఎకరాలు సేకరించాం. మహిళా రైతులు వైఎస్సార్సీ ప్రభుత్వంపై గట్టిగా పోరాడారు. రాష్ట్రానికి మధ్యలో >>2



శనివారం చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న లంకా దినకర్

## స్వర్ణాంధ్ర 2047 విజన్ లక్ష్యాలతో

# 20 సూత్రాల కార్యక్రమం

### - చైర్మన్ లంకా దినకర్

**విజయవాడ అక్టోబరు 19 ప్రభాతవార్త ప్రతినిధి:** కేంద్ర ప్రభుత్వం చేపట్టిన వికసిత్ భారత్ 2047 అమల్లో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పర్చాలనే లక్ష్యంతో రూపొందిస్తున్న స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్ లక్ష్యాల సాధన దిశగా 20సూత్రాల కార్యక్రమం అమలు చేయడం జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ 20 సూత్రాల కార్యక్రమం అమలు చైర్మన్ లంకా దినకర్ తెలిపారు. శనివారం రాష్ట్ర సచివాలయంలో ఆంధ్రప్రదేశ్ 20 సూత్రాల కార్యక్రమం అమలు చైర్మన్‌గా >>2

## ఇసుక సినరేజి విధానం రద్దు: సిఎం

**విజయవాడ అక్టోబరు 19 ప్రభాతవార్త ప్రతినిధి:** ఉచిత ఇసుక విధానాన్ని పక్కాగా అమలు చేసేందుకు లభ్యత పెంచేందుకు సినరేజి రద్దు చేస్తున్నట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు ఎక్స్ వేదికలో ప్రకటించారు. ట్రాక్టర్లు, ఎడ్లబళ్లలో నదులు, వాగులు, వంకల నుంచి ఎవరైనా ఎంత ఇసుక కావాలంటే అంత తీసుకుని వెళ్లవచ్చని స్పష్టంచేశారు. సినరేజి రద్దు వల్ల ప్రభుత్వానికి రూ.200 కోట్ల నష్టం వస్తుందని కానీ ప్రజలకు ఉచితంగా ఇవ్వాలనే లక్ష్యం ముందు ఆ భారం చిన్నదేనని ఆయన పేర్కొన్నారు. పైగా ఇసుక బాధ్యత లభ్యత పెరిగితే నిర్మాణరంగం వేగం పుంజుకుంటుందన్నారు.

సినరేజి వల్ల ప్రభుత్వానికి ఏర్పడే నష్టం నిర్మాణరంగ కార్యకలాపాలు పెరగడం వల్ల వచ్చే జీఎస్టీ రూపంలో భర్తీ అవుతుందని తెలిపారు. లారీల్లో 40 టన్నులకు మించి ఇసుక తీసుకెళుతున్నా అధిక లోడ్ పేరుతో జరిమానాలు విధజంచబోమని తెలిపారు. శుక్రవారం టిడిపి కార్యాలయంలో జరిగిన పార్టీ ప్రజాప్రతినిధుల సమావేశంలో ఆయన పలు అంశాలపై స్పష్టత ఇచ్చారు. ఇసుక, మద్యంలో ఎవరూ వేలు పెట్టవద్దని ఆయన మరోసారి స్పష్టంచేశారు. సహకార సంఘాలకు ఆరు నెలల్లోగా ఎన్నికలు నిర్వహిస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. అప్పటి వరకు రాష్ట్ర స్థాయి నుంచి క్షేత్ర >>2

# పాఠశాల విద్య జిఓ 117 రద్దు

## వచ్చే విద్యా సంవత్సరంనుంచి అమలు

## ప్రతి మేజర్ పంచాయతీలో ఒక మోడల్ ప్రాథమిక పాఠశాల

**విజయవాడ అక్టోబరు 19 ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాపా హయాంలో పాఠశాల విద్యలో అల్లకల్లోలం సృషించిన జిఓ-117ను వచ్చే విద్యా సంవత్సరం నుంచి రద్దు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. తరగతుల విలీనం, ఉపాధ్యాయుల సర్దుబాటు టీచర్లకు వారానికి 42 పీరియడ్ల బోధన, ప్రాథమిక స్థాయిలో 20 మందికి ఒక టీచర్ లాంటి వాటిని అమలు చేసేందుకు తీసుకొచ్చిన ఈ జిఓతో పాఠశాల విద్య సర్వనాశనమైంది. గత ఎన్నికల సమయంలో ఈ జిఒను రద్దు చేస్తామని ఎన్డీయే కూటమి హామీ ఇచ్చింది. ఈ నేపథ్యంలో వచ్చే విద్యా సంవత్సరం నుంచి దీన్ని రద్దు చేసి, ఎలాంటి చర్యలు తీసుకోవాలో తెలుసుకునేందుకు ఉపాధ్యాయ సంఘాల నాయకులతో డైరెక్టర్ విజయరామరాజు శుక్రవారం ప్రత్యేకంగా చర్చలు జరిపారు. ముఖ్యంగా గత ప్రభుత్వంలో విలీనం చేసిన 3,4,5 తరగతులను వెనక్కి తీసుకుంటే విద్యార్థులు, ఉపాధ్యాయులకు కలిగే ఇబ్బందులు తల్లిదండ్రులనుంచి వచ్చే అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని నిర్ణయించారు. ప్రతి మేజర్ పంచాయతీలోనూ ఒక మోడల్ ప్రాథమిక పాఠశాలలను ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్లు డైరెక్టర్ వెల్లడించారు. యాప్‌లను వీలైనంత వరకు సరళీకరించి ఇబ్బందులు లేకుండా చేస్తామన్నారు. నవంబరు 11న రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డుల దినోత్సవం, నవంబరు 14న ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రుల మెగా సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్యమంత్రి చంద్రబాబు సహా మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు హాజరవుతారని వెల్లడించారు.

**విద్యాహక్కు చట్టం 2009 పటిష్టంగా అమలు చేయాలి**

రాష్ట్రంలో విద్యాహక్కు చట్టం 2009 అమలుకు సంబంధించి గత ప్రభుత్వ జిఒ నెంబర్ 24 రద్దు చేస్తూ హైకోర్టు ఉత్తర్వులు సంబంధించి నూతన రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించాలని ఎపి తల్లిదండ్రుల సంఘం అధ్యక్షుడు మలిరెడ్డి కోటా రెడ్డి, అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు ఎస్.నరహరి, జి.ఈశ్వరయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. పేద మధ్యతరగతి విద్యార్థులకు ఉచిత విద్య అందించే విద్య హక్కు చట్టం 2009 రాష్ట్రంలో పకడ్బందీగా అమలు చేసేందుకు పూనుకోవాలని ఇందుకు సంబంధించి వెంటనే ప్రకటన చేయాలని డిమాండ్ చేస్తున్నాము. విద్యా హక్కు చట్టం 2009 ని రద్దు చేస్తున్నట్లు విద్యార్థి తల్లిదండ్రులు ఫీజులు చెల్లించాలని హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చినట్లు ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు చేస్తున్న బూటకపు ఈ ప్రచారాన్ని విద్యార్థి తల్లిదండ్రులు గమనంలో ఉంచుకోవాలని డబ్ల్యూఆర్‌ఐటి పెటిషన్ నెంబరు. 5264 ,5333 ఆఫ్ 2023 రాష్ట్ర హైకోర్టు సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పులో అడ్మిషన్లు పొందిన పిల్లలకు తల్లిదండ్రులను ఫీజులు చెల్లించమని ఎక్కడ ఆదేశించలేదు. ఏ ప్రైవేటు విద్యా సంస్థ అయినా విద్యార్థి తల్లిదండ్రులను బలవంతం, ఒత్తిడి, చేస్తే సంబంధిత డిఇఒ ఎంఇఒలకు చైల్డ్ ప్రొటెక్షన్ యాక్ట్ క్రింద ఫిర్యాదు చేయాలని విద్యార్థి తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేస్తున్నాము.

గత ప్రభుత్వం విద్యా హక్కు చట్టం 2009 పథకం రాష్ట్రంలో అమలుకు రాష్ట్ర హైకోర్టు ఉత్తర్వులు విద్యార్థి తల్లిదండ్రుల ఒత్తిడితో అమలుకు పూనుకుంది. నూతన ప్రభుత్వాన్ని విద్యార్థి తల్లిదండ్రులుగా మా విన్నపం ప్రభుత్వం రంగ విద్య సంస్థలను బలోపేతంచేయాలని, పాఠశాల విద్యాశాఖ, విద్య హక్కు చట్టం 2009 నిబంధనలకు వ్యతిరేకంగా ట్రస్టు సొసైటీ యాక్ట్ విరుద్ధంగా వేల రూపాయల ఫీజులు వసూలు చేస్తూ పాఠశాలలు నడుపుతున్న, లేబర్ యాక్ట్ విరుద్ధంగా వ్యవహరిస్తున్న ప్రైవేటు విద్యా సంస్థలపై ఉక్కుపాదం మోపాలని విద్య హక్కు చట్టం 2009 ద్వారా పేద మధ్యతరగతి పిల్లలకు ఉచిత విద్య చట్టాన్ని పకడ్బంధీగా ప్రభుత్వం అమలు చేయాలని కోరుతున్నామన్నారు.



## మానవ వనరుల సృష్టి ఎన్డీఎ లక్ష్యం

### జాతీయ అభ్యాస సప్తాహ సభలో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, అక్టోబరు 19:** జాతీయ అభ్యాస వారోత్సవాల సందర్భంగా శిక్షార్థులు కొత్తకొత్త ఆలోచనలు, ఒరవడులను సృష్టించుకోవాలని, మిషన్ కర్మయోగి ద్వారా దేశ అభివృద్ధికి చోదకశక్తిగా మారే మానవవనరులను సృష్టించడమే ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యమని ప్రధానిమోడీ అన్నారు. వారంరోజులపాటు కొనసాగే అభ్యాస సప్తాహం ద్వారా వికసిత్‌భారత్ లక్ష్యసాధనకు అనువైన ఒరవడులను అలవరుచుకోవాలని 2047 నాటికి అభివృద్ధిచెందిన దేశంగా భారత్ నిలవాలన్న ఆకాంక్ష ప్రతి ఒక్కరిలో నిలవాలని ఆయన సూచించారు. సృజనాత్మక ఆలోచనలు, ప్రజా ప్రయోజనాల వైఖరికి ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన అభ్యాసకులకు సూచించారు.

పౌరసేవల శిక్షణా సంస్థలు అంటే సివిల్ సర్వీసెస్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూషన్‌లు తాము నేర్చుకున్న అంశాలను ప్రతి ఒక్కరికి అందించాలని, ప్రపంచంలోనే అత్యుత్తమమైన కార్యాచరణలు అమలు చేయాలనికోరారు. ప్రపంచాన్ని ఏలుతున్న కృత్రిమ మేధను వినియోగించుకోవాలని, స్ఫూర్తిప్రదాయక భారత్ నిర్మాణానికి కృత్రిమ మేధ అవసరమన్నారు. ప్రపంచానికి నేడు ఒక్కటే ఎఐ అయితే భారత్‌కు మాత్రం రెండు ఎఐలని అన్నారు. ఒకటి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కాగా రెండోది యాస్పిరేషనల్ ఇండియా అని రెండింటినీ సమన్వయం చేసుకుంటూ ఆధునిక పరిజ్ఞానం అలవరుచుకోవాలన్నారు. అంబేద్కర్ అంతర్జాతీయ కేంద్రంలో జరిగిన కర్మయోగి సప్తాహ్ కార్యక్రమంలో ఆయన ప్రధాన ప్రసంగంచేసారు. అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తే మన దేశ పురోగతిని ఆపడం ఎవరి తరం కాదన్నారు. పదేళ్లలో ప్రభుత్వ ఆలోచనా విధానం మార్చేందుకు అనేక చర్యలు తీసుకున్నామని, ఆప్రభావం ఇపుడు ప్రజల్లో కనిపిస్తోందన్నారు. డిజిటల్ విప్లవం, సోషల్‌మీడియా ప్రభావం వల్ల సమాచార సమానత్వం అనివాయితీ అయిందని ప్రధాని అన్నారు.

కృత్రిమ మేధలో సమాచార ప్రాసెసింగ్‌కూడా పౌరులకు సమాచారం అందించడం కూడా అంతే సులువుగా మారుతోందన్నారు. పెరుగుతున్న అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా సివిల్ సర్వెంట్‌లు తమను తాము ఆధునిక సాంకేతిక పరిణామాలకు అనుగుణంగా తీర్చిదిద్దుకోవాలన్నారు. ఇందుకోసం మిషన్ కర్మయోగి ఎంతో సాయపడుతుందని చెప్పారు. మిషన్ కర్మయోగి ప్లాట్‌ఫామ్‌పై ప్రారంభించిన ఐగాట్ ప్లాట్‌ఫామ్‌ను ప్రశంసించారు. 40 లక్షలమందికిపైగా ప్రభుత్వ ఉద్యోగులు ప్లాట్‌ఫామ్‌లో నమోదు చేసుకున్నారని, 1400కిపైగా కోర్సులు అందు >>2

## కర్నూలు జిల్లాలో విద్యార్థినిపై ప్రేమోన్మాది ఘాతుకం

### బాలికచేత పురుగుల మందు తాగించి యువకుడు పరార్

### ఆస్పత్రికి తరలిస్తుండగా బాలిక మృతి, దర్యాప్తు చేస్తున్న పోలీసులు



అశ్విని(ఫైల్)

**ఆదోని,అక్టోబరు 19, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రెండు చోట్ల మహిళలపై దాడి జరగడం దారుణం. ఒకటి కడప జిల్లాలో ఇంటర్ విద్యార్థినిపై విఘ్నేష్ అనే విద్యార్థి పెట్రోల్ పోసి నిప్పంటించాడు. మరొకటి కర్నూలు జిల్లా ఆదోని డివిజన్‌లోని ఆస్పరి మండలం నగరూరు గ్రామంలో విద్యార్థినికి పురుగుల మందు పట్టించి ప్రేమోన్మాది హత్య చేసిన సంఘటన శనివారం చోటుచేసుకుంది. వివరాల మేరకు ఇలా వున్నాయి. నగరూరు గ్రామానికిచెందిన అశ్విని అనే అమ్మాయి పత్తికొండ మోడల్ స్కూల్‌లో ఇంటర్ మొదటి సంవత్సరంచదువుతుంది. దసరా పండుగ విద్యార్థిని ఇంటికి వచ్చింది. ఆ విద్యార్థినిని సన్నీ అనే విద్యార్థి ప్రేమపేరుతో వేధించేవాడని కుటుంబ సభ్యులు తెలిపారు. గతంలో కూడా ఆ విద్యార్థిని నేను చదువుకోవాలి ప్రేమించనని స్పష్టంగా చెప్పి పలుమార్లు మందలించడం జరిగింది. దీంతో కోపంతో రగిలిపోయిన విద్యార్థి అదునుచూసి దారుణా నికి పాల్పడ్డాడు. ఆ శనివారం విద్యార్థిని తల్లిదండ్రులు పొలం పనులకు వెళ్లడంతో ఇంట్లో విద్యార్థిని ఒంటరిగా ఉందని తెలుసుకుని సన్నీ ఆమె ఇంట్లోకి ప్రవేశించి నన్ను ప్రేమించకపోతే చంపేస్తానని వెంటతెచ్చుకున్న పురుగుల మందు డబ్బాతో బెదిరించాడని అప్పటికీ ఆ విద్యార్థిని ఆ ప్రేమోన్మాది మాటలు లెక్కచేయకపోవడంతో ఆమె నోట్లో బలవంతంగా పురుగుల మందుపోసి అక్కడి నుంచిపరారయ్యాడు. తల్లిదండ్రులు ఇంటికి వచ్చి చూసేసరికి కుమార్తె చావుబతుకుల్లో అపస్మారక స్థితిలో పడిఉంది. జరిగిన సంఘటన గురించి విద్యార్థిని తల్లిదండ్రులకు సన్నీ అనేవాడు బలవంతంగా పురుగుమందు తాగించాడని చెప్పింది. దీంతో తమ కూతురిని వైద్యం కోసం తల్లిదండ్రులు ఆదోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలిం చగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు.

విద్యార్థిని మృతదేహాన్ని పరిశీలించేందుకు వచ్చిన సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్‌తో విద్యార్థిని తండ్రి వీరేష్ మాట్లాడుతూ తమ కూతురు అశ్వినిని సన్నీ అనే విద్యార్థి గత కొద్దిరోజులుగా ప్రేమించాలని వేధించేవాడని తమ కూతురు ప్రేమించకపోవడంతో ఈ సంఘటన జరిగిందని వివరించాడు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని నిందితుని పోలీసులు గాలిస్తున్నారు.

కడప జిల్లాలో బాలికకు నిప్పంటించిన యువకుడు
3లో

దేవుని దర్శనాలకు ధోకా లేదు!
ఇక వారంలో ఆరు రోజులు సిఫార్సులే
4లో
ఎమ్మెల్యే లేఖలకు టిటిడిలో మరింత ప్రాధాన్యత

# కొండపై 'దారి'లేని వాహనాలు



### ఎక్కడ నిలపాలో తెలియక భక్తుల అవస్థలు

## ప్రతిపాదనల్లోనే పదేళ్లుగా మల్టీలెవెల్‌పార్కింగ్ నిర్మాణం

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనం కోసం దేశం నలుమూలల నుండి ప్రతిరోజూ వస్తున్న భక్తుల సంఖ్య లక్షమందికిపైగా చేరింది.ఇదే సమయంలో కొండపైకి చేరుతున్న యాత్రికుల వాహనాలు రెట్టింపవుతున్నాయి. ఎప్పుడో మూడుదశాబ్దాల క్రిందట తిరుమలలో పార్కింగ్ ప్రాంతాలే నేటికీ అరకొరగా ఉండటంతో వాహనాల సంఖ్యకు తగ్గట్లు పార్కింగ్ స్థలాలు లేకపోతోంది. దీంతో ఉన్న నిర్దేశిత స్థలాల్లోనే యాత్రికులు వాహనాలు పార్కుచేస్తే ఆ తరువాత వచ్చే వాహనాలను రోడ్లపైనే నిలిపి దర్శనాలకు వెళ్లడం, వసతి కోసం విచారణ కార్యాలయాల వద్ద వేచివుండటం జరుగుతుంది. దీనివల్ల ప్రధాన ప్రాంతాల్లో నిత్యం వాహనాల అడ్డదిడ్డపార్కింగ్‌తో అటు యాత్రికులేగాక ఇటు టిటిడి అధికారులు కూడా రాకపోకలు సాగించేందుకు తలనొప్పి ఎదుర్కోవాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలో తిరుమలకొండపైకి యాత్రికుల రద్దీని దశాబ్దకాలం క్రిందటే (2013వ సంవత్సరంలోనే)గుర్తించిన అప్పటి టిటిడి ధర్మకర్తలమండలి చైర్మన్ కనుమూరి బాపిరాజు తిరుమలలో మల్టీలెవల్‌పార్కింగ్ సదుపాయం కల్పించాలని ప్రతిపాదించారు. దీనిపై అప్పటి టిటిడి ఇంజనీర్లు కూడా కార్యాచరణ రూపొందించి ప్రణాళికలు సిద్ధంచేశారు. ఆ తరువాత ఆ ధర్మకర్తలమండలి రద్దవ్వడంతో ఈ ప్రతిపాదనలు చెత్తబుట్టలోకి వెళ్లాయి. ఆ తరువాత వచ్చిన టిటిడి ధర్మకర్తలమండళ్లు ఎవరూ కూడా యాత్రికుల వాహనాల పార్కింగ్ పై దృష్టి సారించలేదు. దీంతో యధాతధంగా కొండపై ట్రాఫిక్ సమస్యతోబాటు పార్కింగ్ సమస్య కూడా యాత్రికులు ఎదుర్కొంటున్నారు. అప్పట్లోనే యాత్రికుల రద్దీని బట్టి తిరుమలలో సప్తగిరి విశ్రాంతి భవనం, పిఎసి 1ప్రాంతం, ఏటిసి, ముళ్లగుంట, మేదరమిట్ట, పాపవినాశనం మార్గంలో మల్టీలెవల్ పార్కింగ్ నిర్మాణం చేయాలని ప్రతిపాదనలు చేశారు. ఆ తరువాత ఇదేమీ కార్యరూపం దాల్చలేదు.

**సరైన పార్కింగ్ ప్రాంతాలే కరువు!:**

తిరుమల ప్రపంచప్రసిద్ధ పుణ్యక్షేత్రం, యాత్రాస్థలం కూడా. ఇక్కడకు దేశవిదేశాలనుండి భక్తులు నిత్యం సాధారణ రోజుల్లోనూ ఒకలక్షమంది వరకు వస్తున్నారు. ప్రత్యేక పర్వదినాల్లో,విశేషమైన రోజుల్లో 1.30లక్షలమందివరకు వస్తుంటారు. తిరుమలకువస్తున్న భక్తులు తమ మొక్కుబడుగా కానుకల రూపంలో హుండీకి నగదు, నగలు సమర్పించుకుంటారు. భక్తుల కానుకల ద్వారానే ఏటా టిటిడి వార్షిక ఆదాయం బడ్జెట్ రూపొందిస్తారు. ఏటా 5వేలకోట్ల పైమాటగానే ఉన్న టిటిడిబడ్జెట్‌లో యాత్రికుల అవసరాలకు >>2

## విశాఖ శారదాపీఠం స్థలం అనుమతి రద్దు

**విజయవాడ,అక్టోబరు19,ప్రభాతవార్తప్రతినిధి:** విశాఖ శారదా పీఠాన్ని ఎపి ప్రభుత్వం దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ పీఠానికి గత ప్రభుత్వంలో కేటాయించిన 15 ఎకరాల స్థలం అనుమతిని రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.విశాఖలో 15 ఎకరాల స్థలాన్ని శారదా పీఠానికి అప్పటి ప్రభుత్వం నామ మాత్రపు ధరకు అందించింది. అక్కడ 15 ఎకరాల స్థలం విలువ మార్కెట్ రేటును బట్టి రూ.15లక్షల నామమాత్రపు ధరకు శారదా పీఠానికి జగన్ ప్రభుత్వం ఇచ్చింది.అప్పట్లో ఈ వ్యవహారంపై తీవ్ర విమర్శలు తలెత్తాయి.ఈ క్రమంలో ఎన్‌డిఎ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఈస్థలంపై దర్యాప్తుచేపట్టింది. దర్యాప్తు అధికారులు ఇచ్చిన నివేదిక ఆధారంగా స్థలం అనుమతులను ప్రభుత్వం రద్దు చేసింది.ఈ అనుమతులు రద్దుతో పాటు తిరుమల కొండపై నిబంధనలకు విరుద్ధంగా శారదా పీఠం చేపట్టిన నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని టిటిడి ఆదేశించింది.

## బద్వేలు దుర్ఘటనపై సిఎం ఆగ్రహం

**విజయవాడ,అక్టోబరు19,ప్రభాతవార్తప్రతినిధి:** బద్వేల్‌లో ఇంటర్ విద్యార్థినిపై పెట్రోల్‌తో దాడి ఘటనపై సిఎం చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు.ఈ ఘటనకు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. డిజిపితోను, బద్వేలు పోలీసు అధికారులతో సిఎం చంద్రబాబు ఫోన్లో మాట్లాడారు. దాడిలో గాయపడిన విద్యార్థిని ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని, నిందితుడిని వెంటనే అరెస్ట్ చేయాలన్నారు.ఈ ఘటనలో ఇంకా ఎవ్వరి ప్రమేయం ఉన్నా వదిలి పెట్టవద్దన్నారు. బద్వేల్‌లో ఇంటర్ విద్యార్థినిపై పెట్రోలు పోసి తగలబెట్టిన ఘటన పట్ల >>2

20-10pg2exHMNWJQE.qxd:20-10pg2exHMNWJQE.qxd 8/11/24 12:14 AM Page 1





శనివారం మలావిలోని రాధాకృష్ణ మందిరంలో ప్రత్యేక పూజలు చేస్తున్న రాష్ట్రపతి ముర్ము

## బీమాపై జిఎస్టీ హేతుబద్ధీకరణకు

# జిఓఎం సిఫారసు

## జిఎస్టీ మండలిదే ఇక తుదినిర్ణయం

**న్యూఢిల్లీ, అక్టోబరు 19:** జీఎస్టీ పన్నుశ్లాబుల హేతుబద్ధీకరణపై నియమించిన మంత్రుల బృందం(జిఓఎం) సుదీర్ఘ అధ్యయనంతర్వాత తన నివేదికను అందచేసింది. ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన ఉన్న జీఎస్టీ మండలి ఈ నివేదికను వచ్చే సమావేశంలో చర్చించి తుదినిర్ణయం ప్రకటిస్తుంది. ఐదులక్షల కవరేజి వరకూ ఉన్న బీమా ప్రీమియంకు జిఎస్టీని మినహాయించాలని నిర్ణయించారు. అలాగే 20 లీటర్ల ప్యాకేజ్డ్ తాగునీటి సీసాలు, సైకిళ్లపై పన్నురేట్లు తగ్గించాలనిసూచించింది. అలాగే పాఠశాల విద్యార్థులు వినియోగించే ఎక్స్ ర్‌సైజ్ నోట్‌బుక్స్‌పై జీఎస్టీని ఐదుశాతానికి తగ్గించాలని సూచించింది. అలాగే హైఎండ్ రిస్ట్‌వాచీలు, ఖరీదైన బూట్లపై 28శాతం జిఎస్టీ విధించాలని సూచించింది. బీహార్ డిప్యూటి సిఎం సామ్రాట్ చౌదరి అధ్యక్షతన ఉన్న మంత్రుల బృందం కొన్ని ఉత్పత్తులపై పెంచాలని, మరికొన్నింటిని హేతుబద్ధీకరించాలని సూచించింది. ఈ ప్రక్షాళనతో సుమారు 22 వేల కోట్ల రాబడి మిగులు ఉంటుందని అంచనా వేసింది. ఆరోగ్యబీమా ఐదులక్షల కవరేజి ఉన్న ప్రీమియంలపై పూర్తిగా తొలగించాలని సూచించిన జిఓఎం సీనియర్ సిటిజన్లకు ఉన్న బీమా ప్రీమియంలపై ఎలాంటి పన్నులు వేయకూడదని వెల్లడించింది. తుదినిర్ణయం మాత్రం జిఎస్టీ మండలి తీసుకోవాలి. అలాగే జీవితబీమా ప్రీమియంలపై 18శాతం జీఎస్టీని వసూలుచేస్తున్నారు. మంత్రుల బృందంలోని ప్రతిసభ్యుడు కూడా ప్రజలకు పన్నులనుంచి ఉపశమనం కల్పించాలని చూస్తున్నారని సీనియర్ సిటిజన్లపై ఎక్కువ ఫోకస్ పెంచామన్నారు. ఇందుకు సంబంధించి జీఎస్టీ మండలికి సమగ్ర నివేదిక ఇచ్చామని, నిర్ణయం మండలిదేనన్నారు. రూ.15వేలకుపైబడి ఉన్న పాదరక్షలు ప్రత్యేకించి షూలపై జిఎస్టీని పెంచాలనిసూచించింది. అలాగే 25 వేలకు పైబడిన రిస్ట్ వాచ్‌లపై 18నుంచి 28శాతానికి జీఎస్టీని విధించాలని సూచించింది. ఇక ప్యాకేజి డ్రింకింగ్ వాటర్ 20 లీటర్ల సీసాలూపైవాటికి కేవలం ఐదుశాతంమాత్రమే విధించాలని, ప్రస్తుతం ఉన్న 18శాతాన్ని కుదించాలని సూచించింది. సైకిళ్లపై ఉన్న 12శాతం రేటు నుకూడా ఐదుశాతానికి తగ్గించాలని, అయితే ఆ సైకిల్‌ధర పదివేలరూపాయలకు మించకూడదని సూచించింది. ఇక విద్యార్థులు ఎక్కువగా వినియోగించే నోట్‌పుస్తకాలపై 12 శాతంనుంచి ఐదుశాతానికి జీఎస్టీని కుదించాలని కూడా జీవోఎం సూచించింది. గత జిఎస్టీ మండలి సమావేశంలో 13 మంది సభ్యుల జీవోఎంను ఏర్పాటుచేసారు. జీవితబీమా,ఆరోగ్యబీమా ప్రీమియంలపై జీఎస్టీ విధానాన్ని హేతుబద్ధీకరించేందుకు ఈ కమిటీ అధ్యయనంచేసింది. జివోఎంకు కన్వీనర్ బీహార్ ఉపముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరికాగా ప్యానెల్‌లో యుపి, రాజస్థాన్, పశ్చిమబెంగాల్; కర్ణాటక, కేరళ, ఆంధ్రప్రదేశ్, గోవా, గుజరాత్; మేఘాలయ, పంజాబ్, తమిళనాడు, తెలంగాణలనుంచి ఆర్థికమంత్రులు సభ్యులుగా ఉన్నారు. ఈనెలాఖరునాటికి సమగ్ర నివేదిక అందిస్తామని జివోఎం వెల్లడించింది. ఐదు శాతం, 12శాతం, 18శాతం, 28శాతంగా ఉన్నాయి. వీటిని కొన్ని ఉత్పత్తులపై విధించేందుకు హేతుబద్ధీకరించినట్లు మంత్రులకమిటీ కృషిచేసింది.

# ఆర్థిక రాజధాని చేస్తా

>> ఉండే ప్రాంతం అమరావతి ఒక రాష్ట్రం ఒక రాజధాని అని ప్రతిచోటా చెప్పాను. విశాఖను ఆర్థిక రాజధానిగా చేస్తాం. కర్నూలులో హైకోర్టు బెంచ్ పరిశ్రమలను ఏర్పాటు చేస్తాం అని చంద్రబాబు వెల్లడించారు. అమరావతికి విట్ ఎస్ఆర్ఎం, అమృత్ వర్సిటీలు వస్తున్నాయి. దేశంలోని టాప్ 10 విద్యాసంస్థలు బ్రాంచ్‌లు ఇక్కడికి రావాలి. బుల్లెట్ రైలు ఇవ్వాలని కేంద్రాన్ని కోరా. హైదరాబాద్ బెంగళూరు, చెన్నై అమరావతి మీదుగా బుల్లెట్ రైలు కావాలి. అమరావతి నిర్మాణానికి రుణం ఇచ్చేందుకు ప్రపంచబ్యాంకు అంగీకరించింది. అమరావతిలో నిర్మాణ పనులు జెట్ స్పీడ్‌తో జరగాలి అని చంద్రబాబు అన్నారు. నేను హైదరాబాదులో డబ్బులు ఖర్చు పెట్టలేదు. సంపద సృష్టించాను. 30వేల కోట్లు రాష్ట్రానికి ఆదాయం వస్తుందని చెప్పాను. సెల్ఫ్ ఫైనాన్సింగ్ మోడల్, ఉపాధికి ఒక కేంద్రం అన్నారు చంద్రబాబు. 1631 రోజులు ఇక్కడి రైతులు ఉద్యమించారు. ఎక్స్ఎల్ఆర్ఐ లా యూనివర్సిటీ బిట్స్ పిలానీ కూడా ఇక్కడికి వస్తాయి 10 టాప్ బెస్ట్ స్కూల్స్, 10 టాప్ బెస్ట్ తేవాలని చెప్పాం అన్నారు. 52 వేల కోట్ల రూపాయలు వస్తున్నాయి. కేంద్రం సహకారానికి అభినందిస్తున్నామన్న బాబు, ముఖ్యమైనటవర్లు బిల్డింగ్‌లు ప్రారంభిస్తాం. మంత్రి నారాయణ, సీఆర్డీఏ కమిషనర్ భాస్కర్ మీన మేషాలు లెక్కేవేయవద్దు, జెట్ స్పీడుతో పనులు జరగాలని ఆదేశించారు. త్వరలో మొత్తం అంతా గ్రీన్ ఎనర్జీ వినియోగంలోకి తేవాలని చూస్తున్నా మూడు సంవత్సరాలలో పూర్తవ్వాలి ఆ తరువాత ఒక్క క్షణం కూడా ఎదురు చూడను. దేశంలో ఏపీని నంబర్ వన్ రాష్ట్రంగా తయారు చేయాలని నేను చూస్తున్నా అన్నారు. వంశధార, గోదావరి, కృష్ణా పెన్నా నదులను అనుసంధానం చేస్తాం. 1631 రోజులు పాటు రాజధానిని కాపాడుకోవడం కోసం రైతులు ఉద్యమం చేశారు. విధ్వంసం పోయింది నిర్మాణం ప్రారంభమైంది. విధ్వంసం శాశ్వతం కాదు. అరాచకంశాశ్వతం కాదు మనం చేసే మంచి పనులే శాశ్వతం.

దేశ చరిత్రలో అమరావతి ఒక్కటే సుందరంగా ఉంటుంది. గత పాలకులు చేసిన విధ్వంసంతో నిలిచిన పనుల వల్ల రూ.7వేల కోట్లు అదనంగా భారం పడుతోంది. రూ.52 వేల కోట్లతో పనులు ప్రారంభిస్తాం. కేంద్రం రూ.15వేల కోట్లు అందించేందుకుముందుకొచ్చింది. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఆల్ ఇండియా అధికారులు, న్యాయమూర్తుల కోసం రెసిడెన్షియల్ టవర్స్ పూర్తి చేస్తాం. 8603 కి.మీ సీఆర్డీయే 217 చ.కిమీ పరిధిలో కోర్ కేపిటల్ ఉంటుంది. ఇదంతా అభివృద్ధి చేసేందుకు అమరావతి ప్రాంతంలో 183 కి.మీ.తో ఓఆర్ఆర్ వస్తుంది. పోలవరం 72 శాతం పూర్తి చేస్తే వాళ్లొచ్చాక డయాఫ్రం వాల్ దెబ్బ తీశారు.

గోదావరి కృష్ణా పెన్నా నదులను అనుసంధానం చేస్తాం. రాష్ట్ర భవిష్యత్తుకు 2047 విజన్ డాక్యుమెంట్ తయారు చేస్తున్నాం. 2000 సంవత్సరం కంటే ముందు విజన్ 2020 అంటే ఎగతాళి చేసి 420 అన్నారు. కానీ విమర్శించిన వాళ్లే 420లు అయ్యారు. నా విజన్ ఏంటో 420 లకు అర్థం కాదు. తెలీదు, ప్రపంచంలోనే తెలుగు వారు అగ్రగామిగా ఉండాలన్నది నా ధ్యేయం. మీ ఆదాయాలు పెంచుతాం. ప్రతి ఇంటి నుండి ఒక పారిశ్రామిక వేత్త రావాలి. ఒకప్పుడు థింక్ గ్లోబల్ యాక్ట్ లోకల్ ఇప్పుడు థింగ్ గ్లోబల్ యాక్ట్ గ్లోబల్‌గా ఉండాలి. ప్రజలు ఇచ్చిన గెలుపుతో రాష్ట్ర పరపతి పెరిగింది. టీడీపీ. జనసేన, బీజేపీ కలిసి పోటీచేశాయి. మేం ఆలోచించింది కేవలం రాష్ట్రాన్ని పరిరక్షించుకోవాలని. నా రాజకీయ జీవితంలో చూడని విజయాన్ని ప్రజలు ఇచ్చారు అని సీఎంచంద్రబాబు వ్యాఖ్యానించారు.



శనివారం న్యూఢిల్లీలో జార్ఖండ్ సిఎం సోరెన్‌తో భేటీ అయిన కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే, ఎంపి రాహుల్

# 20 సూత్రాల కార్యక్రమం

>> బాధ్యతలు చేపట్టిన అనంతరం పాత్రికేయులతో మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర బిజెపి పెద్దల సహకారంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో ఈ బాధ్యతలను చేపట్టడం జరిగిందంటూ వారికి కృతజ్ఞతలు తెలిపారు. దేశ ప్రధాని నరేంద్రమోడీ 2047 నాటికి 5 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ దేశంగా భారత దేశాన్ని అభివృద్ధి పర్చాలనే లక్ష్యంతో వికసిత్ భారత్ 2047 కార్యక్రమాన్ని చేపడితే 2.40 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దే లక్ష్యంతో నారా చంద్రబాబు నాయుడు అమలుచేయాలనే లక్ష్యంతో ఉన్నారన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల డబుల్ ఇంజన్ సర్కార్ కృషితో ఈ లక్ష్య సాధనను ఎంతో సునాయాసంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సాధిస్తారు అనే ఆశా భావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

ఇందుకై కేంద్ర ప్రాయోజిక పథకాలను పూర్తి స్థాయిలో వినియోగించుకునేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారన్నారు. ఈ లక్ష్య సాధనకు అనుగుణంగా రాష్ట్రంలో 20 సూత్రాల కార్యక్రమాన్ని అందరి సహకారంతో అమలు చేసే దిశగా తాను ముందుకు అడుగులు వేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## ఎన్డీఏ లక్ష్యం

>> బాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. ఇప్పటికే వివిధ కోర్సుల్లో 1.5 కోట్లకుపైగా సర్టిఫికేట్లు పంపిణీ చేసామన్నారు. కొత్త ఆలోచనలు, లక్ష్యాలు సాధించేందుకు స్టార్టప్‌లు రీసెర్చి ఏజెన్సీలు యువకులనుంచి మద్దతు పొందాలన్నారు. ఫీడ్‌బ్యాక్ యంత్రాంగాన్ని మరింతగా ఏర్పాటుచేసుకోవాలని కోరారు. సివిల్ సర్వెంట్ల వ్యక్తిగత సంస్థాగత సామర్థ్యాల పెంపుదలకోసం అవసరమైన కొత్త పరిజ్ఞానం పొందేందుకే మిషన్ కర్మయోగిని 2020 సెప్టెంబరులోప్రారంభించారు. జాతీయ లక్ష్యాలతో మిషన్ కర్మయోగి కార్యాచరణ ఆశించినఫలితాలిస్తోందని ప్రధానిమోడీ అన్నారు.

## తెలంగాణలో సిసిఎస్‌కు చిక్కిన చీటర్ దంపతులు

**హైదరాబాద్, అక్టోబరు 19, ప్రభాతవార్త:** తమ పరిశ్రమలో పెట్టుబడులుపెడితే దండిగా లాభాలు ఇస్తామని నమ్మించి అనేక మందిని మోసం చేసిన చీటర్ దంపతులను సిసిఎస్ పోలీసులు అరెస్టు చేశారు. చిక్కడపల్లికి చెందిన హెచ్ దినేష్ (50), అతని భార్య జ్యోతి (47) అనే దంపతులు సికింద్రాబాద్‌లోని మోండా మార్కెట్‌లో శ్రీరామా ఇంటర్ పేరుతో హోల్‌సేల్ కిరాణా దుకాణం వుంది. దీంతో పాటు కీసరలో అభినవ్ ఇండస్ట్రీస్ పేరుతో పేపర్ తయారీ పరిశ్రమ కూడా వుంది, అయితే తమ వ్యాపారాలలో పెట్టుబడులు పెట్టాలని తెలిసిన వారిని బురుడి కొట్టించి పది కోట్ల రూపాయలకు పైగా వీరు దండుకున్నారు. వీరిని నమ్మి సికింద్రాబాద్‌కు చెందిన లక్ష్మణ్ అనే వ్యాపారి కోటీ పది లక్షల రూపాయలు పెట్టుబడిగా పెట్టి మోసపోయాడు. తమకు డబ్బులు ఇచ్చిన వారికి ఈ దంపతులు చెక్కులుఇవ్వగా అవన్నీబౌన్స్ అయ్యాయి. దీంతో బాధితులు సిసిఎస్‌లో ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు నమోదు చేసిన సిసిఎస్ పోలీసులు చీటర్ దంపతులను అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. ఈకేసులో బాధితులకున్యాయం జరిగేలా చూస్తామని సిసిఎస్ పోలీసులు తెలిపారు.

## సిఎం ఆగ్రహం

>> హోంమంత్రి వంగలపూడి అనిత తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసారు. ఈ ఘటనలో నిందితుడిని, అతనికి సహకరించిన వారిని వదిలి పెట్టేది లేదన్నారు. ఆడపిల్లలపై దాడులకు పాల్పడే వారిని కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు. పోలీసులు ఇటువంటి ఘటనలు జరుగకుండా నిఘా పెంచాలన్నారు.

## జమ్ముకాశ్మీర్‌కు తక్షణమే రాష్ట్రహోదా కల్పించాలి

### కేంద్రానికి ఓమర్ అబ్దుల్లా కేబినెట్ తొలి తీర్మానం

### లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ఆమోద ముద్ర

**శ్రీనగర్, అక్టోబరు 19:** జమ్ముకాశ్మీర్‌కు రాష్ట్ర హోదాను పునరుద్ధరించాలని కేంద్రాన్ని కోరుతూ ముఖ్యమంత్రి ఓమర్ అబ్దుల్లా మంత్రివర్గం చేసిన తీర్మానాన్ని లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ఆమోదం తెలిపారు. ఈ అంశాన్ని ప్రధానితోపాటు కేంద్రం దృష్టికి తీసుకెళ్లేందుకు కేబినెట్ సమావేశంలో ఒక అంగీకారం కుదిరింది. రాష్ట్రహోదా పునరుద్ధరణపై ప్రధాని మోడీ, కేంద్ర మంత్రులతో భేటీ అయ్యేందుకు సిఎం ఓమర్ త్వరలోనే ఢిల్లీ వెళ్లనున్నట్లు అధికారులు వెల్లడించారు. మొట్టమొదటి అసెంబ్లీ సమావేశం నవంబరు నాలుగో తేదీ జరుగుతుందని కేబినెట్ తెలిపింది. కొత్తగా ఎన్నికైన అసెంబ్లీ ఎమ్మెల్యేలతోప్రమాణం చేయించేందుకు ముబారిక్ గుల్‌ను ప్రొటెం స్పీకర్‌గా నియమిస్తూ గవర్నర్ ఉత్తర్వులు జారీచేసారు. కాగా ఓమర్ అబ్దుల్లా సీఎంగా ప్రమాణంచేసారు. 2009నుంచి 2014వరకూ ముఖ్యమంత్రిగా ఉన్న ఓమర్ అబ్దుల్లా మళ్లీ ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసారు. 2019లో అధికరణం 370తోపాటు జమ్ముకాశ్మీర్‌రాష్ట్ర ప్రత్యేక హోదాను కేంద్రం రద్దుచేయడంతో అప్పటినుంచి తొలిసారిగా ఎన్నికలు జరిగాయి. ఎన్సీ కాంగ్రెస్‌కూటమి అధికారంలోకి వచ్చింది.

THE GOVERNMENT OF BODOLAND
Results of 19/10/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:16
1st Prize Rs.100000/- 895313
2nd Prize Rs.7000/- 35257
3rd Prize Rs.3500/-
01570 28859 33887 51154 59810
68548 73128 74654 86282 87785
4th Prize Rs.200/-
0027 0432 1944 2426 2899
3695 5410 5582 6568 8427
5th Prize Rs.100/-
0384 0579 0608 3005 3268
4762 5091 6998 9599 9977
6th Prize Rs.50/-
0126 1988 4246 5989 7723 8976
0155 2157 4277 5999 7747 8989
0202 2429 4434 6236 7927 9144
0626 2528 4559 6437 7951 9173
0644 2598 4610 6567 8047 9177
0864 2778 4828 6763 8156 9226
1031 3055 4910 6950 8196 9231
1059 3103 4945 7066 8208 9280
1093 3413 5013 7144 8320 9390
1297 3470 5075 7164 8387 9592
1423 3518 5205 7188 8477 9791
1424 3816 5260 7197 8482 9884
1425 3947 5279 7320 8543 9945
1636 3970 5441 7347 8655 9957
1666 4082 5442 7462 8670 9998
1674 4217 5671 7625 8908
1764 4223 5956 7647 8959

SINGAM SERIES Dr No:16
1st Prize Rs.100000/- 156785
2nd Prize Rs.7000/- 13139
3rd Prize Rs.3500/-
09608 11720 23374 25723 33212
36896 54934 73991 84254 91641
4th Prize Rs.200/-
0079 0448 1183 3786 3806
4808 5500 5956 6755 8081
5th Prize Rs.100/-
0409 2518 2738 4961 5505
5635 6123 6153 7648 8975
6th Prize Rs.50/-
0011 1909 3530 5786 7875 9088
0039 1972 3768 5906 8021 9157
0251 2143 3842 6229 8115 9202
0468 2160 4097 6449 8128 9257
0572 2337 4115 6581 8230 9268
0586 2520 4220 6659 8329 9302
0737 2748 4266 6802 8369 9319
0786 2805 4442 7067 8447 9341
0839 2897 4468 7169 8509 9396
0852 3008 4537 7288 8787 9404
0909 3057 4741 7346 8790 9553
0923 3095 5163 7501 8840 9799
1145 3100 5259 7661 8868 9845
1156 3207 5460 7715 8907 9912
1291 3335 5508 7749 8949 9993
1541 3365 5655 7759 8971
1630 3391 5770 7840 8995

KUIL SERIES Dr No:16
1st Prize Rs.100000/- 994669
2nd Prize Rs.7000/- 69973
3rd Prize Rs.3500/-
03325 40103 42744 49458 64301
84929 85371 86465 92401 93139
4th Prize Rs.200/-
0532 2747 3732 3861 4554
5335 6791 6848 9337 9462
[illegible]

ROSA SERIES Dr No:16
1st Prize Rs.100000/- 334520
2nd Prize Rs.7000/- 77782
3rd Prize Rs.3500/-
03938 25174 32409 37005 55855
57384 62304 67306 76930 93127
4th Prize Rs.200/-
1104 1499 1543 2019 3184
4040 5939 6163 8717 9310
[illegible]

THE GOVERNMENT OF BODOLAND
Results of 19/10/2024
M.R.P. ₹.2/-

KUMARAN SERIES Dr No:16
1st Prize Rs.100000/- 328444
2nd Prize Rs.7000/- 29154
[illegible]

VISHNU SERIES Dr No:16
1st Prize Rs.100000/- 467688
2nd Prize Rs.7000/- 38975
[illegible]

THE GOVERNMENT OF BODOLAND
Results of 19/10/2024
M.R.P. ₹.2/-

DEAR SERIES Dr No:16
1st Prize Rs.100000/- 485441
2nd Prize Rs.7000/- 68171
3rd Prize Rs.3500/-
11895 13446 18915 45515 46900
61908 65554 75508 88566 93813
4th Prize Rs.200/-
0331 0453 0720 1250 3758
4875 5905 6779 7525 9999
5th Prize Rs.100/-
1489 2242 2893 2979 4228
4297 5445 5617 7324 8615
6th Prize Rs.50/-
0173 1106 2723 4461 5906 7868
0195 1172 2767 4538 5941 8040
0280 1189 2908 4574 6122 8087
0406 1210 2920 4693 6167 8525
0416 1326 2921 4740 6213 8593
0445 1517 2922 4862 6588 8682
0481 1785 2937 4956 6686 8903
0598 1933 2965 5099 7012 9015
0640 2005 3320 5122 7041 9130
0653 2133 3359 5344 7113 9365
0879 2158 3414 5364 7411 9608
0923 2209 3430 5476 7540 9773
0930 2222 3459 5518 7562 9821
1022 2232 3476 5639 7615 9970
1037 2287 3798 5700 7620 9976
1069 2360 4285 5715 7652
1097 2656 4385 5743 7659

THANGAM SERIES Dr No:16
1st Prize Rs.100000/- 171868
2nd Prize Rs.7000/- 94802
3rd Prize Rs.3500/-
09821 13715 24514 39690 48474
72952 73450 76304 87657 92598
4th Prize Rs.200/-
0260 1925 2435 3079 4605
6960 7348 8710 9419 9985
5th Prize Rs.100/-
1223 3435 4458 4929 5797
8352 8557 9390 9434 9898
6th Prize Rs.50/-
0163 2087 3083 4782 6197 8151
0185 2127 3401 4786 6301 8409
0275 2131 3447 4854 6424 8726
0320 2137 3570 4879 6501 8765
0468 2151 3583 4883 6886 8931
0533 2186 3604 4909 7011 8969
0551 2329 3708 4936 7015 9057
0984 2372 3845 5427 7025 9075
1144 2571 3847 5477 7222 9094
1162 2673 3906 5595 7500 9211
1253 2702 4108 5607 7732 9525
1317 2716 4205 5619 7791 9681
1390 2845 4497 5682 7869 9686
1729 2863 4553 5871 8011 9783
1820 2869 4582 5883 8031 9900
1987 2878 4638 5989 8058
2051 3036 4697 6052 8131

ABBLE SERIES Dr No:16
1st Prize Rs.100000/- 963683
2nd Prize Rs.7000/- 47230
3rd Prize Rs.3500/-
01586 09162 15992 16002 26148
28123 33593 41485 54044 60600
4th Prize Rs.200/-
0272 2931 3879 5196 5602
6828 7068 7787 8041 9855
[illegible]

NALLANERAM SERIES Dr No:16
1st Prize Rs.100000/- 712143
2nd Prize Rs.7000/- 29257
3rd Prize Rs.3500/-
02266 19951 26920 36266 51277
57265 60806 67681 83673 89652
4th Prize Rs.200/-
0270 0536 0956 1193 1529
2279 3931 4228 6515 7733
[illegible]

SWARNALAXMI SERIES Dr No:16
1st Prize Rs.100000/- 475718
2nd Prize Rs.7000/- 97572
[illegible]

LION SERIES Dr No:16
1st Prize Rs.100000/- 863634
2nd Prize Rs.7000/- 96322
[illegible]

## ఇజ్రాయెల్ ప్రధాని లక్ష్యంగా

# లెబనాన్‌నుంచి డ్రోన్‌దాడి

**జెరూసలెం, అక్టోబరు 19:** పశ్చిమాసియాలో తీవ్రఘర్షణ వాతావరణం నెలకొంది. ఈ క్రమంలోనే ఒక సంచలన సంఘటన చోటుచేసుకుంది. ఇజ్రాయెల్‌ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు ఇంటిపైకి డ్రోన్ దూసుకువచ్చింది. సిజేరియాలోని ఆయన నివాసం లక్ష్యంగా జరిగిన ఈ దాడిలో ఎవరూ గాయపడలేదని ఇజ్రాయెల్‌ప్రభుత్వం ప్రకటించింది. ఆసమయంలోప్రధాని, ఆయన సతీమణి ఆ నివాసంలో లేరని వెల్లడించింది. శనివారం ఉదయం లెబనాన్‌వైపునుంచి డ్రోన్లు దూసుకొస్తున్న తరుణంలో ఇజ్రాయెల్‌లో సైరన్లు మోగాయి. ఇపుడు ఇజ్రాయెల్ హమాస్, హెజ్‌బొల్లా గ్రూప్‌ల అంతమే లక్ష్యంగా దాడులు చేస్తోంది. హమాస్ అగ్రనేత యాహ్యాసిన్వర్‌తో సహా నాయకత్వ హోదాలో ఉన్న పలువురిని నెతన్యాహు దళాలు హతమార్చాయి. లెబనాన్‌లోని హెజ్‌బొల్లా చీఫ్ హసన్ నస్రల్లా సహా పలువురు కీలక కమాండర్లనుమట్టుబెట్టింది. సిన్వర్‌మృతి తర్వాత స్పందించిన హెజ్‌బొల్లా తమ పోరాటదశను మార్చేలా ప్రణాళికలున్నాయని తెలిపింది.

క్షిపణులు, డ్రోన్లతో దాడులు తీవ్రం చేసానతమని తెలిపింది. ఈ క్రమంలో హెజ్‌బొల్లా కేంద్రమైన లెబనాన్‌వైపునుంచి మూడుడ్రోన్లు దూసుకువచ్చాయనిఇజ్రాయెల్ సైనికదళాలు వెల్లడించాయి. సిజేరియాలోకి వచ్చిన ఒక డ్రోన్ ఒకభవనాన్ని ఢీకొట్టినట్లు తెలిపాయి. మరో రెండింటిని అడ్డుకున్నట్లు సైనికదళాలు తెలిపాయి.

# సినరేజి విధానం రద్దు

>> స్థాయి వరకు సహకారం సంఘాలకు ముగ్గురు సభ్యులతో కమిటీలను నియమిస్తామన్నారు. సాగునీటి సంఘాల ఎన్నికల్ని కూడా త్వరలోనే నిర్వహిస్తామని తెలిపారు. టిడిపి సభ్యత్వ నమోదు ఈ నెల 26 నుంచి మొదలవుతుందని చంద్రబాబు తెలిపారు. ప్రతి నలుగురు ఓటర్లలో ఒకర్ని సభ్యులుగా చేర్పించాలనేది లక్ష్యంగా పెట్టుకోవాలని సూచించారు. ఈ ఏడాది నుంచి కొత్తగా జీవితకాల సభ్యత్వాన్ని ప్రవేశపెడుతున్నామని రూ.లక్ష రుసుంగా నిర్ణయించామని తెలిపారు. పార్టీ సభ్యులు ప్రమాదవశాత్తు మరణిస్తే ఇచ్చే బీమా మొత్తాన్ని రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచుతున్నట్లు తెలిపారు. చనిపోయిన కార్యకర్తల అంత్యక్రియలకు రూ.10వేలు చొప్పున తక్షణ సాయం అందిస్తామని తెలిపారు. సాధారణ మరణం పొందిన కార్యకర్తలకూ బీమా వర్తింపజేయాలని కొందరు ఎమ్మెల్యేలు కోరారు. అలాంటివారిని పార్టీపరంగా ఆదుకుంటామని, గతంలో బీమా రాని 73 మందికి రూ. రెండు లక్షల చొప్పున అందించాలని నిర్ణయించామని పేర్కొన్నారు.

ఇప్పటివరకు ప్రమాద బీమా కింద రూ.102 కోట్లు సహజ మరనం, ఇతర సమస్యలకు రూ.18 కోట్లు, విద్యార్థుల చదువు కోసం రూ. 2.35 కోట్లు అందించినట్టు గుర్తుచేశారు.

# 'దారి'లేని వాహనాలు

>> సౌకర్యాలు కల్పించడంపై ఆలోచన చేయడంలేదు. తిరుమలలో ప్రధానంగా ఉన్న పార్కింగ్ ప్రాంతాల్లో 4వేలునుండి 5వేలవాహనాల వరకు పార్కింగ్ చేసే సదుపాయం మాత్రమే ఉంది. ఆ పై వాహనాలు వచ్చినా ఇష్టానుసారంగా, భక్తుల అవసరాలకు తగ్గట్లు పద్మావతివిచారణ కార్యాలయం, ఏటిసి, ఎంబిసి, మేదరమిట్ట, రాంభగీచా విశ్రాంతి భవనాలు,సిఆర్ఓ ప్రాంతాల్లో రోడ్లపైనే వాహనాలు ఆపేయాల్సిన పరిస్థితి ఉంది. పూర్తిగా ఉచిత పార్కింగ్‌నే టిటిడి అమలుచేస్తోంది. రోజూ 8వేలవరకు యాత్రికుల వాహనాలు తిరుమలకు వస్తుంటాయి. ఇదేగాక తిరుమల-తిరుపతి మధ్య తిరిగే 4వేల వరకు ట్యాక్సీలు, తిరుమలలోనే 1,500వరకు ట్యాక్సీలు స్థానికంగా తిరుగుతుంటాయి.ఇవన్నీ సరైన ప్రాంతాల్లో పార్కింగ్ చేసే వీలులేదే. ఈ నేపథ్యంలో తిరుమలలో నిత్యం పద్మావతి విచారణ కార్యాలయం, ఏటిసి, రాంభగీచా ప్రాంతాల్లో వాహనాలు రద్దీ ఎక్కువైంది. దీన్ని గుర్తించిన టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి కొంత చొరవచూపుతున్నారు. తిరుమలలో భక్తులకు సరైన పార్కింగ్ వసతి కల్పించాలని ధృఢసంకల్పంతో నిర్ణయించారు. తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, టిటిడి సివిఎస్ఓ శ్రీధర్, సిఇ సత్యనారాయణతో సమీక్షించి, మల్టీలెవల్ పార్కింగ్ ఏర్పాటుపై సాధ్యాసాధ్యాలు, ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. రాబోయే రోజుల్లో యాత్రికులకు పార్కింగ్ సమస్య లేకుండా చూసేందుకు అదనపు ఇఒ తీసుకున్న ఆలోచనపై అధికారులేగాక యాత్రికులు కూడా ఒకింత సదభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. తిరుమలలో యాత్రికుల అవసరాలకు తగ్గట్లు ఖచ్చితంగా వాహనాలకు పార్కింగ్ సదుపాయం కల్పించాలని కోరుతున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 20-10-2024, ఆదివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆశ్వయుజమాసం, దక్షిణాయనం,
శరదృతువు, కృష్ణపక్షం,
తదియ ఉ.6.47.
చవితి తె.4.16, కృత్తిక ఉ.8.31
వర్జ్యం : 11.23-12.52
దు.సా.4.14-5.01
శుభసమయం: ఉ.7.50-8.30, (2) 4.30-5.30
రాహుకాలం - సా.4.30-6.00

## వారఫలం

**మేషం :** ముఖ్యమైన పనులలో ఆటంకాలు ఎదురై చికాకు పరుస్తాయి. బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకొంటారు.

**వృషభం :** కోర్టుకేసుల నుండి బయట పడతారు. ఆర్థికపరిస్థితి మెరుగు పడుతుంది.

**మిథునం:** ఉద్యోగాల్లో పదోన్నతులు పొందుతారు. రాజకీయ, కళారంగాల వారికి అనుకూల పరిస్థితులు.

**కర్కాటకం :** సంతానం నూతన ప్రయత్నాలలో విజయం సాధిస్తారు. పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు.

**సింహం:** సంగీత, సాహిత్యాలపై ఆసక్తి చూపుతారు. జీవిత భాగస్వామి నుండి సహాయ సహకారాలు అందుతాయి.

**కన్య :** వివాహ యత్నాలు అనుకూలిస్తాయి. వీసా, పాస్‌పోర్ట్ వంటి అంశాలు అనుకూలిస్తాయి.

**తుల :** ఆదాయ మార్గాలు పెరుగుతాయి. ఎంతోకాలంగా ఎదురు చూస్తున్న అవకాశాలు పొందుతారు.

**వృశ్చికం:** శ్రమాధికంతో కార్యక్రమాలు పూర్తికాగలవు. భాగస్వామ్య వ్యాపారాలలో అభివృద్ధి సాధిస్తారు.

**ధనుస్సు:** ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు అవకాశాలున్నాయి. నూతన భూముల క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు.

**మకరం:** ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి. నూతన మిత్రులు పరిచయమై కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**కుంభం:** దైవకార్యక్రమాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి స్త్రీలతో విభేదాలు రాకుండా జాగ్రత్త వహించండి.

**మీనం :** ముఖ్యమైన వ్యవహారాలలో ఆటంకాలు ఎదురైన సన్నిహితుల సాయంతో పూర్తిచేస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

20-10Pg3exHMNWJQE.qxd:20-10Pg3exHMNWJQE.qxd 8/11/24 11:45 PM Page 1



# పివి సింధుకు మరో యేడాది ఆన్‌డ్యూటీ

**విజయవాడ,అక్టోబరు19,ప్రభాతవార్త ప్రతినిధి:**ఏపీ ప్రభుత్వంలో డిప్యూటీ కలెక్టర్ హోదాలో ఉన్న ప్రఖ్యాత షటిల్ క్రీడాకారిణి పీవీ సింధుకు ఆన్ డ్యూటీ సదుపాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం మరో ఏడాది పొడిగించింది. ఆసియా, కామన్వెల్త్ క్రీడలతో పాటు 2025-26లో వివిధ అంతర్జాతీయ పోటీల్లో పాల్గొనేందుకు శిక్షణ నిమిత్తం ఆమె విధుల్లో పనిచేస్తున్నట్లుగానే అవకాశం కల్పించారు. ఈ అవకాశం ఆమెకు సెప్టెంబరు 30వరకు పొడిగిస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. సింధు ప్రస్తుతం హైదారాబాద్‌లో ఏపీ ప్రభుత్వ ఆధీనంలో ఉన్న లేక్‌వ్యూ అతిథి గృహం ఎఎస్డీగా విధులు నిర్వహిస్తున్నారు.

## 21 న కర్నూలులో ట్రాన్స్ కో స్టేట్ కో - ఆర్డినేషన్ ఫోరమ్ సమావేశం

**విజయవాడ అక్టోబరు 19 ప్రభాతవార్త ప్రతినిధి:** ఈ నెల 21న కర్నూలులో ఏపి ట్రాన్స్‌కో స్టేట్ కో -ఆర్డినేషన్ ఫోరమ్ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఏపి ట్రాన్స్ కో సీఎండీ కె.విజయానంద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ఏ.పి.ఈ.ఆర్.సి ఛైర్మన్ జస్టిస్ నాగార్జున రెడ్డి అధ్యక్షతవహిస్తారని, ఈ సదస్సులో ఏపీ జెన్ కో ఎండి చక్రధర్ బాబు ఏపి ట్రాన్స్కో జేఎండీ కీర్తి చేకూరి, డిస్కమ్‌ల సీఎండీలు పట్టన్ శెట్టి రవి, పృధ్వి తేజ్ ఇమ్మడి, సంతోష్ రావు, ఎన్టీపీసీ, సెకీ తదితర సంస్థలకు సంబంధించిన ఉన్నతాధికారులు హాజరవుతారని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో స్టేట్ ఎలెక్ట్రిసిటీ ప్లాన్ ఆమోదం కోసం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఛైర్మన్ అనుమతితో ఇంకా ఏమైనా ఇతర అంశాలు చర్చించ వచ్చని ఏపీ ట్రాన్స్కో సీఎండీ, స్టేట్ కో-ఆర్డినేషన్ ఫోరమ్ మెంబర్ కన్వీనర్ పేర్కొన్నారు.

## అగ్నివీర్ ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ

**అనంతపురం, అక్టోబర్ 19 ప్రభాతవార్త బ్యూరో** ఆర్మీ రిక్రూటింగ్ ఆఫీస్, అగ్నివీర్ జనరల్ డ్యూటీ, అగ్నివీర్ టెక్నికల్, అగ్నివీర్ ఆఫీస్ అసిస్టెంట్/స్టోర్ కీపర్ టెక్నికల్, అగ్నివీర్ 10వ ట్రేడ్స్‌మన్, అగ్నివీర్ 8వ ట్రేడ్స్‌మన్ సంబంధించి నవంబర్ 10 నుండి 15వతేదీ వరకు గుంటూరు డిఎస్ఎ స్టేడియంలో కడప రిక్రూట్‌మెంట్ ర్యాలీ నిర్వహించనున్నారు. అగ్నివీర్ ట్రేడ్స్‌మన్ 8వ తరగతి ఉత్తీర్ణత, సబ్జెక్ట్ ర్యాలీకి అడ్మిట్ కార్డులు పొందిన కర్నూల్, శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు. అనంతపురం, వైఎస్ఆర్ కడప, గుంటూరు, ప్రకాశం, చిత్తూరు. బాపట్ల, పల్నాడు, నంద్యాల, తిరుపతి, అన్నమయ్య, సత్యసాయి జిల్లాల అభ్యర్థులు తప్పనిసరిగా తీసుకరావాలన్నారు. వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయబడిన 12 ఫిబ్రవరి 2024 నాటి ర్యాలీ నోటిఫికేషన్ ప్రకారం ర్యాలీ సైట్‌కు సంబంధించిన అన్ని పత్రాలు, రిక్రూట్‌మెంట్ ప్రక్రియ పూర్తిగా ఆటోమెటిక్, ఫెయిర్, పారదర్శకంగా వుంటుందని, అభ్యర్థులు ఎవరైనా ఉత్తీర్ణత సాధించడానికి లేదా నమోదు చేసుకోవడానికి సహాయం చేయగలరని క్లెయిమ్ చేసి టౌట్స్/మోసగాళ్ల నుండి జాగ్రత్తగా వుండాలి, హార్డ్‌వర్క్, ప్రిపరేషన్ మాత్రమే మెరిట్ ప్రకారం వారి ఎంపికను నిర్ధారిస్తుంది. టౌట్‌లు, ఏజెంట్లకు ఎలాంటి పాత్ర వుండదు. అభ్యర్థులు అటువంటి ఏజెంట్లు/ఏజెన్సీల ద్వారా ఆకర్షించబడవద్దని సూచించారు.



ఐఐటిలో మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటేశ్వరన్

# తిరుపతి జిల్లా విజన్ డాక్యుమెంట్ తయారీలో గ్రోత్ 15శాతం ఉండాలి

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 19 ప్రభాతవార్త:** స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్ తయారిలో జిల్లా గ్రోత్‌రేట్ 15శాతం పైన ఉండేలా ఇంజనీర్లతో ఆచరణాత్మక జిల్లా ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వరన్ అన్నారు. శనివారం ఏర్పేడులోని తిరుపతి ఐఐటిలో జిల్లా కలెక్టర్ ప్రముఖ యనివర్శిటీలు విషయ పరిజ్ఞానం ఉన్న నిష్ణాతులతో సమావేశం నిర్వహించారు. ప్రముఖుల సూచనలు ఎంతో అమూల్యమైనవని అవి ఫలవంతమైన జిల్లా విజన్ డ్యాక్యుమెంట్ తయారికి ఎంతగానో ఉపయోగపడతాయని జిల్లా కలెక్టర్ అభిప్రా యపడ్డారు. కన్సల్టెటివ్ వర్క్ షాప్‌ను డైరెక్టర్ సత్యనారాయణ సారథ్యంలో 'మేథో మథనం' నిర్వహించారు.

**ఆచరణాత్మక జిల్లా విజన్ డాక్యుమెంట్ తయారు చేయాలి: కలెక్టర్:** శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని ఏర్పేడు పుణ్యక్షేత్రంలో ఏర్పడ్డ తిరుపతి ఐఐటిలో ఏర్పాటు చేసిన విజన్ 2047 కు సంబందించి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వరన్ మాట్లాడుతూ జిల్లా గ్రోత్‌రేట్‌ను 15శాతానికి తగ్గకుండా మన జిల్లా పొటెన్షియల్ గ్రోత్ రేట్ ఉండేలా పలు అంశాలపైన పర్యాటక ఆతిధ్య రంగం, విద్యా, పరిశ్రమలు, మ్యానుఎ ఫ్యాక్చరింగ్ యూనిట్స్ ప్రమోషన్,ఎలక్ట్రానిక్ హాబ్‌గా ఇన్‌ఫ్రాక్చర్,లిథియం బ్యాటరీ, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు జిల్లా లోని వెంకటగిరి చీరలు, శ్రీకాళహస్తి కలంకారి ఎంతగానో ప్రసిద్ది చెందినవని తదితర అంశాలపై నిపుణులు ఇచ్చిన సలహాలు పూర్తి స్థాయిలో ఆచరణాత్మక జిల్లా విజన్ డాక్యుమెంట్ తయారికి ఎంతగానో ఉయపోగపడతాయని కలెక్టర్ వెంకటేశ్వరన్

**ఐఐటిలో కన్సల్టేటివ్ వర్క్ షాప్‌లో కలెక్టర్ వెంకటేశ్వరన్**

అన్నారు. మైన్ టూరిజం, స్పిరిచ్యువల్ టూరిజం, లీజర్ టూరిజం, జిల్లాలోని ట్రెక్కింగ్, జలపాతాలు, పులికాట్ లేక్, పులికాట్ బర్డ్ అభయ్యారణ్యంలో ఫ్లేమింగో పక్షులు ఎంతగానో ఆకట్టుకుంటున్నాయన్నారు. నేలపట్టు అభయారణ్యం గ్రే ఫెలికాన్ తదితర వలస పక్షులు ప్రకృతి ప్రేమికులకు కనువిందు చేస్తున్నామని ఇరకందీవి, హిస్తారికల్ చంద్రగిరి కోట వంటివి పర్యటకంగా ఎంతగానో మెరుగైన అవకాశాలున్నాయని తెలిపారు. పలువురు నిపుణులు పై అంశాలపై మాట్లాడుతూ ఉత్పత్తి చేసిన వాటికి మార్కెటింగ్ లింకేజ్ ఉండాలని కోరారు. జిల్లా వెబ్‌సెట్‌లో పూర్తి సమాచారం అందుబాటులో ఉండేలా చూడాలని సూచించిన మేరకు మరింత అభివృద్ధి చేస్తామని కలెక్టర్ తెలిపారు.ప్రభుత్వం వ్యవసాయంపై పూర్తి స్థాయి రైతులకు అవగాహన కల్పిస్తూ వారికి వ్యవసాయశాఖ అధికారులు అందుబాటులో ఉంటూ సూచనలు సలహాలు అందిస్తారని తెలిపారు.

**పరిశ్రమల ఏర్పాటుకు సాంకేతిక నైపుణ్యం అవసరం:** ఐఐఐటి డైరెక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ పరిశ్రమల అవసరాలకు సరిపడా టెక్నికల్ నైపుణ్యం ఎందులో అవసరమో వాటిని గుర్తించి అందులో నిపుణులను తయారు చేసేలా కృషి చేయాల్సి ఉందన్నారు.కళాశాలలకు పరిశ్రమలకు లింకేజెస్ అవసరం అని అభిప్రాయపడ్డారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాల ద్వారా పరిశ్రమల అవసరాల మేరకు నిపుణులను తయారు చేయాల్సి ఉంటుందన్నారు. అలాగే గ్రామాలు, విద్యాసంస్థలకు లింకేజ్ చేయటం ద్వారా ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని డైరెక్టర్ సత్యనారాయణ వివరించారు.ఈ కార్యక్రమాల్లో అసిస్టెంట్ ప్రొఫేసర్ అరవింద్‌కుమార్‌పాండే, రాహుల్ సిరోహి, చంద్రశేఖర్, హేమంత్‌కుమార్, ఉమాశంకర్, సత్య, క్రియా యూనివర్శిటి సిఎఓ నాగరాజారామారావు, విసి మోహన్ బాబు యూనివర్శిటి వైస్ చాన్సలర్, పద్మావతి మహిళా యూనివర్శిటి వైస్ ఛాన్సలర్ ఉమా, ఎస్‌వి యూనివర్శిటి విసి అప్పారావు, ఐజర్ డైరెక్టర్ అనిల్‌కుమార్, ఎస్ఆర్‌సి యూనివర్శిటీ బలరామన్,రజని, త్రిపుర సుందరి, కే.త్రిపాఠి, శ్రీకాళహస్తి ఆర్‌డిఓ భానుప్రకాష్‌రెడ్డి, జిల్లా ప్రణాళికా అధికారి వెంకటేశ్వరులన, జిలాన్ల తదితరులు పాల్గొన్నారు.

# బాలికకు నిప్పంటించిన యువకుడు

## ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్న బాలిక

## ఘటనపై దర్యాప్తు చేస్తున్న ఎస్పీ



విలేకరులతో మాట్లాడుతున్న ఎస్పీ

**బద్వేలు , అక్టోబర్ 19 ప్రభాతవార్త:** కడప జిల్లా , గోపవరం మండలం సెంచురీ ప్లైవుడ్ పరిశ్రమ సమీపంలోని అటవి ప్రాంతంలో దస్తగిరమ్మ అనే మైనర్ బాలికకు నిప్పంటించిన ఘటన శనివారం చోటు చేసుకుంది. వివరాలలోకెళితే బద్వేలు పట్టణంలోని రామాంజనేయనగర్‌కు చెందిన దస్తగిరమ్మ పట్టణంలోని ఓ ప్రైవేటు కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతోంది. అదేవీధికి చెందిన విఘ్నేష్ అనే యువకుడితో కొన్ని సంవత్సరాల నుంచి పరిచయముంది. కొన్ని నెలల క్రితం విఘ్నేష్ మరో అమ్మాయిని ప్రేమ వివాహం చేసుకున్నాడు. ఈ మధ్యకాలంలో దస్తగిరమ్మతో మాట్లాడి నేను పెళ్లి చేసుకున్న మాట వాస్తవమే ఆమెను వదిలేస్తాను, నువ్వురావాలని పట్టుబట్టినట్లు దస్తగిరమ్మ తన వాంగ్మూలంలో తెలిపింది. ఈ మధ్య తరచూ దస్తగిరమ్మతో మాట్లాడుతూ రమ్మని చెప్పేవాడని, శుక్రవారం సాయంత్రం ఫోన్ చేసి శనివారం కలవాలని తెలిపాడు. ఈ మేరకు దస్తగిరమ్మ శనివారం ఉదయం 11 గంటల సమయంలో ఆటో తీసుకుని వెళ్లి పాలిటెక్నిక్ కళాశాల వద్ద విఘ్నేష్‌ను ఎక్కించుకుని ఇరువురు సెంచరీ ప్లైవుడ్ సమీపంలోని అటవి ప్రాంతంలోకి వెళ్లారు. వీరిరువురి మధ్య ఎలాంటి సంఘటన చోటు చేసుకుందో తెలియదు గాని కొంతసేపటి తర్వాత అక్కడినుంచి అరుపులు వినిపించడంతో సెంచరీప్లైవుడ్‌లో పనిచేసే కొంతమంది అక్కడికి వెళ్లి పరిశీలించగా దస్తగిరమ్మ కాలుతూ మంటల్లో ఉంది. వెంటనే మంటలు ఆర్పి పోలీసులకు సమాచారం ఇచ్చారు. హుటాహుటీన పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని బద్వేలు ప్రభుత్వాసుపత్రికి తరలించగా తనకు విఘ్నేష్ నిప్పంటించి నట్లు పోలీసులకు ఇచ్చిన వాంగ్మూలంలో తెలిపింది. ఈ మేరకు బాలిక పరిస్థితి విషమంగా ఉండడంతో కడప రిమ్స్‌కు తరలించారు. 80 శాతం గాయాలతో ప్రాణాలతో కొట్టుమిట్టాడుతోందని బాలిక బంధువులు తెలిపారు. విషయం తెలుసుకున్న వెంటనే ఎస్పీ హర్షవర్ధన్‌రాజు బద్వేలుకు చేరుకుని సంఘటనపై ఆరా తీశారు. అలాగే ఘటనా స్థలాన్ని పరిశీలించారు. పోలీసు ఉన్నతాధికారులతో చర్చించారు. సెంచురీ ప్లైవుడ్ సమీపంలో దస్తగిరమ్మపై జరిగిన ఘటన గురించి ఎస్పీ హర్షవర్ధన్ రాజు మాట్లాడుతూ ఇంటర్మీడియట్ చదువుతున్న దస్తగిరమ్మను విఘ్నేష్ అనే వ్యక్తి అడవిలోకి తీసుకెళ్లి నిప్పంటించిన విషయంపై ఆరా తీస్తున్నామన్నారు. ఈ ఘటనలో అతను మాత్రమే ఉన్నాడా, ఇంకెవరైనా ఉన్నారా అనేది తేలాల్సి ఉందన్నారు. నిందితుడి కోసం 4 పోలీసు బృందాలుగా గాలింపు చర్యలు చేపట్టినట్లు , త్వరలో పూర్తి వివరాలు తెలియజేస్తామన్నారు. ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఆరా : ఇంటర్మీడియట్ విద్యార్థి దస్తగిరమ్మపై నిప్పంటించిన ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఆరాతీశారు. విద్యార్థినికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. అలాగే ఘటనకు పాల్పడిన నిందితుడిని అరెస్టు చేయాలని ఎస్పీకి ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం.



వర్చువల్ సమావేశంలో సీఎస్ నీరబ్‌కుమార్

## అమరావతి డ్రోన్ సమ్మిట్-2024 కోసం విస్తృత ఏర్పాట్లు

**విజయవాడ అక్టోబరు 19 ప్రభాతవార్త ప్రతినిధి:** ఈ నెల 22,23 తేదీల్లో మంగళగిరి సీకే కన్వెన్షన్‌లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న అమరావతి డ్రోన్ సమ్మిట్ 2024 విజయవంతానికి విస్తృతమైన ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈమేరకు డ్రోన్ సమ్మిట్ ఏర్పాట్లపై శుక్రవారం రాష్ట్ర సచివాలయం నుండి వివిధ శాఖల కార్యదర్శులు, ఎన్టీఆర్, కృష్ణా ,గుంటూరు జిలాల్లల కలెక్టర్లు, ఎస్పీలు, జేసీలు, విజయవాడ నగర పోలీస్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా కేంద్ర పౌర విమానయాన శాఖ సహకారంతో డ్రోన్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా కాన్ఫరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ సమన్వయంతో ఆంధ్రప్రదేశ్ డ్రోన్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో తొలిసారిగా పెద్ద ఎత్తున డ్రోన్ సమ్మిట్‌ను నిర్వహించడం జరుగుతోందని అన్నారు. కావున ఈ రెండు రోజుల డ్రోన్ సమ్మిట్‌ను పూర్తిగా విజయవంతం చేసేందుకు వివిధ శాఖల కార్యదర్శులు వెంటనే సదస్సు ప్రాంతాన్ని పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సదస్సుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన 400 మంది వరకు వక్తలు ,ప్రతినిదులు, పాల్గొంటారన్నారు.

# తిరుమల సమాచారం

## నవంబర్ 4నుండి కార్తీకమాస ప్రత్యేక అభిషేకాలు

### - కపిలేశ్వరస్వామి ఆలయం ముస్తాబు



**తిరుమల,అక్టోబర్ 19ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్ర కార్తీకమాసం సందర్భంగా తిరుపతి కపిలేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించనున్నారు. నవంబర్ 4వతేదీ నుండి కార్తీకమాసం సోమవారాలు ప్రారంభమవుతున్నాయి. నవంబర్ 4,11,18,25తేదీలు కార్తీకమాస సోమవారాలు కావడంతో తెల్లవారుజామున 2గంటలకు సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి అభిషేకం నిర్వహిస్తారు. ఉదయం 5గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు ,సాయంత్రం 4.30గంటల నుండి రాత్రి 9గంటల వరకు భక్తులకు దర్శనం కల్పిస్తారు. మధ్యాహ్నం2.30గంటల నుండి సాయంత్రం 4.30గంటల వరకు అభిషేకం, సహస్రనామార్చన నిర్వహించనున్నారు. డిసెంబర్ 1న మధ్యాహ్నం 12గంటల నుండి 1గంట వరకు చండికేశ్వరస్వామికి అభిషేకం, త్రిశూల స్నానం జరుగుతుంది. సాయంత్రం 6గంటలకు లక్షదీపారాధన, పంచమూర్తులు విఘ్నేశ్వరస్వామి, వల్లీదేవసేనసమేత సుబ్రమణ్యస్వామి, కపిలేశ్వరస్వామి, కామాక్షిఅమ్మవారు, చండికేశ్వరస్వామికి ఆరాధన నిర్వహిస్తారు. ఆ తరువాత పంచమూర్తులను పురవీధుల్లో ఊరేగిస్తారు. కార్తీకమాసంలో కపిలేశ్వరస్వామిని ఆవు పాలతో అభిషేకించి,జాజిపూలతో అర్చించినట్లయితే శివస్థానాన్ని పొందుతారని పురాణప్రశస్తి.

## శ్రీవారి దర్శనంతో మనసు సంతోషం

### - సఫాయీ కర్మచారీస్ కమిషన్ ఛైర్మన్ వెంకటేశన్



**తిరుమల,అక్టోబర్ 19ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనంతో మనసు ఎంతో ఆనందంగా ఉందని, అందరికీ మంచి జరగాలని స్వామివారిని వేడుకున్నట్లు జాతీయ సఫారీస్‌కరమచారీస్ కమిషన్ ఛైర్మన్ వెంకటేశన్ హోనార్బుల్‌తెలిపారు. శనివారం ఉదయం ఆయన రుమలకు వచ్చి విఐపి బ్రేక్‌లో స్వామివారి దర్శనం చేసుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని నాశనం చేశారు!

## - వైఎస్సార్సీని తీవ్రంగా విమర్శించిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్



**విజయనగరం, అక్టోబరు 19 ప్రభాతవార్త ప్రతినిధి** ఐదేళ్ళ వైసీపీ పాలన రాష్ట్ర గ్రామీణ వ్యవస్థను సర్వ నాశనం చేసిందని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆరోపించారు. వైసీపీ పాలనలో గ్రామాల్లోని తాగునీటి సరఫరా, పారిశుద్ధ్య వ్యవస్థ నిర్వీర్యమైందని విమర్శించారు. జిల్లాలోని గుర్ల మండలం గుర్ల గ్రామంలో ప్రబలిన డయేరియా విషయంలో వైసీపీ నాయకులు చేస్తున్న విమర్శలు, ఆరోపణలపై ఆయన తీవ్రంగా స్పందించారు. ఈమేరకు శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గుర్ల గ్రామంలో డయేరియా గురించి ప్రతిపక్ష పార్టీలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని విమర్శించారు. పదే పదే అవాస్తవాలు చెబుతూ అబద్ధాని న్ని నిజమని నమ్మించే ప్రయత్నం చేస్తున్నారని ఆక్షేపించారు. గుర్లలో ప్రబలిన డయేరియాను అరికట్టేందుకు ప్రభుత్వం చేపట్టిన చర్యలను మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఈ సందర్భంగా వివరించారు. గ్రామంలో డయేరియా వ్యాధిని గుర్తించగానే ప్రభుత్వం అప్రమత్తమై నియంత్రించే దిశగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుందని ఆయన స్పష్టం చేశారు. సంబంధిత అధికారులందర్నీ గ్రామానికి పంపి వ్యాధి ప్రబలడానికి కారణాలను తెలుసుకున్నామన్నారు. ప్రత్యేక పారిశుధ్ధ్య కార్యక్రమాలు చేపట్టడంతో పాటు చీపురుపల్లి నుంచి ట్యాంకర్ల ద్వారా తాగునీటిని తెప్పించి సరఫరా చేశామన్నారు. 201 మందిలో డయేరియా లక్షణాలు కనిపించిన వెంటనే చికిత్స అందించామని, ప్రస్తుతం నలభై మంది మాత్రమే స్వల్ప లక్షణాలతో చికిత్స పొందుతున్నారని ఆయన వివరించారు. వీరిని కూడా ఆదివారం సాయంత్రం లోపు డిశ్చార్జ్ చేస్తామన్నారు. తాగునీటి పథకం నీటిని పరీక్ష చేయించామని, ఆ నీటిలో ఎలాంటి వ్యాధి కారకాలు లేవని నిర్ధారణ అయిందన్నారు. గ్రామంలో భూగర్భ జలాలు కలుషితం కావడం వల్లనే వ్యాధి వ్యాప్తి చెందినట్లుగా ప్రాథమికంగా గుర్తించామని ఆయన చెప్పారు. గ్రామంలోని 277 బోర్ల నీటి వాడకాన్ని నిలిపివేశామని, కొన్ని బోర్లకు విద్యుత్ సరఫరా కూడా నిలిపివేశామని స్పష్టం చేశారు. సుమారు 27 బోర్లలో నీరు కలుషితం అయినట్లు గుర్తించి వాటిని సూపర్ క్లోరినేషన్ చేశామని తెలిపారు. గుర్ల గ్రామంలో సంభవించిన మరణాలకు కేవలం డయేరియానే కారణం కాదని, ఇతరత్రా వ్యాధులతో జరిగినవేనని ఆయన స్పష్టం చేశారు. మొత్తం ఎనిమిది మంది మరణించారని, అయితే వీరిలో కేవలం ఒక్కరు మాత్రమే డయేరియాతో మరణించారని, మిగిలిన ఏడుగురు ఇతర అనారోగ్య కారణాల వలన మృతి చెందారని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ విస్పష్టంగా పేర్కొన్నారు. జలజీవన్ మిషన్ కింద కేంద్ర ప్రభుత్వం పధ్నాలుగు వేల కోట్లు మంజూరు చేస్తే గత ప్రభుత్వం దీనిలో కేవలం మూడు వేల కోట్లు మాత్రమే ఖర్చు చేసిందని విమర్శించారు. చెత్త పన్ను వేసి కూడా రాష్ట్రవ్యాప్తంగా సుమారు ఎనభై వేల టన్నుల చెత్తను పేర్చారని, దీని వలన వ్యాధులు ప్రబలుతున్నాయని ఆయన అన్నారు.

# డిఎంహెచ్ఓ కార్యాలయంపై విజిలెన్స్ పంజా

## - 2019 నుండి 2024 వరకు నియమించిన ఉద్యోగాలపై విచారణ

## - రికార్డులు సీజ్ చేసి పట్టుకెళ్లిన విజిలెన్స్ అధికారులు

**చిత్తూరు, అక్టోబర్ 19 ప్రభాతవార్త:** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంపై విజిలెన్స్ అధికా రులు పంజా విసిరారు. గత ప్రభుత్వ హయాం లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉద్యోగ నియామ కాలపై విజిలెన్స్ విచారణ ముమ్మరం చేసింది. జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో జరిగిన ఉద్యోగ అక్రమాలపై విజిలెన్స్ విచారణ ప్రారంభం కావడంతో అప్పట్లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో కీలకమైన ప్రదేశాల్లో విధులు నిర్వర్తించిన అధికారులు, సిబ్బందికి ఈ వ్యవహారం మెడకు చుట్టుకోనుంది. గత ప్రభుత్వ హయాంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో చేపట్టిన ఉద్యోగ నియామకాలపై విచారించి నివేదిక ఇవ్వాలని ఇటీవల ప్రభుత్వం విజిలెన్స్ అధికారులను ఆదేశించిన విషయం విదితమే. ఈ మేరకు విజిలెన్స్ అధికారులు రంగంలోకి దిగారు. 2019 నుండి 2024 సంవత్సరం వరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో సుమారు 600 ఉద్యో గాలు మేరకు అధికారులు ఇచ్చారు. అప్పట్లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా విధులు నిర్వర్తించిన ఓ అధికారి అక్రమంగా ఉద్యోగాలు ఇవ్వడానికి నిరాకరిస్తే ఆయనను సెలవుపై వెళ్ళాలని ఒత్తిడి తీసకువచ్చి తమకు అను కూలంగా వున్న అధికారికి డిఎంహెచ్ఓ కుర్చీలో కూర్చొబెట్టి అనర్హులైన వారికి ఉద్యోగాలు ఇప్పించినట్లు అప్పట్లోనే ఆరోపణలు తీవ్రంగా వుండేవి. జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో ముఖ్యంగా స్టాఫ్ నర్సుల నియామకాలకు సంబంధించి ఎలాంటి రోస్టర్ పాటించకుండా, మార్కులతో నిమిత్తం లేకుండా, ఎలాంటి ఇంటర్వ్యూలు నిర్వహించకుండా పోస్టింగ్‌లు ఇవ్వడం అప్ప ట్లోనే దూమారం లేపింది. ఇదే తరహాలో పారా మెడికల్, ల్యాబ్ టెక్నిషియన్లు, ఆఫీసు సబార్డినేట్ల నియామకాల్లో సైతం భారీగా అక్రమాలు జరిగాయని అప్పట్లోనే వార్తలు వచ్చాయిఈ వ్యవహారంపై అప్పట్లోనే విచారణ నిర్వహించి తప్పులు చేసిన వారిపై చర్యలు తీసుకుని అర్హులకు ఉద్యోగాలు ఇచ్చివుంటే బాగుండేది. అయితే అప్పట్లో విధులు నిర్వ ర్తించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పోస్టిం గ్స్ విషయంలో అన్ని తానై వ్యవహరించారు. అలాగే జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో అప్పట్లో ఎటగా విధులు నిర్వర్తించిన అధికారి, అప్పట్లో డిసిహెచ్ఎస్‌గా విధులు నిర్వర్తించిన డాక్టర్‌తో పాటు అప్పట్లో డిఎంహెచ్ఓగా విధులు నిర్వర్తించిన అధికారికు విజిలెన్స్ అధికారులు విచారణకు హాజరు కావాలని నోటీసులు జారీ చేశారు. ఈ మేరకు ఉద్యోగుల నియామక కుంభకోణంలో విజిలెన్స్ అధికారులు విచారణ ముమ్మరం చేశారు.

VISAKHAPATNAM METROPOLITAN REGION DEVELOPMENT AUTHORITY

VMRDA

'e' Procurement Tender Notice

VMRDA invites the following Tender on 'e'-Procurement Platform


| Sl. No. | Tender Notice Nos. | ECV in Rs. | Last Date & Time |
|---|---|---|---|
| 1 | 15/2024-25/EE-VIII/VMRDA, Dt. 15-10-2024 | 20,59,716/- | 02-11-2024-3.30 P.M. |
| 2 | 16/2024-25/EE-VIII/VMRDA, Dt. 15-10-2024 | 12,95,442/- | 02-11-2024-3.30 P.M. |
| 3 | 17/2024-25/EE-VIII/VMRDA, Dt. 15-10-2024 | 9,74,234/- | 02-11-2024-3.30 P.M. |

For details Logon to www.apeprocurement.gov.in

Sd/-Metropolitan Commissioner, VMRDA

# డయేరియా మరణాలు ముమ్మాటికీ ప్రభుత్వ వైఫల్యమే

## - మాజీ మంత్రి సీదిరి అప్పల రాజు



**గుర్ల (విజయనగరం జిల్లా) అక్టోబర్ 19 ప్రభాతవార్త :** గుర్లలో డయేరియా వ్యాధి మరణాలు ముమ్మాటికీ ప్రభుత్వ వైఫల్యమేనని మాజీ మంత్రి సిదిరి అప్పలరాజు, జిల్లా పరిషత్ ఛైర్మన్ చిన్న శ్రీను ఆరోపించారు. గుర్ల గ్రామంలో గత వారం రోజులుగా వ్యాధి ప్రబలి వరస మరణాలు సంభవిస్తున్న నేపథ్యంలో వారు శనివారం గ్రామంలో వైద్య శిబిరాన్ని సందర్శించి బాధితులకు అందుతున్న వైద్య సదుపాయాలు గురించి రోగులతో, వైద్యాధికారులతో మాట్లాడి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ రోగులకు అందుతున్న వైద్య సదుపాయాలు తమకు దిగ్భ్రాంతి కలిగించేలా ఉన్నాయన్నారు. రోగులకు బెడ్లు లేకుండా బెంచీలపై వైద్యం అందించడం చూసి నివ్వెరపోయామన్నారు. గ్రామంలో డయేరియాతో 11 మంది మరణించడం తమకెంతో బాధ కలిగించిందన్నారు. ఇలాంటి విషమ పరిస్థితి ఉన్నప్పుడు ఐటి శాఖ మంత్రి నారా లోకేష్, ఆరోగ్యశాఖ మంత్రి, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కనీసం ఇక్కడ ఏం జరుగుతోందో చూసిన పాపాన పోలేదని దుయ్యబట్టారు. ప్రభుత్వానికి మద్యం, ఇసుక పాలసీపై ఉన్న శ్రద్ధ ప్రజారోగ్యంపై లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నేతలు శీర అప్పలనాయుడు, పొట్నూరు సన్యాసినాయుడు, బెల్లాన బంగారునాయుడు, తోట తిరుపతిరావు, బొల్లమని, జమ్ము స్వామినాయుడు తదితరులు పాల్గొన్నారు.

pnb Housing Finance Limited Ghar Ki Baat

నమోదిత కార్యాలయం: 9వ అంతస్తు, అంతరిక్ష భవన్, 22 కె.జి. మార్గ్, న్యూఢిల్లీ-110001, ఫోన్లు: 011-23357171, 23357172, 23705414, వెబ్‌సైట్: www.pnbhousing.com

ఇందిరానగర్ బ్రాంచి: PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, #130/1, 1వ మెయిన్ రోడ్, దొమ్మలూర్ 2వ స్టేజ్, 2వ ఫేజ్, ఇందిరానగర్, బెంగళూరు-560071.

తేదీనాటికి సవరించిన విధంగా సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క రూల్ 3(1)తో చదువబడే, సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 యొక్క చాప్టర్ III యొక్క సెక్షన్ 13(2) క్రింద ప్రకటన

[illegible]

| రుణ అకౌంట్ | రుణగ్రహీత & సహ-రుణగ్రహీత(లు) పేరు/చిరునామా | హామీదారు(లు) పేరు & చిరునామా | తనఖా పెట్టిన ఆస్తి | డిమాండు నోటీసు తేదీ | డిమాండ్ నోటీసు తేదీ నాటికి O/s మొత్తం |
|---|---|---|---|---|---|
| HOU/B LRI/03 23/110 0382 B.O. ఇందిరా నగర్ | శ్రీ ఉండమట్ల నరసింహా మూర్తి S/o. శ్రీ వీర వెంకట సత్యనారాయణ, నం.17, 3వ క్రాస్, దొడ్డ దాసున్న లేఅవుట్, 4వ క్రాస్, ప్రకృతి లేఅవుట్, హెన్నూర్, బెంగళూరు-560043. వద్ద కూడా: నం.1-14, పెద్ద శెట్టిబలిజ వీధి, రామచంద్రాపురం మండలం, వెల్ల, తూర్పుగోదావరి, ఆంధ్రప్రదేశ్- 533255, M/s. నియోనూ బిజినెస్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, నం.29/19, 12వ మెయిన్ రోడ్, 1వ బ్లాక్, రాజాజీ నగర్, బెంగళూరు-560010, నం.సి-3, 2వ అంతస్తు, సాయి మెడోస్, కొత్త హొరమావు గ్రామం, ఎలహంక, బెంగళూరు-560092. | శ్రీ మాధవ కృష్ణ చిరుకూరి నం.357/1, ప్రభాకర్ రెడ్డి లేఅవుట్, గంగా బ్లాక్, బిట్లాథ్-అనపూర్ణ, బేగూర్, బెంగళూరు-560068. వద్ద కూడా: నం.3/20, మండలం కేశవరం, తూర్పు గోదావరి, ఆంధ్రప్రదేశ్- 533341. | [illegible] | 07/10/2024 | రూ. 97,87,356/- (రూపాయలు తొంభై ఏడు లక్షల ఎనభై ఏడు వేల మూడు వందల యాభై ఆరు మాత్రమే) 07/10/2024 నాటికి బకాయి |

ప్రదేశం: ఇందిరానగర్, తేది: 19.10.2024

అధీకృత అధికారి, (M/s. PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్.)

# దేవీచౌక్ కనకదుర్గమ్మ ఆలయ అభివృద్ధికి కోటి రూపాయలు విరాళం



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అక్టోబర్ 19, ప్రభాతవార్త: గోకవరం దేవిచౌక్ శ్రీ కనకదుర్గమ్మ ఆలయం వద్ద తొమ్మిది రోజులు పాటు నిర్వహించిన నవరాత్రి ఉత్స వాలు ఎంతో ఘనంగా జరిగాయని, ఆలయ అభివృద్ధికి దాదాపు కోటి రూపాయలు విరాళం అందజేయడం జరిగిందని, విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు తెలిపారు. స్థానిక దేవిచౌక్ ఆలయం వద్ద నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కనకదుర్గ అమ్మవారి మహిమలు చాలా గొప్పవన్నారు. అమ్మవారి ప్రతీ కార్యక్రమం కూడా ఎంతో వైభవంగా నిర్వహించడం జరిగిందన్నారు. భక్తులు కూడా తండోపతండాలుగా హాజరయ్యారని, ఇటీవలే భక్తులు ఇచ్చిన ఏడు లక్షల విరాళంతో పాటు తాను 14 లక్షలు విరాళం ఇచ్చి 21 లక్షల రూపాయలతో అమ్మవారికి స్వర్ణ కిరీటం, తాడు, మంగళ సూత్రం చేయించడం జరిగిందన్నారు. అలాగే వచ్చే ఏడాది అమ్మవారికి 75 లక్షలు వ్యయంతో బంగారు చీర, అస్తముద్రిక చేయించడానికి సంకల్పించామని, భక్తుల నుంచి కూడా విరాళాలు వస్తున్నాయన్నారు. గత ఏడాది అమ్మవారి రథం తయారీకి తాను 15 లక్షల రూపాయలు కమిటీకి అందజేశానని తెలిపారు. త్వరలోనే అత్యంత సుందరంగా రథం

### - అయ్యప్ప స్వాములకు 41 రోజుల పాటు మధ్యాహ్నం భోజనం ఏర్పాటు
### - విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన
అధ్యక్షుడు కంబాల శ్రీనివాసరావు

తయారవుతుందని పేర్కొన్నారు. అలాగే ధ్వజస్తంభం ఏర్పాటుకు కూడా 10 లక్షల రూపాయలు ఇవ్వడం జరిగిందన్నారు. అమ్మవారి ఉత్స వాలకు, అన్నసంతర్పణ, ప్రోగ్రామ్స్ నిర్వహించిన కళాకారులకు సుమారు 15 లక్షల రూపాయలు ఇవ్వడడం జరిగిందన్నారు. కనకదుర్గమ్మ వారి ఆలయానికి దాదాపు కోటి రూపాయల వరకు విరాళం ఇచ్చానని తెలిపారు. అలాగే వీరభద్ర గద్దెలోని దుర్గమ్మ ఆలయం వద్ద అన్న సంతర్పణకు లక్ష 70వేల రూపాయలు విరాళం అందజేసినట్లు తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు ఎంతో ఘనంగా అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించారన్నారు.

అలాగే గణపతి నవరాత్రులకు వివిధ మండపాలకు ఆరు లక్షల రూపాయలు విరాళం ఇచ్చానన్నారు. కుల మతాలకతీతంగా కష్టమని తన వద్దకు ఎవరు వచ్చిన వారికి సాయం చేసి తిరిగి పంపిస్తున్నానని అన్నారు. అలాగే గోకవరం మండలంలో అయ్యప్ప మాలధారణ చేపట్టిన స్వాములందరికీ 41 రోజులు పాటు స్థానిక సత్యకృష్ణ కళ్యాణ మండపం వద్ద ప్రతీరోజూ మధ్యాహ్నం భిక్ష కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నానని, బుధవారం నుంచి ఈ కార్యక్రమం ప్రారంభవుతుందన్నారు. అయ్యప్ప దీక్షలో పాల్గొని అన్న ప్రసాదాలు స్వీకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు మామిడి అయ్యప్ప, ఇనకోటి బాపన్న దొర, తామర్ల రాంబాబు, వరసాల ప్రసాద్, డాక్టర్ వల్లూరి జగన్నాథరావు శర్మ, కట్టా నుకేశ్వర విజయ కళ్యాణ్, దేవిచౌక్ సేవకులు తదితరులు పాల్గొన్నారు.

# దేవుని దర్శనాలకు ఢోకా లేదు!

### - ఇక వారంలో ఆరురోజులు సిఫార్సులే
### - ఎమ్మెల్యే లేఖలకు టిటిడిలో మరింత ప్రాధాన్యత

తిరుమల,అక్టోబర్ 19ప్రభాతవార్తప్రతినిధి: ప్రముఖుల దర్శనాలపై పెద్దగా స్పందించొద్దు....అతిగా దుబారా ఖర్చుచేయకండి అంటూ ఇటీవలే టిటిడి అధికారులకు మౌఖిక ఆదేశాలిచ్చిన సిఎం చంద్రబాబునాయుడు అందుకు భిన్నంగా ఎమ్మెల్యేల సిఫార్సు లేఖలకు ప్రాధాన్యతనివ్వాలని ఆలోచన చేయడం పై అటు భక్తుల్లోనూ ఇటు టిటిడిలోనూ భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. తిరుమలకు వచ్చే సామాన్యభక్తుల దర్శనాలకే అధిక ప్రాధాన్యతనివ్వాలని, సకల సౌకర్యాలు కల్పించాలని, భక్తులకు కనీస ఏర్పాట్లు ఉండాలని ఆదేశించిన ముఖ్యమంత్రి ఇప్పుడు ఎమ్మెల్యేల లేఖలపై దర్శనాలకు సిఫార్సులను మరింత పెంచడం దేనికి నిదర్శనమని భక్తుల్లో చర్చ మొదలైంది. సహజంగానే కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం అంటే సామాన్యభక్తులకు కష్టాలు తప్పవనే నానుడి ఉంది. విఐపిలకు సముచిత ప్రాధాన్యత ఉంటుందనే వాదనలు లేకపోలేదు. గతంలో వైసిపి ప్రభుత్వంలో కొందరు ఎమ్మెల్యేలు, మంత్రులు ఏకంగా తమవెంట నియోజకవర్గం ప్రజలను, తమకు కావలసిన వారిని, అనుచరగణాన్ని, బంధవుమిత్రులను పెద్దసంఖ్యలో దర్శనాలకు తమవెంట తీసుకురావడం విమర్శలకు తావిచ్చింది. అప్పట్లో ప్రతిపక్ష పార్టీగా ఉన్న ప్రస్తుతం అధికారంలో ఉన్న తెలుగుదేశం ప్రభుత్వం నేతలే పెదవివిరిచారు. మరీ ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తరువాత తాజాగా ఎమ్మెల్యేల సిఫార్సు లేఖలను వారంలో ఆరురోజులు అనుమతించాలని సూచాయప్రాయంగా ఎమ్మెల్యేలతో సిఎం చెప్పినట్లు గుప్పుమంటోంది. గతంలో వారంలో నాలుగురోజులు సోమవారం నుండి గురువారం వరకు మాత్రమే ప్రజాప్రతినిధుల లేఖలపై ,సిఫార్సు లేఖలపై భక్తులకు విఐపి బ్రేక్ దర్శనాలు, ఆర్జితసేవల దర్శనాల టిక్కెట్లు జారీచేసేవారు. వారాంతం, రద్దీవిపరీతంగా ఉంటుందనే కారణంతో శుక్ర,శని,ఆదివారాల్లో పూర్తిగా విఐపి బ్రేక్ దర్శనాలు జారీచేసేవారు కాదు. సిఫార్సు లేఖలు కూడా ప్రజాప్రతినిధులవేగాక హోదాలో ఉన్న ఉన్నతాధికారుల లేఖలు కూడా స్వీకరించరు. ఆ మూడురోజులు పూర్తిగా సామాన్యభక్తుల దర్శనాలకే సమయం కేటాయించేవారు. వారంలో శుక్రవారం రోజుమాత్రమే ప్రోటోకాల్ పేరుతో ప్రముఖులకు స్వామివారి దర్శనాలు కల్పించడం జరిగేది. ఆరోజు దేవదేవుడు శ్రీవేంకటేశ్వరస్వామి మూలవిరాట్టుకు అబిషేకసేవ జరుగుతుంది. ఈ సేవకు చాలాసమయం నిర్వహిస్తారు. ఆ తరువాత స్వామివారిని సర్వాలంకారుడ్ని చేసి భక్తులకు దర్శనం కల్పిస్తారు. ఇప్పుడు ఏకంగా ఆరురోజులు సిఫార్సు లేఖలు అనుమతివ్వడమంటే సామాన్యభక్తులకు ఇబ్బందులు కలిగించడమా? లేక సిఫార్సు లేఖలపై కేవలం పరిమితంగానే దర్శనాలకు టిక్కెట్లు జారీచేయడమా!అనేది స్పష్టత రావాల్సి ఉంది. ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేల నుండి ప్రజలు తమకు కావలసిన విఐపి బ్రేక్‌లకు సిఫార్సు లేఖలు తీసుకోవడానికి రెండునెలలు ముందుగానే తమతమ పేర్లు ఇస్తుంటారు. అదీ ఎమ్మెల్యేల దయాదాక్షిణ్యాలపై ఆధారపడిఉంటుంది.

ఇప్పటికే రోజువారీగా 85వేలమందికిపైగా భక్తులకు దర్శనాలు చేయిస్తున్న టిటిడి అధికారులు వారాంతంలో పూర్తిగా సామాన్యభక్తుల సంఖ్య అనూహ్యంగా 1.30లక్షలమంది వరకు కూడా చేరుకుంటుంది. ఇదేగాక వారాంతం పూర్తిగా సామాన్యభక్తుదే వెంకన్న ఆలయం అని తెలుస్తుంది. అంతేగాక ఇప్పుడు రోజువారీగా ఎమ్మెల్యే సిఫార్సు లేఖలపై రోజుకు ఆరులెక్కన సుపథం(300 రూపాయలు టిక్కెట్)దర్శనాలు కేటాయింపుకు సానుకూల దోరణి ఉందనేది ఎమ్మెల్యే అనుచరుల సమాచారం. మరీ సిఎం చంద్రబాబునాయుడు ఉత్తర్వులు రూపంలో ఆదేశాలు వెలువడితేగానీ పూర్తిస్థాయిలో శ్రీవారి దర్శనాలపై స్పష్టత ఉండదనేది టిటిడి వర్గాలు కూడా చెబుతున్నాయి.

# మైనర్ బాలికకు న్యాయం చేయాలి

### - రాష్ట్ర రజక సంఘం నేతలు షణ్ముగం, సిఆర్ మోహన్
### - నిందితుడిని కఠినంగా శిక్షించాలి..
### - బాధితురాలికి ప్రభుత్వం 50లక్షల సాయం అందించాలి!



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర నేతలు షణ్ముగం,సిఆర్ మోహన్

కుప్పం, అక్టోబర్ 19 ప్రభాతవార్త: చిత్తూరు జిల్లా శాంతిపురం మండలం శెట్టిగానికురుబూరు గ్రామంలో మాజీ వాలంటీర్ వెంకటాచలం చేతుల్లో మోసపోయిన మైనర్ బాలికకు పోలీసు అధికారులు న్యాయం చేయాలని రాష్ట్ర రజక సంఘం నాయకులు షణ్ముగం, సిఆర్ మోహన్ డిమాండ్ చేశారు. శనివారం కుప్పంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. పాఠశాలకు వెళ్తున్న మైనర్ బాలికను తొమ్మిది నెలలక్రితం దారిలో అడ్డుకాచి బలవంతంగా ఎత్తుకెళ్లి మాజీ వాలంటీర్ వెంకటాచలం బాలికపై అత్యాచారం చేశాడన్నారు. ఈ విషయం బయటకు చెబితే చంపేస్తానని హెచ్చరించడంలో బాలిక మిన్నకుండిపోయిందన్నారు. మరలా మరోమారు బాలిక ఇంటి వద్ద ఎవరూ లేని సమయంలో అత్యాచారం చేసి బాలికను గర్భవతిని చేశాడని పేర్కొన్నారు. ఇటీవల బాలిక కడుపునొప్పితో బాధపడుతుండగా తల్లిదండ్రులు ప్రశ్నించగా బాలిక జరిగిన విషయాన్ని తెలిపిందన్నారు. ఈవిషయంగా గ్రామపెద్దలను ఆ శ్రయిస్తే మూడు లక్షల రూపాయలు చెల్లిస్తాం ఊరు వదిలి వెళ్లిపోండి అంటూ బెదిరించడం దారుణమన్నారు. జరిగిన విషయంగా పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు బాధితులు వస్తే వారిని వెంటపడి బెదిరించారన్నారు. ఈ విషయంలో నిందితుడిపై చర్యలు తీసుకోవాలని డిఎస్పీ పార్థసారథిని రజక సంఘం నేతలు కోరగా నిందితుడిపై పోక్సో యాక్ట్ కింద కేసు నమోదు చేశారన్నారు. ప్రభుత్వం మైనర్ బాలికకు యాభై లక్షల ఆర్థికసాయం చేసి ఆదుకోవాలన్నారు. సమావేశంలో రజక సంఘం నేతలు రంగనాథ్, దయాకర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు. కాగా ఈ విషయంగా జిల్లా కలెక్టర్ స్పందించి బాలికను ఐసిడిఎస్ అధికారుల పర్యవేక్షణలో ఉంచాలని సోమవారం ఉదయం 10గంటలకు చిత్తూరు కలెక్టర్ కార్యాలయానికి రావాలని పేర్కొన్నారు.

# దుర్గమ్మకు కూచిపూడి బృందాల నృత్యనీరాజనం



కూచిపూడి నృత్యంతో అలరిస్తున్న కళాకారులు

ఇంద్రకీలాద్రి, అక్టోబర్ 19, ప్రభాత'వార్త' : దుర్గమ్మ ఆలయంలో కళావేదికపై శనివారం సుగమ్య శంకర్ బృందం, సిహెచ్ అజయ్‌కుమార్ బృందం, దువ్వి హేమసుందరరావు బృందం లు అందించిన కూచిపూడి నృత్యకార్యక్రమం భక్తులను అలరించింది.

### బిజెపి సభ్యత్వ నమోదు వేగం పెంచండి

హైదరాబాద్, అక్టోబరు 19 ప్రభాతవార్త: రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన సభ్యత్వ నమోదుపై నేతలు దృష్టిసారించాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, రాష్ట్ర ఇంచార్జ్ సునిల్ బన్సాల్ సూచించారు. శనివారం సభ్యత్వ నమోదుపై రాష్ట్ర కార్యాలయంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, సునిల్ బన్సాల్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యనేతలు పాల్గొన్నారు. సభ్య త్వ నమోదుపై అందరూ దృష్టి సారించాలన్నారు.

# బొబ్బిలిలో రోడ్డు ప్రమాదం

### ఇద్దరు మృతి.. మరో ఇద్దరికి తీవ్ర గాయాలు



బొబ్బిలి (విజయనగరం జిల్లా) అక్టోబరు 19 ప్రభాతవార్త :బొబ్బిలిలో శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందగా మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. బొబ్బిలి రైల్వే వంతెనపై జరిగిన ఈ ఘోర రోడ్డు ప్రమాదానికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. బొబ్బిలి మండలం మెట్టవలస గ్రామానికి చెందిన కర్రి సత్యనారాయణ(33) అనే వ్యక్తి తన కుమార్తెతో న్యూడిల్స్ తినేందుకు బొబ్బిలి వచ్చాడు. తిరుగు ప్రయాణంలో రైల్వే వంతెన వద్ద తమ గ్రామానికి చెందిన అరసాడ విశాల్, సింగారపు జస్వంత్ అనే విద్యార్థులను సత్యనారాయణ తన వాహనంపై ఎక్కించుకుని వెళుతుండగా రాయగడ నుంచి విశాఖ వెళుతున్న కంటైనర్ లారీ వెనుక నుంచి సత్యనారాయణ వాహనాన్ని బలంగా ఢీ కొట్టింది. లారీ చక్రాలు సత్యనారాయణ తలపై నుంచి దూసుకెళ్ళడంతో అతడు అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ సంఘటనలో తీవ్రంగా గాయపడిని అరసాడ విశాల ్‌ను చికిత్స నిమిత్తం విజయనగరం తీసుకు వస్తుంగా అతడు మార్గ మధ్యంలోనే తుది శ్వాస విడిచాడు. సత యనారాణ కుమార్తెతో పాటు జస్వంత్‌ను మెరుగైన చికిత్స కోసం విశాఖకు తరలించారు. కాగా ప్రమాదం జరిగిన తర్వాత కూడా లారీ డ్రైవర్ తన వాహనాన్ని ఆపకుండా సుమారు ఒక కిలోమీటరు వరకూ తీసుకెళ్ళాడు. ఈ సమయంలో సత్యనారాయణ ద్విచక్ర వాహనం లారీ కిందనే ఉండడం గమనార్హం. స్థానికులు స ్పందించి వెంబడించి మరీ లారీని ఆపారు. లారీ డ్రైవర్ బీహార్‌కు చెందిన హరిచరణ్ బిందేగా గుర్తించామని పోలీసులు తెలిపారు. ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు.

### పత్తి అమ్మకానికి వాట్సాప్‌లో స్లాట్ బుకింగ్

హైదరాబాద్, అక్టోబరు 19, ప్రభాతవార్త: పత్తి అమ్మకాలకు వాట్సాప్ టాప్ యాప్ రైతులకు అందుబాటులోకి వచ్చింది. మార్కెటింగ్ శాఖకు అనుసం ధానించిన ఈ యాప్‌లో తెలంగాణ వ్యాప్తంగా సిసిఐ కేంద్రాల వివరాలను అందుబాటులో ఉంచుతున్నారు. ఈ సదుపాయాన్ని తొలుత పైలట్ ప్రాజెక్టుగా నిర్మల్ మార్కెట్‌లో అమలు చేయనున్నారు. కాగా ప్రస్తు తం స్లాట్ బుకింగ్ సదుపాయం లేని జిల్లాల్లోని మార్కె ట్లలో కొనుగోలు ప్రక్రియవివరాలను రైతులు తెలుసు కునేందుకు వాట్సాప్ నెంబరును అదుబాటులోకి తీసుకొచ్చారు.

### కోర్టు తీర్పు వరకు గ్రూప్ 1 పరీక్ష వాయిదా వేస్తే తప్పేముంది: మాజీ మంత్రి కేటీఆర్

హైదరాబాద్ (తార్నాక), అక్టోబరు19 ప్రభాతవార్త: గ్రూప్ 1 పరీక్ష కొద్ది కాలం వాయిదా వేస్తే కొంపమునిగేది ఏమి లేదని ప్రభుత్వం ఈ విషయంలో మొండిగా వ్యవహరిస్తుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కే ఆర్ ఆరోపించారు. తార్నాక శనివారం ఐఐసీటీలో జరిగిన సదస్సుకు ప జరైన నందర్భంగా కేటీఆర్ మాటా ్లడుతూ జీవో నెం.29 వలన ఎస్సీ, ఎస్టీ, బీసీ,ఈడబ్ల్యూఎస్ వర్గాలకు చెందిన అభ్యర్థులు భారీగా నష్టాపో తారన్నారు. కేసీఆర్ హాయాంలో తీసుకొచ్చిన 95 శాతం లోకల్ రిజర్వేషన్‌ను తుంగలో తొక్కుతున్నా రన్నారు. తెలుగు మీడియా పుస్తకా లను కాకుండా వికీపీడియాను ప్రామాణికంగా తీసుకోవాలనే పద్దతి అర్థం లేని వాదనలన్నారు. గ్రూప్ 1అభ్యర్థులు నాలుగు రోజులుగా ఆం దోళన చేస్తున్నా పరీక్షలను ఎందుకు వాయిదా వేయడంలేదన్నారు. గతంలో రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి అశోక్‌నగర్‌కు వెళ్లి ప్రభుత్వం ఏర్పాటైన సంవత్సరంలోనే రెండు లోల ఉద్యోగాలు ఇస్తామని పొం కనాలు కొట్టారని నేడు కనీసం వారి మాటలకు పట్టించుకోలేని పరిస్థితి అన్నారు. బండి సంజయ్ ఏమి చదువుకున్నాడని గ్రూప్ 1 పరీక్షల గురించి మాట్లాడుతున్నాడని ఎద్దేవ చేశారు. శిఖండి రాజకీయాల్లో భా గంగా బండి సంజయ్‌ను ముందు పెట్టి గ్రూప్ 1 అభ్యర్థుల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. ప్రభుత్వం ఇప్పటికైన ముందుకు వచ్చి అభ్యర్థులతో చర్చలు జరుపాలని డిమాండ్ చేశారు.

# తెలంగాణ విద్యా కమిషన్‌కి సలహా కమిటీ ఏర్పాటు

### ఆరుగురు సభ్యులను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు, వారిలో నలుగురు విశ్రాంత ప్రొఫెసర్లు, ఇద్దరు విద్యారంగ నిపుణులు

హైదరాబాద్, అక్టోబరు 19, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగాన్ని బలోపేతం చేయడం కోసం రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ విద్యా కమిషన్‌ను ఏర్పాటు చేయగా కమిషన్‌కి సంబంధించి శనివారం అడ్వైజరీ కమిటీని ఏర్పాటు చేయడంతో కమిషన్ ఏర్పాటును పూర్తి చేసింది రాష్ట్ర ప్రభు త్వం. మొదట విద్యా కమిషన్‌ను ఏర్పాటు చేస్తు న్నట్టు ప్రకటించి.. అందుకు సంబంధించిన మార్గ దర్శకాలను సెప్టెంబర్ నెలలో జారీ చేసింది. ఆ తరువాత కమిషన్ ఛైర్మన్‌ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెల 18న(శుక్రవారం) కమిషన్‌కి సంబంధించి ముగ్గురు సభ్యులను నియమించిన రాష్ట్ర ప్రభుత్వం శనివారం అడ్వైజరీ కమిటీని ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణ విద్యా కమిషన్‌కి అడ్వై జరీ కమిటీలో ఆరుగురు సభ్యులను నియమిస్తూ విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం శనివారం మెమో నంబర్ 1367ను జారీ చేశారు. రాష్ట్రంలో తెలంగాణ విద్యాకమిషన్ ఏర్పాటు చేస్తూ సెప్టెంబర్ 3న జీవో ఎంఎస్ నంబర్ 27ను రాష్ట్ర సర్కార్ జారీ చేసింది. తరువాత సెప్టెంబర్ 6న కమిషన్ ఛైర్మన్‌గా విశ్రాంత ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళీని నియమిస్తూ జీవో ఆర్‌టీ నంబర్ 1192ను జారీ చేసింది. ఆ తరువాత శుక్రవారం కమిషన్‌కి ముగ్గురు సభ్య లను నియమిస్తూ జీవో ఆర్‌టీ నంబర్ 194ను జారీ చేశారు. శనివారం అడ్వైజరీ కమిటీ సభ్య లుగా ప్రొఫెసర్ జి హరగోపాల్‌ను, ప్రొఫెసర్ మురళీ మనోహర్, ప్రొఫెసర్ కె వెంకట నారా యణ, ప్రొఫెసర్ ఎస్ సుజాత, ఎంవీఎఫ్ నేష నల్ కన్వీనర్ ఆర్ వెంకట్‌రెడ్డి, యూనిసెఫ్‌కి చెం దిన విద్యారంగ నిపుణులు కెఎం శేషగిరీని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

తెలంగాణ విద్యా కమిషన్ ఛైర్మన్‌గా విశ్రాంత ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళీని నియమించిన ప్రభుత్వం ఇప్పుడు ముగ్గురు సభ్యులను నియమిస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. కమిషన్ సభ్యులుగా ప్రొఫెసర్ పిఎల్ విశ్వేశ్వర రావుతోపాటు చారగొండ వెంకటేష్, కె జ్యోత్స్న శివారెడ్డిని నియమిస్తూ విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం శుక్రవారం జీవో ఆర్‌టీ నంబర్ 194ను జారీచేశారు. రాష్ట్రంలోని ప్రీ ప్రైమరీ విద్యనుంచి ఉన్నత విద్య వరకు బలోపేతం చేయడం కోసం తెలంగాణ విద్యా కమిషన్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఇందుకు సంబంధించిన జీవో ఎంఎస్‌నంబర్ 27 ను విద్యశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం జారీ చేశారు. విద్యా కమిషన్‌లో ఛైర్మన్‌తోపాటు ముగ్గురు సభ్యులు ఉంటారు. విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి కమిషన్‌కి సభ్య కార్యదర్శిగా కొనసాగు తారు. కమిషన్ పదవి కాలం రెండేళ్లపాటు కొన సాగుతుంది. రాష్ట్రంలోని విద్యా వ్యవస్థలో విప్ల వాత్మకమైన మార్పులు తీసుకురావాలనే ఉద్దేశం తో కమిషన్‌ను ఏర్పాటు చేశారు.

# మూసీ రివర్ ఫ్రంట్‌పై ప్రజలను తప్పుదోవపట్టిస్తున్న కెటిఆర్, హరీష్‌లు

### తెలంగాణ అప్పులపై ఎల్‌బి స్టేడియంలో చర్చకు సిద్ధమా?హరీష్‌కు సవాల్
### బిఆర్ఎస్ పాలకుల అవినీతి అక్రమాలు రుజువు చేస్తా: మంత్రి జూపల్లి కృష్ణారావు

హైదరాబాద్, అక్టోబరు 19,ప్రభాతవార్త: మూసీ రివర్ ఫ్రంట్‌లో లక్షా యాభై వేల కోట్లు దోపిడి జరిగిందని ప్రజలను కెటిఆర్,హరీష్‌రావులు తప్పుదోవ పట్టిస్తున్నారని అబ్కారీ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆరోపించారు. శనివారం గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ కెసిఆర్,కెటిఆర్,హరీష్‌రావులు నీతిలేని మంత్రులు వాళ్ళే నిజాయితీగా పాలన అందిస్తామని అనడం హాస్యాస్పదం అని అన్నారు. తెలంగాణను మొత్తం దోచుకొంది వాళ్ళే ఇపుడు ఇస్టమన్ కలర్ లాగా బావబామ్మర్దులు రక్తికటిస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు.రాజకీయంగా దివాళా తీసింద్రు కనుక వారిని పట్టించుకోవాల్సి న అవసరం లేదని ఆయన కొట్టిపడేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రతిష్ఠను దిగజార్చడానికి హరీష్‌రావు కెటిఆర్‌లు మాట్లాడు తున్నారని ఆయన ఆరోపించారు. పదినెలలు అయినా ఇంకా ఓటమిని వాళ్ళు అంగీకరించినట్లులేదని ఆయన అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం 2016లో మూసి ఒడ్డు నుంచి 50మీటర్ల బఫర్‌జోన్‌గా జీవో నెంబర్ 7 విడుదల చేసిందని ఆయన గుర్తుచేశారు. కెసిఆర్ హైదరాబాద్‌ను డల్లాస్,లండన్, ఇస్తాంబుల్‌చేస్తా అన్నాడు హుస్సేన్ సాగర్‌లోని నీళ్ళను కొబ్బరినీళ్ళ వలే మార్చుతానని ఆయన అన్నారు. హైదరాబాద్‌ను మార్చాలనే కెటిఆర్ మాటలను మేం స్వాగతిస్తున్నామని కృష్ణా రావు ప్రకటిం చారు. మూసి రివర్‌ఫ్రంట్ డెవలప్ కావాల్సిందే మూసీ మురికి కూపం నుంచిపేదలకు విముక్తి కల్పించాల్సిందే అని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇంటికి వస్తా అంటూ హరీష్‌రావు చేసిన సవాల్‌ను నేను స్వీకరిస్తున్నాను హరీష్‌రావు సిఎం ఇంటికి రావాల్సి న అవసరంలేదు లాల్





శనివారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న ఆబ్కారీ మంత్రి జూపల్లి

బహుదూర్ స్టేడియంలో 50వేల మంది ప్రజల సమ క్షంలో చర్చచేద్దాం తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించినప్పుడు ఆదాయం ఎంత? అప్పులు ఎంత?? ఎవరెంత దోచుకున్నారు? చర్చచేద్దాం రండి అని ఆయన పిలుపునిచ్చారు. నాదగ్గర మొత్తం మీ అవినీతి పై ఆధారాలు ఉన్నాయి.నేను మీ అవినీతిని,అక్రమాలను, దోపిడిని రుజువు చేస్తాను అని ఆయన హెచ్చరించారు.

రేవంత్‌రెడ్డి ఢిల్లీకి కప్పం కడుతుండు అంటున్నావ్ కెసిఆర్ ఇతర రాష్ట్రాలకు ఇచ్చిన డబ్బులు ఎక్కడివి అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ఔదార్యంతో ఎమ్మెల్యే కూడా కాకుండా హరీష్‌రావు మంత్రి అయిండని జూపల్లి కృష్ణారావు తెలిపారు.

# ముంబైలో మంత్రులు ఉత్తమ్,సీతక్క

### మహారాష్ట్ర ఎన్నికలపై చర్చ

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,అక్టోబరు19: రాష్ట్ర పంచాయతీ రాజ్,గ్రామీణాభివృద్ధి శాఖమంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మహారాష్ట్రలోని ముంబాయికి వెళ్లారు. మహారాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కీలక నేతలతో భేటీ అయ్యారు. ముంబైలోని తిలక్ భవన్‌లో మహారాష్ట్ర కీలక నేతలతో సమావేశమయ్యారు. నవంబర్ 20న జరగనున్న మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలపై చర్చించారు. ప్రచారం,పోలింగ్ వంటి అంశాలపై చర్చించారు. ప్రజలను ఆకట్టుకునేందుకు చేయాల్సి న కార్యక్రమాలు వంటి వాటిపై చర్చించారు. ఏఐసిసి పరిశీలకుల హోదాలో సీతక్క,ఉత్తమ్‌లు సమీక్షించారు. ఈ సమీక్షలో మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల వార్ రూమ్ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే వంశీచందర్‌రెడ్డి, మాజీ సిఎంలు అశోక్ గెహలట్, భూపేష్ భగెల్, చన్నీ,పృథ్వీరాజ్ చవాన్,మహారాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ రమేష్ చన్నితల, మహారాష్ట్ర పిసిసి అధ్యక్షులు నానా పటోలే,ఎంపీ వర్షా గైక్వాడ్ తదితర సీనియర్ నేతలు పాల్గొన్నారు.

# ఢిల్లీ లిక్కర్ కేసు విచారణ నవంబరు 8కి వాయిదా

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,అక్టోబరు19: ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసు విచారణ సందర్భంగా బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు ముందు వర్చువల్‌గా హాజరయ్యారు. లిక్కర్ కేసులో సిబిఐ దాఖలు చేసిన చార్జ్‌షీట్‌పై రౌస్ ఎవిన్యూ కోర్టులో విచారణ జరిపింది. స్పెషల్ కోర్టు న్యాయమూర్తి కావేరి భవేజా విచారణ జరిపారు.

తదుపరి కేసు విచారణ నవంబర్ 8కి వాయిదా వేశారు. లిక్కర్ కేసు సిబిఐ చార్జ్‌షీట్‌పై జరిగిన విచారణకు వర్చువల్‌గా ఢిల్లీ మాజీ సిఎం అరవింద్ కేజ్రీవాల్,మాజీ డిప్యూటీ సిఎం మనీష్ సిసోడియా,ఎమ్మెల్సీ కవిత... ఇతర లిక్కర్ కేసు నిందితులు హాజరయ్యారు. కాగా, గత విచారణలో నిందితులకు సిబిఐ ఇచ్చిన చార్జిషీట్ కాపీలు సరిగా లేవని న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. తమకు అందజేసిన చార్జిషీటు కాపీల్లో చాలా పేజీలు ఖాళీగా ఉన్నాయన కవిత తరపు న్యాయవాది మోహిత్‌రావు కోర్టుకు తెలిపారు.

# బంగారంతో ఉడాయించిన మణపురం బ్యాంకు మేనేజర్

### 15 రోజుల్లో అందరికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చిన అధికారులు: కేసు నమోదు చేసిన పోలీసులు



శనివారం మణపురం బ్యాంకులో ఆందోళనకు దిగిన ఖాతాదారులు

వికారాబాద్,అక్టోబరు 19, ప్రభాతవార్త: మా వద్ద బంగారం తాకట్టు పెడితే ఇట్టే మీ చేతిలో డబ్బు పెడతామని, తక్కువ వడ్డీకి రుణాలు ఇస్తామని ప్రకటనలు ఇచ్చేస్తుంటాయి. ఇది నమ్మి పేద, మధ్య తరగతి వారు బంగారు రుణాల కోసం కొన్ని ప్రైవేటు బ్యాంకులను ఆశ్రయిస్తుంటారు. ఆ బ్యాంకులో పని చేసే అధికారులు తాకట్టు పెట్టిన బంగారంతో ఉడాయిస్తే సంబంధిత ఖాతాదారుల్లో ఎనలేని ఆందోళన నెలకొంటుంది. అలాంటి సంఘటనే వికారాబాద్ జిల్లా కేంద్రంలో శనివారం చోటు చేసుకుంది. జిల్లా కేంద్రంలోని మణపురం బ్యాంకు బంగారు రుణాలు ఇవ్వడంలో ముందు వరుసలో ఉంటుంది. దీనిలో భాగంగానే ఖాతాదారులు సైతం మణపురం బ్యాంకులో ప్రతి నిత్యం బంగారు రుణాల కోసం భారులు తీరుతారు. వికారాబాద్ బ్రాంచి బ్యాంకు మేనేజర్ గా విశాల్ 18 నెలల క్రితం బదిలీపై రావడం జరిగింది. విశాల్ బ్యాంకు అభివృద్ధికి ఎంతగానో కృషి చేయడంతో పాటు బ్యాంకు అధికారులు, సిబ్బంది మెప్పులు పొందాడు. ఇదే అదనుగా భావించిన బ్యాంకు మేనేజర్ విశాల్ బ్యాంకులో తాకట్టు పెట్టిన బంగారంపై కన్ను పడింది. బ్యాంకు లో ఉన్న లాకర్లలోంచి 63 మంది ఖాతాదారులకు సంబంధించిన తాకట్టు బంగారాన్ని తీసుకుని పరారయ్యాడు. ఈ విషయం ఖాతాదారులకు తెలియడంతో ఒక్కసారిగా మణపురం బ్యాంకు వద్దకు చేరుకుని ఆందోళనకు దిగారు. విషయం తెలుసుకున్న బ్యాంకు ఉన్నతాధికారులు బ్యాంకుకు చేరుకుని లాకర్లలోని తాకట్టు బంగారు ఆభరణాలను తనిఖీ చేశారు.

దీంతో 63 మంది ఖాతాదారుల తాకట్టు బంగారు ఆభరణాలను మేనేజర్ విశాల్ తీసుకుని పరారైనట్లు ఖాతా దారులకు తెలిపారు. మిగతా వారి తాకట్టు బంగారు ఆభరణాలు భద్రంగా ఉన్నాయని, ఎలాంటి ఆందోళన చెందవద్దని బ్యాంకు అధికారులు స్పష్టం చేశారు. మేనేజర్ విశాల్ తీసుకెళ్ళిన బంగారు ఆభరణాలకు పూర్తి భాధ్యత మణపురం బ్యాంకు యాజమాన్యం భాధ్యత వహిస్తుందని, ఎలాంటి ఆం దోళన చెందవద్దని హామీ ఇచ్చారు. ఈ మేరకు బ్యాంకు మేనేజర్ విశాల్‌పై స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు బ్యాంకు అధికారులు తెలిపారు.

### స్కూల్స్‌లో గర్ల్‌చైల్డ్ ఎంపవర్‌మెంట్ క్లబ్‌లు ఏర్పాటు

హైదరాబాద్, అక్టోబరు 19, ప్రభాతవార్త: రాష్ట్రంలోని ప్రభుత్వ స్కూల్స్‌తోపాటు కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో గర్ల్‌చైల్డ్ ఎంపవర్‌మెంట్ క్లబ్స్‌ను ఏర్పాటు చేయనున్నారు. పాఠశాలల్లోని ఎదుగుతున్న బాలికల్లో వయస్సు రీత్యా వచ్చే మార్పులపై అవగాహన కల్పించడం కోసం ఈ క్లబ్స్‌ను ఏర్పాటు చేయనున్నారు. రాష్ట్రంలోని గుర్తించిన 3300 స్కూల్స్, కేజీబీవీల్లో క్లబ్స్‌ను ఏర్పాటు చేయనున్నారు. నవంబర్ 4 లోపు ఎంపవర్‌మెంట్ క్లబ్స్‌ను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని డీఈవోలను ఆదేశిస్తూ పాఠశాల విద్య డైరెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

20-10Pg5.qxd:20-10Pg5.qxd 8/11/24 10:33 PM Page 1



# ఇండియా కూటమి సీట్ల కేటాయింపులు ఖరారు



## సోరెన్ మళ్లీ సిఎం కావాలన్న లక్ష్యంతో వ్యూహాలు

**రాంచి, అక్టోబరు 19:** ఇండియాకూటమి పార్టీలు జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల్లో సమిష్టిగా పోటీచేసి గెలవాలని నిర్ణఇంచాయి. ముఖ్యమంత్రి హేమంత్‌సోరెన్ ఈమేరకు కూటమి ఆధ్వర్యంలో సీట్ల పంపకాలను ఖరారుచేసినట్లు తెలిపారు. మొత్తం 81 అసెంబ్లీ స్థానాలకుగాను జార్ఖండ్ ముక్తిమోర్చా 70 మంది అభ్యర్థులను పోటీకి దించుతోంది. సీట్ల పంపకాలపై సంఖ్యాపరంగా ఇప్పటికిప్పుడు చెప్పలేమని, మా కూటమి భాగస్వామి ఇపుడు మాతో లేనందున ఇప్పటికిప్పుడు చెప్పలేమన్నారు. ఎన్ని సీట్లలో ఏఏ పార్టీలు పోటీచేస్తాయనేది తర్వాత వెల్లడిస్తామన్నారు. ఆర్జేడి, వామపక్ష పార్టీలు మిగిలిన 11 స్థానాల్లో పోటీచేస్తాయని ఆయన అన్నారు. వచ్చే నవంబరు 13, 20 తేదీల్లో జార్ఖండ్‌లో పోలింగ్ జరుగుతుంది. ఓట్లలెక్కింపు నవంబరు 23వ తేదీ జరుగుతుంది. గత ఎన్నికల్లో జెఎంఎం 43 స్థానాలకు పోటీచేస్తే కాంగ్రెస్ 31 స్థానాల్లో పోటీచేసింది. ఈ సారి కాంగ్రెస్ కేవలం 27 లేదా 28 స్థానాల్లో మాత్రమే పోటీచేయనున్నట్లు తెలిసింది. జెఎంఎం తాను పోటీచేసేస్థానాలను పెంచుకోవాలని బలంగా విశ్వసిస్తున్నారు. మహాకూటమి ఆయనపేరుతో ప్రచారంచేస్తే ఓటుంబ్యాంకు కూడా భారీగా పెరుగుతుందని చెపుతున్నారు. సిపిఐఎంఎల్ మార్కిస్టు కోఆర్డినేషన్‌కమిటీ కూడా ఈసారి జెఎంఎంతో చేతులు కలుపుతోంది. కాంగ్రెస్ జెఎంఎం, సిపిఐఎంఎల్‌లు కలిసి పోటీకి వస్తున్నాయి.

ఆర్జేడి ఏడుస్థానాల్లో గత అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేస్తే ఈసారి కొద్దిస్థానాలకే పరిమితం అవుతోంది. బాగోదార్ స్థానాన్ని సిపిఐఎంఎల్‌కు, నిరాస్స స్థానం ఎంఎంసికి ఇచ్చేందుకు అంగీకరించినట్లు సమాచారం. ఓవక్క ఎన్డీయే కూటమి ఇప్పటికే సీట్ల సర్దుబాటుచేసుకుంది. బిజెపి 68 స్థానాలు, మిత్రపక్షాలు అజ్‌సూ 10స్థానాలు, జనతాదళ్ యునైటెడ్ రెండు, ఎల్జేపీ ఛాత్రాస్థానంనుంచి పోటీచేయాలని నిర్ణయించారు. ఆమరుసటిరోజే శనివారం జెఎంఎం కూడా సీట్ల పంపకాలను ఒక కొలిక్కి తెచ్చుకోవడం విశేషం. నాలుగుపార్టీలు ఒక్కటిగా వచ్చి పోటీచేయడం జార్ఖండ్ చరిత్రలో ఇప్పటివరకూ లేదు. అందులోనూ ఎన్డీయే పరంగా లేనేలేదు. ఈసారి మొత్తం ఎలాగైనా సీట్లు సాధించుకోవాలన్న లక్ష్యంతో నాలుగుపార్టీలు ఏకమై పోటీచేస్తున్నాయి. అదేవిధంగా ఈపర్యాయం ఇండియా కూటమి పార్టీలు కూడా ఎన్డీయేకు ఎట్టిపరిస్థితుల్లోను స్థానం కల్పించకూడదన్న లక్ష్యంతో పోటీకి దిగుతున్నాయి. అంతేకాకుండా జెఎంఎంతోపాటు హేమంత్ సోరెన్ ప్రభుత్వం మొత్తం అవినీతిలో కూరుకునిపోయిందని ప్రచారంలో కీలకంగా చెపుతూ ఓటు బ్యాంకును రాబట్టుకోవాలని చూస్తోంది. గత ఎన్నికల్లో జెఎంఎం 81 స్థానాలకుగాను 30, కాంగ్రెస్ 16, ఆర్జేడి ఒక స్థానం గెలిచింది. మూడు పార్టీలు కూటమిగా ఏర్పడి ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసాయి. బిజెపి 25 స్థానాలు గెలిచింది. 2014లో 37 నుంచి 2019లో 25కి పడిపోయింది. అజ్‌సూ పార్టీ ఒంటరిగాపోటీచేసి రెండు మాత్రమే సీట్లు సాధించింది. ఈ సారి రాజకీయాలు మొత్తం మారిపోవడంతో జార్ఖండ్ ఎన్నికలు అటు ఎన్డీయే, ఇటు ఇండియా కూటమికి సైతం సవాల్‌గా మారుతున్నాయి.



## కిమ్ రాజ్యంలోకి దక్షిణ కొరియా డ్రోన్!

**న్యూఢిల్లీ, అక్టోబరు 19:** ఉత్తర, దక్షిణ కొరియాల మధ్య శత్రుత్వం గురించి ప్రపంచమంతటా తెలిసిందే. ఇరుదేశాలమధ్య వైరం నానాటికీ తీవ్రతరమవుతూనే ఉంది. ఈ క్రమంలో తాజాగా దక్షిణ కొరియాకు చెందిన ఓడ్రోన్ తమ భూభాగంలో కనిపించిందని కిమ్‌సర్కార్ పేర్కొంది. ఇందుకు సంబంధించిన ఫొటోను ఆ దేశ అధికారిక మీడియా విడుదల చేసింది. రాజధాని ప్యాంగాంగ్‌లో జరిపిన సాధారణ సోదాల్లో దక్షిణ కొరియాకు చెందిన డ్రోన్‌ను కనుగొన్నట్లు కిమ్ సర్కార్ పేర్కొంది. ఈ నెలలో మూడు సార్లు దక్షిణకొరియా ఇలాంటి డ్రోన్‌లతో ప్రచార కరపత్రాలను వదిలినట్లు ఆరోపించింది. అదే విధంగా తమ భూభాగంలో కనిపించిన డ్రోన్ గతనెల దక్షిణ కొరియా సైనిక కవాతుతో కనిపించిన రకమేనని ఉత్తరకొరియా మిలిటరీ, స్టేట్ సెక్యూరిటీ ఏజెన్సీలు సంయుక్తంగా నిర్ధారించాయి. మరోవైపు డ్రోన్‌లను ఉపయోగించి తమ భూభాగంలో కరపత్రాలు వదలడాన్ని ఉత్తర కొరియా మంత్రిత్వశాఖ తీవ్రంగా పరిగణించింది. మరోసారి తమ గగనతలంలో శత్రుదేశం డ్రోన్‌లు ఎగిరినా, సరిహద్దుల్లో నిబంధనలు ఉల్లంఘించినా యుద్ధప్రకటనగా పరిగణిస్తామని హెచ్చరించింది.

# హమాస్ కంటే ఇజ్రాయెల్, హెజ్‌బొల్లా కాల్పుల విరమణ ఒప్పందమే సులభం

## అమెరికా అధ్యక్షుడు జో బైడెన్



**బెర్లిన్, అక్టోబర్ 19:** మధ్యప్రాచ్యంలో సంఘర్షణలు తగ్గించడానికి చర్చలు జరిపిన అనంతరం అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇజ్రాయెల్, హమాస్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదర్చడం కంటే ఇజ్రాయెల్, హెజ్‌బొల్లా మధ్య డీల్ తీసుకురావడమే సులభమని ఆయన పేర్కొన్నారు. బెర్లిన్‌లో జరిగిన సమావేశంలో అమెరికా అధ్యక్షుడు జోబైడెన్, బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్, జర్మన్ ఛాన్సలర్ ఒలాఫ్‌షోల్జ్ పాల్గొన్నారు. అనంతరం బైడెన్ మాట్లాడుతూ పైవిధంగా మాట్లాడారు. మధ్యప్రాచ్య దేశాలలో సంఘర్షణను ముగించే మార్గం గురించి మేము చర్చించాం. ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్తతలకు కొంతకాలం పాటు నిలిపివేయడానికి మా వద్ద ఓ ప్రణాళిక ఉంది. దాన్ని మా మిత్ర దేశాలు కూడా అంగీకరించాయి. ఇక, ప్రస్తుతం జరుగుతున్న చర్చల నేపథ్యంలో లెబనాన్‌తో ఇజ్రాయెల్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం త్వరలోనే సాధ్యమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. కానీ గాజాపై మాత్రం డీల్ కుదరడం కష్టంగా కనిపిస్తోంది. అయినా కూడా ఈ చర్చలతో తప్పకుండా ఫలితం ఉంటుందని భావిస్తున్నాం అని బైడెన్ పేర్కొన్నారు. అయితే హమాస్ అధినేత సిన్వర్ మరణం తర్వాత ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు బైడెన్‌కు ఫోన్ చేసి బందీల విడుదల, కాల్పుల విరమణ ఒప్పందాలపై చర్చల గురించి మాట్లాడినట్లు వార్తలు వచ్చాయి. వీటిపై అమెరికా అధ్యక్షుడిని ప్రశ్నించగా స్పందించడానికి ఆయన నిరాకరించారు. మరోవైపు, బ్రిటన్ ప్రధాని స్టార్మర్ మాట్లాడుతూ మధ్యప్రాచ్యదేశాలలో ఉద్రిక్తతలను నివారించడానికి తాము కృషి చేస్తున్నామని తెలిపారు.

ఈ ఘర్షణకు సైనిక చర్యలు పరిష్కారం కాదని దౌత్య చర్చలతోనే సమస్యకు పరిష్కారం లభిస్తుందని అన్నారు. ప్రస్తుతం గాజాలో కాల్పుల విరమణ, బందీలను తక్షణమే విడుదల చేయడం, తక్షణ మానవతా సాయం అందించడం అవసరమని, ఇరుదేశాల మధ్య దీర్ఘకాల శాంతి, భద్రతల స్థాపనకు ఇదే ఏకైక మార్గమని పేర్కొన్నారు. ఇజ్రాయెల్, హెజ్‌బొల్లా మధ్య భీకర దాడులు కొనసాగుతున్నాయి. కాగా హమాస్ మిలిటెంట్ సంస్థ అధినేత యాహ్యా సిన్వర్‌ను ఇజ్రాయెల్ దళాలు మట్టుపెట్టడంతో హమాస్‌కు కోలుకోలేని దెబ్బ తగిలింది. ఇకపై హమాస్ యుద్ధాన్ని మరింత తీవ్రం చేస్తుందా? లేదంటే కాల్పుల విరమణ ఒప్పందానికి మొగ్గు చూపుతుందా? అని ప్రపంచదేశాలు అనుమానం వ్యక్తం చేస్తున్నాయి.

# నాలుగు నెలల సమయం ఇవ్వండి..



## జూనియర్ డాక్టర్లతో బెంగాల్ సిఎం మమతా బెనర్జీ

**కోల్‌కతా, అక్టోబరు 19:** పశ్చిమబెంగాల్‌లోని ఆర్జీకర్ ప్రభుత్వ ఆసుపత్రి ఘటనలో న్యాయం చేయాలని, తమ డిమాండ్లు నెరవేర్చాలని జూనియర్ వైద్యులు చేపట్టిన నిరవధిక నిరాహార దీక్ష కొనసాగుతోంది. కాగా ఈ విషయంపై బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్పందిస్తూ జూనియర్ వైద్యులు దీక్షను వీడాలని విజ్ఞప్తి చేశారు. ప్రతిఒక్కరికీ నిరసన తెలిపే హక్కు ఉందని, అయితే వైద్యారోగ్యసేవలపై దాని ప్రభావం పడకూడదని ఆమె వ్యాఖ్యానించారు. వైద్యులు తమ ముందుకు తెచ్చిన డిమాండ్లను ఇప్పటికే నెరవేర్చామని, మిగతా వాటికోసం 3,4 నెలల సమయం ఇవ్వాలని మమత వైద్యులను కోరారు.

ఈ విషయంపై చర్చలకు రావాలని మరోసారి జూనియర్ వైద్యులకు పిలుపునిచ్చారు. జూనియర్ డాక్టర్లు ప్రభుత్వంతో చర్చలు జరిపేందుకు రావాలని మమత మరోసారి ఆహ్వానించారు. ఆర్జీకర్ ఆసుపత్రి వద్ద నిరవధిక నిరాహార దీక్ష చేస్తున్న వైద్యుల వేదిక వద్దకు చీఫ్ సెక్రటరీ మనోజ్ పంత్ శనివారం వెళ్లారు. ఈ సమయంలో సిఎం వైద్యులతో ఫోన్‌లో మాట్లాడారు.

వైద్యులు చేసిన పలు డిమాండ్లను నెరవేర్చడానికి విధానపరమైన నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆమె పేర్కొన్నారు. ఏం చేయాలి? ఏం చేయకూడదు? అనే విషయాలను ప్రభుత్వానికి వైద్యులు నిర్దేశించడం సరికాదని వ్యాఖ్యానించారు. వైద్యుల డిమాండ్లపై చర్చించిన అనంతరం నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు. కోల్‌కతాలోని ఆర్జీకర్ ప్రభుత్వ కళాశాల ఆసుపత్రిలో ఆగస్టు 9న జూనియర్ వైద్యురాలిపై జరిగిన హత్యాచార ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే.

బాధితురాలి కుటుంబానికి న్యాయం చేయాలని వైద్య విద్యార్థులు పెద్దఎత్తున నిరసనలు కొనసాగించారు. సిఎం మమతా బెనర్జీ తమ డిమాండ్లను నెరవేర్చేందుకు హామీ ఇవ్వడంతో 42 రోజులపాటు కొనసాగిన నిరసనలు విరమించి గత నెల 21న పాక్షికంగా విధుల్లో చేరారు. అయితే ప్రభుత్వం నుంచి సానుకూల చర్యలు లేకపోవడంతో నిరవధిక నిరాహార దీక్షచేస్తున్నారు. దీక్షలో పాల్గొన్న పలువురు అనారోగ్యానికి గురవతుండడంతో సీనియర్ వైద్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం త్వరగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## గెడ్డంలేని అబ్బాయిలే మాకు ముద్దు..

### ఇండోర్‌లో యువతుల ర్యాలీ

**ఇండోర్, అక్టోబరు 19:** గుబురు గెడ్డాలుపెంచుకునే అబ్బాయిలంటే అమ్మాయిలకు భలేమోజు అన్న రోజులు పోయాయి. మాకు క్లీన్‌షేవ్‌తో చూడచక్కని మొఖాలతో ఉన్న అబ్బాయిలే కావాలంటూ ఇండోర్‌లోని అమ్మాయిలు ప్లకార్డులతో నిరసనప్రదర్శన ర్యాలీ నిర్వహించడం చూపరులకు ఆసక్తిని కలిగించింది. మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో కొందరు అమ్మాయిలు కృత్రిమ గెడ్డాలుపెట్టుకుని ప్లకార్డులు పట్టుకుని రోడ్లపైకి వచ్చారు. గడ్డం గీసుకునే అబ్బాయిలే కావాలంటూ నిరసన తెలిపారు. నో క్లీన్‌షేవ్; నోలవ్, బియర్డ్ హటావో, గర్ల్‌ఫ్రెండ్ భూల్‌జావో(గడ్డాన్ని వదులుకో..లేదా గర్ల్‌ఫ్రెండ్‌ను వదులుకో), బియర్డ్ హటావో ప్యార్ బచావో గడ్డం తీసేయండి ప్రేమను కాపాడుకోండి అంటూ నినాదాలతో అమ్మాయిలు ప్లకార్డులు పట్టుకుని ఇండోర్ వీధుల్లో ర్యాలీ తీసారు.

## విఫలమైన పవర్ గ్రిడ్.. అంధకారంలో క్యూబా

**హవానా, అక్టోబరు19:** ద్వీప దేశం క్యూబాలో ఒక్కసారిగా అంధకారం అలముకుంది. దేశంలోని ప్రధాన విద్యుత్‌ప్లాంట్‌లలో ఒకటి విఫలం కావడంతో జాతీయ పవర్ గ్రిడ్ ఒక్కసారిగా కుప్పకూలింది. దీంతో దేశంలో తీవ్ర విద్యుత్ సంక్షోభం తలెత్తిందని దేశ విద్యుత్ శాఖ మంత్రి పేర్కొన్నారు. విద్యుత్ లేకపోవడంతో దేశంలోని పాఠశాలన్నింటిని మూసివేశారు. అత్యవసరం కాని పరిశ్రమలను మూసివేసి కార్మికులను ఇళ్లకు పంపించారు. పవర్ ప్లాంట్ విఫలం కావడానికి కారణాలు తెలియలేదు. విద్యుత్ పునరుద్ధరణ చర్యలు చేపట్టేవరకు విశ్రాంతి లేదని క్యూబా అధ్యక్షుడు మిజల్‌డియాజ్ కేనల్ పేర్కొన్నారు. ఒక్కసారిగా ఆహారం, నీళ్లు, ఇంధనం, ఔషధాల సరఫరా దెబ్బతినడంతో దాదాపు కోటి మంది క్యూబా వాసులు ఇబ్బందులు పడుతున్నారు. తీవ్రమైన ఉక్కపోతతో ద్వీపదేశవాసులు, పర్యాటకులు అల్లాడుతున్నారు. పునరుద్ధరణ చర్యలు చేపట్టినప్పటికీ విద్యుత్ సరఫరా ఆలస్యం అయ్యే అవకాశం ఉందని అక్కడి అధికారులు పేర్కొంటున్నారు.

# హమాస్ అధినేత సిన్వర్ మృతి..



## పోస్టుమార్టంలో సంచలన విషయాలు

**హమాస్, అక్టోబరు19:** హమాస్ అధినేత యాహ్యాసిన్వర్ మృతదేహానికి నిర్వహించిన పోస్టుమార్టం నివేదికలు పలు కీలక విషయాలు వెల్లడయ్యాయి. అతడి తలపై బుల్లెట్‌గాయం ఉందని, దాని కారణంగానే అతడు మరణించి ఉంటాడని తెలుస్తోంది. ఈ మేరకు పోస్టుమార్టం నిర్వహించిన ఇజ్రాయెల్ వైద్యుడు డాక్టర్ చెన్ కుగేల్ పేర్కొన్నారు. ఈ మేరకు న్యూయార్క్ టైమ్స్ కథనాన్ని ప్రచురించింది. వైద్యుడు మీడియాతో మాట్లాడుతూ సిన్వర్ చేతికి గాయమైంది. ట్యాంక్ లేక మిస్సైల్ నుంచి వచ్చిన షెల్ వల్ల ఆ గాయమై ఉండవచ్చు. రక్తాన్ని ఆపేందుకు అతడు చేతిచుట్టూ ఒక వైర్‌ను చుట్టుకున్నాడు అని పేర్కొన్నారు. గన్‌షాట్ వల్ల అతడు మరణించాడని వెల్లడించారు. అయితే ఎవరు, ఎప్పుడుకాల్చారనేది మాత్రం తెలియాల్సి ఉంది. మరో అంతర్జాతీయ మీడియా సంస్థ సిఎన్‌ఎన్ కూడా ఇదే తరహా కథనాన్ని ప్రచురించింది. సిన్వర్ మృతిని ధృవీకరించేందుకు డిఎన్‌ఎ పరీక్ష నిమిత్తం ఇజ్రాయెల్ బలగాలు అతడి చేతి వేలును కత్తిరించినట్లు పేర్కొంది. మృతుల్లో ఒకరికి సిన్వర్ పోలికలు ఉన్నట్లు అనుమానం కలగడంతో అతడు ఇజ్రాయెల్ జైల్లో ఉన్నప్పుడు సేకరించిన డిఎన్‌ఎ ప్రొఫైల్‌తో పోల్చాం. చివరకు ఆ మృతదేహం అతడిదేనని ధృవీకరించుకున్నాం అని కుగేల్‌ను ఉటంకిస్తూ ఆ కథనం వెల్లడించింది. ఈ హమాస్ అధినేత మృతివార్తలు వచ్చిన తర్వాత కొన్ని వీడియోలు వెలుగులోకి వచ్చాయి. అందులో ఒకటి సిన్వర్ చివరిక్షణాలు కాగా మరోదానిలో అతడి మృతదేహం పక్కన ఇద్దరు ఇజ్రాయెల్ సైనికులు నిలబడి ఉన్న దృశ్యాలు బయటికొచ్చాయి. అలాగే ఆ మృతదేహం ఎడమచేతి చూపుడువేలు తొలగించినట్లు అందులో ఉంది.

కానీ మరో వీడియోను ఉటంకిస్తూ అతడి చేతికి అయిదువేళ్లు ఉన్నాయని సిఎన్‌ఎన్ కథనం పేర్కొనడం గమనార్హం. ఇదిలా ఉండగా సాధారణంగా నిర్వహించే పెట్రోలింగ్‌లో భాగంగా ఒక భవనంపై ఇజ్రాయెల్ సైన్యం దాడులు చేసింది. శిథిలమైన భవనం లోపల హమాస్ మిలిటెంట్లు ఎవరైనా ఉన్నారా? అనేది తెలుసుకునేందుకు డ్రోన్‌ను పంపి పరిశీలించింది. తొలుత ఆ వ్యక్తిని సిన్వర్ అనుకోలేదు. కేవలం మిలిటెంట్ అనే భావించాం. ఆ తర్వాత భవనంపై మరోసారి బాంబు దాడి చేశాం. దీంతో భవనం కుప్పకూలి అతడు మరణించాడు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్న తర్వాతే అతడు సిన్వర్ అని తెలిసింది. అతడి శరీరంపై బుల్లెట్‌ప్రూఫ్ జాకెట్, గ్రెనేడ్లు ఉన్నాయి అని ఇజ్రాయెల్ మిలిటరీ అధికార ప్రతినిధి డేనియల్ హగారీ వెల్లడించిన సంగతి తెలిసిందే. ఆ వీడియోలో ఒక సోఫాలో సిన్వర్ కూర్చుని ఉండగా డ్రోన్ అతడిని చిత్రీకరించింది. ఆ డ్రోన్‌ను గమనించిన అతడు ఓ కర్రలాంటి వస్తువును దానిపైకి విసిరినట్లు వీడియో ఉంది. ఆ సోఫాలో ఉన్న వ్యక్తి సజీవంగా ఉండటాన్నిగుర్తించి మరోసారి దాడి చేయదంతో భవనంకూలి, తలకు గాయమై అతడు మృతి చెందాడని ఐడిఎఫ్ తెలిపింది.



శనివారం శ్రీనగర్‌లో 'కాశ్మీర్ మారథన్' సందర్భంగా ఒకరు హత్యకు గురవ్వడంతో భారీ బందోబస్తు ఏర్పాటు చేసిన దృశ్యం

# భారత్ దౌత్యవేత్తలపై నిఘా ఉంచాం



## కెనడా దురుసు వ్యాఖ్యలు

**ఒట్టావా, అక్టోబరు 19:** భారత్‌తో దౌత్య సంబంధాలు తీవ్రస్థాయిలో దెబ్బతింటున్నా కెనడా వైఖరిలో మాత్రం మార్పు రాలేదు. ఆ దేశ ప్రధాని జస్టిన్ ట్రూడో మాటల్నే విదేశాంగమంత్రి మెలానీ జోలీ వల్లెవేశారు. అక్కడున్న మిగిలిన దౌత్యవేత్తలపై నిఘా ఉంచామంటూ భారత్‌పై బురదజల్లే ప్రక్రియను కొనసాగించారు. అంతటితో ఆగకుండా భారత్‌ను రష్యాతో పోలుస్తూ అక్కసు వెళ్లగక్కారు. వియన్నా కన్వెన్షన్ ఒప్పంద ఉల్లంఘనకు పాల్పడితే సహించేది లేదని మెలానీ వ్యాఖ్యలు చేశారు. సిక్కుల అతివాద నేత హర్దీప్‌సింగ్ నిజ్జర్ హత్యకేసు అనుమానితుల జాబితాలో ఏకంగా భారత హైకమిషనర్ సంజయ్‌కుమార్ వర్మనుచేర్చింది. ఈ పరిణామం రెండు దేశాల మధ్య అగ్గిరాజేసింది. తాజా పరిణామాల నేపథ్యంలో ఆయన్ని, మరికొందరు అధికారుల్ని అక్కడి నుంచి వెనక్కి తెచ్చేయాలని కేంద్రం నిర్ణయించింది. ఢిల్లీలోని కెనడా తాత్కాలిక హైకమిషనర్ సహా ఆరుగురు దౌత్యవేత్తల్ని బహిష్కరించింది. ప్రతిగా కెనడా సైతం అదే తరహా నిర్ణయం తీసుకుంది. ఇలా ఉద్రిక్తతలు కొనసాగుతోన్న తరుణంలో మెలానీ మాట్లాడుతూ రష్యా, భారత్‌మధ్య పోలిక తెచ్చారు. మా దేశ చరిత్రలో ఇలాంటి పరిస్థితి ఎప్పుడూ చూడలేదు. అంతర్జాతీయ శక్తులు కెనడా గడ్డపై ఇలాంటి అణచివేతకు పాల్పడటాన్ని మేం జరగనివ్వం. ఐరోపాలో ఇలాంటివి మేం చూశాం. జర్మనీ, యూకేలో రష్యా ఆ పని చేసింది. ఇలాంటివాటికి వ్యతిరేకంగా దృఢంగా నిలబడాల్సి ఉంది అని జోలీ వెల్లడించారు. కెనడాలో మిగిలిన భారత దౌత్యవేత్తలను కూడా బహిష్కరిస్తారా? అనే అడగ్గా వారిపై నిఘా ఉంచాం. ఒట్టవా హైకమిషనర్ సహా ఆరుగురు దౌత్యవేత్తలను బహిష్కరించాం. మిగిలినవారు వాంకోవర్, టొరంటోలో ఉన్నారు. వియన్నా కన్వెన్షన్‌కు విరుద్ధంగా వ్యవహరించే దౌత్యవేత్తలను మేం సహించబోం అంటూ వ్యాఖ్యలు చేశారు. నిజ్జర్ హత్యకేసులో భారత్ ఏజెంట్ల ప్రమేయం ఉందంటూ గతేడాది ట్రూడో చేసిన వ్యటి నుంచి రెండుదేశాల సంబంధాలు దెబ్బతిన్నాయి. అయితే కేవలం నిఘా సమాచారం ఆధారంగా అప్పుడు భారత్‌పై ఆరోపణలు చేశానని, ఆ సమయంలో ఎటువంటి ఆధారాలు లేవని ట్రూడో ఇటీవల అంగీకరించిన సంగతి తెలిసిందే.

## పన్నూ హత్యకు కుట్రకేసులో అభియోగాల వేళ..

# రా మాజీ అధికారి అరెస్టు వెలుగులోకి!

**న్యూఢిల్లీ, అక్టోబరు 19:** సిక్కువేర్పాటువాది గురుపత్వంత్‌సింగ్ పన్నూ హత్యకు కుట్ర జరిగిందన్న ఆరోపణలపై అమెరికా దర్యాప్తు జరుపుతున్న సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా భారత మాజీ ఇంటెలిజెన్స్ అధికారి వికాస్ యాదవ్‌పై ఇటీవల అభియోగాలు నమోదవ్వడం చర్చనీయాంశమైంది. వికాస్ పరారీలో ఉన్నట్లు అమెరికా దర్యాప్తు సంస్థ ఎఫ్‌బిఐ నోటీసులు జారీ చేసింది. ఈ తరుణంలో కీలక విషయం వెలుగులోకి వచ్చింది. ఆ అధికారిని ఢిల్లీ పోలీసులు గతేడాది ఓ కిడ్నాప్, దోపిడీ కేసులో అరెస్టు చేసినట్లు జాతీయ మీడియాల్లో కథనాలు వెల్లడించాయి. ఢిల్లీలోని రోహిణీ ప్రాంతానికి చెందిన ఓ వ్యక్తి గతేడాది డిసెంబర్‌లో వికాస్‌యాదవ్‌పై ఫిర్యాదు చేశాడు. వికాస్‌తో తనకు 2023 నవంబరులో పరిచయం ఏర్పడిందని, కొంతకాలం పాటు టచ్‌లో ఉన్నామని చెప్పారు. అయితే గతేడాది డిసెంబర్‌లో ఓ హోటల్‌కు పిలిచి తనపై దాడి చేసి దోపిడీకి యత్నించాడని పేర్కొన్నారు. దీంతో గతేడాది డిసెంబరు 18న వికాస్, అతడి అనుచరుడిని ఢిల్లీ పోలీసులు అరెస్టు చేసినట్లు సదరు కథనాలు పేర్కొన్నాయి. దీనిపై ఈ ఏడాది మార్చిలో చార్జిషీట్ దాఖలు చేయగా ఆ మరుసటి నెలలోనే వికాస్‌కు బెయిల్ మంజూరైనట్లు తెలుస్తోంది. పన్నూహత్యకు కుట్ర కేసులో అతడిపై అభియోగాలు నమోదైన వేళ ఈ వార్తలు రావడం ప్రాధాన్యం సంతరించు కుంది. ఈకుట్ర కేసుకు సంబంధించి న్యూయార్క్‌లోని కోర్టులో న్యాయశాఖ చార్జిషీట్ దాఖలు చేసింది.

అందులో భారత పౌరుడైన వికాస్‌యాదవ్ (39)పై మనీలాండరింగ్, కుట్రకు వ్యక్తులను నియమించడం, పన్నూ హత్యకు ప్రణాళిక రచించడం వంటి అభియోగాలు మోపారు. ప్రస్తుతం ఆయన ఆచూకీ తెలియరావడం లేదని అందులో పేర్కొన్నారు. వికాస్ గతంలో భారత విదేశీ ఇంటెలిజెన్స్ విభాగం, రా విభాగాన్ని నిర్వహించే కేబినెట్ సెక్రటేరియట్‌లో ఉద్యోగిగా పనిచేశారు. అమెరికా గడ్డపై పన్నూ హత్యకు కుట్ర జరిగిందని, దాన్ని తాము భగ్నం చేశామని అగ్రరాజ్యం గతేడాది ఆరోపించిన సంగతి తెలిసిందే.

అటు ఈ కేసు వ్యవహారంపై అమెరికా కోర్టు భారత ప్రభుత్వానికి సమన్లు కూడా జారీ చేసింది. అయితే ఈ ఆరోపణలను తీవ్రంగా ఖండించిన భారత్ దీనిపై విచారణ జరిపేందుకు స్వదేశంలో ఓ దర్యాప్తు కమిటీని ఏర్పాటు చేసింది. ఈ అభియోగాల్లో పేర్కొన్న భారత అధికారి ప్రస్తుతం ప్రభుత్వంలో పనిచేయడం లేదని న్యూఢిల్లీ తమకు వెల్లడించినట్లు అమెరికా విదేశాంగ శాఖ మంత్రి మాథ్యూమిల్లర్ తెలిపారు.

## జమ్ముకాశ్మీర్ అసెంబ్లీ ప్రొటెం స్పీకర్‌గా ముబారక్‌గుల్



**శ్రీనగర్, అక్టోబరు 19:** దశాబ్దకాలం తర్వాత ఎన్నికలుజరిగిన జమ్ముకాశ్మీర్‌లో ప్రభుత్వం ఏర్పాటవుతోంది. కాంగ్రెస్, ఎన్సీపీ ఇతర మిత్రుల ఆధ్వర్యంలో ఒమర్ అబ్దుల్లా మూడోసారి వరుసగా ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసారు. ఇపుడు అసెంబ్లీ తొలి సమావేశాలకుగాను నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ సీనియర్ నాయకుడు ముబారక్ గుల్‌ప్రొటెం స్పీకర్‌గా ప్రమాణస్వీకారం చేసారు. శ్రీనగర్‌లోని రాజ్‌భవన్‌లో ఈప్రమాణస్వీకారం జరిగింది. జమ్ముకాశ్మీర్ గవర్నర్ మనోజ్ సిన్హా ముబారక్‌గుల్‌తో ప్రమాణం చేయించారు. కొత్తగా కొలువుదీరే అసెంబ్లీలో ఎమ్మెల్యేలందరిచేత ఆయన ప్రమాణస్వీకారాలుచేయిస్తారు. ఆ తర్వాత స్పీకర్ డిప్యూటి స్పీకర్‌ల ఎన్నిక జరుగుతుంది. ఒమర్ అబ్దుల్లా కేబినెట్ ఇటీవల సమావేశం అయి జమ్ముకాశ్మీర్‌కు రాష్ట్రహోదా కల్పించాలని తీర్మానంచేసింది. అసెంబ్లీ ఎన్నికల్లో మొత్తం 90స్థానాలకుగాను ఎన్సీ 42స్థానాలు గెలిచింది. కాంగ్రెస్, ఆప్ స్వతంత్రులమద్దతుతో ప్రభుత్వం ఏర్పాటుచేస్తోంది.

## మణిపూర్ సిఎంను మార్చాలంటూ

# 19 మంది ఎమ్మెల్యేల డిమాండ్



**ఇంఫాల్, అక్టోబరు 19:** జాతివైరంతో అట్టుడికిపోతున్న మణిపూర్‌లో ఇపుడు రాజకీయ సంక్షోభం ఏర్పడింది. అధికార బిజెపిలో స్పీకర్ సహా పలువురు ఎమ్మెల్యేలు అసమ్మతిరాగం వినిపిస్తున్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి ఎన్ బీరేన్‌సింగ్‌ను వెంటనే పదవినుంచి తప్పించాలని 19 మంది బిజెపి ఎమ్మెల్యేలు డిమాండ్‌చేస్తున్నారు. ఈమేరకు అసెంబ్లీ స్పీకర్ తోక్చోమ్ సత్యవ్రత్‌సింగ్, మంత్రి తోంగమ్ విశ్వజిత్‌సింగ్ సహా 19 మందిఎమ్మెల్యేలు ప్రధానిమోడీకి లేఖలు రాసారు. రాష్ట్రంలో శాంతిభద్రతలను పునరుద్ధరించి పూర్వపు స్థితికి తీసుకురావడంలో బీరేన్‌సింగ్ ప్రభుత్వం విఫలం అయిందని, ప్రస్తుత సంక్షోభానికి పరిష్కారం చూపాలంటూ క్షేత్రస్థాయిలో తమపై తీవ్ర ఒత్తిడి వస్తున్నట్లు వారు తెలిపారు. అటు రాష్ట్రాన్ని ఇటు పార్టీని కాపాడాల్సిన బాధ్యత తమపై ఉందని భద్రతా దళాలపై ఆధారపడినంత మాత్రాన శాంతి భద్రతలు పునరుద్ధరణ కావని, రాష్ట్రంలో దిగజారిన పరిస్థితులు మెరుగడవ్వాలంటే ముఖ్యమంత్రిని తొలగించడమొక్కటే మార్గమనివారు తెలిపారు. ప్రస్తుత పరిస్థితులపై తగిన చర్యలు తీసుకోకపోతే మణిపూర్‌కు తీవ్రనష్టం జరగడమే కాక ప్రపంచ దేశాల్లో భారత్ ప్రతిష్ట దెబ్బతింటుందని వారు హెచ్చరించారు.

## టోల్ ప్లాజా రుసుమును తప్పించుకునేందుకు పక్క మార్గం..

### భారీ వాహనాలతో గుంతలమైన రహదారులు.. తృటిలో తప్పుతున్న ప్రమాదాలు

నక్కపల్లి, అక్టోబర్ 19, ప్రభాతవార్త



భారీ రుసుమును తప్పించుకునేందుకు పక్క రహదారిని ఎంచుకున్న భారీ వాహనదారులు పలు ప్రమాదాలకు గురవుతున్న సంఘటనలు.! ఈ తప్పించుకున్న ప్రయత్నంలో ఆ గ్రామాల రహదారులు గుంతల మయంగా మారుతూ గ్రామస్తులకు నష్టం కలిగిస్తున్న పరిస్థితి మండలంలోని కాగిత- వేంపాడు టోల్ ప్లాజాకు చెల్లించాల్సిన టాక్స్ రుసుము చెల్లించక తప్పించుకునే ప్రయత్నంలో ఆనుకుని ఉన్న ఇటు కాగిత గ్రామం అటు వేంపాడు గ్రామం మీదిగా వెళ్లే రహదారి మార్గాన్ని భారీ వాహనదారులు ఎంచుకుంటున్నారు.



విశాఖపట్నం నుంచి విజయవాడ ఇతర ప్రాంతాలకు వెళ్లే భారీ లోడు కలిగిన వాహనాలు టోల్ ప్లాజా తప్పించుకునేందుకు కాగిత మీదుగా అమలాపురం శివారు పాటిమీద మీదుగా వేంపాడు గ్రామాన్ని కలుపుకొని జాతీయ రహదారి మీదికి చేరుకుంటున్నారు. ఈ చేరుకునే ప్రయత్నంలో ఆ రహదారులు సామర్థ్యం తక్కువ కావడంతో వాహనాలు భారీగా రావడంతో ఎక్కడికక్కడ గుంతలు పడి రహదారులు పాడవుతున్నాయని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శనివారం ఇదే తరహాలో భారీ వాహనాలు ఆ రహదారిలో వెళ్లే సమయంలో గుంతల్లో పడి బోల్తా పడ్డాయి. ఈ విధంగా తరచూ జరుగుతున్న సంఘటనలను పరిశీలిస్తున్న గ్రామాల ప్రజలు ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందో అని ఇటు విశాఖపట్నం నుంచి వాహనాలు అటు విజయవాడ నుంచి వచ్చే వాహనాలు ఇదే రహదారిని ఎంచుకోవడం వలన మా గ్రామ రహదారులు పాడవుతున్నాయని ఆ గ్రామాల సర్పంచులు పెదపూడి శంకర్రావు, పోతురెడ్డి రాజేష్, పిపిఎస్ మాజీ అధ్యక్షులు అయినంపూడి మని రాజు, సర్పంచ్ ఏడిద నూకరత్నం, పులపర్రు గ్రామాల యువకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



దీనిపై అధికారులు దృష్టి పెట్టకపోతే రానున్న కాలంలో ఈ రహదారులు పూర్తిగా పాడై గ్రామాలకు మార్గాలు ఉండకుండా పోతాయని దీని దృష్టిలో ఉంచుకొని దీన్ని నిరోధించాలని కోరారు ఇది ఒక భాగం అయితే టోల్ ప్లాజా ను తప్పించుకునే ప్రయత్నంలో ఇదే రహదారిని చీకటి వ్యాపారస్తులు కూడా పోలీసులు కల్లుగప్పి దారిమళ్లిస్తున్న పరిస్థితులు కూడా ఉన్నాయి. నక్కపల్లి పోలీసులు ఇదే రహదారిలో గంజాయి వాహనాలను ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే మద్యమును పట్టుకున్న సంఘటన కూడా ఉన్నాయి. దీన్ని దృష్టిలో ఉంచుకొని ఈ రహదారిలో వాహనాలను పూర్తిస్థాయిలో నిరోధిస్తారో లేక ఎప్పటిలాగానే వదిలేసి రహదారులు పూర్తిగా పాడేటట్లు చూస్తూ మానేస్తారో వేచి చూడాల్సిందే..!

## గబ్బాడ డిపోలో నేటి నుంచి ఇసుక సరఫరా

నర్సీపట్నం, అక్టోబర్ 19,ప్రభాతవార్త



నర్సీపట్నం మండలం గబ్బాడ డిపో నుంచి మైనింగ్ ఏడీ శివాజీ, అధికార పార్టీ నాయకులు, టిడిపి పట్టణ ప్రధాన కార్యదర్శి గవిరెడ్డి వెంకట రమణ, కౌన్సిలర్ ధనమిఒడ్డి మధు, డబ్బీర్ శ్రీకాంత్, ఈర్ల రాజబాబు తదితరులు ఇసుక సరఫరా కార్యక్రమాన్ని ప్రారంభించారు. గత ప్రభు త్వ హయాంలో అక్రమంగా నిల్వ చేసిన ఇసుక నిల్వలపై అధికారులు విచారణ చేపట్టారు. ఈ అక్రమ నిల్వలకు కారణమైన ప్రతిమ ఇన్ఫ్రా కంపెనీకి రూ.18 కోట్లు జరిమానా విధించారు. ప్రతిమ ఇన్ఫ్రా కంపెనీ అక్రమంగా ఇసుక నిల్వ ఉంచడంపై విచారణ కొనసాగింది, ఈ కారణంగా ఇంతవరకు ఇసుక సరఫరా నిలిచింది. అయితే స్పీకర్ అయ్యన్న పాత్రుడు ఆదేశాలతో ఇసుక సరఫరా సమస్యలను పరిష్కరించారు. రవాణా ఖర్చులకు టన్నుకు రూ.1,165 ధరగా నిర్ణయించారు. ఇసుకను కేవలం నిర్మాణ అవసరాల కోసం మాత్రమే విక్రయిస్తామని అధికారులు తెలిపారు. గబ్బాడ డిపోలో ప్రస్తుతం 48,204 టన్నుల ఇసుక నిల్వలు ఉ న్నట్లు అధికారులు ప్రకటించారు. ఇసుకను వ్యాపారం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అధికార యంత్రాంగం హెచ్చరించింది.

## మెగా జాబ్ మేళాకు విశేష స్పందన

నర్సీపట్నం, అక్టోబర్ 19,ప్రభాతవార్త



నర్సీపట్నం ఏబీఎం డిగ్రీ కళాశాలలో ఏపీఎస్ఎస్ఎసి ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. ఈ జాబ్ మేళాలో మాండలెజ్ ఇండియా ఫుడ్స్ ప్రైవేటు లిమిటెడ్, కాల్గేట్ పామోలివ్, అపోలో టైర్స్, ఎస్ఎస్ ఇన్స్ట్రుమెంట్స్ ఇండియన్ ప్రైవేటు లిమిటెడ్, క్రెడిట్ ఏక్సెస్ గ్రామీణ్ లిమిటెడ్ కంపెనీ వారు ఇంటర్వ్యూలను నిర్వహించారు. ఈ జాబ్ మేళాకు 130 మంది అభ్యర్థులు హాజరు కాగా పై కంపెనీలకు 56 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారు. సదరు విషయంలో సహకరించిన అధ్యాపక అధ్యాపకేతరులను పై కంపెనీ ప్రతినిధులను, ఎంపికైన అభ్యర్థులను ఏబీఎం డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్, కరస్పాండెంట్ అంకంరెడ్డి గిరిబాబు ప్రత్యేకంగా అభినందించారు.

## మున్సిపాలిటీ అభివృద్ధిపై స్పీకర్ అయ్యన్న దృష్టి



నర్సీపట్నం, అక్టోబర్ 19,ప్రభాతవార్త

నర్సీపట్నం మున్సిపాలిటీ అభివృద్ధికి స్పీకర్ చింత కాయల అయ్యన్నపాత్రుడు ప్రత్యేక దృష్టిసారించా రని స్పీకర్ సతీమణి, మున్సిపల్ కౌన్సిలర్ చింత కాయల పద్మావతి అన్నారు. శనివారం నర్సీ పట్నం మున్సిపాలిటీ కార్యాల యంలో పుష్కాట్లకు ఉండే డస్ట్ బిన్లను సచివాలయం శానిటరీ విభాగం వారికి మున్సిపల్ చైర్ పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, కౌన్సిలర్ల చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా పద్మావతి మాట్లాడుతూ నర్సీపట్నం మున్సి పాలిటీ ఐదు సంవత్సరాల కాలంగా అభివృద్ధిలో కుంటు పడిందన్నారు. కూటమి ప్రభుత్వం గెలిచిన మూడు నెలల కాలంలో మున్సిపాలిటీకి సుమారు 5 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులకు వర్క్ ఆర్డర్లు వచ్చినట్లు ప్రకటించామని చెప్పడం గర్వంగా ఉందన్నారు. గత ప్రభుత్వంలో మున్సిపల్ అభివృద్ధికి ఒక్క రూపాయి కూడా తెచ్చుకోలేకపోయామని చెప్పారు. గత ప్రభుత్వంలో వార్డుల్లో వీధి లైట్లు వెలగని పరిస్థితి ఉండగా, మూడు నెలల కాలంలో ప్రతి వార్డులో వీధి లైట్లు వెలుగుతున్నాయన్నారు. స్పీకర్ అయ్యన్న పాత్రుడు పార్టీలకు అతీతంగా ప్రతి వార్డు అభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు. గత ఐదు సంవత్స రాలుగా పుష్కాట్లు మరమ్మతులు పొందకపోవడంతో చెత్తను తీసుకువెళ్లడంలో శానిటరీ కార్మికులు ఇబ్బం దులు పడినట్లు తెలిపారు. ఆ విషయం స్పీకర్ దృష్టికి వెళ్లిన వెంటనే కమిషనర్‌తో మాట్లాడి వాటికి మర మ్మతులు చేయించారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జె.సురేంద్ర, శానిటరీ ఇన్స్పెక్టర్ చిట్టిబాబు,వార్డు కౌన్సిలర్లు ధనమిరెడ్డి మధు, రాజుల నాయుడు, డబ్బీర్ శ్రీకాంత్, పైలా గోవిందు, రుత్తల కృష్ణ,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు శ్రీ శివసాయి సంగీత సంస్థ 24వ సినీ సంగీత విభావరి

జగదాంబ,అక్టోబర్ 19, ప్రభాతవార్త

శ్రీశివసాయి సాంస్కృతిక సినీ సంగీత సంస్థ ఆధ్వర్యంలో 24వ సినీ సంగీత విభావరిని ఈనెల 20వ తేదీ సాయంత్రం అక్కయ్యపాలెం దాలిరాజు సూపర్ మార్కెట్ పక్కన గల విశాఖ స్వరాలయ స్టూడియోలో 'మనసు గతి ఇంతే...మనిషి బతుకింతే' శీర్షికన శ్యామ్ ట్రాక్స్ సహకారంతో నిర్వహించనున్నట్టు సంస్థ వ్యవస్థాపకుడు, గాయకుడు వీఎం గోపాలరావు తెలిపారు. గాయకులు వి.బంగార్రాజు, వీఎం గోపాలరావు, మింది ఇజ్రాయిల్, శ్యామ్‌సుందర్, వికెవిరత్నం, అప్పారావు,రమేష్,కనకారావు, పివియస్ఐ ప్రసాద్, వెంకటరావు, విజయనగరం ప్రసాద్, గాయనీమణులు బి.రాధ, వాసంతి, రత్నకుమారి, లక్ష్మిసాత్విక, వాసలక్ష్మి నాగలక్ష్మి,రమాదేవి, మాధురి,గౌరి, సౌమ్య తదితరులు పాల్గొని సినీ గీతాలను మధురంగా ఆలపిస్తారని గాయకుడు వీఎం.గోపాలరావు తెలిపారు.కార్యక్రమానికి సంగీతప్రియులంతా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# భక్త మందారుడు... వరాహ లక్ష్మీ నరసింహుడు



విశాఖపట్నం, ప్రభాతవార్త

శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం, విశాఖపట్టణంలో సింహాచలం అనే ప్రాంతంలో, నగర నడిబొడ్డునుండి 11కి.మీ. దూరంలో తూర్పు కనుమలలో పర్వతంపైన ఉన్న ప్రముఖ హిందూ పుణ్యక్షేత్రం. ఈ క్షేత్రాన విశాఖ పరిసర ప్రాంతాల్లో ప్రజలు సింహాద్రి అప్పన్నగా పిలిచే వరాహ లక్ష్మీనరసింహస్వామి కొలువై ఉన్నాడు. ఈ దేవాలయం సముద్రమట్టానికి 244మీ ఎత్తున సింహగిరి పర్వతంపై ఉంది.ప్రస్తుత ఆలయాన్ని 13వ శతాబ్ధంలో ఒడిషాకు చెందిన తూర్పు గంగా రాజు లాంగుల నరసింగ దేవ కళింగ వాస్తుశిల్పం ప్రకారం నిర్మించారు. 1268లో అతని కుమారుడు భానుదేవ చేత ప్రతిష్ఠించబడింది. ఇది దక్షిణ భారతదేశంలోని ముఖ్యమైన వైష్ణవ పుణ్యక్షేత్రాలలో ఒకటి. తిరుపతి తర్వాత అత్యధిక ఆదాయం (52 కోట్ల రూపాయలు) కలిగిన దేవాలయం. సంవత్సరానికి 12గంటలు మాత్రమే ఈ దేవుని నిజరూప దర్శనం భక్తులకు లభిస్తుంది. మిగిలిన సమయంలో ఈ విగ్రహం చందనంతో కప్పబడి ఉంటుంది. నిజరూప దర్శన సమయాన్ని చందన యాత్ర లేదా చందనోత్సవం అని అంటారు. ఇది ప్రతీ సంవత్సరం వైశాఖ మాసం శుద్ధ తదియ నాడు (మే నెలలో) వస్తుంది.

### స్థలపురాణం.. పుష్కరిణి..



సింహాచలం చరిత్ర ఆధారాలతో సహా పదకొండవ శతాబ్దం వరకు కనిపిస్తుంది. కాని భారత ఇతిహాసాల ప్రకారం ఇది ఇంకా ప్రాతనమైనదై ఉండవచ్చు. సింహాచలం అంటే సింహం పర్వతం అని అర్థం. ఇక్కడ మహావిష్ణువు దశావతారాలలో నాల్గవదైన లక్ష్మీ నరసింహ అవతారమూర్తిగా వెలశాడు. ఇతిహాసం ప్రకారం రాక్షస రాజు హిరణ్యకశిపుడు విష్ణువుకు బద్ధవైరి. తన కుమారుడైన ప్రహ్లాదుడిని పుట్టుకతోనే విష్ణు భక్తుడు. అనేక విధాల ప్రయత్నించి, కుమారుని విష్ణు విముఖుణ్ణి చెయ్యలేకపోతాడు. చివరికి చంపించేందుకు కూడా ప్రయత్నిస్తాడు. కానీ ప్రతిసారీ ప్రహ్లాదునిని విష్ణుమూర్తి రక్షిస్తాడు. విసిగిన హిరణ్య కశిపుడు 'విష్ణువు సర్వవ్యాప్తమని చెబుతున్నావు కదా, ఏదీ ఈ స్తంభంలో ఉన్నాడా? చూపించు' మని స్తంభాన్ని పగలగొట్టగా విష్ణువు నరసింహస్వామిగా స్తంభాన్ని చీల్చుకొనివచ్చి, హిరణ్యకశిపుని సంహరించి, ప్రహ్లాదుడిని రక్షించాడు. స్థలపురాణం ప్రకారం ప్రహ్లాదుడు ఇక్కడ మొట్టమొదటగా వరాహనరసింహ స్వామి విగ్రహన్ని ఆరాదించాడు. ఆ తరువాతి కాలంలో చంద్రవంశానికి చెందిన పురూరవుడు అనే రాజు విమానం మీద వెళ్ళుతుండగా ఈ స్థలానికి ఉన్న అత్యంత ప్రశస్తమైన శక్తి ప్రభావం వల్ల పురూరవుడి విమానం క్రిందకు ఆకర్షించబడింది. అతడికి పుట్టలో కప్పబడి ఉన్న వరాహ నరసింహస్వామి కనిపించాడు. విగ్రహాన్ని సంవత్సరకాలం పాటు చందనంతో కప్పి ఉంచి వైశాఖ శుద్ధ తదియ రోజు మాత్రమే చందనం లేకుండా నిజరూప దర్శనం కలిగేటట్లు చేయమని ఆకాశవాణి పురూరవుడికి చెబుతుంది. ఆకాశవాణి పలికిన పలుకుల మేరకు పురూరవుడు వరాహనరసింహ స్వామికి దేవాలయాన్ని నిర్మించాడు. ఆ సాంప్రదాయం ఇప్పటికీ పాటించడుతోంది. స్వామిలోని వేడిని చల్లార్చడానికి చందనంతో పూత పూస్తుంటారు. వరాహం నరుడు, సింహం రూపాలు కలిసిన ఈ నరసింహుని అవతార నిజరూపం త్రిభంగ ముద్రలో (ఆసనంలో) వరాహం తల సింహం తోక కలిగిన మనిషి శరీరంతో ఉంటుంది. మిగిలిన సమయంలో చందనం కప్పబడి లింగాకృతిలో స్వామివారి నిత్యరూపం ఉంటుంది. ప్రతి సంవత్సరం వచ్చే వైశాఖ శుద్ధ తదియ (వైశాఖ పూర్ణిమకు దగ్గరలో) నాటికి చందనం తీసివేసి నిజరూప దర్శనం ఇస్తారు.

### సింహాచలం నడక దారిలో వరాహ మూర్తి ప్రతిమ.. శాసన సమృద్ధి..

సా.శ.1087: సింహగిరి స్వామి నరసింహదేవరగా ప్రఖ్యాతుడు. స్వామి వారి ప్రసూనాల కోసం తిరునందనవనం కల్పించే శాసనం. ఇప్పటి నుండి ఈ దేవాలయంలో ద్రావిడ శ్రీవైష్ణవ సంప్రదాయం కనబడుతుంది. సా.శ. 1198.. "వాయు స్ఫటికామలాభవపుషే సింహాచలస్థాయినే" సింహాద్రి నాధుని స్ఫాటికామలాభ వపువుగా వర్ణించబడింది. సా.శ.1266.. గాంగ నరసింహ చక్రవర్తి స్వామి సన్నిధిలో సంకీర్తనం కోసం నూరుగురు స్త్రీలను స్వామివారికి సమర్పిస్తాడు. సా.శ.1268.. ఒక శాసనం ఈనాటికీ వ్యవహా రంలో ఉన్న అడవివరాన్ని పేర్కొన్నది. సా.శ.1286.. సా.శ.1201, 1291.. రెండు శాసనాలు దేవాలయంలో వేద పఠన, అధ్యయన వైభవాన్ని తెలియ జేస్తున్నాయి. సా.శ.1293.. అక్షయ తృతీయనాడు చందన కర్పూరాలు చాదడానికి ఒక నిబంధన చేస్తూ, ఆనాడే పాయసము, అప్పాలు మొదలైన పణ్యారాల ఆరగింపు కోసం నిబంధన కనబడుతుంది. సా.శ.1342.. స్వామికి ఒక మహారాణి అనంత లక్ష్మీదేవి అనేక ఆభరణాలు సమర్పించింది. అందులో బంగారు పొగడపూల మాల, సంపెంగ మాలలున్నాయి. సా.శ.1350.. వీరనరసింహదేవుల రాణి గంగా మహాదేవి దేవునికి అనేక సమర్పణలు కావిస్తూ వేయించిన శాసనం. సా.శ. 1371.. సింహాచలం అన్న పేరు సింహికారోగిరిః నుండి వచ్చినట్లు చెబుతోంది. సా.శ.1394.. సింహగిరి నరహరిని అహోబల దేవరగా పేర్కొనటం జరిగింది.

### సింహాచల గోపురం..

ఈదేవాలయం లాంగూల గజపతిచే నిర్మించబడిందని పలు శాసనాలు తెలుపుచున్నాయి. ఈ ఆలయంలోని శాసనకాలం సా.శ.1100 నుండి 7శతాబ్దాలవరకు వ్యాప్తం. తూర్పుగాంగులు, రెడ్డిరాజులు, నందపురాన్ని పాలించిన శిలావంశయుజులు, మత్స్య వంశీయులు, గజపతులు స్వామికి అనేకదానాలు గావించిరి.శక సం.1438, 1441లలో కృష్ణ దేవరాయలు స్వామిని సేవించాడు. శక

యంత్రం పై ప్రతిష్ఠితమై ఉంది. ఇది అత్యంత శక్తివంతమైంది అని భక్తుల నమ్మకం. సంతానం లేనివారు ఈ కప్పస్తంభాన్ని కౌగిలించుకొంటే సంతానం కలుగుతుందని భక్తుల నమ్మకం. స్వామి వారికి భక్తులు ఇక్కడే కప్పాలు (కప్పం:పన్ను) చెల్లించేవారు కనుక దీనిని కప్పు స్తంభం అనేవారు. కాలక్రమేణా అది కప్ప స్తంభం అయింది.

### సింహాచలం దేవాలయ వెనుకభాగంలో నరసింహుని విగ్రహం..

### సింహాచలం వద్ద గంగధార.. జల ధారలు

సింహాచలం కొండల మధ్యలో దేవుని గుడి ఉంది. సింహగిరి జలసమృద్ధి గల ప్రాంతం. ఈ కొండలపై సహజసిద్ధమైన జలధారలు ఉన్నాయి. వీటిలో గంగధార, ఆకాశధార, చక్రధార, మాధవధార. భక్తులు ఈ ధారలలో స్నానాలు చేసి, దైవదర్శనం చేసి తరిస్తారు. స్వామికి తలనీలాలు సమర్పించుకొన్న భక్తులు సమీపంలోని గంగధారలో స్నానంచేసి దైవదర్శనానికి వెళతారు. ప్రధాన దేవాలయానికి ఈశాన్య భాగంలో సహజసిద్ధమైన నీటి సెలయేరు ఉంది. స్వామి కల్యాణం తరువాత ఈ ఘట్టంలో స్నానం ఆచరిస్తాడు. ఈ ధారపై యోగ నరసింహ స్వామి విగ్రహం ఉంది.

### భైరవ వాక..

సింహగిరికి మెట్ల మార్గంలో వస్తే కనిపించేది భైరవ వాక. ఆడివివరం గ్రామంలో మెట్ల వద్ద భైరవ ద్వారం ఉంది. ఇక్కడ భైరవస్వామి విగ్రహం ఉంది. ఈ విగ్రహం ఎటువంటి పూజలు పునస్కారాలు అందుకోదు. 13-16 శతాబ్ధాల మధ్య ఈ ప్రాంతం భైరవపురంగా ప్రాముఖ్యత పొందింది.

### కొత్తగా నిర్మించిన విచారణ కార్యాలయం.. వరాహ పుష్కరిణి

వరాహ పుష్కరిణి సింహగిరి కొండ క్రింద ఆడవివరం గ్రామంలో ఉంది. ఉత్సవమూర్తులను సంవత్సరానికి ఒకమారు తెప్పోత్సవం నాడు ఇక్కడికి తీసుకొని వచ్చి నౌకావిహారం చేయిస్తారు. ఈ పుష్కరిణి మధ్యలో ఒక మండపం ఉంది.

### మాధవధార..

మాధవస్వామి దేవాలయం ఉంది. గిరిప్రదక్షిణం సమయంలో భక్తులు ఈ ఆలయాన్ని దర్శిస్తారు.

### పండుగలు..

సంవత్సరం పొడుగునా సింహాచలేశునికి ఉత్సవాలు పండుగలు జరుగుతూనే ఉంటాయి. వాటిలో పెళ్ళి కొడుకును చేయటం ముహూర్తపు రాట, చైత్ర శుద్ధ పాడ్యమి, కళ్యాణ మహోత్సవం,: చైత్ర శుద్ధ దశమి నుండి చైత్ర బహుళ పాడ్యమి వరకు, రథోత్సవం చైత్ర శుద్ధ ఏకాదశి, చందనోత్తరణం, వైశాఖ శుద్ధ విదియ నాటి రాత్రి స్వామివారి విగ్రహం మీది చందనాన్ని తీసివేస్తారు. దీనిని చందనోత్తరణం అంటారు.

### చందనోత్సవం..

వైశాఖ శుద్ధ తదియ నాడు పగటి పూట నిజరూప దర్శనం, చందనోత్సవంతో పాటు బ్రహ్మోత్సవాలు జరుగుతాయి. తదియనాటి రాత్రి చందన సమర్పణ. ఈ రోజు పగలు స్వామివారి నిజరూప దృష్టి పడటంవలన సింహాచల ప్రాంతమంతా ఎండవేడితో సెగలు, భగలుగా ఉంటుందంటారు. (అక్షయ తదియకి లక్షల జనం వస్తారు. ఆనాడు నరసింహస్వామికి (అప్పన్న) పూసిన గంధం ఒలిచి, నిజరూప దర్శనం చూపిస్తారు).

### వైశాఖ పూర్ణిమ...

ఈ రోజున స్వామివారికి రెండవ విడత చందన సమర్పణం చేస్తారు. జ్యేష్ఠ పూర్ణిమ.. స్వామివారికి మూడవ విడత చందన సమర్పణం, శయనోత్సవం.. ఆషాఢ శుద్ధ ఏకాదశి ఆషాఢ పూర్ణిమ.. స్వామి వారికి నాలుగవ సారి చందన సమర్పణం, గిరి ప్రదక్షిణ.. ఆషాఢ శుద్ధ చతుర్దశి నాటి రాత్రి సింహగిరి మెట్ల వద్ద ప్రారంభించి, కాలి నడకన సింహగిరి చుట్టూ ప్రదక్షిణ చేసి, కొండపైన స్వామిని దర్శించడం. ఆషాఢ పౌర్ణమి నాడు గిరి పౌర్ణమిని సింహాద్రి అప్పన్న ఉత్సవంగా చేస్తారు. కొండ దిగువన వున్న తొలి పావంచా దగ్గర నుంచి భక్తులు గిరి ప్రదక్షిణ మొదలు పెడతారు. 32 కి.మీ వైశాల్యం కలిగిన అప్పన్న కొండ చుట్టూ భక్తులు ప్రదక్షిణం చేస్తారు. గిరి ప్రదక్షిణం చేసిన భక్తులు, మరునాడు ఆలయంలో అప్పన్నను దర్శించుకుంటారు. కొండ చుట్టూ తిరగలేని భక్తులు, ఆలయంలోనే ప్రదక్షిణం చేస్తారు. గిరి ప్రదక్షిణం చేసే రోజున భక్తులకు ఆ గిరి ప్రదక్షిణం జరిగే బాటలో వున్న గ్రామాల వారు, స్వచ్ఛంద సంస్థల వారు భక్తులకు, నీరు, మజ్జిగ, పులిహోర పొట్లాలు అందించి భక్తులకు సేవ చేస్తారు.సింహాచలం అప్పన్న గిరిప్రదక్షిణ సందర్భంగా ఎన్.ఎ.డి.గోపాలపట్నం పరిసరాల్లో ప్రత్యేక బందోబస్తు ఏర్పాట్లు చేస్తారు. సింహాచలంలో సాయంత్రం అప్పన్న రథం ప్రారంభం నుంచి ఉదయం వరకు గిరి ప్రదక్షిణ చేసే భక్తులకు రక్షణ కల్పించి అవసరమైన సహాయం అందించేలా సిబ్బందిని నియమిస్తారు. కంచరపాలెం నుంచి సింహాచలం వరకు 15 పాయింటులు ఉన్నాయి. ప్రతి పాయింటు వద్ద ఇద్దరు పోలీసు సిబ్బంది పహరా కాస్తారు. అత్యధికంగా స్త్రీలు గిరి ప్రదక్షిణలో పాల్గొంటున్నందున భద్రత కట్టుదిట్టంగా ఉంటుంది. ఎన్.ఎ.డి, గోపాలపట్నం నుంచి సింహాచలం వరకు 50మంది ప్రత్యేక పోలీసు సిబ్బంది పనిచేస్తారు. మరో రెండు మొబైలు బృందాలు ప్రతీ క్షణం పహరా తిరుగుతుంటాయి. సాయంత్రం 4గంటల నుంచి 12గంటల వరకు సింహాచలం నుంచి హనుమంతవాక వరకు ఒక బృందం, హనుమంతవాక నుంచి కంచరపాలెం, మాధవధార, ఎన్.ఎ.డి మీదుగా గోపాలపట్నం, సింహాచలం వరకు ఒక బృందం ప్రతీక్షణం గస్తీ తిరుగుతుంది. కొందరు భక్తులు సింహాచలం తొలిపావంచా నుంచి బయలుదేరి హనుమంతవాక మీదుగా అప్పుఘర్ చేరుకుని, సముద్రస్నానాలు చేసి మాధవధారలోని మాధవస్వామిని చేరడానికి రాత్రి 2.30నిమిషాలకు బయలు దేరుతారు. వీరు పోర్టు వెనుక నుంచి కైలాసపురం నివాసప్రాంతాల మీదుగా ఎన్.ఎ.డి చేరుకుంటారు. వీరందరికి ప్రత్యేక భద్రతకు ఒక పోలీసు టీము తిరుగు తుంది. రథంతో పాటు ఒక ఇన్‌ఛార్జి అధికారి ఆధ్వర్యంలో పోలీసు భద్రతా దళం ఉంటుంది. ప్రతినిమిషం అప్రమత్తంగా ఉండాలని పోలీసులకు ఆదేశాలు. 5వ పట్టణ పోలీసులు ప్రత్యేక బృందంగా తిరుగుతారు. భక్తుల సౌకర్యార్థం సింహాచలం దేవస్థానం ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేసింది. రెండు మూడు కి.మీ.కు ఒక శిబిరం ఏర్పాటు చేసింది. భక్తులు విశ్రాంతి తీసుకోవటానికి, మంచినీరు తీసుకోవటానికి తగిన సౌకర్యాలు ఏర్పాటు ఉంటాయి. ఎన్.ఏ.డి కూడలి, గోపాలపట్నం పెట్రోలు బానికి వద్ద సహాయం చేసే శిబిరాలను దేవస్థానం వారు ఏర్పాటు ఉంటుంది. కరాళ చందనం.. శ్రావణ పూర్ణిమ నాడు స్వామి వారికి చందనమలదడం. ఇది కరాళ చందన సమర్పణ, పవిత్రోత్సవం.. బాద్రపద శుద్ధ దశమి నుండి చతుర్దశి వరకు. స్వామివారి నిత్యనైమిత్తికాలలో తెలిసిగాని, తెలియకగాని జరిగిన దోషనివారణకోసం జరిపే ఉత్సవం.. శరన్నవ రాత్రులు.. ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నుంచి నవమి వరకు జరుగుతాయి.. విజయదశమి, శమీపూజ.. ఆశ్వయుజ శుద్ధ దశమి. స్వామి వారు కొండ క్రింది పుష్పక వనానికి వచ్చి, జమ్మి వేట సాగిస్తారు.. క్షీరాబ్ధి ద్వాదశి.. కార్తీక శుద్ధ ద్వాదశి.. వైకుంఠ ఏకాదశికి 10రోజుల ముందు పగల్ పత్తు 10రోజుల తరువాత రాపత్తు ఉత్సవాలు జరుగుతాయి.. రాపత్తులో స్వామి రోజుకో అలంకరణలో కనిపిస్తారు.. గోదా కళ్యాణం.. ధనుర్మాసం చివర భోగినాడు జరుగుతుంది.. మకరి వేట.. మకర సంక్రాంతి వెళ్లిన మరునాడు కనుమ రోజున స్వామివారు కొండ క్రింద పుష్పకవనంలోని జలాశయంలో మొసలి బారి నుంచి గజేంద్రుని రక్షించడం.. తెప్పోత్సవం.. పుష్య బహుళ అమావాస్య. కొండ క్రింది వరాహ పుష్కరిణిలో స్వామి వారు తెప్పతిరునాళ్లు జరుపుకోవడం..

## కట్టిపడేస్తోన్న విశాఖ ఏజెన్సీ ప్రకృతి సోయగాలు

ప్రభాతవార్త, విశాఖపట్నం

చలికాలం... ప్రకృతి సోయగాలకు నిలయం... మరే కాలంలోనూ కనిపించని ప్రకృతి అందాలు ఒక్క శీతాకాంలోనే కనువిందు చేస్తుంటాయి... జీవితాంతం గుర్తుండిపోయే జ్ఞాపకాలను అందిస్తుంటాయి... దట్టంగా అలముకునే పొగమంచు, మన చుట్టూ, చేతికి అందేంత ఎత్తులో తేలియాడ మేఘాలు.. చలికాలంలో మాత్రమే సాధ్యం... ప్రకృతి మధ్యలో నిల్చుంటే... దాని మజానే వేరు... వెన్నులో వణుకుపుట్టించేంతటి చలిని తట్టుకోవడానికి అవసరమైన దుస్తులను ధరించగలిగితేనే అందాలను ఆస్వాదించగలుగుతాం...

### స్వర్గంలా మారిన ఏజెన్సీ...

సూర్యుడి లేలేత కిరణాల వెచ్చదనాన్ని ఆస్వాదిస్తూ... మేఘాల మధ్య తిరుగాడటానికి ఏ పశ్చిమ కనుమలకో... లేదా ఊటికో వెళ్లనక్కర్లేదు... మన విశాఖపట్నం జిల్లా ఏజెన్సీ ప్రాంతం చాలు. మన రాష్ట్రంలో విస్తరించిన తూర్పు కనుమలు సరికొత్త అందాలను పుణికిపుచ్చుకు న్నాయి. ఏజెన్సీ స్వర్గధామంలా మారింది అంటే అతిశయోక్తి కాదు. ఇదివరకెప్పుడూ లేనంతగా కనిష్ట స్థాయిలో ఉష్ణోగ్రతలు రికార్డవుతున్నాయి. ఫలితంగా... దట్టమైన మేఘాలు, పొగమంచు విశాఖ ఏజెన్సీ పర్వత పంక్తులను ఆవరించుకున్నాయి.

### అరుకు, లంబసింగికి తోడుగా....

ఇది వరకు విశాఖపట్నం ఏజెన్సీ ప్రాంతం మొదట గుర్తుకొచ్చేది అరకులోయ... అరకును సందర్శించడానికి పర్యాటకులు పోటెత్తే వారు. క్రమంగా అక్కడి అందాలు కనుమరుగవుతున్నాయి. పట్టణీకరణ పెరిగింది. ఫలితంగా... ఇదివర కటి రోజులతో పోల్చుకుంటే... అరకు కొంత సహజ స్వరూపాన్ని కోల్పోయినట్టే కనిపిస్తోంది.

**పంజాబ్ నేషనల్ బ్యాంక్**
(భారత ప్రభుత్వ రంగ సంస్థ) ... విశ్వాసానికి మరో పేరు !

CIRCLE SASTRA CENTRE : VIZAG
డి.నెం.9-13-45/2/9/1, 8వ అంతస్తు, ఎంవిఆర్ వినాయగర్ సెంటర్, విఐపి రోడ్డు, విశాఖపట్నం-530003.
ఫోన్ : 96409 33383, E-Mail: cs8333@pnb.co.in

**స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన**

(సెక్యూరిటీ ఇంటరస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6)లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

ఇందుమూలముగా నోటీసు జారీచేస్తూ, యావన్మంది ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) & హామీదారు(లు)కు నోటీసు జారీచేస్తూ తెలియజేయునది ఏమనగా, దిగువ సెక్యూర్డు క్రెడిటార్ గారికి తనఖా ఉంచిన / ఛార్జిలో ఉన్న స్థిరాస్తులను నిర్మాణాత్మకంగా / భౌతికంగా / లాంఛనాత్మకంగా బ్యాంకు అధీకృత అధికారిగారు సెక్యూర్డు క్రెడిటార్ గారు స్వాధీనత తీసుకుని వాటిని "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలానే పద్ధతి, అక్కడ ఏమున్నదో అదే పద్ధతిపై" దిగువ పట్టికలో తెలిపిన తేదీలలో బ్యాంకు / సెక్యూర్డు క్రెడిటార్ గారు సదరు ఋణగ్రహీత(లు) / హామీదారు(లు) నుండి రావలసిన బకాయిలను వసూలు నిమిత్తం ఈ నోటీసు జారీచేస్తున్నారు. ప్రతి ఆస్తికి ఎదుట దిగువ పట్టికలో రిజర్వు ధర & ధరావత్తు వివరములు తెలుపబడినవి.

బ్రాంచ్ ఆఫీస్: పంజాబ్ నేషనల్ బ్యాంక్, ఆశీల్‌మెట్ట, విశాఖపట్నం : ఋణగ్రహీత పేరు/బ్యాంకుకు మొత్తం బకాయిలు: మెస్సర్స్ వి5 ఆగ్రో ఫుడ్స్ (అకౌంట్ నెం. 10564015010096 & 10567015010089 & 10567011000490 & 10567121000212 & 10567201000293) (ప్రొప్రయిటర్:శ్రీమతి సిహెచ్.లక్ష్మి, భర్త: సిహెచ్.ఎస్.ఆర్.సి.మూర్తి) ఫ్లాట్ నెం.503, డి.నెం.14-37-18/4, ఎంపైర్ ఎస్టేట్స్, గోఖలే రోడ్డు, మహారాణిపేట, విశాఖపట్నం-530002, హామీదారులు: 1. కొప్పురవారి మాణిక్యాలరావు, తండ్రి: కె.నాగేశ్వర రావు, డి.నెం.27-3-12, డైకెస్ ట్యాంక్ రోడ్డు, విశాఖపట్నం - 530002. 2. శ్రీ కొప్పురవారి ప్రవీణ్ కుమార్, తండ్రి: కె. మాణిక్యాలరావు, డి.నెం.27-3-12, డైకెస్ ట్యాంక్ రోడ్డు, విశాఖపట్నం - 530002. డిమాండ్ నోటీసు తేది.12-04-2021, బకాయి మొత్తం: తేది.31-03-2021 నాటికి రూ.2,81,84,619.38 పై. (అక్షరాల రెండు కోట్ల ఎనభై ఒక లక్షల ఎనభై నాలుగు వేల ఆరు వందల పంతొమ్మిది రూపాయల ముప్పై ఎనిమిది పైసలు మాత్రమే) మరియు తదుపరి వడ్డీ మరియు ఇతర ఛార్జీలు మొదలగునవి. (డిమాండ్ నోటీసు తరువాత ఏవైనా చెల్లింపు ఉన్న యెడల మినహాయించబడును).

బయానా చెల్లింపునకు ఆఖరు తేది : 12-11-2024, సాయంత్రం 4 గం॥ల లోపు | బిడ్ పెంపుదల మొత్తం : 10,000/-

ఇ -వేలం తేది మరియు సమయం : 13-11-2024 ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 5.00 గం॥ల వరకు

| సెక్యూరిటీ / ఆస్తుల వివరాలు మరియు ఆస్తుల యజమాని / తనఖా పెట్టిన వ్యక్తి పేరు | రిజర్వు ధర | బయానా (ఇఎమ్‌డి) |
|---|---|---|
| ఆస్తి నెం.1: లాంఛనాత్మక స్వాధీనతా తేది : 18-11-2021 : కొప్పురవారి మాణిక్యాలరావు, తండ్రి: కె.నాగేశ్వర రావు గారి పేరున గల ఆస్తి : విశాఖపట్నం, పరవాడ మండలం, రావాడ రెవిన్యూ గ్రామం, సర్వే నెం.400 భాగంలోని ఉడా అప్రూవ్డ్ లేఅవుట్ యల్‌పి.నెం.29/2006 (ఆర్‌సి నెం.10058/05/యల్3), తేది.24-03-2006 ప్రకారం గల లేఅవుట్ నందు ప్లాట్ నెం.6 తోగల 267 చ॥గ॥లు లేదా 223.24 చ॥మీ॥ల స్థలం. (సేల్ డీడ్ నెం.2627/2008 ప్రకారం). హద్దులు: తూర్పు: 40 అ॥ల వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నెం.5, ఉత్తరం: ప్లాట్ నెం.7, దక్షిణం: 40 అ॥ల వెడల్పు రోడ్డు. | రూ. 10.71 లక్షలు | రూ. 1.08 లక్షలు |
| ఆస్తి నెం.2: లాంఛనాత్మక స్వాధీనతా తేది : 18-11-2021 : కొప్పురవారి ప్రవీణ్ కుమార్, తండ్రి: మాణిక్యాల రావు గారి పేరున గల ఆస్తి : విశాఖపట్నం, పరవాడ మండలం, రావాడ రెవిన్యూ గ్రామం, సర్వే నెం.400 భాగంలోని ఉడా అప్రూవ్డ్ లేఅవుట్ యల్‌పి.నెం.29/2006 (ఆర్‌సి నెం.10058/05/యల్3), తేది.24-03-2006 ప్రకారం గల లేఅవుట్ నందు ప్లాట్ నెం.5తోగల 358 చ॥గ॥లు లేదా 299.32 చ॥మీ॥ల స్థలం. (సేల్ డీడ్ నెం.2626/2008 ప్రకారం). హద్దులు: తూర్పు: ప్లాట్ నెం.6, పడమర: పరవాడ-నునపర్తి రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నెం.4, దక్షిణం: 40 అ॥ల వెడల్పు రోడ్డు. | రూ. 14.36 లక్షలు | రూ. 1.44 లక్షలు |

సెక్యూర్డ్ క్రెడిటర్ వారికి తెలిసినంత వరకు ఉన్న ఎన్‌కంబరెన్స్ వివరములు : బ్యాంక్ రికార్డ్స్ ప్రకారం ఏవిధమైన ఎన్‌కంబరెన్స్ లేవు

నియమ నిబంధనలు:
1. సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 లోని నియమ & నిబంధనలను అనుసరించి దిగువ తదుపరి తెలిపిన నిబంధనలను అనుసరించి అమ్మకం జరుపబడును.
2. ఆస్తులను 'ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే పద్ధతి, అక్కడ ఏమున్నవో అదే పద్ధతిపై" విక్రయించబడతాయి.
3. అధీకృత అధికారి గారి వద్దగల పైన తెలిపిన షెడ్యూలులోని సెక్యూర్డు ఆస్తికి సంబంధించిన ఉత్తమ వివరముల మేరకు తెలుపబడినవి. కాని సదరు వివరములలోని తప్పులకు, తప్పుడు వివరములకు, వదిలివేయబడుటలకు అధికృత అధికారి గారి సమాధానం తెలుపవలసిన అవసరం లేదు.
4. అమ్మకం ఇ-వేలం పోర్టల్ https://ebkray.in ద్వారా ఆన్‌లైన్‌లో దిగువ సంతకందారు తేది.13-11-2024 ఉదయం 11.00 గం॥ల నుండి సా॥ 5.00 గం॥ల వరకు నిర్వహించబడును.
5. అమ్మకం యొక్క పూర్తి వివరములతో నియమ నిబంధనల కొరకు దయచేసి https://ebkray.in, https://eprocure.gov.in/epublish/app & www.pnbindia.in వెబ్‌సైటులు చూడవలెను.

తేది : 15-10-2024
ప్రదేశం : విశాఖపట్నం

SARFAESI చట్టం 2002 లోని రూలు 8(6) ప్రకారం చట్టబద్ధమైన అమ్మకం ప్రకటన

సం/- అధీకృత అధికారి
పంజాబ్ నేషనల్ బ్యాంక్



ఎలిమెంటరీ స్కూల్‌ను సందర్శించిన మంత్రి లోకేష్

నెహ్రూబజార్ ప్రాంతీయ గ్రంథాలయం ఆకస్మిక తనిఖీ

వివరాలు 8లో..



వరద బాధితుల కోసం

రూ.25 లక్షల సాయం

వివరాలు 8లో..



# విశాఖలో మంత్రి నారా లోకేష్ ప్రజాదర్బార్



### 45వ రోజు ప్రజాదర్బార్‌లో ప్రతిఒక్కరినీ

### ఆప్యాయంగా పలకరించి అర్జీల స్వీకరణ



**విశాఖపట్నం, అక్టోబర్, 19, ప్రభాతవార్త**

విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ తన రెండో రోజు విశాఖ పర్యటనలో భాగంగా ముందుగా శనివారం ఉదయం జిల్లా పార్టీ కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించారు. 45వ రోజు ప్రజాదర్బార్ కు ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి ప్రజలు తరలివచ్చారు. తాము ఎదుర్కొంటున్న సమస్యలపై స్వయంగా మంత్రిని కలిసి విన్నవించారు. ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించిన మంత్రి నారా లోకేష్.. వారి నుంచి విజ్ఞప్తులు స్వీకరించారు. ఎలాంటి ఆధారం లేని తమకు టిడ్కో ఇల్లు మంజూరు చేసి ఆదుకోవాలని విజయనగరం జిల్లా బొద్దూరుకు చెందిన వావిలపల్లి హేమలత కోరారు. ఏపీ టూరిజం కార్పోరేషన్ లో తనకు ఉద్యోగం కల్పించాలని బొద్దూరుకు చెందిన వావిలపల్లి వేణుగోపాలరావు విజ్ఞప్తి చేశారు. 1998 డీఎస్సీ ఎంటీఎస్ ఉపాధ్యాయులను క్రమబద్ధీకరించాలని డీఎస్సీ 1998 టీచర్స్ అసోసియేషన్ ప్రతినిధులు కోరారు. నాయి బ్రాహ్మణ వెల్ఫేర్ అండ్ డెవలప్ మెంట్ బోర్డు ఏర్పాటుచేసి నాయి బ్రాహ్మణులను ఆదుకోవాలని విశాఖకు చెందిన దేవగుప్త రమేష్ కోరారు. మీ-సేవ సీఎస్ సీ సెంటర్ లాగిన్

## లోకేష్ గారు మా పాలిట దేవుడయ్యా!



మా కొడుకుని
మా చెంతకు చేర్చారు

మంత్రిని కలిసి కృతజ్ఞతలు
తెలియజేసిన దంపతులు

ప్రజల సకల సమస్యల పరిష్కార
వేదికగా నారా లోకేష్ ప్రజా దర్బార్

వివరాలు 8లో..




## మలబార్ 2024 ముగింపు వేడుక





8 లో



వివరాలు 8లో..

## మున్సిపాలిటీ అభివృద్ధిపై స్పీకర్ అయ్యన్న దృష్టి

అవంతి కళాశాలలో నూతన విద్యారుల

## ఆత్మీయ సమావేశం




8 లో..

## అభివృద్ధిలో అగ్రస్థానంలో ఆంధ్ర

భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు



8 లో..

## ఏపీ రాష్ట్ర కొత్త పాలసీని ప్రశంసించిన సిఐఐ





8 లో..

## చదువుతోపాటు సృజనాత్మక అంశాలలో విద్యార్థులు పోటీలు పడడం ఆనందకరం



8 లో..



## శారదాపీఠం స్వామీజీకి గట్టి షాక్ ఇచ్చిన కూటమి సర్కార్..!

- మిగతా 8లో..

## విశాఖపట్నం హోటల్, ఆతిథ్య రంగానికి పునర్ వైభవం ఎంపీ శ్రీభరత్



- మిగతా 8లో..



## పట్టుబడిన గంజాయి నిందితుల అరెస్ట్..

- మిగతా 8లో..



## గ్రామ గ్రామాన పల్లె పండుగ...

అభివృద్ధి వేదికగా గ్రామాల్లో పండుగ వాతావరణం..
ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్..

- మిగతా 8 లో..

## వైద్యుల నిర్లక్ష్యం శిశువు మృతి...

అగనంపూడి ఆస్పత్రులు సంఘటన....

సిబ్బందిపై ఎంక్వయిరీ చేసి క్రమశిక్షణ చర్యలు తీసుకుంటాం....

సూపరింటెండెంట్ డాక్టర్ భారతి



వివరాలు 8లో..

## ప్రతి గ్రామానికి పక్కా రహదారులు..

# అదే పవన్ లక్ష్యం

హోం మంత్రి వంగలపూడి అనిత..

చిన్న దొడ్డుగల్లు పల్లె పండుగలో పాల్గొన్న మంత్రి అనిత, జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్... (నక్కపల్లి, ప్రభాతవార్త) అన్ని పల్లెలకు పక్కా రహదారి సౌకర్యాలు ఉండాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆశయాలు కనుగొనగా పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లక్ష్యానికి అనుగుణంగా ముందడుగులు వేస్తున్నారని రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనితమ్మ అన్నారు. మండలం లోని చినదొడ్డిగల్లు గ్రామంలో పల్లె పండుగ కార్యక్రమంలో శనివారం సాయంత్రం జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ తో కలిసి హోం మంత్రి వంగలపూడి అనిత పాల్గొని పలు రహదారులకు శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా ఎండిఓ దెందుకూరు

- తరువాయి 8లో..





## వ్యవసాయానికి ఆధునికత జోడించాలి

హోంమంత్రి అనిత

- మిగతా 8లో..



## సంపత్ వినాయగర్ హుండీ లెక్కింపు

- మిగతా 8లో..

# వైద్యుల నిర్లక్ష్యం శిశువు మృతి...

**అగనంపూడి, అక్టోబర్, 19, ప్రభాతవార్త**

అగనంపూడి ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సిబ్బంది నర్సింగ్ నిర్లక్ష్యానికి పసికందు మృతి చెందింది. నిరంతరం వైద్య సేవలు అందించవలసిన డాక్టర్లు పర్యవేక్షణ లోపం వల్ల నర్సింగ్ సిబ్బంది వైద్యం చేయడం పట్ల పురిటి లోనే పసికందు మృతి చెందడానికి కారణమయ్యారు ఆరోపిస్తూ బాధితులు శనివారం సూపరిండెంట్ భారతికి ఫిర్యాదు చేశారు. నాగులపల్లి సుచిత్ర అగనంపూడి లో ఉంటూ ప్రతి వారం ఆస్పత్రిలో వైదు పరీక్షలు ప్రతి వారం తప్పకుండా చేయించుకునేదని, సాధారణ కాన్పు జరుగుతుందని వైద్యులు సలహా ఇచ్చారు. డెలివరీ కోసం శుక్రవారం జాయిన్ అయితే సాధారణ,కానుపు కోసం వేచి ఉంది. రాత్రి తెల్లవారు 3 గంటలకు నొప్పులు వస్తున్నాయని చెప్పగా డాక్టర్ను పిలవకుండానే నర్సింగ్ సిబ్బంది ఎలాగోలాగా కాన్పు చేసేద్దామని అచ్చోత్సవంతో. బిడ్డను గట్టిగా లాగడంతో పసికందు మృతి చెందాడు. డాక్టర్ గారికీ సమాచారం అందించడంతో ఉమ్మ నీరు తాగి చనిపోయిందని కెజిహెచ్కి తరలించాలని అంబులెన్స్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. తల్లిదండ్రుల నుండి సంతకాలు సేకరించిన తర్వాత బిడ్డ చనిపోయాడని చెప్పారు. దీంతో ఆందోళన చెందినాడు తల్లిదండ్రులు ఉదయం బంధువులు పెద్దలతో అగనంపూడి సూపరిండెంట్ డాక్టర్ భారతికి ఫిర్యాదు చేశారు.

**సిబ్బందిపై ఎంక్వయిరీ చేసి చర్యలు చేపడతాం...**

విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన సిబ్బందిపై పూర్తి స్థాయి ఎంక్వయిరీ చేసి వారు పట్ల క్రమశిక్షణ చర్యలు తీసుకుంటున్నట్లు సూపరిండెంట్ భారతి తెలిపారు.. రానున్న రోజుల్లో ఇలాంటివి జరగకుండా. వైద్య సిబ్బందికి, నర్సింగ్ సిబ్బందికి ఆదేశాలు జారీ చేస్తామని ఆమె పేర్కొన్నారు.

# అవంతి కళాశాలలో నూతన విద్యార్థుల ఆత్మీయ సమావేశం

**విశాఖపట్నం, అక్టోబర్, 19, ప్రభాతవార్త**

మాకవరపాలెం అవంతి కళాశాలలో 19 అక్టోబర్ 2024 అనగా శనివారం నాడు ప్రస్తుత విద్యా సంవత్సరంలో ప్రవేశం పొందిన నూతన విద్యార్థులకు ఆప్యాయంగా ఆహ్వానం పలుకుతూ ఒక సమావేశం (ఇండక్షన్ మీట్) ఏర్పాటు చేశారు. అవంతి విద్యా సంస్థలు చైర్మన్, మాజీ పర్యాటక శాఖ మంత్రి వర్యులు, శాసనసభ్యులు, ముత్తం శెట్టి శ్రీనివాసరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి, ముఖ్యఅతిథిగా JNTU, విజయనగరం రిజిస్ట్రార్, ప్రొఫెసర్ జి.జయ సుమ, గౌరవ అతిథిగా విశాఖపట్టణం NSTL డైరెక్టర్ డా. అబ్రహం వర్గేశ్, ప్రత్యేక అతిధులుగా విశాఖపట్టణం 13వ, ఆంధ్రా బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ నీరజ్ కుమార్, Xinthe టెక్నాలజీ మానవవనరుల శాఖాధికారి సురేష్ కుమార్ హాజరయ్యారు, ఈ సమావేశాన్ని ముఖ్య అతిధులు జ్యోతి ప్రజ్వలన అనంతరం విద్యార్థినుల ప్రార్థనా గీతంతో ప్రారంభించారు. అనంతరం ముఖ్యఅతిథి JNTU, విజయనగరం రిజిస్ట్రార్, ప్రొఫెసర్ జి.జయ సుమ గారు మాట్లాడుతూ. ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా ఇంజనీరింగ్ విభాగాలలో విషయాలు పొందు పరిచారని, ప్రస్తుతం పెరుగుతున్న కంప్యూటర్ సాంకేతికతను అనుసరించి అన్ని ఇంజనీరింగ్ విభాగాలలో వినూత్న సాంకేతిక పరిజ్ఞానాన్ని పొందుపరిచారని తెలిపారు. అదే విధంగా విజ్ఞానాన్ని మెరుగు పరుచు కొనుటకు చాలా మార్గాలున్నాయని మనం చేయవలసిందల్లా అంకితభావం తో చదవాలని, ఇంజనీరింగ్ డిగ్రీ తో పాటు ఏదైనా కొత్త విషయాన్ని నేర్చుకోవాలని అందుకుగాను NPTL వంటి కోర్సులు పూతి చేయాలని కోరారు. అలాగే 8 గంటలు విద్య అభ్యసన, 8 గంటలు నిద్ర, 8 గంటలు మిమ్మల్ని మీరు మెరుగు పరుచు కోవడం– 8/8/8 పద్ధతిని అనుసరించాలని సూచించారు. అవంతి విద్యాసంస్థలు చైర్మన్, మాజీ పర్యాటక శాఖమంత్రి వర్యులు, శాసనసభ్యులు, ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో పురుషులతో పోటీపడుతున్నారని, మన విజ్ఞానం మన అభివృద్ధికె కాకుండా దేశాభివృద్ధికి తోడ్పడే విధంగా ఉండాలని కోరారు. ప్రతీ ఒక్కరికీ వ్యక్తిత్వం ముఖ్యమని, ఏది కోల్పోయిన సంపాదించు కోవచ్చు కానీ వ్యక్తిత్వం కోల్పోతే సంపాదించు కోలేమని స్వామి వివేకానంద గారి మాటలను గుర్తుచేశారు యువత ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు.. గౌరవ అతిథిగా విశాఖపట్టణం NSTL డైరెక్టర్ డాక్టర్ అబ్రహం వర్గేశ్ మాట్లాడుతూ ఇంజినీరింగ్ అంటే ఆక డిగ్రీ కాదని ఇంజనీరింగ్ విజ్ఞానం మన దేశం సాంకేతికతలో అభివృద్ధిని చూపిస్తుందని, ప్రతి ఒక్క విద్యార్థీ వినూత్నంగా ఆలోచించాలని అందుకు వివిధ మార్గాల ద్వారా జ్ఞానాన్ని పొందాలని సూచించారు. అలాగే టీమ్ వర్క్ తో పనిచేయడం ద్వారా అత్యుత్తమ ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. కొత్త విషయాలు నేర్చుకోవడం నిరారంత ప్రక్రియ అలా కానప్పుడు ఉత్తమ పలితలను సాదించలేమని తెలిపారు.విశాఖపట్టణం 13వ, ఆంధ్రా బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ శ్రీ నీరజ్ కుమార్ గారు మాట్లాడుతూ ఆత్మవిశ్వాసం, మనల్ని మనం నియంత్రించు కోవడం మీద మన భవిష్యత్తు ఆధారపడి ఉంటున్నది, చిన్న చిన్న లక్ష్యాలు పెట్టుకొని అవి సాధించడం వల్ల ఆత్మవిశ్వాసం పెరిగి విజయాలను అందుకోవచని సూచించారు Xinthe టెక్నాలజీ మానవవనరుల శాఖాధికారి శ్రీ సురేష్ కుమార్ గారు మాట్లాడుతూ నైపుణ్యం, విజ్ఞానం మరియు చేసే పనిలోఅనుభవం మంచి ఫలితాలు మెట్లు , మన భవిష్యత్తు మన చేతులలోనే ఉంది అలాగే మనం విషయ విజ్ఞానం, ఆచరణ విజ్ఞానం అభివృద్ధి చేసుకోవడం ద్వారా సత్ఫలితాలు సాధించవచ్చు. కళాశాల ప్రిన్సిపాల్ డా. సి . మోహన్ రావు గారు మాట్లాడుతూ 25 సంవత్సల క్రితం గ్రామీణ ప్రాంతం లో కళాశాల స్థాపించి దిన దిన అభివృద్ధి చెందుతూ ఈరోజున కళాశాల స్వయం ప్రతిపత్తి సంపాదించింది, కళాశాల అభివృద్ధిని వివరించారు. అలాగే ముఖ్య అతిధులు తమ విలువైన సమయాన్ని వెచ్చించి విద్యార్థులకు మంచి విశహాయలను సూచించినదుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు వాలీ బాల్, ఖో ఖో, విద్యార్థినులకు త్రో బాల్, ఖో ఖో వంటి ఆటలపోటీలను నిర్వహించి, ముఖ్య అతిధుల చేతులమీదుగా బహుమతులు అందచేశారు. అలాగే అవంతి కళాశాల %బీజజ% యూనిట్ 16 మంది %బీజజ% కాడెట్స్ కు %దీ% సర్టిఫికెట్ ప్రదానం చేశారు. అనంతరం అతిధులను శ్రీ ముత్తంశెట్టి శ్రీనివాసరావు గారు శాలువాతో సత్కరించి, జ్ఞాపికలను అందచేశారు. వాయిస్ ఆఫ్ వైజాగ్ సమీర్ %డ% సింగర్ రేవతి గారితో ఏర్పాటుచేసిన సంగీత విభావరి విద్యార్థిని, విద్యార్థులను ఎంతగానో అలరించింది. అనంతరం విద్యార్థిని, విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఉత్రుతలూగించాయి. ఈ సమావేశం లో అధ్యాపకులు, కార్యాలయ సిబ్బంది 2000 మంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# వరద బాధితుల కోసం రూ.25 లక్షల సాయం

**మంత్రి లోకేష్ కు చెక్కు అందజేసిన వైజాగ్ ఫిలినగర్ కల్చరల్ సెంటర్ ప్రతినిధులు**

**విశాఖపట్నం, అక్టోబర్, 19, ప్రభాతవార్త**

ఇటీవల సంభవించిన వరద బాధితుల సహాయార్థం దాతలు తమ వంతు సాయాన్ని అందజేస్తూనే ఉన్నారు. వైజాగ్ ఫిలినగర్ కల్చరల్ సెంటర్ తరఫున ఆ సంస్థ గౌరవ అధ్యక్షులు కోయల వెంకటరెడ్డి రూ.25 లక్షల చెక్కును మంత్రి లోకేష్ కు అందజేశారు. విరాళాన్ని అందజేసిన కల్చరల్ సెంటర్ సభ్యులకు లోకేష్ కృతజ్ఞతలు తెలిపారు.

# పట్టుబడిన గంజాయి నిందితుల అరెస్ట్..

**నక్కపల్లి, అక్టోబర్, 19, ప్రభాతవార్త**

గుట్టు చప్పుడు కాకుండా దారి మళ్లించి ఇతర రాష్ట్రాలకి గంజాయిని తరలించబోయిన ప్రయత్నాన్ని ఒక ముఠా నక్కపల్లి సిఐ కుమారస్వామి శనివారం స్థానిక విలేకరులకు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. మహారాష్ట్రకు చెందిన మోమిన్ ఇజాజ్, ప్రకాష్ మంగిల్ జాదర్ ఇరువురు కలిసి ఈ నెల 11వ తేదీన విశాఖపట్నం నకు ఎం హెచ్ 14 డిఎ 60 56 నెంబర్ గలిగిన కారులో బయలుదేరారు. విశాఖపట్నం నుంచి కృష్ణ రామేశ్వర్ పాటిల్ గారితో కలిసి 4,38,000 విలువచేసే 146 కేజీలు కలిగిన గంజాయిని పెందుర్తి జాతీయ రహదారి మీదుగా మహారాష్ట్రకు తరలించే ప్రయత్నం చేశారని ఆయన చెప్పారు. మీరు చేసిన ప్రయత్నంలో ముందస్తు సమాచారం రావడంతో నక్కపల్లి ఎస్ఐ సత్యనారాయణ మండలంలోని కాగిత జాతీయ రహదారిలో శనివారం ఉదయం వాహనాలు తనిఖీ చేస్తున్న సమయంలోనే ఈ వాహనాలతో ఉన్న గంజాయిని పట్టుకున్నారని కుమార్ స్వామి తెలిపారు. జిల్లా పోలీస్ అధికారులు ఆదేశాల మేరకు పట్టుకున్న 146 కేజీల గంజాయిని పూర్తిస్థాయిలో పంచనామా జరిపించి గుట్టు చప్పుడు కాకుండా గంజాయిని దారి మళ్లించాలని ప్రయత్నించిన మోమిన్ఇజాజ్, ప్రకాష్ మంజిల్ జాదర్ లను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు సిఐ కుమార్ స్వామి తెలిపారు. సమాచారం వచ్చిన వెంటనే హుటా హుటిన చేరుకొని నిందితులు తప్పించుకోకుండా ప్రయత్నం చేసి సకాలంలో కేసును పూర్తి చేసిన విషయంలో ఎఎస్ఐ సత్యనారాయణ ,నక్కపల్లి పోలీసులు చేసిన కృషి పట్ల జిల్లా పోలీసు అధికారులు సిఐ కుమారస్వామి అభినందించారు.

# ఎలిమెంటరీ స్కూల్‌ను సందర్శించిన మంత్రి లోకేష్

**నెహ్రూబజార్ ప్రాంతీయ గ్రంథాలయం ఆకస్మిక తనిఖీ**

**విశాఖపట్నం, అక్టోబర్, 19, ప్రభాతవార్త**



విశాఖపట్నం నెహ్రూ బజార్ మున్సిపల్ ఎలిమెంటరీ పాఠశాలలను రాష్ట్ర విద్య ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ బాలల గదిని సందర్శించిన లోకేష్.. కొద్దిసేపు వారితో సరదాగా గడిపారు. ఎబిసిడి లు, రైమ్స్ వచ్చా అని అడగ్గా... వారు ఆడుతూ పాడుతూ సమాధానాలు ఇచ్చారు. గుడ్లు, పౌష్టికాహారం సరఫరాపై ఆరా తీశారు. విద్యార్థులకు చాక్లెట్లు పంచి, వారితో కలిసి లోకేష్ ఫోటో దిగారు.

**గ్రంథాలయం ఆకస్మిక తనిఖీ**

అంతకుముందు నెహ్రూ బజార్ ప్రాంతీయ గ్రంథాలయాన్ని మంత్రి లోకేష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉదయం 8 గంటలకు తెరవాల్సిన లైబ్రరీ... 9.45 గంటలకు కూడా మూసివేసి ఉండటంపై అసహనం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రంథాలయాల బలోపేతానికి మంత్రి లోకేష్ పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా పబ్లిక్ లైబ్రరీల పర్యవేక్షణకు ఒక స్పెషల్ ఆఫీసర్ ను నియమించాలని నిర్ణయించారు. విద్యార్థులు, నిరుద్యోగులకు కాంపిటీటివ్ పరీక్షలకు ప్రిపేర్ కావడానికి దేశంలోనే బెస్ట్ మోడల్ ను అధ్యయనం చేసి రాష్ట్రంలో పబ్లిక్ లైబ్రరీల వ్యవస్థను బలోపేతం చేయాలని ఆదేశించారు.

# లోకేష్ గారు మా పాలిట దేవుడయ్యా!

**విశాఖపట్నం, అక్టోబర్, 19, ప్రభాతవార్త**

"ఇంటి నుంచి వెళ్లిపోయిన మా కొడుకు వావిలపల్లి చైతన్య నాయుడుని మాకు తిరిగి ఇచ్చిన మంత్రి నారా లోకేష్ గారు మా పాలిట దేవుడయ్యా" అంటున్నారు రాజాం నియోజకవర్గం సంతకవిటి మండలం బొద్దూరు గ్రామానికి చెందిన వావిలపల్లి వేణుగోపాలరావు, హేమలత దంపతులు. విశాఖపట్నంలో మంత్రి నారా లోకేష్‌ని కలిసిన దంపతులు ఆయన చేసిన సహాయానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ధైర్యంగా ఉండండి, అండగా ఉంటాం అంటూ మంత్రి ఇచ్చిన భరోసాతో నిరుపేద తల్లిదండ్రులు ఆనందానికి అవధులు లేవు. కూలి పనులు చేసి జీవించే వావిలపల్లి వేణుగోపాలరావు, హేమలత దంపతులకు ముగ్గురు అబ్బాయిలు సంతానం. బంధువుల ఇంట్లో ఉండి చదువుకుంటున్న మూడో అబ్బాయి చైతన్య నాయుడు సడెన్‌గా ఇంటి నుంచి వెళ్లిపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. బంధువుల ఇళ్లు,పుణ్యక్షేత్రాలు, పట్టణాలు వెతికి విసిగి వేసారి పోయారు. స్వామీజీల్ని కలిసి కొడుకు ఆచూకీ కోసం వేడుకున్నారు. చివరికి మంత్రి నారా లోకేష్ గారు నిర్వహిస్తున్న ప్రజాదర్బార్ కి వచ్చి వినతిపత్రం అందించారు. కొద్ది రోజుల్లోనే పోలీసులు అన్వేషణ ప్రారంభించారు. అబ్బాయి ఉండచ్చు అనుకున్న ప్రాంతాల్లో పోస్టర్లు అతికించారు. బంధువులు ఇళ్లు గాలించారు. చివరికి హైదరాబాదులో ఉన్న చైతన్య నాయుడు ఫోన్ చేయడంతో పోలీసులు చేరుకుని అబ్బాయిని క్షేమంగా తల్లిదండ్రులు చెంతకు చేర్చారు. అబ్బాయి ఇంటికి చేరడంతో తల్లిదండ్రుల ఆనందానికి అవధులు లేవు. బెంగతో మంచం పట్టిన పెద్దమ్మ అబ్బాయి రాకతో కోలుకుంది. ఈరోజు మేము సంతోషంగా ఉన్నామంటే లోకేష్ గారు కారణమని, నా కొడుకును వెతికి మాకు అప్పగించిన పోలీసులు, లోకేష్ గారి ఆదేశాలతో కేసును ఫాలోఅప్ చేసిన సిబ్బందికి రుణపడి ఉంటామని దంపతులు తెలియజేశారు. నిరుపేదలమైన తమకు ఉపాధి చూపించాలని మంత్రి నారా లోకేష్‌ని కోరగా, తప్పనిసరిగా సాయం చేస్తామని హామీ ఇచ్చారని సంతోషం వ్యక్తం చేశారు.

# చదువుతోపాటు సృజనాత్మక అంశాలలో విద్యార్థులు పోటీలు పడడం ఆనందకరం

**విశాఖపట్నం, అక్టోబర్, 19, ప్రభాతవార్త**

చదువుతోపాటు సృజనాత్మక అంశాలలో విద్యార్థులు పోటీలు పడడం ఆనందకరమని రోటరీ క్లబ్ వైజాగ్ కపుల్స్ అధ్యక్షులు ధర్మేందర్, యూత్ సర్వీసెస్ డైరెక్టర్లు ఆశా జాస్తి, కరుణ , పైడా విద్య సంస్థల అధినేత పైడా కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. ప్రపంచ చెఫ్ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం రోటరీ క్లబ్ వైజాగ్ కపుల్స్ యూత్ సర్వీసెస్, సన్ ఇంటర్నేషనల్ సంయుక్త ఆధ్వర్యంలో వివిధ పాఠశాలలు చెందిన 8వ తరగతి నుంచి 12వ తరగతి విద్యార్థులకు 'స్వచ్ఛమైన ఆహారం సంతోషకర సందర్భం' అంశంపై వినూత్నంగా పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వారు హాజరై జ్యోతి ప్రజ్వలగావించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఇళ్లల్లో తమకు నచ్చే విధంగా చేసిన వంటలను కళాత్మకంగా ఇక్కడ ప్రదర్శించే తీరు బావుందన్నారు. విద్యార్థి స్థాయి నుంచే వివిధ అంశాల్లోని విద్యార్థులు ముందుకు రావడం ఆనందకరమన్నారు. ప్రపంచ చెఫ్ దినోత్సవాన్ని నేటి తరానికి తెలియజేయడం ముఖ్యమైన అంశం అన్నారు. సుమారు 125 మంది ఇందులో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో వైజాగ్ కపుల్స్ సెక్రటరీ శ్రావణి, యూత్ సర్వీసెస్ డైరెక్టర్ కరుణ, సభ్యులు జయ, జ్యోతి, డాలి, రాధిక , రజని, సహిదా, శ్రీనివాసరావు , శద్, వివిధ పాఠశాలలు చెందిన విద్యార్థులు విద్యార్థినిలు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో అగ్రస్థానంలో ఆంధ్ర

## భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

**విశాఖపట్నం, అక్టోబర్, 19, ప్రభాతవార్త**

అభివృద్ధిని, సంక్షేమాన్ని సమన్వయం చేసుకుంటూ రాష్ట్రాన్ని అగ్ర స్థానంలో నిలబెడతామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. పద్మనాభం మండలంలో ఉపాధి హామీ పథకం కింద రూ.75 లక్షల వ్యయంతో చేపట్టనున్న అయిదు అభివృద్ధి పనులకు శనివారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పండుగ వాతావరణంలో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం సంతోషంగా ఉందన్నారు. గత ప్రభుత్వంలో అభివృద్ధి జాడే ప్రజలు మర్చిపోయారని పేర్కొన్నారు. మండలంలోని వెంకటాపురంలో రూ.15 లక్షల చొప్పున రెండు సీసీ రోడ్లు, కోరాడలో రూ.15 లక్షలతో సీసీ రోడ్డు, బీఆర్ తాళ్లవలస, అయినాడలలో రూ.15 లక్షల చొప్పున ఖర్చుతో సీసీ రోడ్డు, డ్రెయిన్ నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని చెప్పారు. కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు కోరాడ రమణ, కూటమి నాయకులు దామోదరారావు, కె.నగేష్ కుమార్, శాఖారి శ్రీనివాస్, పొట్నూరి నందేశ్, లీలావతి, ఆవాల గంగరాజు, గంటా సత్యన్నారాయణ, పావని, ఎర్నాయుడు, ఎంపీడీఓ ఎం.విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# శారదాపీఠం స్వామీజీకి గట్టి షాక్ ఇచ్చిన కూటమి సర్కార్..!

**15 ఎకరాల స్థలం ఇచ్చిన గత ప్రభుత్వం - ఈ స్థలంపై దర్యాప్తు చేపట్టిన కూటమి ప్రభుత్వం**

**స్థలం అనుమతులు రద్దు చేస్తూ తాజాగా ఉత్తర్వులు!**

**విశాఖపట్నం, అక్టోబర్, 19, ప్రభాతవార్త**

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఇచ్చిన స్థలం అనుమతిని రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. విశాఖలో 15 ఎకరాల స్థలం విలువ రూ. 220 కోట్లు అయితే... కేవలం రూ. 15 లక్షల నామమాత్రపు ధరకు శారదా పీఠానికి గత ప్రభుత్వం ధారాదత్తం చేసింది. కూటమి ప్రభుత్వ వచ్చాక ఈ స్థలంపై దర్యాప్తు చేపట్టింది. దర్యాప్తు అధికారులు ఇచ్చిన నివేదిక ఆధారంగా స్థలం అనుమతులను ప్రభుత్వం రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దాంతోపాటే, తిరుమల కొండపై నిబంధనలకు విరుద్ధంగా శారదాపీఠం చేపట్టిన నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని టీటీడీని ఆదేశించింది.

# విశాఖపట్నం హోటల్, ఆతిథ్య రంగానికి పునర్ వైభవం: ఎంపీ శ్రీభరత్

**విశాఖపట్నం, అక్టోబర్, 19, ప్రభాతవార్త**

రోజురోజుకు విశాఖపట్నం మెట్రోపాలిటన్ సిటీగా ఎదుగుతున్న నేపథ్యంలో, హోటల్ మరియు ఆతిథ్య రంగానికి మరింత ప్రాముఖ్యతను ఇవ్వడానికి కూటమి ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. హోటల్ ఇండస్ట్రీకి ఇచ్చిన హామీ మేరకు, రాత్రి 12 గంటల వరకు హోటళ్లు మరియు రెస్టారెంట్లను నడిపే అవకాశం కల్పించడం ద్వారా ఈ రంగానికి మద్దతు ఇవ్వడమే కాకుండా, గతంలో ఉన్న అనుకూల వాతావరణాన్ని పునరుద్ధరించేందుకు కృషి చేస్తోంది. ఈ సందర్భంగా విశాఖపట్నం ఎంపీ శ్రీభరత్ మాట్లాడుతూ, "ఈ నిర్ణయం విశాఖపట్నం హోటల్ మరియు అతిథ్య రంగానికి మరింత వైభవం తీసుకురావడమే కాకుండా, రానున్న రోజుల్లో ఐటీ మరియు పర్యాటక రంగాల అభివృద్ధికి ఎంతో మేలు చేస్తుంది. విశాఖపట్నాన్ని పర్యాటక, వ్యాపార కేంద్రంగా అభివృద్ధి చేసే దిశగా మరిన్ని విధానాలను ప్రవేశపెట్టేందుకు కూటమి ప్రభుత్వం దృఢ సంకల్పంతో అడుగులు వేస్తోంది" అని తెలిపారు. ఈ నిర్ణయం విశాఖలోని పర్యాటక ప్రోత్సాహకులకు, వ్యాపారానికి, అలాగే స్థానిక ఆర్థిక వ్యవస్థకు ప్రధాన బలం చేకూరుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# వ్యవసాయానికి ఆధునికత జోడించాలి : హోంమంత్రి అనిత

**నక్కపల్లి, అక్టోబర్, 19, ప్రభాతవార్త**

వ్యవసాయానికి ఆధునికత జోడించాలని హెూం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. చినదొడ్డిగల్లు పొలం పిలుస్తుంది కార్యక్రమము లో హెూం మంత్రి అనిత, జిల్లా కలెక్టర్ విజయా కృష్ణన్ క్షేత్ర పర్యటన చేశారు. వరి లో ఎరువులు, పురుగు %డ% తెగుళ్ల మందులు పిచికారీ విధానాన్ని పరిశీలించారు. డ్రోన్ ద్వారా ఒక ఎకరానికి 7 నిమిషాల్లో పిచికారీ చేయవచ్చని, ఒక ఎకరానికి రూ 400 రైతు కి ఖర్చు అవుతుందని అన్నారు. వేగ వంతం, సులభ తరం మెరుగైన ఉత్పాదకత, అధిక రాబడి తో పాటు సరి అయిన మోతాదు వలన మందు ద్రావణం వృధా కాదు అని తెలియజేస్తూ తరువాత వ్యవసాయ శాఖ ద్వారా అమలు అవుతున్న వివిధ పథకాలు గురించి వ్యవసాయ అధికారి ఉమా ప్రసాద్ వివరించడం జరిగింది. ఈ కార్యక్రమము లో కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ సీనియర్ మేనేజర్ పృధ్వీ, మండల తెలుగు దేశం నాయకులు కె వెంకటేష్, కే బుజ్జి, వి శ్రీనివాస్, వివిధ గ్రామాల నాయకులు, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళను అశ్లీలతగా చిత్రించిన నిందితుడు అరెస్ట్

**విశాఖ క్రైం, అక్టోబర్, 19, ప్రభాతవార్త**

మహిళ చిత్రాలను మార్ఫింగ్ చేసి ఇబ్బందులకు గురిచేస్తున్న అప్పలరాజు పురానికి చెందిన కోన యువరాజ్ ని శనివారం సైబర్ క్రైం పోలీసులు అరెస్ట్ చేశారు.. దీనికి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు..అప్పలరాజు పురానికి చెందిన కోన యువరాజు(24) అతని ఇంటి వద్ద వుంటున్న బాధితురాలి ఫోన్ నెంబర్, ఫోటోలను సోషల్ మీడియాలో పెట్టి 3 వేలకు బుకింగ్ అంటూ పోస్టింగ్ లు చేస్తూ సదరు మహిళకు మానసికంగా వేదింపులకు గురి చేశాడు. ఐతే అందరూ ఇలా ఫోన్ చేసి అసభ్యంగా మాట్లాడితే సైబర్ క్రైం పోలీసులను అశ్రయించగా కేసు నమోదు చేసి నిందితుడ్ని శనివారం అరెస్ట్ చేసినట్టు తెలిపారు...

# సంపత్ వినాయగర్ హుండీ లెక్కింపు

**విశాఖపట్నం, అక్టోబర్, 19, ప్రభాతవార్త**

ఆసిల్ మెట్ లో వేంచేసి ఉన్న శ్రీ సంపత్ వినాయక ఆలయ హుండీ లెక్కింపు కార్యక్రమం శనివారం ఆలయ అధికారులు నిర్వహించారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ ఈవో కే శిరీష ఒక ప్రకటన విడుదల చేశారు. గత 30 రోజులుగా 19 లక్షల 88వేల 94 రూపాయలు వచ్చాయని తెలిపారు. వెండి 132.100 మిల్లీగ్రాములు, యూఎస్ డాలర్లు 21, సింగపూర్ డాలర్ 10, యూఏఈ దీనమ్స్ 10, సౌదీ రియాల్స్ 5, ఒమెన్ రియాల్స్ 1 వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ సూపర్వైజర్ ఎం శ్రీధర్, శివ జ్యోతి సేవా సంఘం సభ్యులు, బ్యాంకు సిబ్బంది, టి ఆర్ చోళన్ ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ తో పాటు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఏపీ రాష్ట్ర కొత్త పాలసీనీ ప్రశంసించిన సిఐఐ

**విశాఖపట్నం, అక్టోబర్, 19, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త పాలసీని సిఐఐ ప్రశంసించింది. శనివారం రాంనగర్ లో గల ఓ హోటల్లో జరిగిన సీఐఐ సదస్సులో ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐఐ ఆంధ్రప్రదేశ్ చైర్మన్ డాక్టర్ వి. మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వం పెట్టుబడును ప్రోత్సహిస్తూ ముందుకు అడుగులు వేస్తుందని వీటికోసం ఒక ఫ్రేమ్ వర్క్ ని కూడా తయారు చేసిందని ఆయన తెలిపారు. దీనికి రాష్ట్ర మంత్రివర్గం కూడా ఆమోదం తెలపడాన్ని తమ సిఐఐ (భారత పరిశ్రమల సమైక్య) స్వాగతం పలుకుతుందని ఆయన తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిపాదించిన కార్యక్రమాల పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. తమ కొత్త విధానాలను ప్రో యాక్టివ్, ఫార్వర్డ్ థింకింగ్ గా అభివర్ణించారని పెట్టుబడుల కోసం భారతదేశంలోని మొట్టమొదటి మూడు రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ను ఉంచవచ్చని ఆయన సూచించారు. ఈ విధానాలు వలన 30 కోట్లు తయారీ పెట్టుబడులను 83 కోట్ల విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను ఆకర్షించేలా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. 175 పరిశ్రామిక పార్కుల స్థాపనను సులభతరం చేశాయని గణనీయంగా ఎగుమతి సామర్థ్యాన్ని ఉత్పత్తి చేశాయని ఆయన వివరించారు. దీంతోపాటు 2.2 మిలియన్లు ఎం ఎస్ ఎం ఈ వ్యవస్థాపకులకు అవకాశాలను కూడా కలిగించారని తెలిపారు. కొత్త ఫ్రేమ్ వర్క్ లలో నిర్దిష్ట ప్రోత్సాహకాల ప్రాముఖ్యతను ఆయన తెలిపారు. ఉద్యోగాల కల్పనకు 10 శాతం తగ్గించడానికి 6 శాతం అదనపు ప్రోత్సాహకాలను రాష్ట్ర ఆర్థిక అభివృద్ధికి అవసరమైన సహకారాన్ని అందిస్తున్నాయని తెలిపారు. సిఐఐ ఆంధ్రప్రదేశ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ అండ్ లాజిస్టిక్స్ ప్యానల్ కన్వీనర్ జి సాంబశివరావు మాట్లాడుతూ కనీసం 15 శాతం వృద్ధిరేటు తోపాటు పది ఎకరాల్లో మెగా ఇండస్ట్రియల్ పార్కులు, 10 నుండి 100 ఎకరాల వరకు ప్రైవేట్ ఇండస్ట్రియల్ పార్కులను అనుమతించడానికి సి ఐ ఐ చొరవ చూపుతుందని తెలిపారు. అనేక ఉపాధి అవకాశాలు కూడా సృష్టిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ పార్కులకు అవసరమైన మౌలిక సదుపాయాలు, రహదారి , నీరు, విద్యుత్ అందించడానికి ప్రభుత్వం నిజమైన పెట్టుబడిదారులను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని ముఖ్యంగా ప్రధాన వాడరేవు ఉండడం కూడా శుభసూచకమన్నారు. సిఐఐ మాజీ చైర్మన్ డి తిరుపతి రాజు మాట్లాడుతూ ఆహార ప్రాసెసింగ్ రంగాన్ని పునర్జీవింప చేసే విధానాలకు ఆయన స్వాగతం పలికారు. వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రోడక్ట్ చొరవతో సమరం చేయడం ద్వారా ప్రభుత్వం ప్రాంతీయ అభివృద్ధి సాధిస్తుందని సామాజిక ఆర్థిక వృద్ధుని ప్రోత్సహిస్తుందని ఎగుమతులు మెరుగు పెంచడానికి పెట్టుబడును ఆకర్షిస్తుందని ఆయన పేర్కొన్నారు. సిఐఐ జోన్ కన్వీనర్ , ఆంధ్రప్రదేశ్ గ్లోబల్ పార్ట్నర్షిప్, లింగేజస్ ప్యానెల్ మాజీ చైర్మన్ కెవివి రాజు మాట్లాడుతూ వందరోజుల వ్యవధిలో సమర్ధవంతమైన విధానాలను ప్రవేశపెట్టినందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ విధానాల వలన నేరుగా విదేశాల పెట్టుబడులను ఆకర్షించగల సానుకూల చర్య అని పేర్కొన్నారు. సీఐఐ విశాఖపట్నం జోన్ మాజీ చైర్మన్ అండ్ సిఐఐ ఆంధ్రప్రదేశ్ యూరోస్పేస్ అండ్ డిఫెన్స్ ప్యానల్ కన్వీనర్ జె శ్రీనివాసరాజు మాట్లాడుతూ ప్రభుత్వ విధానాల వలన వచ్చే ప్రయోజనాలను సామాన్యులకు చేరాలని ఆయన అభిప్రాయపడ్డారు. పారిశ్రామిక ఆవిష్కరణలు తోపాటు సుస్థిరతలో అగ్రగామిగా నిలవాలని ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా పెట్టుకున్నందున కొత్తగా ఆమోదించిన ఈ విధానాలను ఫ్రేమ్ వర్క్ లు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు మరి అంత పెంచే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. దీనివలన రాష్ట్రం మరింత అభివృద్ధి పదంలో నడిచే అవకాశాలు ఉన్నాయని ఆయన అభిప్రాయపడ్డారు.

# మలబార్ 2024 ముగింపు వేడుక

**విశాఖపట్నం, అక్టోబర్, 19, ప్రభాతవార్త**

భారత నావికాదళం ఆధ్వర్యంలో మలబార్ 2024 ముగిసింది. మల్బారి యొక్క ఈ దశ ఎడిషన్ లో ప్రత్యేక ఆకర్షణగా హెలికాప్టర్లు, సముద్ర గస్తీ, విమానాలు, జలంతర్గామితో యుద్ధనౌకల భాగస్వామ్యాన్ని ఏర్పాటు చేశారు. ఉపరితలంలో వాయు యుద్ధం డొమైన్ లలో యూనిట్ లు ఆధునీకారమైన వ్యాయామా లు ప్రదర్శించారు. ఉపరితలంలో యుద్ధ కాల్పులు, యాంటీ ఎయిర్ షఉట్ లు, వాయురక్షణ, వ్యాయామాలు జలాంతర్గామి వార్ ఫేర్ వాడలో ప్రయాణించే హెలికాప్టర్ల కార్యకలాపాలు, ట్యాంకర్ల నుండి ఇందను నింపడం, సముద్ర నిషేధ కార్యక్రమా లు నిర్వహించారు. మలబార్ 2024 సి పేస్ పెరుగుతున్న సముద్ర భద్రత సవాలతో సముద్ర డొమైన్లలో అవగాహన, సహకారం నిర్ణయాలను పెంపొందించడంలో పాల్గొనే దేశాల నిబద్ధతకు నిదర్శనంగా పనిచేస్తుంది.

# మున్సిపాలిటీ అభివృద్ధిపై స్పీకర్ అయ్యన్న దృష్టి


**నర్సీపట్నం అక్టోబర్, 19 ప్రభాతవార్త**

నర్సీపట్నం మున్సిపాలిటీ అభివృద్ధికి స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ప్రత్యేక దృష్టిసారించారని స్పీకర్ సతీమణి, మున్సిపల్ కౌన్సిలర్ చింతకాయల పద్మావతి అన్నారు. శనివారం నర్సీపట్నం మున్సిపాలిటీ కార్యాలయంలో పుష్కాట్లుకు ఉండే డస్ట్ బిన్లను సచివాలయం సానిటరీ విభాగం వారికి మున్సిపల్ చైర్ పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, కౌన్సిలర్ల చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా పద్మావతి మాట్లాడుతూ నర్సీపట్నం మున్సిపాలిటీ ఐదు సంవత్సరాల కాలంగా అభివృద్ధిలో కుంటుపడిందన్నారు. కూటమి ప్రభుత్వం గెలిచిన మూడు నెలల కాలంలో మున్సిపాలిటీకి సుమారు 5 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులకు వర్క్ ఆర్డర్లు వచ్చినట్లు ప్రకటించామని చెప్పడం గర్వంగా ఉందన్నారు. గత ప్రభుత్వంలో మున్సిపల్ అభివృద్ధికి ఒక్క రూపాయి కూడా తెచ్చుకోలేకపోయామని చెప్పారు. గత ప్రభుత్వంలో వార్డుల్లో వీధి లైట్లు వెలగని పరిస్థితి ఉండగా, మూడు నెలల కాలంలో ప్రతి వార్డులో వీధి లైట్లు వెలుగుతున్నాయన్నారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడు పార్టీలకు అతీతంగా ప్రతి వార్డు అభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు. గత ఐదు సంవత్సరాలుగా పుష్కాట్లు మరమ్మతులు పొందకపోవడంతో చెత్తను తీసుకువెళ్లడంలో సానిటరీ కార్మికులు ఇబ్బందులు పడినట్లు తెలిపారు. ఆ విషయం స్పీకర్ దృష్టికి వెళ్లిన వెంటనే కమిషనర్ తో మాట్లాడి వాటికి మరమ్మతులు చేయించారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జె. సురేంద్ర, శానిటరీ ఇన్స్పెక్టర్ చిట్టిబాబు, వార్డు కౌన్సిలర్లు ధనమిరెడ్డి మధు, రాజులనాయుడు, డబ్బీర్ శ్రీకాంత్, పైలా గోవిందు, రుత్తల కృష్ణ,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ గ్రామాన పల్లె పండుగ...

**అభివృద్ధి వేదికగా గ్రామాల్లో పండుగ వాతావరణం.. ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్..**

**ఎలమంచిలి, అక్టోబర్, 19, ప్రభాతవార్త**



పల్లె పండుగ కార్యక్రమం అభివృద్ధి వేదికగా గ్రామాల్లో విరుజల్లుతుందని ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ అన్నారు పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా శనివారం వెల్చూరు పలు గ్రామాల్లో పంచాయతీల్లో పర్యటించి గ్రామాల్లో పలు సీసీ రోడ్లు కాలువలు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి చెందితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది అన్న నమ్మకంతో గ్రామ అభివృద్ధి పై ప్రభుత్వం దృష్టికి పెట్టిందని అన్నారు గ్రామాలలో మౌలిక వసతులు కల్పనతో పాటు రైతులకు ఉపయోగపడేలా అభివృద్ధి పనులు చేపట్టినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు పంచాయతీ కార్యదర్శులు కూటమి నాయకులు పాల్గొన్నారు

# ప్రతి గ్రామానికి పక్కా రహదారులు.. అదే పవన్ లక్ష్యం

(మొదటి పేజీ నుంచి)





సీతారామరాజు ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, నాయకత్వంలో టిడిపి నాయకులు వెలగా శ్రీనివాసరావు, జనసేన పార్టీ నాయకులు సుధాకర్ సారధ్యంలో పార్టీ నాయకులు హెూం మంత్రి వంగలపూడి అనిత, జిల్లా కలెక్టర్ విజయకృష్ణనులకు ఘనంగా స్వాగతం పలికారు. హాజరైన అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్,అధికారులు ముందుగా హెూమ్ మంత్రి వంగలపూడి అనితకు జిల్లాలో మంజూరైన పల్లి పండుగ నిధులకు సంబంధించి పలు వివరాలను తెలియజేశారు. మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ ఎన్డీయే ప్రభుత్వం వలన గ్రామ సర్పంచ్‌లు చాలా సంతోషంగా ఉన్నారన్నారు. గత ప్రభుత్వంలో సర్పంచ్ లు చాలా ఇబ్బందులు పడ్డారని తెలుసుకొని పవన్ కళ్యాణ్ సారథ్యంలో గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయి అన్నారు. ఆర్ అండ్ బీ రోడ్లులు కూడా పూర్తి కానున్నాయి అన్నారు. సకాలంలో ఫించన్ లు ఇస్తున్నామని , ల్యాండ్ టైటలింగ్ యాక్ట్ ను రద్దు చేసిన ఘనత కూటమి ప్రభుత్వాన్నిదని అన్నారు. దీపావళి కానుకగా సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఇవ్వనున్నామని చెప్పారు. ఉద్దండపురం వాటర్ ప్రాజెక్ట్ ను గత ప్రభుత్వం పట్టించుకోలేదని కొద్ది రోజుల్లో. వాటర్ ప్రాజెక్ట్ పనులు ఇప్పుడు ప్రారంభం కానున్నాయి మంత్రి చెప్పారు. ఈ గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కూడా పూర్తి చేస్తామన్నారు. చినదొడ్డుగల్లు గ్రామాన్ని పూర్తిగా అభివృద్ధి చేసి చూపిస్తామని, సందర్భంగా గ్రామస్తులు చిన దొడ్డిగల్లులో డ్రైనేజీ సమస్యను దృష్టికి తీసుకురాగా పరిష్కరించమని అధికారులను ఆదేశించారు. తాసిల్దార్ ఆర్ నరసింహమూర్తి, ఇన్చార్జి ఈవోపీఆర్డి మజ్జి శ్రీనివాసరావు, ఈవో పీవీపీ రాజశేఖర్, సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ బోడపాటి శివ దత్తు, జిల్లా మాజీ గ్రంథాల సంస్థ చైర్మన్ తోట నగేష్, జనసేన పార్టీ నియోజకవర్గస్థాయి నాయకులు గెద్దం బుజ్జి ,టిడిపి నాయకులు కురందాసు నూకరాజు ,గింజల లక్ష్మణరావు, అయినంపూడి అప్పలరాజు, వైబోయిన వెంకటరమణ, కొప్పిశెట్టి బుజ్జి, కొప్పిశెట్టి కొండబాబు, గోసల శ్రీకాంత్ తో పాటు కూటమి నాయకులు, బిజెపి మండల శాఖ అధ్యక్షులు కోసూరు శ్రీనివాసరావు, పోల్నాటి వీరబాబు, కోసూరి నాని బాబు, జనసేన నాయకులు ఆకేటి గోవిందరావు, కురం దాసు అప్పలరాజు, పాము గణేశ్వరరావు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి: ఛైర్పర్సన్ పిల్లా రమాకుమారి



ఎలమంచిలి, అక్టోబర్ 19, ప్రభాతవార్త

ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తడి పొడి ప్రమాదకరమైన చెత్తలను వేరుచేసి పారిశుధ్య కార్మికులకు అందజేయాలని మున్సిపల్ కమిషనర్ ప్రసాదరావు సూచించారు. శనివారం పట్టణంలోని రామ్ నగర్ టిడ్కో కాలనీలో స్వచ్ఛత ఈ సేవా కార్యక్రమాలు నిర్వహించారు కాలనీవాసులు పారిశుధ్య కార్మికులతో కలిసి పిచ్చి మొక్కలను తొలగించి పరిసరాలను శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రతిరోజు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. వర్షాకాలంలో ఇంటి పరిసరాల్లో నీరు నిలవ లేకుండా చూడాలని ద్వారా దోమల నివారించుకుని వ్యాధుల బారి నుండి కాపాడుకోవాల్సిన సూచించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేశాలు మేరకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్వచ్ఛతాహి సేవ 2024 కొనసాగింపులో భాగంగా ఛైర్పర్సన్ రమాకుమారి వైస్ ఛైర్మన్లు బెజవాడ నాగేశ్వరరావు గుప్త కౌన్సిలర్ సభ్యుల ఆధ్వర్యంలో మాస్ క్లినిక్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది సచివాలయ సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. మున్సిపల్ ఛైర్పర్సన్ రమాకుమారి మాట్లాడుతూ వారంలో ఒకరోజు ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడం ద్వారా ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఇలాంటి కార్యక్రమాలు అనేకం మున్సిపాలిటీలో జరగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజా ఆరోగ్య శాఖ అధికారి పల్లా శ్రీనివాసరావు, టిడ్కోకాలనీ ప్రాంతవాసులు పాల్గొన్నారు.

## కొలువు దీరిన గౌరీ పరమేశ్వరులు



ఎలమంచిలి, అక్టోబర్ 19, ప్రభాతవార్త

మున్సిపాలిటీ పరిధిలో కొత్తపాలెం గ్రామంలో శ్రీ గౌరీ పరమేశ్వరులు, కార్తీక మాసంలో పూజలు అందుకునేందుకు శనివారం నాడు కొలువు తీరారు. పౌర్ణమి రోజు సాయంత్రం గ్రామస్తులంతా ఊరేగింపుగా వెళ్లి గౌరీ దుబ్బును తీసుకొచ్చి గౌరీ పరమేశ్వరులను నిలపడం ఇక్కడ ఆనవాయితీ. శనివారం మొదలుకొని కార్తీకమాసం అంతా ప్రత్యేక పూజలు ఆచరించడం, దీపావళి, కార్తీక పౌర్ణమి రోజున వివిధ ఆకారాల్లో దీపాలంకరణలు గ్రామస్తులంతా భక్తిశ్రద్ధలతో చేయడంతో పండగ వాతావరణం సంతరించుకుంటుంది. కార్తీకమాసం చివరి శనివారం గ్రామస్తులంతా ప్రతి ఇంటి నుండి పిండి వంటలు చేసుకుని సామూహికంగా ఊరంతా తిరిగి అందర్నీ కలుపుకుంటూ గౌరీ పరమేశ్వరులకు పసుపు, కుంకుమ, చీర, రవిక సమర్పించి, ప్రతి ఇంటి నుండి తెచ్చిన పిండి వంటలు సారిగా అమ్మవారికి సమర్పించడం, అనంతరం భారీగా గౌరీ పరమేశ్వరులను గ్రామం అంతా ఊరేగిస్తూ పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ ఛైర్మన్ ఆడారి భాస్కర్, గ్రామ పెద్దలు దాడి కృష్ణ, ఏవి రెడ్డి నాయుడు, ఆడారి అప్పారావు, పూజారి మనీ దేవాలయ కమిటీ వారు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పల్లె పండుగ కార్యక్రమంలో రూ.రెండు కోట్ల అభివృద్ధి నిధులకు శంకుస్థాపన



మాకవరపాలెం, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త

పల్లె పండు కార్యక్రమంలో భాగంగా సుమారు రెండు కోట్లు అభివృద్ధినిధులకు శంకుస్థాపన కార్యక్రమం చేపట్టారు. ఈ మేరకు శనివారం మండలంలోని వజ్రగడ లచ్చన్నపాలెం తామరం మాకవరపాలెం గ్రామాల్లో పల్లె పండుగ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సుమారు రెండు కోట్ల విలువైన పలు అభివృద్ధి పనులకు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు అధికారులు కలిసి శంకుస్థాపన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మండల టిడిపి అధ్యక్షులు ఆర్వై పాత్రుడు మాట్లాడుతూ వజ్రగడ గ్రామంలో హైస్కూల్ రోడ్డుకు రూ, 40 లక్షలు రోడ్లు డ్రైన్స్ నిర్మాణానికి రూ.30 లక్షలు మంజూరైనట్లు తెలిపారు. జి.గంగవరం పంచాయతీలో 30 లక్షల అభివృద్ధి పనులకు లచ్చన్నపాలెంలో 30 లక్షల అభివృద్ధి పనులకు తామరంలో 30 లక్షల అభివృద్ధి పనులకు శనివారం శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు సెట్టిపాలెం సర్పంచ్ అల్లు రామునాయుడు మాట్లాడుతూ మేజర్ పంచాయతీ మాకవరపాలెంలో ఇటీవల అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు పర్యటనలో మండల కేంద్రానికి వచ్చినప్పుడు ప్రత్యేక నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. దిగువ రామాలయం రోడ్డు నాలుగు స్తంభాలకూడలి అభివృద్ధికి రూ.40 లక్షల రోడ్డు నిర్మాణానికి రూ.20 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో మాకవరపాలెం సర్పంచ్ అల్లంపల్లి శిరీష మాజీ జడ్పిటిసి సభ్యులు రుత్తల శేషు కుమార్ ఉప సర్పంచ్ లాలం రాము మండల టిడిపి ప్రధాన కార్యదర్శి వబ్బలరెడ్డి వెంకటరమణ టిడిపి నాయకులు అల్లంపల్లి వెంకటరమణ రుత్తల చినరాంబాబు పంచాయతీ కార్యదర్శి సేవ బాలరాజు గ్రామ కమిటీ అధ్యక్షులు చింతా శర్మ రుత్తల జోగిపాత్రుడు పైల విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## మాకవరపాలెంలో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం



మాకవరపాలెం, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త

మండల కేంద్రం మాకవరపాలెంలో బాలరాజు గుడి సమీపంలో పంచాయతీ కార్యదర్శి సేవ బాలరాజు ఆధ్వర్యంలో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కార్యదర్శి సేవ బాలరాజు మాట్లాడుతూ మండల కేంద్రం మాకవరపాలెంలో పారిశుధ్య మెరుగుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టడం జరిగింది అన్నారు. దీనిలో భాగంగా పారిశుధ్య సిబ్బంది అంగన్వాడి ఆశా కార్యకర్తలు స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందన్నారు. గత వారంలో ఆర్ అండ్ బి రోడ్డు నుంచి అమరావతి స్కూల్ వరకు రోడ్డుకి ఇరువైపులా చెత్తాచెదారం తొలగించడం జరిగిందన్నారు. పారిశుద్ధ్య అధికారం పూడిక పోవడంతో రోడ్డు అధ్వాన్నంగా మారిందన్నారు. అన్ని శాఖల దిగువ స్థాయి అధికారులు కలుపుకొని పారిశుద్ధ్య ప్రత్యేక కార్యక్రమం చేపట్టినట్టు బాలరాజు తెలిపారు. మేజర్ పంచాయతీ మాకవరపాలెంలో పారిశుద్ధ్య కార్మికులు తక్కువగా ఉండటంతో చెత్తాచెదారం తొలగించడం కష్టమవుతుందన్నారు. దీనికి పరిష్కారం గాను ప్రతి శనివారం స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. పారిశుధ్య మెరుగుకు చేపట్టిన ప్రత్యేక కార్యక్రమంలో మాకవరపాలెం సచివాలయం సిబ్బందితోపాటు అంగన్వాడీ కార్యకర్తలు ఆశా కార్యకర్తలు పారిశుద్ధ్య సిబ్బంది స్థానిక మహిళలు పాల్గొనడం జరిగిందన్నారు. మాకవరపాలెం బాలరాజు గుడి వెళ్లే రోడ్డుకు ఇరువైపులా చెత్త చెదారాన్ని పూర్తిస్థాయిలో తొలగించడం జరిగిందన్నారు.

## లోకేష్‌ను కలిసిన టీడీపీ మీడియా కో-ఆర్డినేటర్ భానుచందర్



అనకాపల్లి, అక్టోబర్ 19, ప్రభాతవార్త

రాష్ట్ర విద్య, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి నారా లోకేష్‌ను టీడీపీ అనకాపల్లి నియోజకవర్గ మీడియా కోఆర్డినేటర్ భానుచందర్ (అఖి) శనివారం విశాఖలో కలిశారు. ఎన్నికల సమయంలో యువతకు 20 లక్షల ఉద్యోగాలు ఇప్పిస్తామని ఇచ్చిన హామీలో భాగంగా వందరోజుల్లోనే విశాఖపట్నంలో లూలూ మాల్, టీ.సీ.ఎస్ వంటి ఐటీ సంస్థల ఏర్పాటు ద్వారా ఇచ్చిన హామీ అమలుకు చర్యలు చేపట్టడంపై ఆనందం వ్యక్తం చేశారు. ఈ మేరకు లోకేష్ ను కలిసి నిరుద్యోగ యువత తరఫున ధన్యవాదాలు తెలిపినట్లు తెలిపారు.

## సహకార రైతులకు డివిడెండ్ పంపిణీ



అనకాపల్లి, అక్టోబర్ 19, ప్రభాతవార్త

దసరా, దీపావళి పండుగలను పురస్కరించుకుని రైతులకు డివిడెండ్ పంపిణీ చేయనున్నట్లు సహకార సొసైటీ సీఈవో ఆడారి వేణుగోపాల్ (కృష్ణ) తెలిపారు. విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను ఏ గ్రేడ్ సభ్యులు 3656 మందికి 15 శాతం డివిడెండ్ 4.82 లక్షలు పంపిణీ జరుగుతుందని తెలిపారు. రికార్డ్ స్థాయిలో 2023-24 ఆర్థిక సంవత్సరానికి 33.79 కోట్ల రూపాయలు డిపాజిట్ సేకరణ జరుగగా, 19.59 కోట్ల రూపాయలు రుణాలుగా అందించడం జరిగిందన్నారు. లావాదేవీలపై 24.83 లక్షలు నికర లాభం వచ్చిందని చెప్పారు. ఈ సమావేశంలో పర్సన్ ఇన్చార్జి ఎస్.మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సకల ప్రయోజనాలనిచ్చే 'మునగాకు'

### రాజేంద్రపాలెం అంగన్వాడీ కేంద్రంలో ప్రత్యేక కార్యక్రమం



కొయ్యూరు, అక్టోబర్ 19, ప్రభాతవార్త

మునగాకు శరీరానికి ఎన్నో ప్రయోజనాలను చేకూర్చి పెడుతుందని, ప్రతి ఒక్కరూ మునగాకును విధిగా ఆహారంగా తీసుకోవాలని బాలింతలు, గర్భిణీలకు ఐసిడిఎస్ సూపర్వైజర్ కనక మహాలక్ష్మి సూచించారు. శనివారం రాజేంద్రపాలెం అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ కార్యకర్త పివి రమణమ్మ, మహిళా పోలీస్ భవాని తదితరులతో కలిసి బాలింతలకు, గర్భిణులకు మునగాకు ప్రయోజనాలను వివరించారు. మునగాకును నీడలో ఎండబెట్టిన తర్వాత, అందులో ధనియాలు, జీలకర్ర, కరివేపాకు కలిపి ఎండుమిర్చి, వెల్లుల్లి, తగినంత ఉప్పుతో మంచి నూనెలో వేయించి అటుపై పొడిగా చేసుకొని, ప్రతిరోజు వేడి అన్నంతో కలుపుకొని తినాలన్నారు. దీనివలన శరీరానికి కాల్షియం చేరి, కంటి దృష్టి, గుండె, శరీరవాత, కిడ్నీ సంబంధిత, కాళ్ల నొప్పుల సమస్యలు తీరతాయని అన్నారు.

## ఉత్తరాంధ్రలో మళ్లీ వైకాపాకు పూర్వ వైభవం : విజయ సాయిరెడ్డికి సత్కారం



నక్కపల్లి, అక్టోబర్ 19, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర జిల్లాల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మళ్లీ పూర్వ వైభవం కో-ఆర్డినేటర్‌గా రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నియమించిన రాజ్యసభ సభ్యులు విజయసాయి రెడ్డి వల్ల రాబోతుందని రాష్ట్ర మాజీ కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ ఆశాభావం వ్యక్తం చేశారు. ఉత్తరాంధ్ర కో-ఆర్డినేటర్‌గా నియమితులైన రాజ్యసభ సభ్యులు, జాతీయ పార్టీ ప్రధాన కార్యదర్శి విజయ సాయి రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన వీసం ఆయనను ఘనంగా సత్కరించారు. మీ నాయకత్వంలో ఉత్తరాంధ్రలో పార్టీ మరింత పూర్వవైభం వస్తుందని మీలాంటి నాయకుడు వద్ద కార్యకర్త గా పనిచేయడం ఎంతో సంతోషంగా ఉందని 2029లో మళ్ళీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావడం ఖాయమని విజయ సాయి రెడ్డితో రామకృష్ణ చెబుతూ పార్టీ కోసం పని చేస్తామని అన్నారు. కష్టపడి రామకృష్ణ భవిష్యత్తు ఉంటుంది అని విజయ్ సాయిరెడ్డి రామకృష్ణకు భుజం తట్టి ప్రోత్సహించారు.

## ఉచిత గ్యాస్ ఈ కేవైసీ చేసుకోవాలంటే గ్యాస్ పైప్ కోసం రూ.200 కట్టాల్సిందే

### ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి కూడ రాధాకృష్ణ



పాడేరు, అక్టోబర్18, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సూపర్ సిక్స్ హామీలు భాగంగా ఉచిత గ్యాస్ సీకేవైస్ చేసుకోవాలంటే గ్యాస్ పైపు రూ.200 ఇచ్చి కొనవలసిందే నంటూ ముక్కు పిండి పాడేరు ఇండియన్ గ్యాస్ అధికారులు వసూలు చేస్తున్నారు. గ్యాస్ లబ్ధిదారుడికి తనకు అవసరం ఉన్నా లేకపో యినా, డబ్బులు ఉన్నా లేకపోయినా రూ.200 పెట్టి పైపు కొంటే గాని ఈ కేవైసీ చేయబోమని పాడేరు ఇండియన్ గ్యాస్ అధికారులు చెబుతుంటే పాపం ఏం చేయలేని దిక్కుతోచని పరిస్థితుల్లో రూ.200 లబ్ధిదారులు కట్టవలసిన పరిస్థితి ఏర్పడింది. ఆదివాసుల అమాయకత్వాన్ని ఆసరా చేసుకొని గతంలో కూడా ఉచిత గ్యాస్ కనెక్షన్ల పేర్లతో అక్రమ వసూళ్లకు పాల్పడిన విషయం విధితమే. కానీ నేటి వరకు సంబంధిత గ్యాస్ గోడౌన్ అధికారులను చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. పాడేరు ఐటీడీఏ ఆధ్వర్యంలో నడుస్తున్న ఇండియన్ గ్యాస్ గోడౌన్ అక్రమాలకు నిలయంగా మారిందని ఈ విషయం అనేకమార్లు అధికారులు దృష్టికి వెళ్లిన చర్యలు తీసుకోకపోవడం చాలా దుర్మార్గమని వారు అన్నారు. ఈ కేవైసీ కోసం పిలిచి రూ.200 గ్యాస్ పైపు కొంటే గాని ఈ కేవైసీ చేయని అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య. జిల్లా కార్యదర్శి కూడా రాధాకృష్ణ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

## తామరపల్లిలో పల్లె పండుగ



పాడేరు, అక్టోబర్18, ప్రభాతవార్త

పాడేరు మండలం వనుగుపల్లి పంచాయతీ తామరపల్లిలో "పల్లె పండగ" కార్యక్రమం గ్రామంలో ఉపాధి పథకం ద్వారా "భూమి చదును" పనులకు భూమి పూజ, కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమనికి టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు, పాడేరు మండల ఎంపీపీ సొనారి రత్నకుమారి, వనుగుపల్లి సర్పంచ్ వంతల మీనా, ఎంపీటీసీ రెగం భానుమతి, ఉపాధి ఏపీఓ, టీఏ, విఆర్పి, వైస్ సర్పంచ్ సింహాచలం, మాజీ ఎంపీపీ రమణమూర్తి, మాజీ ఎంపీటీసీ రమణ బాబు, తెలుగు యువత అధ్యక్షులు దుంబేరి విశ్వనాధ్, రేగం బాలకృష్ణ, మణి కంఠ రాజు, కనక రాజు, పంచాయితీ కార్యదర్శి, గ్రామస్తులు, ఉపాధి హామీ లబ్ధిదారులు పాల్గొన్నారు.

## గిరిజన ప్రాంత డిఈడి, బిఈడి అభ్యర్థులకు న్యాయం చేయండి

### కిల్లు వెంకట రమేష్ నాయుడు -జీవో నెం.3 పునరుద్ధరణ చర్యలు చేపట్టండి



పాడేరు,అక్టోబర్18,ప్రభాతవార్త

ఐటీ శాఖ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబుని పర్యటక శాఖ డైరెక్టర్ కిల్లు వెంకట రమేష్ నాయుడు విశాఖపట్నం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కలిశారు. మంత్రి నారా లోకేష్ తెదేపా నాయకులతో, కార్పొరేటర్లతో వివిధ రకాల అభివృద్ధి అంశాలు చర్చించిన అనంతరం కిల్లు వెంకట రమేష్ నాయుడు మాట్లాడు తూ ఐటిడిఏ ప్రాంతాల్లో ఉన్న డిఈడి, బిఈడి చేసిన అభ్యర్థులు గత ఐదు సంవత్సరాలుగా ఉద్యోగ నోటిఫికేషన్ లేక ఎన్నో అవస్థలు పడుతున్నారు. మన ప్రభుత్వం వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ ఫైల్ పైన చంద్రబాబు సంతకం చేసియున్నారు. గిరిజన ప్రాంతంలో మన ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెం.3ను 2020 ఏప్రిల్ 19న సుప్రీంకోర్టు రద్దు చేసింది. తెలుగుదేశం ప్రభుత్వం జీవో నెం.3 విడుదల చేసి ఐటిడిఏ పరిధిలో 16 శాఖల్లో ఉన్న 36 రకాల ఉద్యోగాలకు అవకా శం స్థానిక గిరిజనులకి ఉండేది. ఐటీడీఏ ఉన్న ప్రాంతాల్లో గిరిజన అభ్యర్థులు నూటికి 95 శాతం మంది ఉన్నారు. జీవో నెం.3ను పునరుద్ధరణ చేసి లేదా ప్రత్యామ్నామయ జీవో తీసుకువచ్చి గిరిజన ప్రాంత నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు స్థానికంగా కల్పిస్తారని కోరుతున్నాము. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం త్వరలో ఇవ్వనున్న మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌లో గిరిజన ప్రాంత అభ్యర్థులకు 100%కు 100% శాతం రిజర్వేషన్ కల్పించే విధంగా చర్యలు చేపట్టి గిరిజన ప్రాంతంలో డిఈడి, బిఈడి అభ్యర్థులకు న్యాయం చేయాలని కోరారు.

## స్మశాన వాటికలో శివుని విగ్రహం ఆవిష్కరణ



కశింకోట,అక్టోబర్19, ప్రభాతవార్త

మండలంలోని తాళ్లపాలెం జాతీయ రహదారి పక్కన ఉన్న హిందూ స్మశాన వాటికలో శివుని విగ్రహాన్ని శనివారం ఆవిష్కరణ చేశారు. గుమ్మడి మనోజ్ కుమార్ జయంతి పురస్కరించు కుని, గుమ్మడి సురేష్ కుమార్, గుమ్మడి మనోజ్‌కుమార్ జ్ఞాపకార్థం వారి తాతయ్య గుమ్మడి సూర్యనారాయణ, కుటుంబ సభ్యులు సహకారంతో విగ్రహం ఏర్పాటు చేశారు. అచ్చుతాపురం వికలాంగుల ఆశ్రమం,కొండకర్ల ఆశ్రమంలో ప్రతి నెల ఒక్క రోజు భోజనం ఏర్పాటు చేస్తున్నామని కుటుంబ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## విజేతలకు బహుమతులు అందజేత




కసింకోట, అక్టోబర్ 19, ప్రభాతవార్త

కశింకోట డీపీఎన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రీన్ ట్రీస్ ఛారిటబుల్ అద్వర్యం లో శనివారం జరిగిన డ్రాయింగ్, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో గెలు పొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. ఈకార్యక్రమంలో ఇంచార్జ్ ప్రాధనోపాధ్యాయులు ఎన్.వి.జె. ప్రసాద్, గ్రీన్ ట్రీస్ చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ డి.సన్నిబాబు, బీజేపీ జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## యూనిట్ విలువ రూ. 4లక్షలకు పెంచాల్సిందే...!

### హౌసింగ్ పీడీ ఎదుట పీఎంవై పక్కాగృహ లబ్ధిదారుల మొర



కొయ్యూరు, అక్టోబర్ 19, ప్రభాతవార్త

యూనిట్ విలువను రూ.ఒక లక్షా 80 వేల నుంచి, రూ. 4 లక్షలకు పెంచి తేనే తాము పక్కా గృహాలను నిర్మించు కోగలమని పీఎం వై 2021-22 సం. గృహ లబ్ధిదారులు జిల్లా హౌసింగ్ పీడీ, మండల ప్రత్యేకాధికారి బాబు ఎదుట మొర పెట్టారు. శనివారం మండలంలోని అంతాడ, తాటి మానుపాలెం, బంగారం పేట గ్రామాలలో మండల హౌసింగ్ ఏఈ గోవిందు, ఇతర సిబ్బందితో కలిసి హౌసింగ్ పిడి బాబు పర్యటించారు. ఈ సందర్భంగా హౌసింగ్ పీడీ బాబు లబ్ధిదారులతో మాట్లాడుతూ-2021-22సం. పీఎం వై పథకంలోని గృహ లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని, 2025 మార్చి 31తో ఈ పథక గడువు పూర్తవుతుందని తెలిపారు. అలాగే పీఎమ్ జన్మాన్ పథకంలోని లబ్ధిదారులు ఈనెల 31కల్లా హౌసింగ్ నిర్మాణాలను విధిగా ప్రారంభించాలని, లేదంటే వారికిచ్చిన మంజూరును రద్దు చేసి, అర్హులైన మరొకరికి కేటాయించడం జరుగుతుందని హౌసింగ్ పీడీ బాబు హెచ్చరించారు. అయితే ఈ సందర్భంగా పీఎంవై గృహలబ్ధిదారులు మాట్లాడుతూ సిమెంటు, ఇసుక, ఐరన్, చిప్స్ దూరప్రాంతాల నుంచి తెచ్చుకోవడానికి రవాణా చార్జీలు అధికంగా అవుతున్నాయని, కావున యూనిట్ కాస్ట్‌ను విధిగా రూ.నాలుగు లక్షల వరకు పెంచాలని మొరపెట్టుకున్నారు. అయితే ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లనున్నట్టు హౌసింగ్ పీడీ, మండల ప్రత్యేకాధికారి బాబు లబ్ధిదారులకు తెలియపరిచారు.

## ప్రజలు ఇచ్చిన షాక్ నుంచి ఇంకా తేరుకోని జగన్



అనకాపల్లి, అక్టోబర్ 19, ప్రభాతవార్త

గడిచిన ఎన్నికల్లో జగన్ రెడ్డికి ప్రజలు కనీసం ప్రతి పక్ష హోదా కూడా లేకుండా ఇచ్చిన షాక్ నుంచి పాపం ఇంకా తేరుకోలేదని శాసనమండలి మాజీ సభ్యులు బుద్ధ నాగ జగదీశ్ అన్నారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ జగన్ రెడ్డి గత ఐదు సంవత్సరాలలో అబద్ధాలు చెబుతూ మోసాలు చేయడం, ప్రభుత్వ ధనంతో సోకులు చేసుకోవడం తన సొంత ఇంటికి కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టి అధికార దుర్వినియోగం చేసిన విషయం మరిచిపోయి వాగుతున్నారని అన్నారు. ప్రజాధనాన్ని వేల కోట్లు దోచుకోవడానికి కేంద్ర ప్రభు త్వంలో పనిచేస్తున్న అధికారులను తీసుకువచ్చి గనులు శాఖలో వెంకట్ రెడ్డిని, ఎక్సైజ్ శాఖలో వాసు దేవరెడ్డిని తమ సామాజిక వర్గ అధికారులను నియమించుకొని దోపిడీ చేశారని అన్నారు. నేడు కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అవినీతికి పాల్పడిన అధికారులపై చర్యలకు ప్రభుత్వం నిర్ణయం తీసుకో వడంతో బెంబేలెత్తుతున్నారని అన్నారు. అవినీతి అక్రమ ఆర్థిక నేరాలు చేసి 11 సిబిఐ కేసులు 7 ఈడి కేసుల్లో ముద్దాయిగా ఉన్న జగన్ రెడ్డికి ఉచిత ఇసుక, మద్యం గురించి మాట్లాడే అర్హత ఎక్కడిదని ప్రశ్నించారు. స్కిల్ కేసులో సీమాన్ కంపెనీ వారిపై ఈడి కేసు జీఎస్టీ విషయంలో వారు ఆస్తులు పై అటాచ్ చేశారని దీనిలో చంద్రబాబు ప్రమేయం లేదని స్పష్టంగా చెప్పినప్పటికీ, నాడు వైసీపీ ప్రభుత్వంలో తాము పెట్టిన కేసులు కాబట్టి చంద్రబాబు అబద్ధ ప్రచారాలు చేసుకుంటున్నారని జగన్ చెప్పడం, ఎదురు దాడికి దిగడం వింతగా ఉందన్నారు. తనపై ఉన్న అవినీతి అక్రమ ఆర్థిక కేసుల విషయంలో గత 12 సంవత్సరాలుగా కోర్టులకు హాజరుకాకుండా తప్పించుకొని తిరుగుతున్న జగన్ రెడ్డికి చట్టంపై విశ్వాసం లేదని, నిర్దోషిగా నిరూపించుకునే సత్తా లేదని అన్నారు. జగన్ రెడ్డి ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసిన చంద్రబాబు ఇచ్చిన హామీలపై ప్రజలకు విశ్వాసం ఉందని వచ్చే సంవత్సరంలో పూర్తిస్థాయిలో సూపర్ సిక్స్ అమలు అవుతాయని ఇప్పటికే రెండు హామీలు మెగా డీఎస్సీ 16,816 పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చారని డిసెంబర్‌లో పరీక్షలు నిర్వహణకు చర్యలు తీసుకున్నారని, ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్ పథకం దీపావళి నుండి అమలు అవుతుందని ఇవి జగన్‌కి కనబడకపోవడం విచిత్రంగా మండిపడ్డారు. అన్ని వర్గాల ప్రజలకు ఇచ్చిన హామీలకు ప్రభుత్వం కట్టుబడి ఉందని దశల వారీగా అమలు జరుగుతున్నాయని జగన్ రెడ్డి అబద్ధపు మాటలు ప్రచారాలు ప్రజలు నమ్మే పరిస్థితి లేదని ఇక మీకు శాశ్వతంగా ప్రతిపక్ష పార్టీ గానే మిగిలిపోతారని నాగ జగదీష్ అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కాండ్రేగుల సత్యనారాయణ, బుద్ధ కాశీ విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆకుకూరలతోనే ఆరోగ్యం : సిడిపిఓ నీలిమ



డుంబ్రిగుడ రూరల్, అక్టోబర్19, ప్రభాతవార్త

ఆకుకూరలతో ఆరోగ్యకరంగా ఉండడానికి దోహదపడుతుందని సీడీపీవో నీలిమ అన్నారు. మండలంలోని ఆరుకు పంచాయతీ నేరుడువలస అంగన్వాడీ కేంద్రంలో మునగ, కరివేపాకు ప్రాదాన్యతపై గర్భిణులు, బాలింతలకు అవగాహన కల్పించారు. రోగనిరోధక శక్తిని పెంపొందించుకోవడానికి రోజు వారి ఆహార మెనూలో ఆకు కూరలతోపాటు మునగ, కరివేపాకు ప్రాధాన్యతనిస్తే ఆరోగ్యంగా ఉండవచ్చని ఆమె అవగాహన కల్పించారు. గుంటసీమ అంగన్వాడీ కేంద్రంలో సందర్శించిన ఆమె పోషకాహార పంపిణీపై ఆరా తీశారు.

## కూటమి ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి




డుంబ్రిగుడ, రూరల్, అక్టోబర్19 ప్రభాతవార్త

గిరిజన గ్రామాల అభివృద్ధి కూటమి ప్రభు త్వంతోనే సాధ్యమని తెదేపా మండల అధ్య క్షుడు తుడుము సుబ్బారావు అన్నారు. మండలంలోని అరమ, పోతంగి, కొల్లాపుట్టు పంచాయతీల్లో పల్లెపండుగ కార్యక్రమం జరిగింది. లివిటిపుట్టులో భూమిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. గిరిజన గ్రామాలు అభివృద్ధి చెందాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. గత ప్రభుత్వంలో అభివృద్ధికి దూరంగా ఉండాల్సిన పరిస్థితి గిరిజనులకు ఏర్పడిందని చెప్పారు. కూటమి ప్రభుత్వంలో భాగస్వాములై అభివృద్ధి, సంక్షేమానికి ఊతమిచ్చుకోవాలని ఆయన కోరారు. సర్పంచి వెంకటరావు, ఎంపీటీసీ సభ్యురాలు గీత, కూటమి నాయకులు స్వామి, ఆనంద్, చినగెన్ను, సింహాద్రి, ఎంపీఎం సూరిబాబు, ఎన్ఆర్ఎజీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఈవిఎం గొడౌను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



అనకాపల్లి, అక్టోబరు 19, ప్రభాతవార్త


జిల్లా ఎస్.పి. కార్యాలయం ప్రాంగణంలో గల ఈవిఎం గొడౌనును డిప్యూటీ చీఫ్ ఎన్నికల అధికారి, రాష్ట్ర ఈవిఎం నోడల్ అధికారి కె.విశ్వేశ్వరరావు, జిల్లా కలెక్టరు విజయ క్రిష్ణన్‌తో కలసి రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తనిఖీచేసారు. గొడౌను సీళ్లను, సిసి కెమెరాలు, భద్రతా ఏర్పాట్లను పరిశీలించి నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేసారు. అగ్నిమాపక పరికరాలను ఈవిఎం గొడౌను బయట కూడా ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యకమంలో జిల్లా రెవిన్యూ డివిజినల్ అధికారి బి.దయానిధి, రెవిన్యూ డివిజినల్ అధికారి షేక్ ఆయిషా, జిల్లా అగ్నిమాపక అధికారి ఆర్.వెంకటరమణ, అనకాపల్లి తహశీల్దారు, విజయ కుమార్, ఎలక్షన్ సెక్టను సూపరింటెండెంటు ఎస్.ఎస్.వి.నాయుడు, తెలుగుదేశం పార్టీ ప్రతినిధి బి.శ్రీనివాసరావు, ఆప్ పార్టీ ప్రతినిధి కె.హరినాధబాబు, సిపిఎం ప్రతినిధి అల్లు రాజు, బిజెపి ప్రతినిధి పి.నాగేశ్వరరావు, వైఎస్ఆర్సిపి ప్రతినిధి షణ్ముఖ్, ఐఎన్‌సి ప్రతినిధి టి.రమణ పాల్గొన్నారు.

## భూసార సంరక్షణతో రైతులకు మేలు : జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్

పాడేరు, అక్టోబరు19, ప్రభాతవార్త

భూసార రక్షణ చర్యలు చేపడితే రైతులకు మేలు జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్ పేర్కొన్నారు. వాసన్, రెయిఫారెస్ట్ ఎలియన్స్, రైతు సాధికార సంస్థల ఆధ్వర్యంలో జీవ వైవిధ్యభరిత సుస్థిర వ్యవసాయ విధానలు భూవనరుల యాజమాన్య పద్ధతులపై శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన వర్కుషాపులో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి క్షీణతకు సంబంధించిన సమస్యలు, సవాళ్లను అధిగమించాలని అన్నారు. సామాజిక సాంస్కృతిక వ్యవస్థలను బలోపేతం చేయాలని అన్నారు. సూక్ష్మ ప్రకృతి వ్యసాయాన్ని ప్రోత్సహించాలని సూచించారు. ఆర్ఓఎఫ్ఆర్ భూములో ల్యాండ్ స్కేప్ మేనేజ్మెంటు పనులు చేపట్టాలని స్పష్టం చేసారు. డ్వామా ఆధ్వర్యంలో ల్యాండ్ స్కేపింగ్ పనులు నిర్వహించాలని ఆదేశించారు. రైతు ఉత్పత్తి దారుల సంఘాలను ఏర్పాటు చేస్తామన్నారు. జీవ వైవిధ్యంతో భూ సంరక్షణ అధికంగా పెరుగుతుందన్నారు. భూసారం పెరగడం వలన రైతులు అధిక దిగుబడులు సాధిస్తారని అన్నారు. నీటి యాజమాన్య పద్ధతులను అవలంభించాలని సూచించారు. పశు సంపద, మత్స్య సంపద పెరగడానికి వ్యవసాయానుబంధ శాఖలు తగిన చర్యలు చేపట్టాలన్నారు. సహాజ పర్యావరణ పరిరక్షణతో పాటు వ్యవసాయ విస్తరణ జరగాలని చెప్పారు. గ్రామ సచివాలయం పరిధిలోని వ్యవసాయాభూములను గుర్తించాలని చెప్పారు. భూముల గుర్తింపు, రైతులు సాగు చేస్తున్న వ్యసాయ పంటల నమోదు చేయడానికి సచివాలయం సిబ్బందితో కమిటీలు నియమించాలని స్పష్టం చేసారు. నీటి సంరక్షణ పనులు నిర్వహించడానికి ఇద్దరు రిసోర్సు పర్సన్లను తయారు చేయాలని అన్నారు. వివిద స్వచ్ఛంద సంస్థలు నిర్వహిస్తున్న వ్యవసాయ సహాయక చర్యలను సంబంధిత సంస్థల ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. స్వయం సహాయ సంఘాల సభ్యులకు రూ.800 కోట్ల వ్యవసాయ రుణాలు అందించడం జరిగిందన్నారు. రైతులు అధిక దిగుబడులు సాధించే విధంగా ప్రోత్సహించాలని చెప్పారు. పర్యావరణ పరిరక్షణకు అందరూ కృషి చేయాలని సూచించారు. సబల్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో చేపడుతున్న భూ సంరక్షణ, ల్యాండ్ స్కేపింగ్ పనులపై సంస్థ ప్రతినిధులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా కలెక్టర్కు వివరించారు. పర్చువల్ విధానంలో పాడేరు ఐటిడిఏ పి.ఓ వి.అభిషేక్, రంపచోడవరం పి.ఓ కె.సింహచలం, ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయాధికారి ఎస్.బి.ఎస్. నంద్, డి.ఆర్.డి.ఎ. పథక సంచాలకులు వి.మురళి, డుమా పి.డి. శివయ్య, నాబార్డ్ డిడి ఎం.చక్రధర్, వాసన్, రెయిన్ ఫారెస్టు ఎలయన్స్, రైతు సాధికార సంస్థ ప్రతినిధులు సీనియర్ టెక్నికల్ సహాయకులు వినూత్న, టెక్నికల్ ఎక్స్పర్ట్ సౌమిత్ర, అసోసియేట్ డైరెక్టర్ డా.సన్ని, జిల్లా ప్రోగ్రాం అధికారి నాయుడు, డి.పి.ఎం.భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## బైకులు ఢీ.. ఇద్దరికి గాయాలు



డుంబ్రిగుడ, రూరల్, అక్టోబర్19, ప్రభాతవార్త

మండలంలోని ఆంధ్ర, ఒడిశా సరిహద్దు సొవ్వా పంచాయతీ గొప్పుల వలసలో ఎదురెదురుగా రెండు బైకులు ఢీకొన్న సంఘటనలో ఇద్దరికి గాయాలయ్యాయి. దీనికి సంబంధించి స్థానికులు తెలిపిన వివరాలు. ఒడిశా రాష్ట్రం పుకలిలో జరిగిన వారపు సంతకు గసభ పంచాయతీ గొంది వలస గ్రామానికి చెందిన వంతాల శ్రీను అనే గిరిజన యువకుడు సంత కెళ్తున్నారు. ఒడిశా నుంచి ఆంధ్రవైపు బైకులో వస్తున్న గిరియువకుడు గొప్పులవలస సమీపంలో ఎదురెదురుగా బైకులతో ఢీకొన్నాయి. సంఘటన స్థలంలో బాధిత యువకులు చెల్లా చెదురుగా పడి ఉండడంతో స్థానికులు సఫర్యాలు చేశారు. ఒడిశాకు చెందిన యువకుడిని ఒడిశా ఆసుపత్రికి తరలించగా, గొందివలసకు చెందిన బాధిత గిరి యువకుడిని 108లో అరకులోయ ప్రాంతీయ ఆసుపత్రికి తరలించినట్లు స్థానికులు తెలిపారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల ఇల్లు దగ్ధం

### కట్టుబట్టలతో మిగిలిన గిరిజన కుటుంబం



రాజవొమ్మంగి, అక్టోబరు 19, ప్రభాతవార్త

చికిలింత పంచాయితీ మద్దిబందల గ్రామ సమీప పొలాల్లో నివాసం ఉంటూ వ్యవసాయం చేసుకొంటున్న జీడెం అర్జునరావు అనే గిరిజన కొండరెడ్డి రైతుకు చెందిన ఇల్లు 17 తేదీ అర్ధరాత్రి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల కాలిపోయింది కుటుంబం కట్టుబట్టలతో మిగిలారు. పొలంలో ఉంటూ రెండుఎకరాల్లో ప్రత్తి, మూడు ఎకరాల్లో వరి పంటను సాగుచేస్తున్నారు. పొలానికి తెచ్చిన 10 బస్తాలు ఎరువులు, రూ.10వేలు విలువైన పురుగుమందులు, నగదు రూ.10వేలు, భూమి రికార్డులు, రేషన్, ఆధార్ కార్డులు సర్వం అన్నీ ప్రమాదంలో కాలిపోయాయని అర్జునరావు కన్నీటి పర్యంతమైనాడు. ప్రమాద ప్రాంతాన్ని సర్పంచ్ కె.సూరిబాబు, విఆర్వో చదల వెంకటరెడ్డి పరిశీలించారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్లే ప్రమాదం జరిగి రూ.1లక్ష ఆస్థి నష్టం వాటిల్లినట్లు విఆర్వో తెలిపారు. ప్రభుత్వ సహాయం లో భాగంగా బియ్యం, నూనె, ఇతర వస్తువులను ఇచ్చినట్లు విఆర్వో వెంకటరెడ్డి, డీలర్ శివప్రసాద్ ఇచ్చారు.

## అప్పలరాజుపేటలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం




రాజవొమ్మంగి, అక్టోబరు 19, ప్రభాతవార్త

శనివారం అప్పలరాజుపేట గ్రామంలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం జరిగింది. ఎం.ఎల్.హెచ్.పి. రామారావు 34 మందికి వైద్యపరీక్షలను చేసి మందులను ఇచ్చారు. కార్యక్రమంలో హెచ్.వి లక్ష్మమ్మ, హెల్త్ అసిస్టెంట్ లక్ష్మయ్య, ఏ.ఎన్.ఎం.భవాని, 104 డి.ఇ.ఓ శ్రీనివాస్, పైలట్ శివకనక రాజు, ఆశలు, అంగన్వాడీ వర్కర్లు పాల్గొని రోగులకు సేవలను అందించారు.

## భూమి వివరాలు నమోదులో తప్పులు ఉంటే సరిచేసుకోండి : తహశీల్దారు కె.సూర్యారావు



రాజవొమ్మంగి, అక్టోబరు 19, ప్రభాతవార్త

భూమి సర్వేలో నమోదు చేసిన వివరాలలో తప్పులు ఉంటే చెప్పి నమోదు చేయించుకోవాలని రాజవొమ్మంగి మండల తహశీ ల్దారు కె.సూర్యారావు అన్నారు. శనివారం దూసంపాము పంచాయితీ సుబ్బంపాడు గ్రామంలో రెవెన్యూ గ్రామసభ సర్పంచ్ చీడి శివ అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా తహశీల్దారు మాట్లాడుతూ రీసర్వే నమోదు చేసిన వాటిలో సాగు విస్తీర్ణం, రైతు పేరు, గ్రామంతో బాటు అన్ని వివరాలను సర్వేయర్లు చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు కె.సూర్యారావు, సర్పంచ్ చీడి శివ, ఎంపిటిసి నల్లా సత్యనారాయణ, వార్డు మెంబర్లు మంతెన ముసలయ్య, విల్లా వెంకటరమణ, డిప్యూటీ తహసీల్దారు ఎస్.కె.కరీముల్లా, రెవిన్యూ ఇన్ స్పెక్టర్ చెల్లయ్యమ్మ, విఆర్వో భారతి, సర్వేయర్లు రాంబాబు, అప్పన్నరెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కెజిబివి పోస్టులకు విశేష స్పందన

### ప్రశాంతంగా ధృవపత్రాల పరిశీలన



పాడేరు,అక్టోబర్19,ప్రభాతవార్త

కెజిబివి పోస్టులకు విశేష స్పందన లభించిం ది. 37 భోధన, 5 భోధనేతర సిబ్బంది మొత్తం 42 ఖాళీలకు గాను ఆన్లైన్ దరఖా స్తులు కోరగా 436 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారని జిల్లా విధ్యాశాఖాధికారి పి.బ్రహ్మాజీ రావు తెలిపారు. శనివారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో డిఇఓ అధ్యక్షతన జరిగిన ధృవపత్రాల పరి శీలనలో 80 శాతం పైగా అభ్యర్థుల ధృవపత్రాలను 12 కౌంటర్ల ద్వారా పరిశీలించడం జరిగిందని డిఇఓ తెలిపారు. మిగిలిన వారికి రేపు ఆదివారం ఐనప్పటికీ ధృవపత్రాల పరిశీలన జరుగుతుందని డిఇఓ పేర్కొ న్నారు. అదేవిధంగా హెడ్ కుక్, సహాయ కుక్, స్వీపర్, స్కేవంజర్, నైట్ వాచ్మన్, చౌకీదర్ పోస్టులకు ఆఫ్ లైన్‌లో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల దరఖాస్తులను కూడా పరిశీలించటం జరుగుతుందని డిఇఓ వివరించారు. జిసిడిఓ సూర్యకుమారి పాల్గొన్నారు.



## విద్యాశాఖమంత్రి నారా లోకేష్‌ను కలిసిన సురేష్

పాడేరు,అక్టోబర్19, ప్రభాతవార్త

రాత్రి ఐటి, విద్యాశాఖమంత్రి నారా లోకేష్ బాబుని విశాఖపట్నం పార్టీ కార్యాలయంలో తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వహన కార్యదర్శి కొండా.వెంకట సురేష్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసారు. అనంతరం పాడేరు నియోజకవర్గ సమస్యలపై ఆయనకు వివరించినట్లు సురేష్ తెలిపారు.

## రెవెన్యూ గ్రామసభలు ఇవే : తహశీల్దారు కె.సూర్యారావు



రాజవొమ్మంగి, అక్టోబరు 19, ప్రభాతవార్త

భూముల రీసర్వే జరిగిన గ్రామాల్లో అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నట్లు మండల తహశీల్దారు కె.సూర్యారావు తెలిపారు. ఈ నెల 21న ఎర్రంపాడు, 22న చెరుకుంపాలెం, 23న మర్రిపాలెం, 24న వట్టిపాడు, 25న ముర్లవానిపాలెం, 26న పెదగరువు, 28న పాకవెల్లి, 29న బోర్నగూడెం, 30న రేవటిపాలెం, నవంబరు 1తేదీన అప్పన్నపాలెం, 2న కిమ్మలగడ్డ, 3న జి.శరభవరం, 4న డి.మల్లవరం, 5న బొడ్డగొండి, 6న జీలుగులపాడు గ్రామాలలో రెవెన్యూ గ్రామసభలు ముగుస్తాయని తహశీ ల్దార్ వివరించారు. సర్వేలో నమోదు చేసి భూమి వివరాల్లో తప్పుగా నమోదు అయితే వెంటనే సరిచేసుకోవడానికి ఈ గ్రామసభ ల్లో అవగాహనను కల్పిస్తున్నామని అన్నారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ తహశీ ల్దార్ ఎస్.కె.కరీముల్లా, రెవెన్యూ ఇన్ స్పెక్టర్ చెల్లయ్యమ్మ, వీఆర్వో లు, సర్వేయర్లు పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాన పల్లె పండుగ...

### అభివృద్ధి వేదికగా గ్రామాల్లో పండుగ వాతావరణం : ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్



ఎలమంచిలి, అక్టోబర్ 19, ప్రభాతవార్త

పల్లె పండుగ కార్యక్రమం అభివృద్ధి వేదికగా గ్రామాల్లో విరుజల్లుతుందని ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ అన్నారు. పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా శనివారం వెల్చూరు పలు గ్రామాల్లో పంచాయతీల్లో పర్యటించి గ్రామాల్లో పలు సీసీ రోడ్లు కాలువలు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి చెందితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్న నమ్మకంతో గ్రామ అభివృద్ధి పై ప్రభుత్వం దృష్టి పెట్టిందని అన్నారు గ్రామాల్లో మౌలిక వసతులు కల్పనతో పాటు రైతులకు ఉపయోగపడేలా అభివృద్ధి పనులు చేపట్టినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు పంచాయతీ కార్యదర్శులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## సంక్రాంతి నాటికి అన్ని గ్రామాలకు రహదారులు

### గ్రామాల అభివృద్ధికే పల్లె పండుగ : రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత



నక్కపల్లి, అక్టోబర్ 19, ప్రభాతవార్త

రాష్ట్రంలో గ్రామాల అభివృద్ధే పల్లె పండుగ కార్యక్రమం లక్ష్యమని సంక్రాంతి నాటికి అన్ని గ్రామాలకు రహదారి సౌకర్యాలు కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత అన్నారు. ఎస్.రాయవరం మండలంలోని పెట్టుగొళ్లపల్లి గ్రామంలో పల్లె పండుగ కార్యక్రమం లో మంత్రి అనిత పాల్గొన్నారు. రూ.8లక్షల ఉపాధి హామీ నిధులతో సిమెంటు రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. జాతీయ ఉపాధిహామీ పథకం ఆధ్వర్యంలో ఉద్యానవనాల పెంపకంలో భాగంగా కొబ్బరి మొక్కను నాటారు. ఈ సందర్భంగా హోం మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పండగ వాతావరణంలో పల్లె పండుగ కార్యక్రమం జరుగుతుందన్నారు.గత ఐదు సంవత్సరాలుగా అభివృద్ధి లేదని, గ్రామాల్లో ప్రజలు నానా ఇబ్బందులు పడ్డారని అన్నారు. ఎన్డీయే ప్రభుత్వం వందరోజుల్లోనే అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని చెప్పారు. ఒక్కరోజులోనే రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన గ్రామసభలు రికార్డు సృష్టించాయని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా సంక్రాంతి నాటికి నూతన రోడ్లు పూర్తి చేయనున్నామని, ఎన్డీయే ప్రభుత్వానికి అభివృద్ధి-సంక్షేమం రెండు కళ్ళు అని మంత్రి వంగలపూడి అనిత అన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అల్లు వెంకట ప్రశాంతి, నాయకులు అల్లు నరసింహమూర్తి, మండల పార్టీ అధ్యక్షులు అమలకంటి అబద్ధం, నవీన్ రాజు, నల్లపరాజు వెంకటరాజు, రాష్ట్ర యూత్ నాయకులు గుర్రం రామకృష్ణ, జనసేన పార్టీ పాయకరావుపేట నియోజకవర్గం గెడ్డం బుజ్జి, నక్కపల్లి మండల పరిషత్ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, మోహన్, జానకి శ్రీను పాల్గొన్నారు.

## పల్లె పండగలో... సిసి రోడ్లు నిర్మాణానికి భూమి పూజ

### శంకుస్థాపనలు చేసిన కూటమిని నాయకులు



గొలుగొండ అక్టోబర్ 20, ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం పల్లె పండుగగా.. గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు శ్రీకారం చుట్టింది. మండలంలో కూటమి ప్రభుత్వ నాయకులను మూడు టీములుగా విభజించి ఈనెల 14 నుంచి 20 వరకు గ్రామాల్లో చేపట్టబోయే అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. శనివారం చోద్యం, కొత్తయేలవరం, కసమి పంచాయతీలో సర్పంచ్లు ఆదుపరెడ్డి గోపాల కృష్ణ, కొల్లు రాంబాబు, బాబురావు రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. మూడు టీముల పరిధిలో పంచాయతీల్లో పది లక్షలు చొప్పున నిర్మించే సిసి రోడ్లకు కూటమి నాయకులు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా అభివృద్ధి కుంటి పడిందన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గ్రామాలకు మంచి రోజులు వచ్చాయని స్వచ్ఛమైన గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు ఓటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఇప్పటికే ప్రతి పంచాయతీకి పది లక్షలు, అంతకంటే ఎక్కువ నిధులతో సిసి రోడ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టిందన్నారు. ఈ పనులను త్వరగా పూర్తిచేస్తే మరిన్ని నిధులు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. టీడీపి మండల వైస్ ప్రెసిడెంట్ కొల్లు గోవింద, మండల యూత్ అధ్యక్షుడు కర్రినాయుడు, శేష నాథ్ రెడ్డి అప్పలనాయుడు అడిగర్ల స్వామినాయుడు ఎనర్జీ ఎస్ఈసి రాధిక, ఆర్డబ్ల్యూఎస్ జేఈ అరుణ్ కుమారితో పాటు ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ముచ్చటగా మూడేళ్లు.. అందరికీ మేలు!

### బదిలీ పంచాయితీ కార్యదర్శికి ఘనసన్మానం

కొయ్యూరు, అక్టోబర్ 19, ప్రభాతవార్త



మూడేళ్లు పాటు సచివాలయం కార్య దర్శిగా పనిచేస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించటమే కాక విద్య, వైద్య సామాజిక విభాగాల్లో సోషల్ సర్వీస్ అందించి మన్ననలు పొందిన పంచాయతీ కార్యదర్శి సన్యాసిరావు సేవలు మరువలేనివని వెలగలపాలెం సర్పంచ్ ఇరవాడ రత్నకుమారి వార్డు సభ్యులు, గ్రామ టీడీపీ ఇన్చార్జి ఈ.సత్యనారాయణ కొనియాడారు. మండలంలోని వెలగలపాలెం పంచాయితీ కార్యదర్శిగా పనిచేస్తున్న పి.సన్యాసిరావు ఇటీవల జరిగిన సాధారణ బదిలీల్లో భాగంగా యలమంచిలి బదిలీ అయ్యారు. దీనితో శనివారం సర్పంచ్ రత్నకుమారి, టీడీపీ గ్రామ ఇంచార్జి ఇరవాడ సత్యనారాయణ, సచివాలయ సిబ్బంది, వార్డు సభ్యులు దుస్సాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది ప్రస్తుత సెక్రటరీ లోవకుమారి, ఇంజినీరింగ్ అసిస్టెంట్ గణపతి, డిఎ మాధవి, ఏఎన్ఎం, అశా వర్కర్స్, వైస్ సర్పంచ్ వెంక టేశ్వర్లు, మంగాదేవి, మాజీసర్పంచ్ కొండమ్మ, వెల్ఫేర్ అసిస్టెంట్, గ్రామస్వరాజ్య సమితి లీడర్ నాయుడు, గణేష్, నగేష్, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని బదిలీ కార్యదర్శికి సన్మానించి వీడ్కోలు పలికారు.

## విపత్తుల సమయంలో ముందస్తు నివారణ చర్యలతో సత్ఫలితాలు

### జిల్లా కలెక్టర్ ఎస్ .దినేష్ కుమార్



పాడేరు, అక్టోబర్ 19, ప్రభాతవార్త

విపత్తుల సమయంలో ముందస్తు నివారణ చర్యలు చేపట్టడం వల్ల నష్టాలను నివారించవచ్చని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పంచాయతీరాజ్, రెవెన్యూ, వైద్య ఆరోగ్యశాఖ, గ్రామీణ నీటి సరఫరా విభాగం, ఎంపీడీవోలు, తహశీల్దార్లతో యూనిసెఫ్ అధికారులతో కలిసి డిజాస్టర్ మేనేజ్మెంట్ ముందస్తు చర్యలు, వాటర్ శానిటేషన్, హైజిన్ (వాష్) కార్యక్రమాలు అమలుపై వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విపత్తుల నిర్వహణకు సమర్థవంతమైన కార్యచరణ ప్రణాళికలు అమలు చేస్తామని అన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ముందస్తు నివారణ చర్యలు చేపట్టి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం జరుగుతుందని అన్నారు. ప్రజలకు అవసరమైన తాగునీరు, నిత్యవసర సరుకులు, విద్యుత్ సదుపాయాలు సమకూర్తున్నామని అన్నారు. ప్రజలకు మెరుగైన వైద్యశాల వైద్య సదుపాయాలు కల్పిస్తున్నామని చెప్పారు. విపత్తులలో జిల్లా కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తామని అన్నారు. విపత్తులకు ఎక్కువగా గురయ్యే ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు, సేవల ముందస్తు హెచ్చరిక వ్యవస్థలు, కమ్యూనిటీ-ఆధారిత విపత్తు సంసిద్ధత ప్రణాళికలతో సహా వాష్ సౌకర్యాల అత్యవసర పరిస్థితులను వేగంగా విస్తరించడానికి వ్యూహాలను అమలు చేయడం జరుగుతుందని చెప్పారు. డిజాస్టర్ మేనేజ్‌మెంట్ ప్లాన్‌లలో వాష్‌ని ఏకీకృతం చేస్తామన్నారు. జిల్లా విపత్తు నిర్వహణ ప్రణాళికల్లో వాష్‌ని నిర్ధారిస్తూ, స్పష్టమైన మార్గదర్శకాలతో వనరుల కేటాయింపు, అమలు. ఇంటర్ డిపార్ట్‌మెంటల్ కోఆర్డినేషన్ సహకారం సమర్థవంతమైన సమన్వయం, సమాచార భాగస్వామ్యాన్ని నిర్ధారించడానికి ప్రభుత్వ విభాగాలు, స్వచ్ఛంద సంస్థలు, స్థానిక సంఘాల మధ్య భాగస్వామ్యాన్ని బలోపేతం చేస్తామని అన్నారు. విపత్తు సంభవించే ప్రాంతాల్లో వాష్ సౌకర్యాలు, సేవలను మెరుగుపరచడానికి వ్యూహాలను వివరించే సమగ్ర జిల్లా కార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తామని అన్నారు. గ్రామాలలో గ్రామస్థాయి కమిటీలను ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. హాబిటేషన్లో అవసరాలను గుర్తించి మౌలిక సదుపాయాలను సమకూరుస్తామని చెప్పారు. గ్రామాలలో తాగునీటి సదుపాయాలు, పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టి వరద బాధితులకు సహాయక చర్యలు అందిస్తున్నామని చెప్పారు. కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు సమస్యలను సేకరించి పరిష్కార చర్యలు చేపడుతున్నామన్నారు. జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎం.జె.అభిషేక్ గౌడ్, డిఆర్ఓ బి.పద్మావతి, డిఆర్డిఏ పి.డి.వి.మురళి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.జమాల్ బాషా, వర్చువల్ విధానంలో యూనిసెఫ్ వాష్ స్పెషలిస్ట్ వెంకటేష్, యూనిసెఫ్ టెక్నికల్ సహాయకులు నిర్మల రాణి, కాలేశ్వరరావు తహశీల్దార్లు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

## పోలవరంలో రెవెన్యూ సదస్సు.. 22ఏలో సమస్యలపై వినతలు



గొలుగొండ అక్టోబర్ 20, ప్రభాతవార్త

మండలంలో రెవెన్యూ సదస్సులు కొనసాగుతున్నాయి. మూడు రోజుల క్రితం ప్రారంభమైన రెవెన్యూ సదస్సులో రీ సర్వే జరిగిన గ్రామాల నుండి రైతులు వెల్లువలా అందిస్తున్నారు. పోలవరం గ్రామ రెవెన్యూలో 22ఎలో పేర్లు మార్చి రైతుల మధ్య గొడవలు పెట్టిన రెవెన్యూ అధికారు లు అంటూ ఆవేదన వెళ్ళబుచ్చారు. వివరాలు వస్తే రేఖ అప్పన్న అలియాస్ పెద్దోడు చిరంజీవి తండ్రి నూకయ్యకి 1993వ సంవత్సరం సర్వే 37-1లోయ 1.76 సెంట్లుకి ప్రభుత్వం పాస్ పుస్తకాలు అందించారు. అలాగే రెవెన్యూ రికార్డు అనగా 10-1,మాన్యువల్1బి, మాన్యువల్ ఆడంగల్‌లో కూడా రేఖ అప్పన్న తండ్రి నూకయ్య పేరు పైన నమోదయింది. గత ప్రభుత్వంలో జరిగిన రీ సర్వేలో రేఖ అప్పన్న తండ్రి నూకయ్యభూ రికార్డును రేఖ అప్పన్న తండ్రి అప్పన్నగా నమోదు చేసి రేఖ రాజబాబు అనే వ్యక్తికి పట్టాదార్ పాస్ బుక్ ఇవ్వడం జరిగింది. దీనిపై రికార్డ్ సెర్చ్ చేయాలంటూ రేఖ అప్పన్న తండ్రి నూకయ్య వారసులకు, రేఖ అప్పన్న తండ్రి అప్పన్న వారసులకు విభేదాలు మొదలయ్యాయి. రేఖ అప్పన్న తండ్రి అప్పన్న వారసులు కోర్టీని ఆశ్రయించారు. కుటుంబాలు రేఖ అప్పన్న తండ్రి నూకయ్య వారసులు శనివారం జరిగిన రెవెన్యూ సదస్సులో తహశీల్దార్ శ్రీనివాసరావుకు సమస్య పరిష్కరించాలని దరఖాస్తు అందజేశారు. రెవిన్యూ అధికారులు రేఖ అప్పన్న తండ్రి నూకయ్య వారసులు, రేఖ నూకరాజు, శ్రీరాములు న్యాయం కాలనీ కోరుతున్నారు. ఎవెన్యూ సదస్సులో ఎక్కువగా భూమి విస్తీర్ణం హెచ్చుతగ్గులు పేర్లు మార్పులు జరిగాయని ఫిర్యాదులు అందుతున్నాయి. రెవెన్యూ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## గంజాయి జోలికి పోవద్దు : సి.ఐ.సన్యాసినాయుడు

రాజవొమ్మంగి, అక్టోబరు 19, ప్రభాతవార్త




గంజాయి జోలికి ఎవరూ వెళ్లవద్దని రాజవొమ్మంగి పోలీస్ సర్కిల్ ఇన్ స్పెక్టర్ సన్యాసినాయుడు సూచించారు. శని వారం కింద్ర గ్రామంలో రాజవొమ్మంగి ఎస్.ఐ నరసింహ మూర్తి అధ్యక్షతన పోలీస్ జనమైత్రి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా సి.ఐ సన్యాసినాయుడు మాట్లాడుతూ గంజాయి సాగు, రవాణా, అమ్మడం నేరమని అన్నారు. గంజాయి సమాచారం ఉంటే టోల్ ఫ్రీ నెంబర్‌కు తెలుపవచ్చునని అన్నారు. జడ్డంగి సి.ఐ.9440900764, ఎస్.ఐ 9440900765కు తెలుపవచ్చునన్నారు. సమాచారం తెలిపే వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని అన్నారు. వాహనాలను నడిపే సందర్భంలో జాగ్రత్తలను పాటించక పోవడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతాయని అన్నారు. ఆన్ లైన్ అప్పులు చేసి మోసపోవద్దని సి.ఐ. అవగాహన కల్పించారు. రాజవొమ్మంగి పోలీస్ స్టేషన్ లో ఆటో డ్రైవర్లతో సమావేశాన్ని ఎస్.ఐ నరసింహమూర్తి నిర్వహించారు. ఆటోలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దని అన్నారు. ప్రయాణ సమయాల్లో రికార్డులు వెంట ఉండాలని అన్నారు. వేగ నియంత్రణను పాటించాలని తెలిపారు. ఈకార్యక్రమంలో సి.ఐ సన్యాసినాయుడు, ఎస్.ఐ నరసింహమూర్తి, పోలీస్ సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

### వింగ్స్ ఫౌండేషన్ ఆర్థిక సహాయంతో

## ఎనిమిదో తరగతి విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ



ఎలమంచిలి, అక్టోబర్ 19, ప్రభాతవార్త

పట్టణములోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల ఇంచార్జ ప్రధానోపాధ్యాయులు ఎం.ప్రశాంతి ఆధ్వర్యంలో వింగ్స్ ఫౌండేషన్ ఆర్థిక సహాయంతో ఎనిమిదవ తరగతి విద్యార్థినులు ప్రధానోపాధ్యాయులు చేతులు మీదుగా ఎన్ ఎం.ఎం.ఎస్ స్టడీ మెటీరియర్ శనివారం పంపిణీ చేశారు. వింగ్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఎం.ఆనంద్. కార్యదర్శి ఎం.ఐయ ప్రకాష్ ఉపాధ్యాయినులు ఇంచార్జె ప్రధానిపాధ్యాయిని ఎం.ప్రశాంతి పాల్గొన్నారు. వింగ్స్ ఫాంబిషన్ వారికి పాఠశాల తరుపున కృతజ్ఞతలు తెలిపారు.

## నక్కలమెట్ట గ్రామంలో పల్లె పండుగ కార్యక్రమం

### గ్రామాల అభివృద్ధికై కూటమి ప్రభుత్వం నిరంతరం పని చేస్తుంది : కూటమి నాయకులు

గూడెంకొత్తవీధి అక్టోబర్ 19 ప్రభాతవార్త



పల్లె పల్లెల అభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం నిరంతరం పనిచేయడానికి సిద్ధంగా ఉందని జీకేవీది కూటమి నాయకులు గొర్ల వీర వెంకట్,కొర్ర బలరాం అన్నారు. శనివారం జీకేవీది పంచాయితీ పరిధిలో నక్కలమెట్ట గ్రామంలో స్థానిక సర్పంచ్ సుభద్ర ఆధ్వర్యంలో పల్లె పండుగ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలతో అన్ని గ్రామ పంచాయితీలలో జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా పల్లెల అభివృద్ధి పనులను ప్రారంభించడం జరుగుతుందని వాటిని పూర్తిస్థాయిలో అమలు చేసేందుకె పల్లె పండుగ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు.గతంలో ఎన్నడూ లేని విధంగా పల్లెల అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం కంకణం కట్టుకుందన్నారు.పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా గ్రామ గ్రామాలలో అక్టోబర్ 14 నుండి 20 వరకు పల్లె పండుగ కార్యక్రమాలు కూటమి మిత్రపక్షాల సమన్వయంతో నిర్వహించబడుతుందని జాతీయ ఉపాధి హామీ పథకం కింద చేపట్టబోయే పనులకు శ్రీకారం తొట్టడమే పల్లె పండుగ కార్యక్రమం ఉద్దేశం అన్నారు.పల్లె పండుగ కార్యక్రమం వలన గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాల అమలు జోరుగా సాగుతుందని ఇంకా వివిధ గ్రామపంచాయితీలకు 15వ ఆర్థిక సంఘం నిధులను నేరుగా కేంద్ర ప్రభుత్వం నుండి రాష్ట్ర ప్రభుత్వానికి చేరి ఆ నిధులు రాష్ట్రవ్యాప్తంగా పంచాయితీలకు కేటాయించడంతో ప్రతి పంచాయితీలో సంక్షేమం అభివృద్ధి సాధ్యపడు తుందన్నారు. రానున్న రోజులలో భారీ ఎత్తున గ్రామ పంచాయితీలకు నిధులు కేటాయించి పూర్తిస్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలు అమలు జరిగే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందన్నారు. కొందరు అధికారులు మండలాలకు వచ్చే అభివృద్ధి కార్యక్రమాలను ఉమ్మడి మిత్రపక్షాల ప్రభుత్వ నాయకుల తరఫున వివరాలను అడిగితే సక్రమంగా తెలియజేయడం లేదని ఇది అధికారులకు తగదన్నారు. ఉమ్మడి మిత్రపక్షాల ప్రభుత్వం తరఫున తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీలకు చెందిన నాయకులు పనిచేస్తున్నారని వారు స్థానిక సంస్థల పదవుల్లో లేకపోయినా పార్టీ పదవుల్లో ప్రస్తుతం పని చేస్తున్నారని అటువంటి నాయకులు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాల వివరాలు అడిగినప్పుడు అధికారులు తెలియజేయకపోవడం పట్ల నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వానికనుగుణంగా ప్రజలకు తాము చేపట్టబోయే కార్యక్రమాలను చెప్పాల్సిన బాధ్యత ఉమ్మడి మిత్రపక్షాల నాయకులపై ఉందని ప్రభుత్వం ఏఏ కార్యక్రమాలు అమలు చేస్తుంది అనే అంశాలను గ్రామాలలో ప్రజలకు వివరించాల్సిన బాధ్యత ఉమ్మడి మిత్రపక్షాల నాయకులకు ఉంటుందన్నారు. అందరి సమన్వయంతో అభివృద్ధి దిశలో సాగిపోవాలన్నారు. మండల పరిధిలో ప్రభుత్వం మంజూరు చేసే పథకాల వివరాలను తెలుసుకోవడం తప్ప మరే దురుద్దేశం లేదని ఇప్పటికైనా అధికారులు గ్రహించి ఉమ్మడి మిత్రపక్షాల నాయకులు అడిగే ప్రశ్నలకు అధికారులు సమాధానం చెప్పాలన్నారు.పల్లె పండుగ కార్యక్రమం ద్వారా అన్ని గ్రామాలలోనూ విస్తృతంగా అభివృద్ధి కార్యక్రమాల అమలు చేయడం వలన పల్లెలు అభివృద్ధి సాధ్యపడుతుందని భేదాభిప్రాయాలు లేకుండా అభివృద్ధికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, మిత్రపక్ష నాయకులు, కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది మరియు ప్రజలు పాల్గొన్నారు.

## భూ జీవవైవిధ్య సంరక్షణతో రైతులకు మేలు : జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్



పాడేరు,అక్టోబరు19, ప్రభాతవార్త

భూముల జీవ వైవిధ్య రక్షణ చర్యలు చేపడితే రైతులకు మేలు జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్ పేర్కొన్నారు. వాసన్, రెయిఫారెస్ట్ ఎలియన్స్, రైతు సాధికార సంస్థల ఆధ్వర్యంలో జీవ వైవిధ్య భరిత సుస్తిర వ్యవసాయ విధానలు భూవనరుల యాజమాన్య పద్ధతులపై శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన వర్కుషాపులో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు.ఆయన మాట్లాడుతూ భూమి క్షీణతకు సంబంధించిన సమస్యలు, సవాళ్లను అధిగమించాలని అన్నారు. సామాజిక సాంస్కృతిక వ్యవస్థలను బలోపేతం చేయాలని అన్నారు. సూక్ష్మ ప్రకృతి వ్యసాయాన్ని ప్రోత్సహించాలని సూచించారు. ఆర్ఓఎఫ్ఆర్ భూములో ల్యాండ్ స్కేప్ మేనేజ్మెంటు పనులు చేపట్టాలని స్పష్టం చేసారు. డ్వామా ఆధ్వర్యంలో ల్యాండ్ స్కేపింగ్ పనులు నిర్వహించాలని ఆదేశించారు. రైతు ఉత్పత్తి దారుల సంఘాలను ఏర్పాటు చేస్తామన్నారు. జీవ వైవిధ్యంతో భూ సంరక్షణ అధికంగా పెరుగుతుందన్నారు. భూసారం పెరగడం వలన రైతులు అధిక దిగుబడులు సాధిస్తారని అన్నారు. నీటి యాజమాన్య పద్ధతులను అవలంభించాలని సూచించారు. పశు సంపద, మత్స్య సంపద పెరగడానికి వ్యవసాయానుబంధ శాఖలు తగిన చర్యలు చేపట్టాలన్నారు. సహజ పర్యావరణ పరిరక్షణతో పాటు వ్యవసాయ విస్తరణ జరగాలని చెప్పారు. గ్రామ సచివాలయం పరిధిలోని వ్యవసాయ భూములను గుర్తించాలని చెప్పారు. భూముల గుర్తింపు, రైతులు సాగు చేస్తున్న వ్యసాయ పంటల నమోదు చేయడానికి సచివాలయం సిబ్బందితో కమిటీలు నియమించాలని స్పష్టం చేసారు. నీటి సంరక్షణ పనులు నిర్వహించడానికి ఇద్దరు రిసోర్సు పర్సన్లను తయారు చేయాలని అన్నారు. వివిధ స్వచ్ఛంద సంస్థలు నిర్వహిస్తున్న వ్యవసాయ సహాయక చర్యలను సంబంధిత సంస్థల ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. స్వయం సహాయ సంఘాల సభ్యులకు రూ.800 కోట్ల వ్యవసాయ రుణాలు అందించడం జరిగిందన్నారు. రైతులు అధిక దిగుబడులు సాధించే విధంగా ప్రోత్సహించాలని చెప్పారు. పర్యావరణ పరిరక్షణకు అందరూ కృషి చేయాలని సూచించారు. సబల్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో చేపడుతున్న భూ సంరక్షణ, ల్యాండ్ స్కేపింగ్ పనులపై సంస్థ ప్రతినిధులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా కలెక్టర్కు వివరించారు. పర్చువల్ విధానంలో పాడేరు ఐటిడిఏ పి.ఓ వి.అభిషేక్, రంపచోడవరం పి.ఓ కె.సింహచలం, జిల్లా వ్యవసాయాధికారి ఎస్.బి.ఎస్.నంద్, డి.ఆర్.డి.ఎ. పథక సంచాలకులు వి.మురళి, దుమా పి.డి.శివయ్య, నాబార్డ్ డిడిఎం చక్రధర్, వాసన్, రెయిన్ ఫారెస్టు ఎలయన్స్,రైతు సాధికార సంస్థ ప్రతినిధులు సీనియర్ టెక్నికల్ సహాయకులు వినూత్న, టెక్నికల్ ఎక్స్పర్ట్ సౌమిత్ర, అసోసియేట్ డైరెక్టర్ డా.సన్ని, జిల్లా ప్రోగ్రాం అధికారి నాయుడు, డి.పి.ఎం. భాస్కరరావు పాల్గొన్నారు.

## నల్ల బెల్లం సమస్యను మంత్రి లోకేష్ దృష్టికి తీసుకువెళ్లిన ఎమ్మెల్యే సుందరపు



ఎలమంచిలి, అక్టోబర్ 19, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఐటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ శనివారం విశాఖపట్నంలో ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ మునగపాక మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాసరావు సమక్షంలో కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ సమస్యలతో పాటు మునగపాక మండలం రైతాంగం నల్ల బెల్లంపై ఎక్స్చేంజ్ ఆంక్షలు ఎత్తివేయాలని ప్రధానంగా మునగపాక మండలం వ్యవసాయంపై ఆధారపడి జీవన ఉపాధి పొందుతున్నారని ప్రస్తుతం పంట కాలువల ద్వారా నీరు రాకపోవడం వల్ల గత ప్రభుత్వ నిర్లక్ష్య కారణంగా రైతాంగం చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇరిగేషన్ శాఖ ద్వారా కాలువలు తవ్వించి రైతన్నకి పంటలకు నీవంటే ఏర్పాటు చేయాలని కరువు మండలంగా ప్రకటించాలని మంత్రి లోకేష్‌కు తెలియజేశారు.

## టిడిపిలో చేరిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్

### పెద్ద బోదు గల్లం గ్రామానికి అండగా ఉంటా: హెూం మంత్రి "అనిత"

నక్కపల్లి, అక్టోబర్ 19, ప్రభాతవార్త




మండలంలోని పెద్దబోదుగల్లం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ షేక్ మునిషా టిడిపిలో చేరారు. టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ నాయ కత్వంలో ఆ గ్రామ పార్టీ నాయకులు ఆధ్వ ర్యంలో మనిషాతో పాటు పలువురు వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత పరిచ యం చేయగా పార్టీ కండువేసి పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా గ్రామంలో జరుగుతున్న గ్యార్వి షరీఫ్ ఉర్స్‌లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా అనితమ్మ మాట్లాడుతూ ముందుగా బోదుగల్లం ప్రజలకు గ్యార్వి షరీఫ్ ఉర్స్ శుభాకాంక్షలు తెలిపారు. గత ప్రభుత్వం లో పెద్దబోదుగల్లం గ్రామాన్ని పట్టించుకోలేదని భవిష్యత్తులో అటువంటి పరిస్థితి ఉండదని అభివృద్ధికి పెద్దపీట వేస్తానని ఆమె అన్నారు. సర్పంచ్ షేక్ మున్నిషాకు పూర్తిగా సహకరిస్తానని హామీ ఇచ్చారు. పెద్దబోదుగల్లం గ్రామానికి తక్షణమే రూ.20 లక్షల నిధులు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. పవన్ కళ్యాణ్ సినిమాల్లోనే కాదు.. రాజకీయాల్లో కూడా రికార్డులు సృష్టిస్తున్నారని అది ఆయనకే దక్కిందని అన్నారు. ఎన్డియే ప్రభుత్వం ముస్లీం, మైనార్టీలకు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కురం దాసు నూకరాజు, నవీన్ రాజు, గొన్నగాల రామకృష్ణ, లక్ష్మణరావు, గుడారు, గింజల లక్ష్మణరావు, అజీమ్, నడిగట్ల నరేష్, గ్రామ ముస్లిం పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# ఆటో యూనియన్ ఆధ్వర్యంలో అన్నదానం



ఆనందపురం, అక్టోబర్, 19, ప్రభాతవార్త

మండలంలోని వేములవలసలో ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న దాన కార్యక్రమాన్ని భీమిలి నియోజకవర్గ టిడిపి ఇన్ ఛార్జ్ కోరాడ రాజబాబు ప్రారంభించారు. నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని దుర్గా పీఠం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సుమారు రెండువేల మంది అన్న ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## గంభీరం పంచాయితీలో ఎంపీడీవో పర్యటన



ఆనందపురం, అక్టోబర్, 19, ప్రభాతవార్త

మండలంలోని గంభీరం పంచాయితీలో శనివారం ఎంపీడీవో జానకి పర్యటించారు. ముందుగా పంచాయితీ కార్యాలయంలో అధికారులతో సమావేశమై పలు అంశాలపై చర్చించారు. అనంతరం చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని సందర్శించారు. అక్కడ తయారు చేస్తున్న ఎరువుల కుండీలను పరిశీలించారు. తడి పొడి చెత్తలను వేరు చేసి కుండీలలో వేయాలన్నారు. ముదుగుపలి కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని ఆదేశించారు. అనంతరం పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరీక్షించారు. ఆమె వెంట ఈవో పీఆర్డి సత్యనారాయణ, కార్యదర్శి చలపతిరావు తదితరులు ఉన్నారు.

## జివిఎంసి 3వ జోన్‌లో వేలం నిర్వహణ

విశాఖపట్నం, అక్టోబర్, 19, ప్రభాతవార్త

మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ 3వ జోన్ పరిధిలో వివిధ వాణిజ్య సముదాయాలలో ఖాళీగా ఉన్న దుకాణాలను 3 సంవత్సరముల కాలమునకు గుత్తకు ఇచ్చుటకుగాను వేలంపాటను తేదీ 30.10.2024 ఉదయం 11.00 గంటలకు విశాఖపట్నం ఆశీలు మెట్ట జీవిఎంసీ జోన్-3 కార్యాలయం వద్ద బహిరంగ వేలంపాట నిర్వహించబడునని జోనల్ కమిషనర్ శివప్రసాద్ పత్రికా ప్రకటన ద్వారా శనివారం తెలిపారు. కావున ఆసక్తి గల వ్యక్తులు, సంస్థలు నిబంధనలకు లోబడి ఈ వేలంపాటలో పాల్గొనవలసినదిగా తెలియజేయడమైనది. పూర్తి వివరాలకు జీవిఎంసీ జోన్-3 కార్యాలయం పని వేళలో పర్యవేక్షకులను సంప్రదించగలరని జోనల్ కమిషనర్ తెలియజేశారు.

## 21న పలు ప్రాంతాలకు తాగునీటికి అంతరాయం

విశాఖపట్నం, అక్టోబర్, 19, ప్రభాతవార్త

మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ 3వ జోన్ పరిధిలో పలు ప్రాంతాలకు తాగునీటికి అంతరాయం కలుగునని జీవిఎంసీ మంచినీటి సరఫరా విభాగం కార్యనిర్వాహక ఇంజనీరు శ్రీనివాస్ ప్రసాద్ శనివారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. జీవిఎంసీ టీఎస్ఆర్ నుండి హై లెవెల్ రిజర్వాయర్ కి వచ్చే ప్రధాన పంపింగ్ మెయిన్ లైన్ మంచినీటి సరఫరా చేయు పైపు లైను మరమ్మతులకు గురైనందున సోమవారం వార్డు నెంబర్ 22-పి లో టైమ్స్ ఆఫ్ ఇండియా, సిద్ధార్థ నగర్, వార్డ్ నెంబర్ 24- పి లో పాత రేసపువాని పాలెం, వినాయక నగర్, తులసీపేట, స్వర్ణ భారతి స్టేడియం ఏరియా, వార్డు నెంబర్ 27 లో ఆశోక్ నగర్, రామా టాకీస్ రోడ్, శ్రీనగర్, బుదిల్ పార్కు రోడ్, రెడ్డి ఆసుపత్రి రోడ్, శ్రీనగర్ సాయిబాబా టెంపుల్ రోడ్, ద్వారకా నగర్ రోడ్ నెంబర్ 1 నుండి 6 లైన్స్ వరకు, అమర్ నగర్ చర్చ్ రోడ్డు, సిబిఎం కాంపౌండ్, రామా టాకీస్ లేడీస్ గేట్ రోడ్, మొదలైన చోట్ల తాగునీటికీ అంతరాయం కలుగుతుందన్నారు. ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేస్తామని, ప్రజలు సహకరించాలని జీవిఎంసీ కమిషనర్ వారి తరఫున కోరడమైనదని కార్య నిర్వాహక ఇంజనీరు తెలిపారు.

## భీమిలి జోన్‌లో జీవీఎంసీ కమిషనర్ విస్తృత పర్యటన



విశాఖపట్నం, అక్టోబర్, 19, ప్రభాతవార్త

మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ శనివారం భీమిలి జోన్ లోని 2,3 వార్డులలో కార్పొరేటర్ గాడు చిన్ని కుమారి లక్ష్మి, ప్రధాన ఇంజనీరు శివప్రసాదరాజు, జోనల్ కమిషనరు ప్రేమ ప్రసన్న వాణి ల తో కలిసి విస్తృత పర్యటన చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ వార్డులోని అభివృద్ధి పనుల కొరకు పలు సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకురాగా కమిషనర్ స్పందిస్తూ, భీమిలి జోన్ నోవోటెల్ ఎదురుగా రాత్రిపూట ఆటుపోట్ల వలన రోడ్డుపైకి సముద్రపు నీరు వస్తున్నందున రోడ్డు పూర్తిగా పాడవడంతోపాటు బురద మట్టి చేరి వాహనాలు, ప్రజల రాకపోకలకు ఆటంకం కలుగుతున్నందున రోడ్డుపైకి సముద్రపు నీరు రాకుండా రక్షణ గోడ నిర్మించుటకు తగిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ప్రధాన ఇంజనీరును కమిషనరు ఆదేశించారు. భీమిలి చేపల బజారు ప్రాంగణం లో నూతనంగా నిర్మిస్తున్న చేపల మార్కెట్, వాణిజ్య సముదాయాల దుకాణాల నిర్మాణాన్ని పరిశీలించారు. ఆ వాణిజ్య సముదాయం పైన భీమిలి ప్రాంత ప్రజల అవసరాలకు ఉపయోగపడే విధంగా కళ్యాణమండపం నిర్మాణానికి అంచనాలు తయారు చేయాలని, భీమిలిలో పురాతనమైన గంట స్థంభం ప్రాంగణాన్ని ఆకర్షణీయంగా ఆధునీకరించాలని, సమీపం లో ఉన్న ఫుట్ బాల్ గ్రౌండ్ ను పరిశీలించి దాని అభివృద్ధికి, అలాగే గొల్లల పాలెం వద్ద ఇండోర్ స్టేడియం ను పరిశీలించి దానిని పిపిపి పద్ధతిలో స్పోర్ట్స్ కాంప్లెక్స్ గా అభివృద్ధి చేయుటకు ప్రణాళికలు సిద్ధం చేయాలని, ఫుట్ బాల్ గ్రౌండ్ వద్ద వర్షపు నీరు నిల్వ ఉంటున్నందున వర్షపు నీరు సాఫీగా వెళ్లేలా పూర్తిస్థాయిలో కాలువలు నిర్మించేందుకు సమీపం లో స్థల పరిశీలన చేయాలని పర్యవేక్షక ఇంజనీరు శాంసన్ రాజును కమిషనరు ఆదేశించారు. ఇటీవల నూతనంగా అభివృద్ధి పరిచిన భీమిలి జోన్ కార్యాలయాన్ని సందర్శించి, అన్ని విభాగాలను పరిశీలించి కార్యాలయంలో సిబ్బందికి ఎటువంటి ఇబ్బంది లేకుండా కావలసిన ఫర్నిచర్ ఏర్పాటు కొరకు ప్రణాళికలు సిద్ధం చేయాలని జోనల్ కమిషనర్ ప్రేమ ప్రసన్న వాణి కి కమిషనరు ఆదేశించారు. భీమిలి మంగమారిపేట వద్ద రోడ్డు సెంటర్ మీడియన్ లో వేసిన మొక్కలు దూరం దూరంగా ఉన్నాయని గుబురుగా పెరిగే మొక్కలను దగ్గర దగ్గరగా నాటి అందంగా తీర్చిదిద్ది వాటి నిర్వహణ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని డిడిహెచ్ దామోదరరావును కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహక ఇంజనీర్లు ఏడుకొండలు, విజయకుమార్, శ్రీనివాస ప్రసాద్, ఏసిపి తిరుపతిరావు, 3వ వార్డు టిడిపి నాయకులు గంటా నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

# పంపాన అర్జునరావు మృతి బిజెపికి తీరని లోటు

### గాజువాక బీజేపీ కన్వీనర్ కేఎన్ఆర్



గాజువాక, అక్టోబర్, 19, ప్రభాతవార్త

మాజీ బిజెపి నాయకులు ప్రముఖ పారిశ్రామిక వేత్త ఎవిఆర్ విద్యా సంస్థల వ్యవస్థాపకులు కీ.శే పంపాన అర్జునరావు ( 75 సం.లు ) మరణం బిజెపి పార్టీకి ప్రజలకు తీరని లోటని గాజువాక బీజేపీ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు అన్నారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధ పడుతున్న అర్జునరావు బెంగుళూరు ఆసుపత్రిలో తుది శ్వాస విడిచారు. శనివారం ఉదయం గాజువాక ఆటోనగర్ కోలనీ ఆయన స్వగృహం నుండి అంతిమ యాత్ర జరిగింది. ఆటోనగర్ స్మశానవాటికలో ఆయన కుమారుడు త్రినాథ్ చేతులమీదుగా అంత్యక్రియలు జరిగాయి. పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. అనంతరం కరణంరెడ్డి నరసింగరావు అధ్యక్షతన సంతాప సభ జరిగింది. ఈ సందర్భంగా నరసింగరావు మాట్లాడుతూ అర్జునరావు గారు విద్యా సంస్థల ద్వారా ఎంతో మేది విద్యార్థులకు ఉచితంగా విద్యని అందించారని అన్నారు. ఆటోనగర్ లో లక్ష్మీ ప్రభ ఇంజనీరింగ్ కంపెనీ పెట్టి చాలా మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించారని అన్నారు. గాజువాకలో బిజెపి కార్యకర్తలకు అండగా వుంటూ పార్టీ బలోపేతానికి కృషి చేశారని అన్నారు. శెట్టిబలిజ, గౌడ, యాత కుల సంఘాల నాయకులు పాల్గొని ఆయన సేవలను కొనియాడారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని అన్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతి తెలియచేస్తున్నామని అన్నారు. వారి అంతిమ యాత్రలో సీనియర్ నాయకులు బాటా శ్రీను ,నాగేంద్ర ,ప్రసాద్ ,కార్పొరేటర్ స్టాలిన్ , వాసు,బీజేపీ శ్రేణులు, అభిమానులు,బంధువులు,స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## ముడసర్లోవలో పాత స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ భవనాన్ని ఆకర్షణీయంగా తీర్చిదిద్దండి.

### జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్



విశాఖపట్నం, అక్టోబర్, 19, ప్రభాతవార్త

మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ శనివారం 2వ జోన్ లో ముడసర్లోవ ప్రాంతం లో గల హెచ్.పి.సి.ఎల్ యాజమాన్యం ఖాళీ చేసిన స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ భవనాన్ని ప్రధాన ఇంజనీరు శివప్రసాద రాజు తో కలిసి పరిశీలించారు. ఆ భవనం లో అన్ని విభాగాలలో వృక్షాలు తోపాటు భవనం పాడుబడిన భవనం వలె అగుపిస్తుందని కనిపిస్తుందని, అలాగే భవనం విస్తీర్ణం, ఖాళీ స్థల విస్తీర్ణం తోపాటు భవన నిర్మాణాలు మొదలైన వివరాలతో కూడిన నివేదికను సమర్పించాలని, స్కిల్ డెవలప్మెంట్ ప్రాంతంలో అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా రాత్రిపూట కూడా సెక్యూరిటీ గార్డులను ఏర్పాటు చేయాలని జోనల్ కమిషనర్ పి.సింహాచలంను కమిషనరు ఆదేశించారు. హెచ్.పి.సి.ఎల్ యాజమాన్యం ఖాళీ చేసిన స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ పూర్తిగా మరమ్మతులకు గురైనదని, సక్రమ పద్ధతిలో జీవిఎంసీకి అందించవలసిన వివరణ కొరకూ హెచ్.పి.సి.ఎల్ యాజమాన్యానికి లేఖను పంపాలని జోనల్ కమిషనరును ఆదేశించారు. ఆ భవనాన్ని తిరిగి వినియోగానికి అనుకూలంగా ఆకర్షణీయంగా తీర్చిదిద్దేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని పర్యవేక్షక ఇంజనీరు శాంసన్ రాజును కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిడిహెచ్ దామోదరరావు, ఉప కార్యనిర్వాహక ఇంజనీరు వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష



మధురవాడ, అక్టోబర్, 19, ప్రభాతవార్త

డాక్టర్ .పి.జగదీశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి పి.ఎం.పాలెం పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి అక్కడ జరుగుతున్న జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై శనివారం సమీక్షించారు. వ్యాధి నిరోధక టీకాలు జరిగే ప్రాంతం రామాయం ఏరియా అవుట్ రీచ్ సెషన్ సందర్శించారు. అక్కడ ప్రజలతో మాట్లాడి బేబి కి వేసిన వాక్సిన్ అడిగి తెలుసుకుని వాక్సిన్ షెడ్యూల్ గురించి తెలుసుకున్నారు. వాక్సిన్ పోటెన్సియల్ అడిగి తెలుసుకున్నారు. తదుపరి పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వైద్యాధికారిని, సిబ్బంది అందరి హాజరు, ఇహెచ్ఆర్, ఓపి సేవలు, ల్యాబ్ టెస్టు, మాతా శిశు ఆరోగ్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. అర్హులైన వారందరికీ వాక్సినేషన్ తగిన సమయంలో అందచేయాలని, అడల్ట్ బి.సి.జి. వాక్సినేషన్, మొదలగు వాటిపై సూచనలు చేసారు. సిబ్బంది సమయపాలన పాటించాలని, ఎఫ్ఆర్ఎస్ హాజరు విధిగా వేయాలని ఆదేశించారు. ఈ సందర్భంలో డా.బి.ఉమావతి, డిపిఎంఒ, బి.నాగేశ్వర రావు, డిఇఎంఒ, పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యులు, ఆరోగ్య సిబ్బంది, శ్రీ నాగభూషణం, ఎంపిహెచ్ఇఒ పాల్గొన్నారు.

## ఈస్ట్ ఏసిపి కార్యాలయాన్ని సందర్శించిన సిపి బాగ్చి



విశాఖ క్రైం, అక్టోబర్, 19, ప్రభాతవార్త

విశాఖ నగర కమిషనరేట్ పరిధిలో గల ఈస్ట్ ఏ.సి.పి ఆఫీసు ను పోలీస్ కమిషనర్ డా.శంఖబ్రత బాగ్చి శుక్రవారం రాత్రి ఆకస్మికంగా సందర్శించారు..నగరంలో శాంతి భద్రతలను అదుపులో ఉంచుతూ విశాఖలో ప్రశాంతతను నెలకొల్పి తన మార్కు చాటుకున్న సీపీ ఇప్పటికే పలు క్రైమ్, లా అండ్ ఆర్డర్ , (ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లతో పాటుగా ఏసిపి కార్యాలయాలలో తనిఖీలు చేపడుతున్న విషయం విధితమే. ఈ నేపథ్యంలో ఈస్ట్ ఏ.సి.పి ఆఫీసు సందు ఇన్ స్పెక్షన్ నిర్వహించారు. ఈస్ట్ సబ్ డివిజన్ అధికారులు, సిబ్బంది విధులను సమీక్షించారు. ఈస్ట్ సబ్ డివిజన్ పరిధిలో గల నేరాలు, కేసుల రికార్డులు అన్నీ సక్రమముగా ఉన్నదీ, లేనిదీ పరిశీలించి సంబంధిత అధికారులకు తగు ఆదేశాలను జారీ చేశారు.

## విశాఖ మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో ప్రోత్సాహిక బహుమతులు



విశాఖపట్నం, అక్టోబర్, 19, ప్రభాతవార్త

సంఘసంస్కర్తలైన కందుకూరి వీరేశలింగం పంతులు అని విద్యార్థులకు పలు రకాల పోటీలు నిర్వహించి ప్రోత్సాహిక బహుమతులను అందించాలని నిర్ణయించినట్లు విశాఖ మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమీ నిర్వాహకులు తెలియజేశారు. వక్తృత్వ పోటీలు ప్రాథమికంగా హై స్కూల్ స్థాయి నుండి 22 మంది విద్యార్థులకు కళాభారతిలో పోటీలు నిర్వహించారు. విజేతలకు ఈనెల 24వ తేదీ బహుమతి ప్రధానోత్సవం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.

## 21వ వార్డు చినవాల్తేరు రెల్లివీధిలో మహా అన్నదానం



జగదాంబ, అక్టోబర్, 19, ప్రభాతవార్త

జీవిఎంసి 21 వార్డు చినవాల్తేరు రెల్లివీధి లోని విజయదుర్గా అమ్మవారి మారోత్సవాల సందర్భంగా శనివారం మధ్యాహ్నం మహా సమారాధన జరిగింది. ఉపకార్ చారి టేబుల్ ట్రస్ట్ చైర్మన్, సినీ నిర్మాత కంచర్ల అచ్యుత రావు ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం కంచర్ల చేతుల మీదుగా అన్నదాన ప్రసాదాన్ని వడ్డించారు. సుమారు 3 వేల మంది అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. కార్యక్రమంలో ఫిల్మ్ సెన్సార్ బోర్డు సభ్యుడు జీవీ రామ చంద్ర రావు, బీజేపీ నాయకులు మహ్మద్ గౌస్, విజయదుర్గా ఆలయ కమిటీ అధ్యక్షుడు చెన్నా తిరుమలరావు, గ్రామ కులపెద్ద నీలాపు వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గాదేవి అమ్మవారిని దర్శించుకున్న హిందూపురం ఎంపీ బీకే పార్థసారథి



ఆరిలోవ, అక్టోబర్, 19, ప్రభాతవార్త

స్థానిక 12వ వార్డు పరిధిలో గల పెదగదిలి ప్రాంతంలో ధూళి రమ్ము బ్రదర్ ఆధ్వర్యంలో శ్రీ విజయ దుర్గా దేవి శరన్నవరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ వేడుకల్లో భాగంగా శనివారం హిందూపురం ఎంపీపీ పార్థసారథి వేడుకలకు హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. ఉత్సవ కమిటీ సభ్యులు ఆయనకు ఘన స్వాగతం పలికి సాలువతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## ఆర్థరైటిస్‌పై అవగాహన

ఆరిలోవ, అక్టోబర్, 19, ప్రభాతవార్త

అక్టోబరు 12న ప్రపంచ ఆర్థరైటిస్ దినోత్సవం నిర్వహించుకున్న నేపధ్యంలో చాలా సాధారణమైన ప్రుటికీ తరచుగా తప్పుగా అర్థం చేసుకోబడే ఆరోగ్య పరిస్థితులలో ఒకటి అయిన ఆర్థరైటిస్ పై ప్రపంచం దృష్టి పడింది. సిర్హార్ట హాస్పిటల్లో చీఫ్ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ ఆదిత్య కృష్ణ ఈ సందర్భంగా ముందస్తుగా రోగ నిర్ధారణ, అవగాహన పెంచుకోవాల్సిన అవసరాన్ని తెలియజేశారు. ఆర్థరైటిస్ అనేది వృద్ధులను మాత్రమే ప్రభావితం చేసే ఒక పరిస్థితిగా పరిగణించబడుతుందని అయితే వాస్తవానికి, ఆర్థరైటిస్ అనేది 100కి పైగా వివిధ కీళ్ల-సంబంధిత వ్యాధులకు ఒక గొడుగు పదమని , దీని లక్షణాలు అన్ని వయసుల వారిని ప్రభావితం చేస్తాయన్నారు. ఆర్థరైటిస్ లో అత్యంత సాధారణమైన ఆస్టియో ఆర్థరైటిస్, రుమటాయిడ్ ఆర్థరైటిస్, సోరియాటిక్ ఆర్థరైటిస్, గౌట్ ఉన్నాయి . వీటిలో ప్రతి ఒక్కటి కూడా దాని కంటూ ప్రత్యేక కారణాలు కలిగిఉండని అవి శరీరంపై ప్రభావం చూపుతాయన్నారు. ఆస్టియో ఆర్థరైటిస్ ప్రధానంగా కీళ్ల అరిగిపోవడం వల్ల వస్తుందని తెలిపారు. సాధారణ జీవనశైలి మార్పులు ఆర్థరైటిస్ పురోగతిని నెమ్మదింపజేస్తాయని , దానితో జీవించగలిగేలా చేస్తాయన్నారు వాపు నిర్వహణలో ఆహారం కీలకపాత్ర పోషిస్తుందని ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్‌లు అధికంగా ఉండే చేపలు, నట్స్ లాంటి ఆహారాలు వాపును తగ్గించడంలో సహాయపడతాయని తాజా పండ్లు, కూరగాయలు లాంటివి ముఖ్యంగా కీళ్లను రక్షించే యాంటీఆక్సిడెంట్‌లను అందిస్తాయన్నారు .

## ఆరిలోవ దుర్గా బజారులో మహా అన్నదానం



ఆరిలోవ, అక్టోబర్, 19, ప్రభాతవార్త

విజయదుర్గాదేవి శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా శనివారం ఆరిలోవ దుర్గా బజార్ లో వర్తక సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. దుర్గాదేవి అమ్మవారి ప్రసాదం స్వీకరించేందుకు చుట్టుపక్కల ప్రాంతాల భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారి ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు పాత్రికొండ ధర్మారావు, ప్రధాన కార్యదర్శి యల్లమిల్లి సురేష్, మజ్జి రమణి, వడిసెల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## దొంగ అరెస్ట్

విశాఖ క్రైం, అక్టోబర్, 19, ప్రభాతవార్త

దువ్వాడ పోలీస్ స్టేషన్ పరిధిలోని దొంగని శనివారం దువ్వాడ క్రైం పోలీసులు అరెస్ట్ చేశారు. దీనికి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు....ఈ నెల 5 వ తేదిన లారీ డ్రైవర్ గా పనిచేస్తున్న ఫిర్యాది టోమోటాలు లోడ్ చేసుకొని చిత్తూరు నుండి గాజువాక మార్కెట్ కి వచ్చి రాత్రి 11 తరువాత పని అయిపోయి అక్కడ నుండి కూర్మన్నపాలెం రామచంద్ర లారీ ట్రాన్స్ పోర్ట్ వద్ద లారీ ఆపి లారీ కేబిన్ లో ఆ రాత్రి పడుకుండిపోయాడు. ఉదయం లేచి చూస్తే సెల్ఫోన్‌తో పాటు లారీ డ్యాష్ బోర్డులో వుండవలసిన 7 వేల నగదు తస్కరణకు గురైనట్లు గుర్తించారు. దీంతో 9 వ తేది వరకు వెతుకు చేసి దువ్వాడ పోలీసులకి ఫిర్యాదిదారుడు ఫిర్యాదు చేశాడు...కాల్ సిగ్నల్స్, సీ సీ ఫుటేజ్ ఆధారంగా నిందితుడు కండిపల్లి మనికొమ్మి(23) పోలీసులు శనివారం అరెస్ట్ చేసినట్లు తెలిపారు. నిందితుని వద్ద నుండి సెల్ ఫోన్, 7 వేలనగదు స్వాధీనం చేసుకున్నారు.

# ప్రభుత్వ నేత్ర వైద్యశాలకు మొక్కలు అందజేత



విశాఖపట్నం, అక్టోబర్, 19, ప్రభాతవార్త

యూనియన్ బ్యాంక్, ఎల్ బి కాలేజ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ప్రాంతీయ నేత్ర వైద్యశాలకి 50 మొక్కలను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరేంద్ర ప్రసాద్ ప్రభుత్వ ప్రాంతీయ నేత్ర వైద్యశాల ప్రాంగణంలో ఈ మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పి జగదీశ్వర్ రావు, ప్రాంతీయ నేత్ర వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ వి మీనాక్షి, ఆర్ ఎం ఓ డి డాక్టర్ నవీన్ కుమార్ తోపాటు ఇతర వైద్యులు, ఎస్ వెంకట్రావు, సిబ్బంది, బ్యాంకు ప్రతినిధులు ఎస్ సంతోష్ కుమార్, డి అనిల్ కుమార్, జి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి ఆరిలోవలో ఉపకార్ కప్ సీజన్ - 2 క్రికెట్ టోర్నీ ప్రారంభం

### టోర్నీలో ఆడనున్న 450 మంది క్రికెటర్స్



ఆరిలోవ, అక్టోబర్, 19, ప్రభాతవార్త

ఉపకార్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉపకార్ కప్ 2024 సీజన్ 2 మెగా క్రికెట్ టోర్నమెంట్ ఆరిలోవ హెల్త్ సిటీ ప్రాంగణంలో ఉన్న మైదానంలో ఆదివారం నుండి ప్రారంభం కానున్నది. ఈ క్రికెట్ టోర్నమెంట్ లో 24 ఫ్రాంఛైజీలు నుంచి 450 మంది క్రీడాకారులు ఆడనున్నారు. ఈ సందర్భంగా ఆరిలోవ ఉపకారి చారి కేబుల్ ట్రస్ట్ కార్యాలయంలో క్రీడాకారులకు కంచర్ల అచ్యుతరావు చేతుల మీదుగా టీషర్టులను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈనెల 20 నుంచి జరిగే టోర్నమెంట్ లో 24 ఫ్రాంఛైజీలు నుంచి 450 మంది ఫెయిర్లు పాల్గొంటున్నారని తెలిపారు. ప్రముఖ సినీ నటుడు ఉపేంద్ర బాబు పుట్టినరోజు సందర్భంగా ఈనెల 29న టోర్నమెంట్ లో గెలుపొందిన జట్టుకు మొదటి బహుమతిగా ఒక లక్ష ఇరవై వేలు, రెండో బహుమతిగా అరవై వేలు, మూడో బహుమతిగా ముప్పై వేలు ప్రైజ్ మనీ ఇవ్వనున్నట్లు తెలిపారు. యువత చెడు దారిన పట్టకుండా పెద్ద ఎత్తున స్పోర్ట్స్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మైదానం ను క్రికెట్ స్టేడియం గా తీర్చిదిద్దాలని యువతకు అంకితం చేయాలని ప్రభుత్వానికి కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్ సుధీర్, రెహమాన్, నాగు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఫీల్ గుడ్ విత్ ఫియామా' మెంటల్ వెల్‌బీయింగ్ సర్వే 2024 నిర్వహించిన ఐటిసి

విశాఖపట్నం, అక్టోబర్, 19, ప్రభాతవార్త

మానసిక ఆరోగ్య సంభాషణలకు సంబంధించిన చర్చలు జరుగుతున్న ఈ సమయంలో, 'ఫీల్ గుడ్ విత్ ఫియామా మెంటల్ వెల్‌బీయింగ్ సర్వే 2024' పేరిట ఐటీసీ ఫియామా తమ మానసిక ఆరోగ్యంపై అవగాహనలు, వాస్తవాలను అన్వేషించడాన్ని నాల్గవ ఏడాది కూడా కొనసాగించింది. నీల్సెన్ ఐక్యూ సహకారంతో నిర్వహించిన ఈ సమీక్ష భారతదేశంలో మానసిక క్షేమం కోసం అవగాహన, వైఖరి మరియు ప్రవర్తన ల్యాండ్‌స్కేప్‌ను ఆవిష్కరిస్తుంది. సమీక్షకు స్పందించిన వారిలో 83% మంది మానసిక ఆరోగ్య సమస్యల విషయాన్ని మాట్లాడేందుకు సిగ్గుపడాల్సిన అవసరం లేదని విశ్వసిస్తే, 81% మంది తాము చికిత్స తీసుకుంటున్నామని ఇతరులకు చెప్పడానికి సిగ్గుపడతున్నారు. ఈ ఏడాది సమీక్షకు స్పందించిన 80% జెన్ జీ వారి తల్లిదండ్రులు చికిత్సలో తమకు మద్దతు ఇస్తారని విశ్వసిస్తున్నారు. సన్నిహిత సామాజిక వర్గాల్లో పెరుగుతున్న అంగీకారం ఉండగా, మానసిక ఆరోగ్య సంభాషణలను సాధారణీకరించడానికి ఇది ఒక ముందడుగు అని చెప్పవచ్చు. 'ఫీల్ గుడ్ విత్ ఫియామా" కార్యక్రమం మా బ్రాండ్ ప్రయోజనంతో లోతుగా ప్రతిధ్వనిస్తుంది" అని ఐటీసీ లిమిటెడ్ పర్సనల్ కేర్ ప్రొడక్ట్స్ బిజినెస్ డివిజన్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ సమీర్ సత్పతి తెలిపారు. మైండ్ ఫౌండేషన్‌తో భాగస్వామ్యంతో ఫియామా వర్చువల్ థెరపీ క్లినిక్ ద్వారా చికిత్సను మరింత అందుబాటులోకి తీసుకువచ్చేందుకు, మానసిక శ్రేయస్సును అర్థం చేసుకోవడం, గుర్తించడం మరియు పరిష్కరించడం పట్ల ప్రగతిశీల వైఖరిని చూడటం ప్రోత్సాహకరంగా ఉంటుంది" అని వివరించారు. సమీక్షకు స్పందించిన వ్యక్తుల్లో 29% మంది యోగా, 31% మంది ధ్యానం, మరియు 30% మంది శారీరక వ్యాయామాలు ఆడటం, డ్యాన్స్, జిమ్, వాకింగ్ మొదలైన వాటిపై ఒత్తిడిని తగ్గించడానికి మొగ్గు చూపుతున్నారు. అదే విధంగా 36% మంది సంగీతం ఒడార్పు శక్తిలో సాంత్వన పొందుతారు. ఐటీసీ ఫియామా పారదర్శకంగా అంగీకార సంస్కృతిని పెంపొందించడం ద్వారా మానసిక క్షేమానికి ప్రాధాన్యతనివ్వడానికి కృషిచేస్తోంది.

## సంభవ్ హ్యాకథాన్ 2024ని ప్రారంభించిన అమెజాన్

విశాఖపట్నం, అక్టోబర్, 19, ప్రభాతవార్త

ఈ-కామర్స్‌లో భారతీయ చిన్న మరియు మధ్యస్థ వ్యాపారాల (ఎస్ఎంబిలు) కోసం నెక్స్ట్-జెన్ టెక్ మరియు ఏఐ - శక్తితో కూడిన ఆవిష్కరణలను రూపొందించడానికి దేశవ్యాప్తంగా అమెజాన్ సంభవ్ హ్యాకథాన్ 2024ని ప్రారంభించినట్లు అమెజాన్ ఇండియా ఈరోజు ప్రకటించింది. ఈ హ్యాకథాన్ భారతదేశంలో జరిగే సంభవ్ యొక్క ప్రధాన వార్షిక శిఖరాగ్ర సదస్సు యొక్క ఐదవ ఎడిషన్ అయిన అమెజాన్ సమ్భవ్ 2024కి లీడ్-అప్‌లో భాగంగా ఉంది మరియు భారతదేశం యొక్క డిజిటల్ ఆర్థిక వ్యవస్థ వృద్ధికి దోహదపడేందుకు భారతదేశం అంతటా ఆవిష్కర్తలను ఆహ్వానిస్తుంది. దీనికోసం స్టార్టప్ ఇండియా, డిపిఐఐటి, నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ (ఎ- ఇండియా, ఎన్ ఐఎఫ్ ఇంక్యుబేషన్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ కౌన్సిల్ తో అమెజాన్ భాగస్వామ్యం కుదుర్చుకుంది. విద్యార్థులు, వ్యవస్థాపకులు, అట్టడుగు స్థాయి ఆవిష్కర్తలు, సర్వీస్ ప్రొవైడర్లు, వర్కింగ్ ప్రొఫెషనల్స్, ఎస్ఎంబి లు మరియు విస్తృత ఇకామర్స్ ఎకోసిస్టమ్‌తో సహా 18 ఏళ్లు పైబడిన భారతీయ పౌరులందరికీ ఈ పోటీ తెరిచి ఉంది, ఈ హ్యాకథాన్ ఇ-కామర్స్ పర్యావరణ వ్యవస్థలోని కీలక సవాళ్లను పరిష్కరించడానికి భారతదేశం యొక్క ఆవిష్కరణ స్ఫూర్తిని ఉపయోగించుకోవడానికి ప్రయత్నిస్తుంది.

## టొయోటా గ్లాంజా 'ఫెస్టివల్ లిమిటెడ్ ఎడిషన్ పరిచయం

విశాఖపట్నం, అక్టోబర్, 19, ప్రభాతవార్త

పండుగ స్ఫూర్తిని మరింత పెంచుతూ, టొయోటా కిర్లోస్కర్ మోటార్ ఈ రోజు టొయోటా గ్లాంజా యొక్క 'ఫెస్టివల్ లిమిటెడ్ ఎడిషన్'ని పరిచయం చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ సందర్భంగా టొయోటా కిర్లోస్కర్ మోటార్ సేల్స్-సర్వీస్-యూజ్డ్ కార్ బిజినెస్ వైస్ ప్రెసిడెంట్ శబరి మనోహర్ మాట్లాడుతూ, " కస్టమర్లు ఇప్పుడు ప్రత్యేకమైన డీలర్-ఫిట్టెడ్ టొయోటా జెన్యూన్ యాక్సెసరీ (టిజిఏ) ప్యాకేజీలను ఆస్వాదించవచ్చున్నారు. ఈ పండుగ కాలంలో గ్లాన్జా యొక్క మెరుగైన శైలి, సనీతిరు మరియు సౌలభ్యంతో వారి డ్రైవింగ్ అనుభవాన్ని మెరుగుపరచడానికి రూపొందించబడిందన్నారు. అధునాతన సాంకేతికత, సొగసైన డిజైన్ మరియు అధిక ఇంధన సామర్థ్యం కలిగిన పరిమిత-ఎడిషన్ టొయోటా గ్లాన్జా రూ.20,567 విలువైన 13 ప్రత్యేకమైన టిజిఏ ప్యాకేజీతో వస్తుందన్నారు. వాహనంలో ప్రీమియం క్రోమ్ మరియు బ్లాక్ బాడీ సైడ్ మౌల్డింగ్, బ్యాక్ డోర్ గార్నిష్ క్రోమ్ మరియు ఓఆర్విఎం గార్నిష్ క్రోమ్ వంటి ప్రత్యేకమైన అంశాలు ఉన్నాయన్నారు. అదనపు సౌలభ్యం కోసం 3డి ఫ్లోర్‌మ్యాట్, డోర్ వైజర్ ప్రీమియం మరియు నెక్ కుషన్లు (బ్లాక్ %c% సిల్వర్) ఉన్నాయని, టయోటా గ్లాంజా యొక్క ఫెస్టివ్ లిమిటెడ్ ఎడిషన్ అన్ని వర్గాల్ని ఆకట్టుకుంటుందని చెప్పారు.

# కల్లు గీత కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలి



ఆనందపురం, అక్టోబర్, 19, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర బీసీ కులాల్లో రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా అత్యం వెనకబడి ఉన్న కల్లు గీత కార్మికులు వివక్షకు గురవుతున్నారని వారికి సామాజిక భద్రత కల్పించాలని కోరుతూ రాష్ట్ర యాత (కల్లు గీత కార్మికుల) కుల సంఘం అధ్యక్షుడు అంగటి రాము విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు ఇచ్చిన వినతి పత్రంలో కోరారు. నగరంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఈ మేరకు అంగటి రాము విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు వినతి పత్రం సమర్పించారు. ఇప్పటికే గ్రామీణ ప్రాంతాలలో కుల వృత్తులు కనుమరుగవుతున్నాయని యాత కులానికి కూడా ఆర్టిసియ్ యాక్ట్ ఏర్పాటు చేయాలని ఆ వినతి పత్రంలో కోరారు. కల్లు గీత కార్మికుల ఉపాధి మెరుగు పరచడానికి ప్రతి సొసైటీకి 5 ఎకరాల భూమిని కేటాయించాలని, మృతి పనిలో ఉండగా మృతి చెందిన వారి కుటుంబాలకు రూ.10 లక్షలు పరిహారం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరగా మంత్రి నారా లోకేష్ సానుకూలంగా స్పందించారని రాము ఈ సందర్భంగా తెలిపారు.

## రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు కేజీబీవీ విద్యార్థులు

ఆనందపురం, అక్టోబర్, 19, ప్రభాతవార్త

మండలంలోని నెల్లిమర్లలో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థులు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పోటీలలో జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో ఇటీవల జిల్లా స్థాయిలో జరిగిన అండర్ 19 హ్యాండ్ బాల్ పోటీలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఎస్.సునీత, అండర్ 19 నెట్ బాల్ పోటీలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్న ఎస్.కరుణ ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు ఇన్ ఛార్జ్ ప్రిన్సిపాల్ నాగమణి తెలిపారు. వారిని డీఈవో చంద్రకళ, జీసీడీఓ కలీషా బేగం, పాఠశాల కమిటీ చైర్మన్ శివాజీ తదితరులు అభినందించారు

# లోయలోకి దూసుకెళ్లిన ఆర్టీసీ బస్సు..!

### బస్సు ఢీకొట్టడంతో ధ్వంసమైన కారు.. స్వల్ప గాయాలపాలైన ప్రయాణికులు



కొయ్యూరు, అక్టోబర్, 19, ప్రభాతవార్త

శనివారం మండలంలోని డౌనూరు దరిలో జరిగిన ఓ రోడ్డు ప్రమాదంలో ఎదురు వెళుతున్న ఓ కారు అకస్మాత్తుగా ఆగడంతో, వెనక వెళ్తున్న ఆర్టీసీ బస్సు కారును ఢీ కొట్టి పక్కనే ఉన్న లోయ లోనికి దూసుకుపోయింది. వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని డౌనూరు, మర్రిపాలెం గ్రామాల మధ్య చింతపల్లి నుండి నర్సీపట్నం వెళుతున్న నర్సీపట్నం డిపోకు చెందిన 2 స్టాప్ బస్ అదే మార్గంలో బస్సు ముందు వెళుతున్న కారును వెనక నుండి ఢీ కొట్టింది. వేగంగా వెళ్తున్న కారు దానికి అడ్డంగా అకస్మాత్తుగా కుక్క పిల్ల రావడంతో కారు డ్రైవర్ బ్రేక్ వేసి ఆపడంతో వెనక వస్తున్న బస్సు ఢీ కొట్టి 15 అడుగుల లోయలోకి వెళ్ళిపోయింది. ఆ సమయంలో బస్ లో 69 మంది ప్రయాణికులు ఉండగా వారంతా చిన్న చిన్న గాయాలతో బయటపడ్డారు. అటుపై లోయలో నుండి బస్సును యంత్రాల సాయంతో బయటకు తీశారు.

**డౌనూరు ఆశ్రమ పాఠశాల సిబ్బంది, నేతల సహాయం:**

ఈ ప్రమాద విషయం తెలిసి అక్కడకు చేరుకున్న డౌనూరు ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులు ఎస్. ప్రభుదాస్ ,రాధాకృష్ణ, సుధాకర్, జలుమూరి వెంకట గిరిరావు, హెచ్ డబ్ల్యు ఓ హరిదేవ్ తదితరులు చిన్న చిన్న గాయాలైన ప్రయాణికులకు సపర్యలు చేసి, గాయపడిన వీరవాదల్లి కొండలరావు లక్ష్మితో కుమారుడున్న వారిని కారుపై డౌనూరు ఆశ్రమానికి తరలించారు. జడ్పిటిసి వారా నూకరాజు, వైసిపి నేత పొట్టిక పోతురాజు, టిడిపి నేత గోమోం రామకృష్ణ, గిరిజన సంఘ నేత దొండాప్రసాద్ లు సంఘటనా స్థలానికి చేరుకొని క్షతగాత్రులకు తమ వంతు సహాయం చేశారు.

# రాష్ట్రంలోనే నెంబర్ వన్‌గా ఉండాలి...!.

## టీడీపీ పోలిట్‌బ్యూరో సభ్యుడు అశోక్ గజపతి రాజు



**విజయనగరం, అక్టోబరు 19 ప్రభాతవార్త ప్రతినిధి**

పార్టీ సభ్యత నమోదులో విజయనగరం జిల్లా రాష్ట్రంలోనే నెంబర్ వన్‌గా ఉండాలని టీడీపీ పోలిట్‌బ్యూరో సభ్యుడు పూసపాటి అశోక్ గజపతి రాజు పార్టీ వర్గాలకు పిలుపునిచ్చారు. శనివారం పార్టీ కార్యాలయంలో జరిగిన పార్టీ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిద్ధాంతాలు, విలువలతో టీడీపీ ఏర్పడిందన్నారు. వాటిని కొనసాగిస్తూ ప్రజలకు నమ్మకం, భరోసా కల్పించాల్సిన బాధ్యత పార్టీ నాయకులు, కార్యకర్తలపై ఉందన్నారు. ఇటీవలి ఎన్నికల్లో భారీ మెజార్టీ తనకు ఆశ్చర్యం కలిగించిందని చెబుతూ ఈ మెజార్టీ వలన నిర్లిప్తత ఏర్పడే ప్రమాదం ఉందని, అప్రమత్తంగా ఉండాలని వ్యాఖ్యానించారు. విజయనగరం ఎమ్మెల్యే పూసపాటి అదితి గజపతి రాజు మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం ఐదేళ్లలో అన్ని వ్యవస్థలనూ చిన్నాభిన్న చేసిందని ఆరోపించారు. కేవలం ఐదు రూపాయలకే నిరుపేదలకు అన్నం పెట్టే అన్న క్యాంటీన్లను కూడా జగన్ ప్రభుత్వం తొలగించిందని విమర్శిస్తూ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత మళ్ళీ అన్నా క్యాంటీన్లను పున: ప్రారంభించడం హర్షణీయమన్నారు. ఈనెల 26వ తేదీ నుంచి ప్రారంభం కానున్న సభ్యత్వ నమోదులో సీఎం చంద్రబాబు నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించేలా కృషి చేయాలని ఆమె ఈ సందర్భంగా పార్టీ క్యాడర్‌కు పిలుపునిచ్చారు. పార్టీ నాయకులు ఐవీపీ రాజు, బొద్దల నరసింగరావు, ప్రసాదుల లక్ష్మీ వర ప్రసాద్, గంటా పోలినాయుడు, పిళ్ళా విజయ్‌కుమార్ తదితర నాయకులు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# అతి త్వరలోనే బెలుగొండకు విద్యుత్ : ఏఈ

**మక్కువ, అక్టోబర్ 19 ప్రభాతవార్త**



పనసభద్ర పంచాయతీలో ఒక గిరిశిఖర గ్రామమైన బెలుగొండకు అతి త్వరలోనే విద్యుత్ సౌకర్యం ఏర్పడనుందని మక్కువ ట్రాన్స్‌కో ఏఈ జి.జోగినాయుడు తెలిపారు. తమ గ్రామానికి విద్యుత్ సౌకర్యం కల్పించమని ఆ గ్రామానికి చెందిన సుదరపు విజయ్‌పాల్ అనే వ్యక్తి కలెక్టర్ నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అర్జీ చేయగా దానికి సమాధానంగా ఆ గ్రామానికి విద్యుత్ సౌకర్యం కోసం పి.వి.జి.టి పథకంలో అప్‌గ్రేడ్ కింద ఆరు సర్వీసులు ఇవ్వడానికి సుమారుగా 10.41 లక్షల ప్రతిపాదనలు విశాఖపట్నం కార్పొరేట్ ఆఫీసు ప్రతిపాదన పంపించారు. సూపరింటెండెంట్ ఇంజనీరు విజయనగరంపై అధికారులు అనుమతి ఇచ్చిన వెంటనే విద్యుత్ సర్వీసులు మంజూరు చేస్తామని ఫిర్యాదుదారునికి సమాధానంగా విద్యుత్ రాతపూర్వకంగా సమర్పించారు. విద్యుత్ శాఖ తీసుకున్న నిర్ణయం పట్ల ఫిర్యాదుదారుడు హర్షం వ్యక్తం చేశారు.

# విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత ముఖ్యం



**రామభద్రపురం, అక్టోబర్ 19 ప్రభాతవార్త :**

విద్యార్థుల వ్యక్తిగత పరిశుభ్రత కలిగి ఉంటే ఆరోగ్యవంతంగా ఉండవచ్చని ఆరికతోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ అపర్ణ విద్యార్థులకు సూచించారు. శనివారం నాఉడువలస పాఠశాల ప్రధానోపాధ్యాయులు జె.సి.రాజు ఆధ్వర ంలో ఆమె వివిధ రుగ్మతలు, జ్వరాలు, రక్తహీనత, జలుబు, దగ్గు, తలనొప్పి లతో బాధపడుతున్న విద్యార్థులను పరీక్షించి చికిత్సను అందించి మాత్రలను ఉచితంగా పంపిణీ చేశారు. అనంతరం అమల విద్యార్థులకు విలువైన సూచనలు చేశారు. విద్యార్థులు చేతులు శుభ్రపరుచుకోవటం అలవాటు చేసుకోవాలన్నారు. ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఆకుకూరలు, అనిన రకాల కాగూరలను ఆహారంగా తీసుకోవాలన్నారు. వీరితో పాటు హెచ్ఓ యోగిత పాల్గొన్నారు.

# పల్లె పండుగతో పల్లెలు సర్వతోముఖాభివృద్ధి

**గరివిడి, అక్టోబర్ 19 ప్రభాతవార్త**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న పల్లె పండుగ కార్యక్రమంతో ప్రతి పల్లె సర్వతోముఖాభివృద్ధి సాధిస్తుందని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ్ మల్లిక్ నాయుడు అన్నారు. మండలంలోని కోడూరులో శనివారం సాయంత్రం జరిగిన పల్లె పండుగ కార క్రమంలో పాల్గొన్న ఆయన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ప్రజలతో మమేకమైన ఆయన మాట్లాడుతూ కూటమి సర్కార్ అభివృద్ధి సంఓమమే ధ్యేయంగా పురోగమిస్తుందన్నారు. ప్రతి పల్లె అభివృద్ధికి చిరునామాగా నిలిపే బాధ్యత కూటమి సర్కార్‌దేనన్నారు. ఆ కార్యక్రమంలో మాజీ ఎంపిపి పైలబలరాం, మండల టిడిపి అధ్యక్షుడు సారిపాక సురేష్‌కుమార్, ఎంపిడిఒ సుబ్రహ్మణ్యం ఈవోఆర్డీ పుష్పాంజలి తదితరులు పాల్గొన్నారు.



# న్యాయానిదే అంతిమ విజయం

**కురుపాం, అక్టోబర్ 19 ప్రభాతవార్త :**

మాజీ ఉప ముఖ్యమంత్రి పాముల పుష్పశ్రీవాణిపై ఎస్.టి కాదు అనే పిటిషన్‌ను హైకోర్టు కొట్టేసి ఎస్టీగానే తనను గుర్తించినందుకు న్యాయానిదే అంతిమ విజయమని మాజీ ఉప ముఖ్యమంత్రి పాముల పుష్పశ్రీవాణి అభివర్ణించారు. శనివారం ఈ సందర్భంగా ఆమె విలేకర్లతో మాట్లాడుతూ అనేక విషయాలను తెలియజేశారు. కురుపాం నిఒజవర్గంలో నాతో 2019లో పోటీ చేసిన నిమ్మక జయరాజు, నిమ్మక సింహాచలం నేను ఎస్టీని కాదని హైకోర్టులో కేసు వేశారన్నారు. ఇరు వర్గాల వాదనలు వినన కోర్టు పిటిషనర్ చేసిన ఆరోపణలపై ఆధారాఉల ఏలకపోవడంతో కేసు కొట్టివేశారు. డిఎల్ఎస్‌సి కమిటీ రిపోర్ట్, స్టేట్ న్యూట్రిన్ కమిటీ ఇచ్చిన జివో నెంబర్ ఆరును పరిగణలోకి తీసుకుని ప్రష్పశ్రీవాణి ఎస్టీ కులానికిక చెందిన వ్యక్తి అని కోర్టు అభిప్రాయపడి ఎలక్షన్ పిటిషన్ కేసు కొట్టేశారన్నారు. అంతిమ విజం న్యాయానిదేనన్నారు పదేళ్ళగా కుల వివాదానికి తెరపడిందన్నారు. న్యాయాన్ని నమ్మాను నా నమ్మకం ఓమ్ము కాలేదని ఆమె అన్నారు.

# వసతి గృహాలను తనిఖీ చేసిన న్యాయమూర్తి వాణి

**శృంగవరపుకోట, అక్టోబర్ 19 ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ న్యాయ సేవాదికార సంస్థ జిల్లా న్యాయయ సేవాధికారి సంస్థ ఆదేశాల మేరకు ఎస్.కోట పట్టణ పరిధి వసతి గృహాలో ఉన్న సౌకర్యాలను తెలుకునే ఉద్దేశ్యంతో ఎస్.కోటలో ఉన్న వసతి గృహాలు ఎస్.కోట జూనియర్ సివిల్ జడ్జి మండల న్యాయ సేవా కమిటీ చైర్మన్ కుమారి సబ్బవరపు వాణి శనివారం తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా వసతి గృహాల్లో విద్యార్థులకు కల్పిస్తున్న వివిధ సౌకర్యాలను ప్రత్యక్షంగా పరిశీలించడంతో పాటు విద్యార్థులను అడిగి సమస్యలను తెలుసుకోవడమే కాకుండా వారికి మరింత మెరుగైన వసతి సౌకర్యాలు ఎలా ఉండాలి అనే అభిప్రాయాలను న్యాయమూర్తి సేకరించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి న్యాయమూర్తి వాణి మాట్లాడుతూ బాగా చదువుకుని తల్లిదండ్రులు మీపై ఉంచి నమ్మకాన్ని నిలబెట్టాలని పిలుపునిచ్చారు. విద్యతోనే కుటుంబాలు అభివృద్ధి సాధ్యమని, అందరూ తగిన లక్ష్యాను నిర్దేశించుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు.

# కొత్త మద్యం పాలసీలో కిక్ లేదు

**సాలూరు, అక్టోబర్ 19 ప్రభాతవార్త**

ఎట్టకేలకు కూటమి సర్కార్ కొత్త మద ్యం విధానం అమలులోకి రావడం లైసెన్స్ దక్కించుకున్న లిక్కర్ కింగ్‌లు వెంటనే ప్రైవేటు వైన్‌షాపులు ఏర్పాటు చేయడం చక చక జరిగింది. కాకపోతే మద్యం రేట్లు తగ్గి నాణ్యమైన మద్యం దొరుకుతుందని ఎంతగానో ఎదురు చూసిన మందుబాబులకు ప్రైవేటు వైన్‌షాపులలో అవే బ్రాండ్లు పాత రేటు ఉండటంతో ఖంగు తిన్నారు. ఎందుకంటే ప్రైవేటు వైన్‌షాపుల్లో 99కే క్వార్టర్ ఉంటుందని ఎంతో ఆశగా వెళ్ళిన మద్యం ప్రియుల మీద ప్రభుత్వం నీళ్ల జల్లడంతో నిరాశకు లోనయ్యారు. అంతేకాకుండా జై బ్రాండ్ల స్థానంలో ప్రీమియం బ్రాండు ఉంటాని టిడిపి కూటమి సర్కార్ ఎంతో నమ్మించిందని ఫీలవుతున్నారు. ఇప్పటికైనా తమ కష్టాలు తీరుతాయి ఆకున్న మందుబాబులు ఎంతో ఉత్కంఠభరితంగా ఎదురు చూశారు కాని చేసేది లేక పాత ధరకే క్వార్టర్ కొంటూ ఊసురుమంటున్నారు. ఈ ప్రభుత్వంలో కూడా ఇదే పాలసీ కొనసాగితే రాబోయే రోజులలో బారీ మూల్యం చెల్లించుకుంటుందని మద ం ప్రియులు ఊగిపోతున్నారు.

**ఎక్సైజ్ శాఖ సిఐ వివరణ ..**

ఈ విషయాన్ని సాలూరు ఎక్సైజ్ సి.జి.దాస్‌వద్ద ప్రస్తావించగా పాత ప్రభుత్వం సరుకు ఈ వారం రోజుల్లో క్లియర్ అవుతుందన్నారు. అంతేకాకుండా ఈ నెలాఖరులోగా ప్రీమియం బ్రాండ్లు అందుబాటులోకి వచ్చి రేట్లు కూడా తగ్గే సూచనలు ఉన్నాయని వివరణ ఇచ్చారు.

# భూ సమస్యలు పరిష్కారానికి గ్రామ సభలు



**వేపాడ, అక్టోబరు 19 ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న గ్రామసభలు భూ సమస్యల పరిష్కారానికి ఎందగానో దోహదపడతాయని, వాటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ రాములమ్మ కోరారు. శనివారం నీలకంఠరాజపరం పాలకేంద్రం ఆవరణలో నిర్వహించిన గ్రామసభలో రైతుల నుంచి 17 దరఖాస్తులు వచ్చినట్టు డిప్యూటీ తహశీల్దార్ సన్యాసినాయుడు తెలిపారు. ఈ సమావేశంలో పలు సమస్యలపై వచ్చిన రైతులకు తహశీల్దార్, డిప్యూటీ తహశీల్దార్ సంయుక్తంగా రైతులకు సూచనలు సలహాలు అందించి వారి సమస్యలు పరిష్కారానికి తగు చర్యలు తీసుకున్నారు. మాజీ డిసిసిబి చైర్మన్ వి.వి.చిన్నంనాయుడు, సర్పంచ్ గోటివాడ దేవి, మాజీ ఎంపిటిసి వేలచపు జగ్గుబాబు, ఉప సర్పంచ్ పెద నాయుడు, మండల సర్వేయర్, విఆర్ఓ, రీ సర్వే సిబ్బంది పాల్గొన్నారు.

# రీ సర్వే జరిగిన గ్రామాలలో సమస్యల పరిష్కారానికి గ్రామ సభలు తహశీల్దార్



**లక్కవరపుకోట, అక్టోబర్ 19 ప్రభాతవార్త :**

మండలంలో గతంలో భూములు రీ సర్వే జరిగిన గ్రామాలలో భూ సమస్యల ఉంటే పరిష్కరించేందుకు గాను ఈ నెల 28వరకు రవెన్యూ గ్రామ సభలు ప్రభుత్వ ఆదేశానుసారం నిర్వహిస్తున్నామని ఎల్.కోట మండల తహశీల్దార్ ప్రసాదరావు తెలిపారు. శనివారం రంగాపురం పంచాయతీ కుర్మవరంలో జరిగిన గ్రామ సభలో ఆయన పాల్గొన్నారు. గ్రామంలోని భూ యజమానులతో మాట్లాడారు. ఎటువంటి భూ సమస్య ఉన్నా ఎటువంటి పొరపాట్లు రీ సర్వే సమయంలో జరిగిన సరిదిద్దుకునే అవకాశం ఉందని ఈ సమావేశంలో తమ సమస్యలు గ్రామాల వారి చర్చించి ఇక్కడే పరిష్కార మార్గాలు చూపిస్తామన్నారు. ఈ సమావేశానికి మండల సర్వేయర్ ఇతర రెవెన్యూ అధికారులు హాజరు అవుతారని తెలిపారు.

# మూడు పతకాలు కైవసం చేసుకున్న పాచిపెంట క్రీడాకారులు

**పాచిపెంట, అక్టోబర్ 19 ప్రభాతవార్త :**



పాచిపెంట గ్రామానికి చెందిన ఇద్దరు విద్యార్థులు ఈ నెల గుంటూరు నాగార్జున యూనివర్సిటీలో ఈ నెల 17 నుంచి 19 వరకు జరిగిన 35వ సౌత్‌జోన్ జూనియర్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ పోటీల్లో మూడు పథకాలను కైవసం చేసుకున్నట్లు కోచ్ నేతేటి శేఖర్ తెలిపారు. విద్యార్థులు అండర్ -18 బాయ్స్ ఐదు వేల రేస్‌లో రెండవ స్థానం బుగత హరీష్ సాధించారని అలాగే ఇదే గ్రామానికి చెందిన ముల్లు హరిష్ అండర్ -20 మెన్ ఐదువేల మీటర్ల రన్నింగ్‌లో మూడవ స్థానం అలాగే మూడు మీటర్ల రన్నింగ్‌లో మొదటిస్థానం సాధించి వీరి తరపునుంచి ఇచ్చిన తర్ఫీజ్ ఇచ్చిన ఎస్.శేఖర్ అలాగే గ్రామానికి పేరు ప్రఖ్యాతలు సాగించిన విద్యార్థులకు గ్రామస్తులు అభినందనలు తెలియజేశారు. కోచ్ శేఖర్ విద్యార్థుల పట్ల చూపిస్తున్న శ్రద్ధ పలువురు విద్యార్థులు అవార్డులకు దోహదపడుతున్నారని పలువురు విద్యార్థులు తల్లిదండ్రులు అభినందించారు. అలాగే మండలంలో ఎంతో మంది నిరుద్యోగ యువకులకు క్రీడ ప్రాంగణంలో పోటీలో ఎదుర్కొనేందుకు మెళకువలు నేర్పుతూ ఉద్యోగం ఉన్నతికి సహపడిన శేఖర్ రుణం తీర్చుకోలేరని పలువురు తెలిపారు.

# పిపిసిలకు కస్టోడియన్ అధికారులను నియామకం

**గరుగుబిల్లి, అక్టోబర్ 19 ప్రభాతవార్త :**



మండల పరిధిలో రైతు సేవా కేంద్రం ద్వారా 2024-25గాను రైస్ మిల్లుల ద్వాఆర ఎంఎసీస ఆపరేషన్ జరుగుతుంది. మండలంలో 18 రైస్ మిల్లులకు ప్రతి గ్రామంలో పిపిసి సెంటర్‌లకు పంచాయతీ కార్య దర్శులు విఆర్ఓలు వ్యవసాయశాఖ అధికారులు కస్టోడిన్ అధికారులుగా నియామకం చేయడం జరిగిందని తహశీల్దార్ పాముల బాల తెలిపారు. కస్టోడిన్ అధికారులు రైతుల కోరిన మేరకు మిల్లుల వద్దకు వెళ్ళి ధాన్యపు బస్తాలను పిపిసి సెంటర్‌కి తేవాల్సిన బాద్యత వారిపై ఉంది. అలాగే నీటి వినియోగదారుల సంఘం ఎన్నికలు మేనేజర్ మీడిం మైనర్ సంఘాలుగా మండల పరిధిలో విభజించారు. తోటపలి మేజర్ నీటి వినియోగదారుల సంఘ పరిధిలో కొత్తూరు, రావుపల్లి, రావివలస సంఘాలు ఉన్నాయి. ప్రతి నీటి వినియోగదర సంఘాలకు 12 మంది టీసీలుగా నియమించడం జరుగుతుందన్నారు. మీడియం నీటి సంఘాల పరిధిలో ఒట్టిగడ సంఘంలో గిజబ నాలుగు టీసీలుగాను, తోటపల్లిలో నాలుగు టీసీలుగాను సంతోషపురంలో రెండు, గంగరాజుపురం ఒకటి, నాగూరు ఒకటి టీసీలుగా పరిగణిస్తారు. మైనర్ థాంక్స్ సంఘ పరిధిలో 13 సంఘాల గాను గరుగుబిల్లి 2 బి.వి.పురం, ఉల్లిభద్ర, వల్లరిగొడవ, పెద్ద గొడవ, దలైవలస ,పెద్దూరు, ఎక్కినవలస 1, ఉద్దవోలు 2 చిన్న వినియోగదారుల పేర్లను నమోదు చేసి గుర్తించడం జరిగిందన్నారు. మేజర్, మీడియం, మైనర్ సంఘ పరిధిలో మొత్తం 78 టీసీలుగా ఈ సమావేశంలో హెచ్‌డిటి బూరాడ సుందరరావు, సీనియర్ సహయకులు రమేష్‌కుమార్, ఆర్.ఐ శ్రీనివాసరావులతో పాటు, విఆర్ఒలు, పంచాయతీ కార్యదర్శులు వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# మనస్థాపంతో వ్యక్తి ఆత్మహత్య



**మెరకముడిదాం, అక్టోబర్ 19 ప్రభాతవార్త :**

మండలంలో పతేడాపేట గ్రామ శివారులో లావేరు సింహచలం మామిడి తోటలో దత్తిరాజేరు మండలం ఎం.లింగాలవలస చెందిన శనపతి అప్పలనాయుడు (26) వ్యక్తిగత సమస్యలతో మానస్థాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడ్డాఉ. బుదరాయవలస ఎస్.ఐ చెప్పిన వివరాలు ప్రకారం ఇతడు చల్లాపురం గ్రామానికి చెందిన మీసాల వెంకట అప్పలనాయుడు దగ్గర ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తూ ఉన్నాడు. శనివారం పనిలో భాగంగా ఉదం వచ్చి పని దగ్గర ట్రాక్టర్ డ్రైవర్‌గా పని చేస్తూఉన్నాడు. శనివారం పనిలో భాగంగా ఉదయం వచ్చి పని అనంతరం మద్యాహ్న సమయంలో వ్యక్తిగత సమస్యల వల్ల ఆత్మహత్యకు పాల్పడ్డాఉ. బుదరాయవలస స్టేషన్ ఎస్.ఐ జె.లోకేష్‌కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవు



**చీపురుపల్లి, అక్టోబర్ 19 ప్రభాతవార్త**

పోలీస్ రికార్డులలో చెడు నడత గల వారిగా రికార్డు కలిగిన ప్రతి ఒక్కరూ ఎటువంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన కఠిన చర్యలు తీసుకుంటామని చీపురుపల్లి ఎస్.ఐ ఎల్.దామోదర రావు అన్నారు. శనివారం నాడు చీపురుపల్లి పోలీస్టేషన్ పరిధిలోగల 24 మంది రికార్డెడ్ చెడు నడవడిక గల వారితో కౌన్సెలింగ్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసు రికార్డులలో ఇప్పటికే రౌడీషిటర్స్‌గా ఉన్న మీరంతా మీ ప్రవర్తనలో మార్పు చేసుకుని చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని ఎస్.ఐ కోరారు. ఎటువంటి నేరాలకు పాల్పడిన ఎటువంటి తగాదాలలో తలదూర్చిన వారిపై చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌సి రమణ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామీణాభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట

## డిసిసిబి మాజీ వైస్‌చైర్మన్ చనమల్లు



**నెల్లిమర్ల, అక్టోబరు 19 ప్రభాతవార్త**

కూటమి ప్రభుత్వం గ్రామీణాభివృద్ధికి పెద్ద పీట వేసిందని, గ్రామాల అభివృద్ధికి ఉపముఖ్యమంత్రి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నారని డిసిసిబి మాజీ వైస్ చైర్మన్,జనసేన నాయకుడు చనమల్లు వెంకటరమణ అన్నారు. మండలంలోని ఒమ్మిలో శనివారం జరిగిన పల్లె పండుగ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ, శంకుస్థాపనల్లో కూడా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటై నాలుగు నెలల్లోనే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అభివృద్ధి పై దృష్టి సారించారని అన్నారు.రాష్ట్రంలో ఆర్థిక పరంగా కష్టాల్లో ఉన్నప్పటికి అభివృద్ధి పనులకు వెనుకాడలేదని అన్నారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి రోడ్లు ,కాలువలు నిర్మాణానికి కోట్లాది రూపాయిలు మంజూరుచేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని అన్నారు. నిధులు తేవడంలో ఎంఎల్ఏ లోకం నాగమాధవి ఎనలేని కృషిచేస్తున్నారని చనమల్లు అన్నారు. ప్రభుత్వం మంజూరుచేస్తున్న నిధులను, అభివృద్ధి పనులకు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకుడు అంబళ్ల అప్పలనాయుడు, కరుమజ్జి గోవిందరావు, టిడిపి నాయకుడు దన్నాన రామ్మూర్తి, ఎంపీడీఓ రామకృష్ణరాజు,ఎపిఒ అరుణకుమారి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు



# జిఎస్టీ అధికారులంటూ వసూళ్ళు

**మక్కువ, అక్టోబర్ 19 ప్రభాతవార్త :**

మండల కేంద్రంలో శనివారం జిఎస్టీ అధికారుల మంటూ పలు సిమ్మెంట్, బంగారం, కిరణా వ్యాపారస్తుల దగ్గర వసూళ్లు చేపట్టారు. వ్యవపారస్తులు దగ్గర డబ్బులు తీసుకుని రశీదు ఇవ్వటానికి నిరాకరించడంతో వారికి అనూనం వచ్చి తొటి వ్యాపారుస్తులు సహాయంతో వారిని ప్రశ్నించారు. ఇద్దరు అధికారులమంటూ ఇద్దరు వ్యక్తు గతంలో కూడా పలు మార్లు ఇదే విధంగా వసూళ్లు చేశారని అక్కడ ఘర్షణ వాతావరణం ఏర్పడటంతో పోలీసులు అక్కడికి చేరుకుని పరిస్థితి ఆరా తీశారు. విచారణ కోసం వారిని సాలూరు సర్కిల్ ఆఫీస్‌కు తరలించామని పోలీసులు తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో ఆశయ రమణకు గాయాలు

**చీపురుపల్లి, అక్టోబర్ 19 ప్రభాతవార్త**



చీపురుపల్లికి చెందిన ఆశయ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు రెడ్డ రమణకు శనివారం నాడు రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలయ్యాయి. సంచార గ్రంథాలయం ద్వారా ఎంతో మంది విద్యార్థులకు యువతకు విద్యాబోధన పట్ల ఆసక్తి కలి ప్రస్తున్న రెడ్డి రమణకు తీవ్ర గాయాలు కావడంతో మెరుగైన వైద్యం విజయనగరం ఆసుపత్రికి తరలించారు. సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా ప్రముఖుల వద్ద గుర్తింపు పొందిన ఆశయ రమణ తీవ్ర గాయాలు కావడం పట్ల ఆయన త్వరగా కోలుకోవాలని పలువురు కోరుతున్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం వార్త 25 Glorious years

# సెంచూరియన్ విద్యార్థులకు ఉపకార వేతనాలు అందజేత

**నెల్లిమర్ల, అక్టోబరు 19 ప్రభాతవార్త**



సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు ఏటా అందజేసే అదితం లక్ష్మణరావు అండ్ శేషమ్మ మెమోరియల్ ట్రస్టు తరపున ఉపకార వేతనాలు పంపిణీ కార్యక్రమం శనివారం జరిగింది. విశ్వవిద్యాలయంలోని ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం విద్యార్థి దున్న తేజకు, ఫోరెన్సిక్ సైన్స్ మొదటి సంవత్సరం విద్యార్థిని కంది లావణ్యలకు చెరో లక్షన్నర రూపాయిల వంతున ఉపకార వేతనాలను సెంచూరియన్ ఉపాధ్యక్షుడు ప్రొఫెసర్ డిఎన్ రావు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాగా చదువుకునే విద్యార్థులకు ఉపకార వేతనాల రూపంలో ప్రోత్సాహకం అందించడం జరుగుతుందని అన్నారు. పూర్వకాలంలో ఈ తరహా విద్యార్థులకు గ్రామాల్లో వారాలబ్బాయి కింద భోజనాలు పెట్టేవారని, ఈ రోజుల్లో నగదు ప్రోత్సాహకాలు అందిస్తున్నారని అన్నారు. చాన్సలర్ ప్రొఫెసర్ జిఎస్ఎన్ రాజు మాట్లాడుతూ గత మూడేళ్లగా ఈ ఉపకార వేతనాలను అందిస్తున్నామని వివరించారు. పేద విద్యార్థులకు విద్య నిమిత్తం ఆర్థిక సాయం చేయడం ద్వారా వారి కుటుంబాలకు చేయూత గా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ పి.పల్లవి, ప్రొఫెసర్ శాంతమ్మ,ఐక్యూఎసి హెడ్ ఎంఎల్ఎన్ ఆచార్యులు,డీన్‌లు సన్నిదయాల్, డాక్టర్ విజయ్‌బాబు, డిప్యూటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్ఎస్ వర్మ, బిబిఏ విభాగం అధిపతి డాక్టర్ మోహన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

**వెయిట్‌లిఫ్టింగ్ విజేతలకు ఘన సత్కారం**

ఇటీవల రాష్ట్ర, జాతీయ స్థాయి వెయిట్‌లిఫ్టింగ్ పోటీల్లో పతకాలు సాధించిన పలువురు క్రీడాకారులను సెంచూరియన్ ఉపాధ్యక్షుడు ప్రొఫెసర్ డిఎన్ రావు శనివారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. క్రీడలు చదువులో ఒక భాగంగా ఉండాలని అన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు విశ్వవిద్యాలయం తరపున జాతీయ స్థాయి విజేతలకు 75 వేలు, రాష్ట్ర స్థాయి విజేతలకు 50 వేలు నగదు ప్రోత్సాహకాలను అందిస్తున్నట్లుచెప్పారు. ఈ కార్యక్రమంలో చాన్సలర్ ప్రొఫెసర్ జిఎస్ఎన్ రాజు, ప్రొఫెసర్ శాంతమ్మ,ఐక్యూఎసి హెడ్ ఎంఎల్ఎన్ ఆచార్యులు,డీన్‌లు సన్నిదయాల్, డాక్టర్ విజయ్‌బాబు,పుష్పలత, డిప్యూటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్ఎస్ వర్మ, బిబిఏ విభాగం అధిపతి డాక్టర్ మోహన్‌బాబు స్పోర్ట్స్ అసిస్టెంట్ డైరెక్టర్ డి.నారాయణరావు , విద్యార్థులు పాల్గొన్నారు

# డయేరియా మరణాలు ముమ్మాటికీ ప్రభుత్వ వైఫల్యమే

## మాజీ మంత్రి సీదిరి అప్పల రాజు

**గుర్ల (విజయనగరం జిల్లా) అక్టోబర్ 19 ప్రభాతవార్త**



గుర్లలో డయేరియా వ్యాధి మరణాలు ముమ్మాటికీ ప్రభుత్వ వైఫల్యమేనని మాజీ మంత్రి సిదిరి అప్పలరాజు, జిల్లా పరిషత్ చైర్మన్ చిన్న శ్రీను ఆరోపించారు. గుర్ల గ్రామంలో గత వారం రోజులుగా వ్యాధి ప్రబలి వరస మరణాలు సంభవిస్తున్న నేపథ్యంలో వారు శనివారం గ్రామంలో వైద్య శిబిరాన్ని సందర్శించి బాధితులకు అందుతున్న వైద్య సదుపాయాలు గురించి రోగులతో, వైద్యాధికారులతో మాట్లాడి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ రోగులకు అందుతున్న వైద్య సదుపాయాలు తమకు దిగ్భ్రాంతి కలిగించేలా ఉన్నాయన్నారు. రోగులకు బెడ్లు లేకుండా బెంచీలపై వైద్యం అందించడం చూసి నివ్వెరపోయామన్నారు. గ్రామంలో డయేరియాతో 11 మంది మరణించడం తమకెంతో బాధ కలిగించిందన్నారు. ఇలాంటి విషమ పరిస్థితి ఉన్నప్పుడు ఐటి శాఖ మంత్రి నారా లోకేష్, ఆరోగ్యశాఖ మంత్రి, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కనీసం ఇక్కడ ఏం జరుగుతోందో చూసిన పాపాన పోలేదని దుయ్యబట్టారు. ప్రభుత్వానికి మద ్యం, ఇసుక పాలసీపై ఉన్న శ్రద్ధ ప్రజారోగ్యంపై లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. మండల పార్టీ నేతలు శీర అప్పలనాయుడు, పొట్నూరు సన్యాసినాయుడు, బెల్లాన బంగారునాయుడు, తోట తిరుపతిరావు, బొల్లమని, జమ్ము స్వామినాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఐదేళ్ళ పాలనలో సర్వ నాశనం చేశారు...!. : మంత్రి కొండపల్లి శ్రీనివాస్

**విజయనగరం, అక్టోబరు 19 ప్రభాతవార్త ప్రతినిధి**




ఐదేళ్ళ వైసీపీ పాలన రాష్ట్ర గ్రామీణ వ్యవస్థను సర్వ నాశనం చేసిందని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆరోపించారు. వైసీపీ పాలనలో గ్రామాల్లోని తాగునీటి సరఫరా, పారిశుద్ధ్య వ్యవస్థ నిర్వీర్యమైందని విమర్శించారు. జిల్లాలోని గుర్ల మండలం గుర్ల గ్రామంలో ప్రబలిన డయేరియా విషయంలో వైసీపీ నాయకులు చేస్తున్న విమర్శలు, ఆరోపణలపై ఆయన తీవ్రంగా స్పందించారు. ఈమేరకు శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గుర్ల గ్రామంలో డయేరియా గురించి ప్రతిపక్ష పార్టీలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని విమర్శించారు. పదే పదే అవాస్తవాలు చెబుతూ అబద్ధాన్ని నిజమని నమ్మించే ప్రయత్నం చేస్తున్నారని ఆక్షేపించారు. గుర్లలో ప్రబలిన డయేరియాను అరికట్టేందుకు ప్రభుత్వం చేపట్టిన చర్యలను మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఈ సందర్భంగా వివరించారు. గ్రామంలో డయేరియా వ్యాధిని గుర్తించగానే ప్రభుత్వం అప్రమత్తమై నియంత్రించే దిశగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుందని ఆయన స్పష్టం చేశారు. సంబంధిత అధికారులందర్నీ గ్రామానికి పంపి వ్యాధి ప్రబలడానికి కారణాలను తెలుసుకున్నామన్నారు. ప్రత్యేక పారిశుద్ధ్య కార ్యక్రమాలు చేపట్టడంతో పాటు చీపురుపల్లి నుంచి టా ్యంకర్ల ద్వారా తాగునీటిని తెప్పించి సరఫరా చేశామన్నారు. 201 మందిలో డయేరియా లక్షణాలు కనిపించిన వెంటనే చికిత్స అందించామని, ప్రస్తుతం నలభై మంది మాత్రమే స్వల్ప లక్షణాలతో చికిత్స పొందుతున్నారని ఆయన వివరించారు. వీరిని కూడా ఆదివారం సాయంత్రం లోపు డిశ్చార్జ్ చేస్తామన్నారు. తాగునీటి పథకం నీటిని పరీక్ష చేయించామని, ఆ నీటిలో ఎలాంటి వ్యాధి కారకాలు లేవని నిరా ్ధరణ అయిందన్నారు. గ్రామంలో భూగర్భ జలాలు కలుషితం కావడం వల్లనే వా ్యధి వ్యాప్తి చెందినట్లుగా ప్రాథమికంగా గుర్తించామని ఆయన చెప్పారు. గ్రామంలోని 277 బోర్ల నీటి వాడకాన్ని నిలిపివేశామని, కొన్ని బోర్లకు విద్యుత్ సరఫరా కూడా నిలిపివేశామని స్పష్టం చేశారు. సుమారు 27 బోర్లలో నీరు కలుషితం అయినట్లు గుర్తించి వాటిని సూపర్ క్లోరినేషన్ చేశామని తెలిపారు. గుర్ల గ్రామంలో సంభవించిన మరణాలకు కేవలం డయేరియానే కారణం కాదని, ఇతరత్రా వ్యాధులతో జరిగినవేనని ఆయన స్పష్టం చేశారు. మొత్తం ఎనిమిది మంది మరణించారని, అయితే వీరిలో కేవలం ఒక్కరు మాత్రమే డయేరియాతో మరణించారని, మిగిలిన ఏడుగురు ఇతర అనారోగ ్య కారణాల వలన మృతి చెందారని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ విస్పష్టంగా పేర్కొన్నారు. జలజీవన్ మిషన్ కింద కేంద్ర ప్రభుత్వం పద్నాలుగు వేల కోట్లు మంజూరు చేస్తే గత ప్రభుత్వం దీనిలో కేవలం మూడు వేల కోట్లు మాత్రమే ఖర్చు చేసిందని విమర్శించారు. చెత్త పన్ను వేసి కూడా రాష్ట్రవ్యాప్తంగా సుమారు ఎనభై వేల టన్నుల చెత్తను పేర్చారని, దీని వలన వ్యాధులు ప్రబలుతున్నాయని ఆయన అన్నారు. ఈ చెత్తను తరలించడానికి ప్రస్తుతం వెయ్యి కోట్లు కావాల్సి ఉంటుందని తెలిపారు. డయేరియా విషయంలో తప్పుడు ప్రచారం చేసి ప్రజలను భయభ్రాంతులకు గురి చెయ ్యద్దని ఆయన ఈ సందర్భంగా ప్రతిపక్ష పార్టీ నాయకులకు సూచించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మాట్లాడుతూ జిల్లా యంత్రాంగం సకాలంలో స్పందించడం వల్లనే కొద్ది రోజుల్లోనే వ్యాధి అదుపులోకి వచ్చిందన్నారు.

# బొబ్బిలిలో ఘోర రోడ్డు ప్రమాదం

## ఇద్దరు మృతి...మరో ఇద్దరికి తీవ్ర గాయాలు

**బొబ్బిలి (విజయనగరం జిల్లా) అక్టోబరు 19 ప్రభాతవార్త**





బొబ్బిలిలో శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందగా మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. బొబ్బిలి రైల్వే వంతెనపై జరిగిన ఈ ఘోర రోడ్డు ప్రమాదానికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. బొబ్బిలి మండలం మెట్టవలస గ్రామానికి చెందిన క్రరి సత్యనారాయణ(33) అనే వ్యక్తి తన కుమార్తెతో న్యూడిల్స్ తినేందుకు బొబ్బిలి వచ్చాడు. తిరుగు ప్రయాణంలో రైల్వే వంతెన వద్ద తమ గ్రామానికి చెందిన అరసాడ విశాల్, సింగారపు జస్వంత్ అనే విద్యార్థులను సత్యనారాయణ తన వాహనంపై ఎక్కించుకుని వెళుతుండగా రాయగడ నుంచి విశాఖ వెళుతున్న కంటైనర్ లారీ వెనుక నుంచి సత్యనారాయణ వాహనాన్ని బలంగా ఢీ కొట్టింది. లారీ చక్రాలు సత్యనారాయణ తలపై నుంచి దూసుకెళ్ళడంతో అతడు అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ సంఘటనలో తీవ్రంగా గాయపడిని అరసాడ విశాల ్‌ను చికిత్స నిమిత్తం విజయనగరం తీసుకు వస్తుంగా అతడు మార్గ మధ్యంలోనే తుది శ్వాస విడిచాడు. సత ్యనారాణ కుమార్తెతో పాటు జస్వంత్‌ను మెరుగైన చికిత్స కోసం విశాఖకు తరలించారు. కాగా ప్రమాదం జరిగిన తర్వాత కూడా లారీ డ్రైవర్ తన వాహనాన్ని ఆపకుండా సుమారు ఒక కిలోమీటరు వరకూ తీసుకెళ్ళాడు. ఈ సమయంలో సత్యనారాయణ ద్విచక్ర వాహనం లారీ కిందనే ఉండడం గమనార్హం. స్థానికులు స ్పందించి వెంబడించి మరీ లారీని ఆపారు. లారీ డ్రైవర్ బీహార్‌కు చెందిన హరిచరణ్ బిందేగా గుర్తించామని పోలీసులు తెలిపారు. ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ కే సతీష్ కుమార్ తెలిపారు.

# శ్రీకాకుళం వార్త



## పలు గ్రామాల్లో పల్లె పండుగ కార్యక్రమం

**సంతకవిటి, అక్టోబర్ 19 ప్రభాతవార్త**



మండలంలో గరికిపాడు, సోమన్నపేట, సంతకవిటి తదితర గ్రామాల్లో శనివారం పల్లెపండుగ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ గ్రామాల్లో గ్రామ పెద్దవాళ్లతో భూమిపూజ ప్రారంభించారు. రోడ్లు అభివృద్ధి చెందాలన్నా, గ్రామాలు అభివృద్ధి చెందాలన్నా కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని వావిలిపల్లి చక్రపాణి, దుర్గాశి ఆనందరావు తదితరులు గ్రామస్తులకు చెప్పడం జరిగింది. ఈ అభివృద్ధి ఆరంభం మాత్రమేనని గరికపాడు సచివాలయం సెక్రటరీ గడే రామారావు అన్నారు. చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ చెప్పిన ప్రకారం పల్లెపండుగ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని సెక్రటరీ చెప్పడం జరిగింది. సచివాలయం సిబ్బంది ఎనర్జీ సిబ్బంది, గ్రామపెద్దలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## పశువుల అక్రమ రవాణాను అడ్డుకున్న పోలీసులు

**కంచిలి, అక్టోబర్ 19 ప్రభాతవార్త**




కంచిలి జాతీయ రహదారిపై అక్రమంగా మూడు వాహనాల్లో పశువులు తరలిస్తున్నట్లు తెలుసుకున్న కంచిలి ఎస్సై రాజేష్ దాడి చేసి పట్టుకున్నారు. శనివారం ఉదయం కవిటి మండలం హిందూపురం నుంచి నారాయణవలస వాహనాల్లో 23 పశువులను (గేదెలు) తరలిస్తున్నారు. ఎస్సై రాజేష్ జాతీయరహదారిపై అటకాయించి పట్టుకున్నారు. పట్టుకున్న పశువులను కొత్తవలస గోశాలకు తరలించినట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## గ్రామ సంఘ సహాయకులకు ప్రత్యేక సమీక్ష సమావేశం

**కంచిలి, అక్టోబర్ 19 ప్రభాతవార్త**



గ్రామ సంఘ సహాయకులతో ప్రత్యేక సమీక్ష సమావేశం కంచిలిలో జరిగింది. ఈ మేరకు అధికారులు మాట్లాడుతూ గ్రామస్థాయిలో జరుగుతున్న బేస్‌లైన్ సర్వే డేటా వెంటనే పూర్తి చేయాలి. ఉల్లాస్ గ్రామస్థాయిలో ఉన్న నిరక్షరాస్యుల వివరాలు, వాలంటీర్ల వివరాలు సేకరించి కార్యాలయంనకు అందించాలి. గ్రేడింగ్ మండలంలో 1619 సంఘాలకు గాను 921 సంఘాలు మాత్రమే ఏ గ్రేడ్‌లో ఉన్నాయి. ఓఎన్‌డిసి (ఓపెన్ నెట్‌వర్క్ డిజిటల్ మార్కెటింగ్) ద్వారా స్వయంశక్తి సంఘాల మహిళలు చేస్తున్న ఆదాయ కార్యక్రమాలు గుర్తించాలి. ప్రతిసంఘ సభ్యులు పారిశ్రామికవేత్తలుగా ఉండడానికి కావలసిన రుణాలు పిఎంఆజిపి, పిఎంఎఫ్ఎంఈ, ముద్ర ఇవ్వాలి. స్వయంశక్తి సంఘాల ఖాతాలో ఉన్న పొదుపు సొమ్మును అంతర్గత అప్పులు ఇప్పించాలి. శ్రీనిధి రుణం సంఘం యొక్క ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలకు కల్పించాలి. ఇచ్చిన రుణాలు నూరుశాతం రికవరీ జరగాలి. ఈ సమావేశంలో ఎపిఎం ఎస్.ప్రసాదరావు, కె.రాము శ్రీనిధి మేనేజర్, సీసీలు, విఓఏలు పాల్గొన్నారు.

## పల్లెపండుగతో గ్రామస్వరాజ్యం సాధ్యం

**కోటబొమ్మాళి, అక్టోబర్ 19 ప్రభాతవార్త**



పల్లెపండుగతో గ్రామ స్వరాజ్యం సాధ్యమని మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు కింజరాపు హరివరప్రసాద్, మండల టీడీపీ పార్టీ అధ్యక్షుడు బోయిన రమేష్‌లు అన్నారు. పల్లెపండుగ కార్యక్రమంలో భాగంగా ఆయన శనివారం మండలం మంచాలపేట, చిన్నసాన, కొత్తపల్లి, సరియాపల్లి, దంత, కురుడు, మెండపేట గ్రామాల్లో ఉపాధిహామీ పథకం నిధులతో నిర్మాణంచేయబోతున్న సిమెంట్ రోడ్డు పనులకు భూమిపూజ చేశారు. గత ఐదేళ్ల పాలనలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని ప్రస్తుతం ఎన్‌డీఏ ప్రభుత్వంలో అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపీడీఓ కె.ఫణీంద్రకుమార్, మాజీ ఎంపీపీలు వెలమల విజయలక్ష్మి కామేశ్వరరావు, తర్ర రామకృష్ణ, మాజీ జెడ్పీటీసీ నంబాల శ్రీనివాస్, ఎంపీటీసీ పట్ట సింహాచలం, టీడీపీ నాయకులు కల్లి లక్ష్మణరెడ్డి, కల్లి నాగయ్యరెడ్డి, శిమ్మ నారాయణరావు, కర్రి అప్పారావు, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భారతదేశ విజన్‌ను ముందుకు తీసుకెళ్లేందుకు ల్యాండ్‌మార్క్ ఒప్పందంపై సంతకం

**అరసవల్లి, అక్టోబర్ 19 ప్రభాతవార్త**

భారతదేశం-ఇండో లాటిన్ అమెరికన్ చాంబర్ ఆఫ్ కామర్స్ (ఐఎల్ఏసిసి) మరియు వీవీవీవీ టెక్నో కన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ భారత రాజ్యాంగ క్లబ్‌లో ఒక మైలురాయి ఒప్పందంపై సంతకం చేసింది. ఇది 2047 నాటికి విక్షిత్ భారత్ మారాలనే భారతదేశ దృష్టిని నడిపించడంలో ఒక ముఖ్యమైన ముందడుగు వేసింది. యుఎస్‌డి 10 బిలియన్ల విలువైన ఈ ఒప్పందం పారిశ్రామిక సహా భారతదేశంలో పెద్దఎత్తున పెట్టుబడులపై దృష్టి పెడుతోంది. కారిడార్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం, సెమీ కండక్టర్ మిషన్, నేషనల్ లాజిస్టిక్స్ పాలసీ, ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్ (పిఎల్ఐ) స్కీమ్, మేక్ ఇన్ ఇండియా ,అనేక ఇతర కార్యక్రమాలు రక్షణ మరియు అవస్థాపన అభివృద్ధి వైపు దృష్టి సారించాయి.

## జిల్లాలో అక్టోబర్ 21 నుంచి 31 వరకు పోలీస్ అమరవీరుల స్మారకోత్సవాలు

**శ్రీకాకుళం, అక్టోబర్ 19 ప్రభాతవార్త**



పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ ప్రతీ ఏటా నిర్వహించే పోలీసు అమరవీరుల స్మారకోత్సవాలు సోమవారం నుంచి అట్టహాసంగా ప్రారంభం కానున్నాయని జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వరరెడ్డి శనివారం ప్రకటన ద్వారా తెలిపారు. అమరులైన పోలీసుల సేవలను, త్యాగాలను కొనియాడుతూ ఈ స్మారకోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు జిల్లా పోలీసుశాఖ సిద్ధమైంది. ఈ నెల 21 నుంచి 31వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీసుస్టేషన్ల పరిధిలో ఈ స్మారకోత్సవాలను నిర్వహించనున్నారు. ఈ నెల 21 ఉదయం స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీసు అమరవీరుల స్థూపం వద్ద జిల్లా ఎస్పీ కెవి.మహేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో పోలీసు అమరవీరుల సంస్మరణ దినం ఘనంగా నిర్వహించనున్నారు. స్మృతి పరేడ్ నిర్వహించి అమరులకు శ్రద్ధాంజలి ఘటించనున్నారు. 21వ తేదీన ఎస్పీ కార్యాలయంలోను, అక్టోబర్ 21 నుంచి 31వరకు ఎచ్చెర్లలో పోలీస్ కళ్యాణ మండపంలో పోలీసులు ఆయుధాలు, పరికరాలు, సాధనాలు మరియు సాంకేతిక ఉపకరణాలతో ఓపెన్‌హౌస్ ప్రదర్శన నిర్వహించి విద్యార్థులు, ప్రజలకు అవగాహన కల్పించనున్నారు. సబ్‌డివిజన్/సర్కిల్ కార్యాలయాలు, పోలీస్‌స్టేషన్ స్థాయిలో కూడా ఓపెన్‌హౌస్ నిర్వహణ జరుగుతుంది. జిల్లాలోని పోలీసు అమరవీరుల గ్రామాలు సందర్శించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి అమరులైన పోలీస్ సిబ్బంది త్యాగాలను స్మరిస్తూ జ్ఞాపికలను అందజేస్తారు. సైబర్ నేరాలు అరికట్టేందుకు ముందస్తు జాగ్రత్తలపై వ్యాస రచన, వక్తృత్వ పోటీలు విద్యార్థులకు నిర్వహించనున్నారు. పర్యావరణ పరిరక్షణలో పోలీసుల పాత్ర అనే అంశంపై పోలీస్ సిబ్బందికి వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించనున్నారు. మూడు సబ్ డివిజన్‌లలో ఓపెన్ సైకిల్ ర్యాలీ నిర్వహించనున్నారు. సమాజ భద్రత కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగం, పరాక్రమాలు కనపరిచే పోలీసు దేశభక్తిని తెలిపే సందేశాత్మక చిత్రాలను జిల్లా వ్యాప్తంగా ప్రదర్శించనున్నారు. రక్తదాన శిబిరాలు నిర్వహించనున్నారు. 31వ తేదీన జిల్లా కేంద్రంగా రాష్ట్రీయ ఏక్తా దివస్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఉదయం యూనిటీ రన్, సాయంత్రం కొవ్వొత్తులను ప్రదర్శిస్తూ ర్యాలీ నిర్వహించనున్నారు. ఈ నెల 31తో పోలీసు అమరవీరుల స్మారకోత్సవాలు ముగియనున్నాయి.

## గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికే పల్లెపండుగ

**వీరఘట్టం, అక్టోబర్ 19 ప్రభాతవార్త**



గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికే పల్లెపండుగ కార్యక్రమాన్ని ప్రభుత్వం రూపొందించిందని, దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎన్డీఏ కూటమి నాయకులు మాజీ సర్పంచ్ మద్ది వెంకటరమణ అన్నారు. శనివారం ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ ఆదేశాల మేరకు మండలంలోని నడిమికెల్ల గ్రామంలో నిర్వహించిన పల్లె పండుగ కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ రూపకల్పన చేసిన పల్లెపండుగ కార్యక్రమం గ్రామాల అభివృద్ధికి ఎంతగానో దోహదపడతాయని ఆయన అన్నారు. ఈ మేరకు భాగంగా మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ నిధులతో సీసీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మాణం పనులకు వెంకటరమణ భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ జి.సత్యంనాయుడు, పంచాయతీ కార్యదర్శి మండలస్థాయి అధికారులు, సచివాలయం సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్లు, నాయకులు, గ్రామస్తులు, ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇంజనీరింగ్ విద్యార్థికి చింతామణి ట్రస్ట్ వితరణ

**కవిటి, అక్టోబర్ 19 ప్రభాతవార్త**



చింతామణి అమ్మవారి ట్రస్ట్ హైదరాబాద్ వ్యవస్థాపకులు ఇందిరాదేవి జన్మదినం సందర్భంగా చింతామణి అమ్మవారి ట్రస్ట్ హైదరాబాద్ వారి ఆర్థిక సహాయంతో నిరుపేద విద్యార్థికి చేయూత అందించారు. కవిటి గ్రామానికి చెందిన నర్సిపురం అవినాష్, ఇంజనీరింగ్ ప్రథమ సంవత్సరం మహారాజా కాలేజ్ విజయనగరంలో చదువుతున్నాడు. ఆ పేద విద్యార్థికి మూడవ విడతగా కమిటీ సభ్యుల సమక్షంలో పెద్దల సమక్షంలోల విద్యార్థి తల్లి నర్సిపురం సత్యవతికి 50 వేల రూపాయలు అందజేశారు. ఈ విద్యార్థికి పూర్తి భరోసా శ్రీచింతామణి అమ్మవారి ట్రస్ట్ హైదరాబాద్ ఇస్తున్నారు. ఈ కార్యక్రమంలో పూడి లక్ష్మణరావు, బెందాళం రమేష్, పాండవ శేఖర్, ఆరంగి మధు, బెందాళం కామరాజు, బెందాళం వెంకటేశ్వరరావు, పొల్లాయి లక్ష్మణమూర్తి, ఆరంగిరాజు, పొల్లాయి ఉమామహేష్, భావన రవి, మొగిలిపురి సీతారాం, మొర్రి గోపి, మొగిలిపురి నాగేశ్వరరావు, , పొల్లాయి వాసు, రంగారావు టీచర్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పర్యావరణం పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి

**కోటబొమ్మాళి, అక్టోబర్ 19 ప్రభాతవార్త**



ఎక్కువగా మొక్కలు పెంచుకోవడం వల్ల పర్యావరణం పరిరక్షించబడి ఎక్కువగా ప్రాణవాయువు విడుదలవ్వడమే కాకుండా బాగా వర్షాలు కురిసి భూమి అంతా సస్యశ్యామలమవుతుందని జూనియర్ సివిల్ జడ్జి బిఎంఆర్ ప్రసన్నలత అన్నారు. రాష్ట్ర హైకోర్టు ఆదేశాలపై మూడవ శనివారంసందర్భంగా ఆమె కోర్టు సిబ్బందితో కలిసి కోర్టు ఆవరణ అంతా పరిశుభ్రం చేసి మొక్కలను నాటారు. మొక్కలు లేకపోవడం వల్ల గ్లోబల్ వార్మింగ్ లేదా వాతావరణ అసమతుల్యం ఏర్పడి తద్వారా మానవులకు అనారోగ్యాలు వేగంగా సంక్రమించే అవకాశం ఉందని అంతే కాకుండా భూమిపై ఉండే కాలుష్య నివారణకు మొక్కలు నాటి అవి చెట్లుగా పెరిగితే వచ్చే ఆక్సిజన్ మాత్రమే కాలుష్యాన్ని నివారించడానికి ఉపయోగపడుతుందని ఆమె తెలిపారు. కోర్టు సూపరింటెండెంట్ ఎం.వెంకటరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## గత ప్రభుత్వ హయాంలో ఐదేళ్లపాటు గ్రామాల్లో పండుగ వాతావరణం

**ఆముదాలవలస, అక్టోబర్ 19 ప్రభాతవార్త**



రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం నిర్వహిస్తున్న పల్లెపండుగ వారోత్సవాల కార్యక్రమాన్ని వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నేతృత్వంలో వైసీపీ సర్కార్ ఐదేళ్ల పాటు నిర్విరామంగా కొనసాగించిందని వైసీపీ యువ నాయకుడు తమ్మినేని చిరంజీవినాగ్ అన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం తామేదో గొప్పగా గ్రామాల అభివృద్ధికి ఏదో చేస్తున్నట్లు గొప్పలు చెప్పుకోవడం తగదని అన్నారు. గత ఐదేళ్లలో గ్రామస్థాయిలో పూర్తిస్థాయి గ్రామ పాలనకు అవసరమయ్యే నిర్మాణాలను పూర్తి చేశామన్నారు. గ్రామసచివాలయాలు, వెల్‌నెస్ సెంటర్లు, రైతు భరోసా కేంద్రాలు వంటి నిర్మాణాలను పూర్తి చేశామన్నారు. ప్రతి గ్రామంలో సచివాలయం సిబ్బంది నియామకంతో పాటు ప్రతి వార్డుకు ఒక వాలంటీర్ వ్యవస్థను తీసుకు వచ్చామన్నారు. వీటన్నింటిని బ్యారేజ్ వేస్తే గత ఐదేళ్లుగా తాము పల్లెల్లో పండుగ వాతావరణం నెలకొల్పామన్నారు. ఒక యూట్యూబ్ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో రవికుమార్, మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాంపై చేసిన విమర్శలు అర్థరహితమన్నారు. రాజకీయాల్లో హుందాతనం అలవాటు చేసుకోవాలన్నారు. 45 ఏళ్ల తమ్మినేని సీతారాం రాజకీయ జీవితంలో పదవులు వాటంతట అవే వెతుక్కుని వచ్చాయన్నారు. ప్రభుత్వ విప్‌గా ప్రారంభమైన అతని ప్రస్థానంలో పలు శాఖలకు మంత్రిగా, స్పీకర్‌గా పని చేసే వాటికి వన్నె తెచ్చారన్నారు. మద్యం సిండికేట్‌లో మాజీ స్పీకర్ ఉన్నట్లు శాసనసభ్యుడు చేసిన విమర్శలు నిరూపించాలని కోరారు. ఇసుక పాలసీలో నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్, సుప్రీంకోర్టు అనుమతులు ఇవ్వలేదంటూ పేర్కొన్న శాసనసభ్యుడు, వందలాది సంఖ్యలో లారీలతో ఇసుక ఎలా అక్రమంగా రవాణా చేస్తున్నారో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. నియోజకవర్గంలో ఏర్పాటైన ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు, వెటర్నరీ పాలిటెక్నిక్ కళాశాల, హార్టికల్చర్ స్టేషన్ వంటి విద్యాసంస్థలకు శాశ్వత భవనాలు తీసుకు వచ్చి వాటి నిర్మాణాలు పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అల్లంశెట్టి ఉమామహేశ్వరరావు, పొన్నాడ చిన్నారావు పాల్గొన్నారు.

## రైతు ఉత్పత్తిదారుల సంఘం కార్యవర్గం ఇదే

**వీరఘట్టం, అక్టోబర్ 19 ప్రభాతవార్త:**



వీరఘట్టం మండలం యు.వెంకమ్మపేట పరిధిలో రైతు ఉత్పత్తిదారుల పరస్పర సహాయ సహకార సంఘం లిమిటెడ్ (ఎఫ్‌పిఓ వీరఘట్టం) వార్షిక సర్వసభ్య సమావేశం శనివారం జరిగింది. ఇందులో నూతన కార్యవర్గంను ఎంపిక చేశారు. దీనిలో నూతన కార్యవర్గంలో భాగంగా అధ్యక్షులుగా కరణం చిన్నంనాయుడు (కంబర), ఉపాధ్యక్షులుగా చందక సత్తిబాబు (తలవరం), కార్యదర్శిగా కోట శంకరరావు (వీరఘట్టం), ఉపకార్యదర్శిగా ఖండపు హరిబాబు (హుస్సేనుపురం), కోశాధికారిగా కొరికాన అసిరినాయుడు (పనస నందివాడ)లను ఎంపిక చేశారు. ఈ సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్లు, మండల వెలుగు ఏపీఎం కెల్ల రాము, ఎఫ్‌పిఓ సిసి ఆనంద్, సిబ్బంది మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ వాత్సల్య ధరఖాస్తులకు 25 చివరిరోజు

**ఆముదాలవలస, అక్టోబర్ 19 ప్రభాతవార్త**

2024-25 సంవత్సరానికి మిషన్ వాత్సల్య పథకంలో ధరఖాస్తుల స్వీకరిస్తున్నట్లు ఐసిడిఎస్ పీఓ అనూరాధ తెలిపారు. నిరుపేద, నిస్సహాయ స్థితిలో ఉన్న పిల్లలకు విద్య, వైద్య అభివృద్ధి కోసం నెలకు 4వేలు రూపాయలు ఆర్థిక సాయం అందించే విధంగా ఈ పథకం ఉపకరిస్తుందన్నారు. ఈ నెల 25 ఆఖరు తేదీ అని అర్హులైన వారు ధరఖాస్తు చేసుకోవాలని కోరారు. మార్చి 2025 నాటికి 18 సంవత్సరాల్లోపు ఉండాలి. తల్లి, తండ్రి కోల్పోయిన పిల్లలు, ఇతర కుటుంబాల్లో నివశిస్తున్న అనాథ పిల్లలు, తల్లి, తండ్రి ఇరువురికి క్యాన్సర్, ఎయిడ్స్, డయాలసిస్ వంటి ప్రాణాంతక వ్యాధులతో బాధ పడుతున్న పిల్లలకు పథకం వర్తిస్తుందన్నారు. ఎన్టీఆర్ ఆరోగ్య సేవ లాంటి పథకం వర్తిస్తుందన్నారు. ఎన్టీఆర్ ఆరోగ్య సేవ లాంటి ప్రభుత్వ పథకాలు పొందని వారై ఉండాలని తెలిపారు. లబ్ధిదారుని కుటుంబ వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో 72000లు, పట్టణ ప్రాంతాల్లో 96వేలు కు మించకూడదు. ప్రభుత్వ పాఠశాలల్లో, కళాశాలల్లో చదువుతున్న పిల్లలకు వర్తిస్తుందన్నారు. 25వ తేదీ వరకు ఐసీడీఎస్ ఆముదాలవలస ప్రాజెక్ట్ కార్యాలయంలో ధరఖాస్తులు అందించాలని కోరారు. అనాధ పిల్లలు ఉంటే సంబంధిత అంగన్వాడీ కేంద్రాల ద్వారా గుర్తించి ధరఖాస్తు చేసుకునే విధంగా వారికి సహకరించాలని గ్రామాల్లో నాయకులను కోరారు.

## తిలారు రైల్వే సమస్యలపై కేంద్రమంత్రికి వినతి

**కోటబొమ్మాళి, అక్టోబర్ 19 ప్రభాతవార్త**



మండలం తిలారు రైల్వేస్టేషన్‌లో పలు సమస్యలు ఉన్నాయని మాజీ ఎంపీపీ తర్ర రామకృష్ణ రాష్ట్ర వ్యవసాయశాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుకు తెల్పగా ఈ విషయం కేంద్ర విమానాయశాఖామంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడుకు కలిసి చెప్పాలని మంత్రి సూచించడంతో ఆయన రామ్మోహన్‌నాయుడుకు కలిసి బరంపూర్ టు విశాఖపట్నం ఎక్స్‌ప్రెస్ రైలు, ప్రశాంతి రైలు తిలారు స్టేషన్‌లో ఆపాలని, అలాగే పేటపాడు నుంచి గవరమ్మపేట వరకు రైలు ట్రాక్ పక్క నుంచి సీసీ రోడ్డు నిర్మాణం చేయాలని, తిలారు పెద్ద చెరువు ఇటీవల గండి పడిందని దీనిని అభివృద్ధి చేయాలని రామకృష్ణ వివరించారు. కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు వెంటనే స్పందించి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. త్వరలో అధికారులు మాజీ ఎంపీపీ తర్ర రామకృష్ణకు కలిసి రైల్వేస్టేషన్, దానికి సంబంధించిన అంశాలను పరిశీలించాలని సూచించారు.

## గ్రామాల్లో పల్లె పండుగ

**ఇచ్ఛాపురం, అక్టోబర్ 19 ప్రభాతవార్త**

గ్రామాల్లో పల్లె పండుగ కార్యక్రమం నిర్వహించారు. మండపల్లి, కొళిగాం మరియు బొడ్డబడ గ్రామాల్లో ఉపాధి హామీ నిధులతో చేపట్టనున్న పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో దక్కత ఢిల్లీరావు, నిర్మలారెడ్డి, సహదేవ్, కామేశ్వరరావు, కాళ్ల గోపాలరావు, లక్ష్మీ, తరిణి బెహరా, చంద్రశేఖరరెడ్డి, ప్రకాష్‌చంద్రనాయక్, పంచన బెహరా, బి.రామ్మూర్తి, బి.లోహి, ఎస్.ఢిల్లీ, అనిల్, లోకేష్, కృష్ణప్రసాద్, యువరాజు, పరశురాం, బాలరాజు, నరహరి, కూటమి నేతలు, కార్యకర్తలు, ప్రజలు, పెద్దలు మహిళలు, యువత, ఎంపీడీఓ రామారావు, శ్రీనివాసరావులు పాల్గొన్నారు.



## సైబర్ నేరగాళ్ల బారిన పడి మోసపోకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**కొత్తూరు, అక్టోబర్ 19 ప్రభాతవార్త**




కొత్తూరు మండలంలోని సిరుసువాడ గ్రామ పంచాయతీ కేంద్రంలో స్థానిక సర్పంచ్ వలురౌతు పోలినాయుడు అధ్యక్షతన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సౌజన్యంతో సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్‌ఫర్మేషన్ సంస్థ ఆధ్వర్యంలో హిరమండలం ఆర్థిక అక్షరాస్యత కేంద్రం కౌన్సిలర్ల నేతృత్వంలో గ్రామస్థాయి అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ అవగాహనకార్యక్రమంలో సెంటర్ ఫర్ ఫైనాన్షియర్ లిటరసీ హిరమండలం కౌన్సిలర్లు హేమలత వెంకటేశ్వరరావులు మాట్లాడుతూ రోజురోజుకు దేశంలో సైబర్ నేరాలు ఎక్కువ జరుగుతున్న సంగతులను ఆయన ప్రజలకు వివరించారు. సైబర్ మోసాలు అరికట్టడానికి ప్రభుత్వాలు, వివిధ శాఖలు కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నా పూర్తిస్థాయిలో అదుపులోకి రావడం లేదని ఆయన అన్నారు. ప్రజలు అత్యాశలకు పోయి వ్యక్తిగత సమాచారాన్ని తెలియని వ్యక్తులకు బహిర్గతం చేయరాదని సూచించారు. అనంతరం సిరుసువాడ సర్పంచ్ పోలినాయుడు మాట్లాడుతూ ఆంధ్రా బ్యాంక్ సౌజన్యంతో ఎస్ఎస్‌టి స్వచ్ఛంద సంస్థ మారుమూల గ్రామాల్లో ఇటువంటి చైతన్య కార్యక్రమాలు చేపట్టడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అవగాహన కార్యక్రమాల్లో తెలుసుకున్న అంశాలను ప్రతిఒక్కరూ తూచా తప్పకుండా పాటించి బ్యాంకులు ఖాతాదారులకు కల్పిస్తున్న సంక్షేమ పథకాలు, ఇన్సూరెన్సులు విధిగా వినియోగించుకోవాలని వివరించారు. ఆర్థిక అక్షరాస్యతకేంద్రం కౌన్సిలర్లు వెంకటేశ్వరరావు, హేమలతలు సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్‌ఫర్మేషన్ సంస్థ నేపథ్యంతో పాటు ఆర్థిక అక్షరాస్యత కేంద్రాల సేవలు గురించి గ్రామస్తులకు వివరించారు. కేవైసీ, నామిని, సదుపాయం ఏటిఎం కార్డు వినియోగం వలన కలిగే ప్రయోజనాలు, పీఎంఎస్‌బివై, పిఎంజెజెవై, అటల్ పెన్షన్ యోజనా పథకం, సుకన్య సమృద్ధి యోజన పథకం, ఉద్గం పోర్టల్, ఫార్మల్, ఇన్‌ఫార్మల్ రంగాలు, బిసి పాయింట్ సేవలు, డిజిటల్ సేవలతో పాటు అపరిచిత వ్యక్తులకు ఓటిపి నెంబర్లు, ఆధార్ సమాచారం, బ్యాంక్ ఖాతా వివరాలు చెప్పడం వలన కలిగే ప్రమాదాలు గురించి గ్రామస్తులకు కౌన్సిలర్లు వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వలురౌతు పోలినాయుడు, ఎస్ఎస్‌టి సంస్థ సిబ్బంది పి.వెంకటేశ్వరరావు, పి.హేమలతలతో పాటు కళాజాత బృందం సభ్యులు కె.శంకరరావు, సిహెచ్.రామారావు, ఎం.లక్ష్మి, రైతులు, ఉపాధి వేతనదారులు, స్వయంసహాయక సంఘ సభ్యులు, యువత పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## బంగారు పుస్తెలతాడు చోరీపై కేసు నమోదు

**మెళియాపుట్టి, అక్టోబర్ 19 ప్రభాతవార్త**



మండలం టకోయి గ్రామానికి చెందిన పల్లి కనకమ్మ తన ఇంటిలో శుక్రవారం సాయంత్రం 6 గంటల సమయంలో వంట గదిలో వంట చేస్తుండగా ఎవరో గుర్తు తెలియని వ్యక్తి ఇంటిలోకి ప్రవేశించి మెయిన్‌బోర్డు స్విచ్ ఆఫ్ చేసి ఆమె మెడలో గల మూడున్నర తులాల బంగారు పుస్తెలతాడు దొంగిలించుకుపోయాడు. దీనిపై ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై కేసు నమోదు చేశారు.

## ఓంశాంతి కార్యాలయంలో పలు ఆధ్యాత్మిక, వ్యక్తిత్వ నైపుణ్యం కార్యక్రమాలు

**పాతపట్నం, అక్టోబర్ 19 ప్రభాతవార్త**



పాతపట్నంలోని ఓంశాంతి కార్యాలయం రాజయోగ భవన్‌లో గత రెండు రోజులుగా ఆధ్యాత్మికత మరియు వ్యక్తిత్వ నైపుణ్యత పెంపొందించేందుకు పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఓంశాంతి కార్యాలయం ప్రారంభించి 31 సంవత్సరాలు అయిన సందర్భంగా ఈ కార్యక్రమాలు నిర్వహించినట్లు నిర్వాహకురాలు బి.కె.నీరజ అక్కయ్య తెలిపారు. ముందుగా బెంగుళూరుకు చెందిన ప్రముఖ ఆధ్యాత్మిక వ్యక్తిత్వ నైపుణ్యత నిపుణులు రాజయోగి బి.కె.మంజునాథ్ అన్నయ్యచే ఉపన్యాసాలు ఇవ్వడం జరిగింది. ప్రస్తుత ప్రపంచంలో మనుషులు మనస్తత్వాలు భిన్న భిన్న సంస్కారాలతో మనసులో నిత్యం సంఘర్షణలు జరుగుతూనే ఉంటాయి. అటువంటి మనుషుల మనుసులు ప్రశాంతంగా ఉంచుకునేందుకు గాను, ఇంద్రియాలపై నాయకత్వం ఎలా వహించాలి అనే అంశంపై వ్యక్తిత్వ నైపుణ్యాలతో కూడిన ఉపన్యాసాలను ఇవ్వడం జరిగింది. అనంతరం కనీవినీ ఎరుగని రీతిలో 31 మంది దంపతులచే శ్రీసత్యనారాయణ వ్రతకల్పాన్ని ఆధ్యాత్మిక రహస్య ప్రవచనాలతో కూడిన సామూహిక వ్రతవిధానాన్ని భక్తులకు అందించారు. ప్రస్తుత సమాజంలో మనుషుల యొక్క మానసిక రుగ్మతలను ఆధ్యాత్మిక భావాలతో కూడిన వ్యక్తివం నైపుణ్యాన్ని ఏ విధంగా అలవర్చుకోవాలనే అంశాన్ని భక్తులకు రాజీయోగ నిపుణులు బి.కె.మంజునాథ్ తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తులు, గ్రామానికి చెందిన ప్రముఖులు మరియు ఓంశాంతి అక్కయ్యలు, అన్నయ్యలు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి పోటీలకు ముగ్గురు విద్యార్థినులు ఎంపిక

**గజపతినగరం, అక్టోబరు 19 ప్రభాతవార్త**



స్థానిక ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థినులు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయినట్లు వ్యాయా మ ఉపాధ్యాయులు ఎస్.దారరాజు, టి.శ్రీనివాసరావు శనివా రం తెలిపారు. బొండపల్లి మండలం దేవుపల్లి జెడ్‌పి ఉన్నత పాఠశాలలో ఈ నెల 18న జరిగిన నియోజక వర్గ స్థాయి అండర్ 14, అండర్ -17 కబడ్డీ , వాలీబాల్ క్రీడాకారుల ఎంపిక నిర్వహించగా, అండర్-14 కబడ్డీ జట్టుకు ఎనిమిదో తరగతి చదువుతున్న ఎం.ధనుశ్రీ, అండర్ 17 కబడ్డీ జట్టుకు తొమ్మిదో తరగతి చదువుతున్న బి.జాహ్నవి ఉత్తమ ప్రదర్శన చూపించి ఎంపికయినట్లు తెలిపారు. అండర్ 14 వాలీబాల్ నియోజక వర్గ జట్టుకు ఎనిమిదో తరగతి చదువుతున్న జె.అంకిత ఎంపికయిందని అన్నారు. ఈనెల 21న డెంకాడ మండల రఘుమండ ఉన్నత పాఠశాలలో జరుగునున్న జిల్లా స్థాయి పోటీల్లో గజపతినగరం తరపున వీరు ప్రాతినిద్యం వహిస్తారని తెలిపారు. ఎంపికయిన క్రీడాకారులను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చిప్పాడ రమేష్‌కుమార్, వ్యాయామ ఉపాధ్యాయులు ఎస్.దారరాజు, టి.శ్రీనివాసరావు ,ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.

## ఎంపీడీఓ ఆకస్మిక తనిఖీలు...అపరిశుభ్రతపై ఆగ్రహం

**గజపతినగరం, అక్టోబరు 19 ప్రభాతవార్త**



ఎంపీడీఓ కళ్యాణి శుక్రవారం మండలంలోని పురిటిపెంట గ్రామ సచివాలయం తో పాటు హాస్టల్, పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం నిర్వహణపై ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. పురిటిపెంట పంచాయితీ పరిధిలో చాలా చోట్ల పరిసరాల అపరిశుభ్రత పై ఆగ్రహం వ్యక్తం చేశారు. కళాశాల విద్యార్థినుల వసతి గృహాన్ని సందరి ్శంచి అక్కడి మౌలిక సదుపాయాలపై ఆరా తీశారు. ఆహార పదార్థాల నాణ్యత, మెనూ ప్రకారం విద్యార్థినులకు పదార్థాలను అందించకపోవడంపై హాస్టల్ ఉద్యోగులను ప్రశ్నించారు. హాస్టల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. అనంతరం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల మధ్యాహ్న భోజన పథకం వంటకాలను తనిఖీ చేసి రుచిచూసి సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని, రక్షిత మంచినీటి పథకం ట్యాంకులను పరిశీలించరు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పురిటిపెంట గ్రామంలోని శానిటేషన్ పరిస్థితి అధ్వాన్నంగా ఉందని దీనిని మెరుగు పరచాలని, కాలువలో పేరుకుపోయిన చెత్తను తొలగించి శుభ్రం చేయాలని ఆదేశించారు. ఈ తనిఖీల్లో ఆమెతో పాటు సచివాలయ సిబ్బంది ఉన్నారు.

## హాస్టల్‌ను తనిఖీ చేసిన మెజిస్ట్రేట్

**గజపతినగరం, అక్టోబరు 19 ప్రభాతవార్త**



స్థానిక బిసి సంక్షేమ బాలికల వసతి గృహాన్ని గజపతినగరం మెజిస్ట్రేట్ బి.కనకలక్ష్మి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారర. విద్యార్థినులకు అందిస్తున్న సౌకర్యాలపై ఆరా తీశార. వంటకాలను రుచి చూశారు. హాస్టల్ పరిసరాలు మరింత శుభ్రంగా ఉంచాలని అన్నారు. అనంతరం బాలికల ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం ఆహార పదార్థాలను తనిఖీ చేశారు




## వరల్డ్ బ్యాడ్మింటన్‌లో సింధు ఓటమి

**ఢిల్లీ:** డెన్మార్క్ ఓపెన్ వరల్డ్ టూర్ సూపర్-750 బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో భారత్ కథ ముగిసింది. బరిలో మిగిలిన స్టార్ ప్లేయర్ పీవీ సింధు క్వార్టర్ ఫైనల్ అడ్డంకిని అధిగమించ లేకపోయింది. ఒడెన్స్‌లో జరిగిన మహిళల సింగిల్స్ క్వార్టర్ ఫైనల్లో ప్రపంచ 18వ ర్యాంకర్ సింధు 13-21, 21-16, 9-21తో ప్రపంచ 8వ ర్యాంకర్, పారిస్ ఒలిపింక్స్ కాంస్య పతక విజేత, ఇండనేషియాకు చెందిన గ్రెగోరియా మరిస్కా టున్‌జుంగ్ చేతిలో ఓడిపోయింది. 57 నిముషాలపాటు జరిగిన ఈ మ్యాచ్‌లో సింధు తొలి గేమ్‌ను కోల్పోయినా వెంటనే తేరుకొని రెండో గేమ్‌ను దక్కించుకుంది. అయితే నిర్ణయాత్మక మూడో గేమ్‌లో గ్రెగోరియా ధాటికి సింధు చేతులెత్తేసింది. గతంలో గ్రెగోరియాపై 10 సార్లు గెలిచిన సింధు మూడుసార్లు ఓటమిని మూడగట్టుకుంది. క్వార్టర్ ఫైనల్లో ఓడిన సింధుకు 4,675 డాలర్లు (3 లక్షల 92 వేల రూపాయలు) ప్రైజ్‌మనీతో పాటు, 6,050 ర్యాంకింగ్ పాయింట్లు లభించాయి.

## పవర్‌లిఫ్టింగ్‌లో భారత్‌కు కాంస్యం

**ఢిల్లీ:** గోవా వేదికగా జరుగుతున్న ఎక్విప్డ్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ టోర్నమెంట్‌లో తెలంగాణకు పతకం లభించింది. ఈ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో తెలంగాణ యువ లిఫ్టర్ తేజావత్ సుకన్యా భాయ్ కాంస్య పతకంతో మెరిసింది. మహిళల 76 కిలోల విభాగం ఫైనల్స్‌లో సుకన్య 100 కిలోలు ఎత్తి మూడో స్థానంలో నిలిచింది. ఇదే కేటగిరీలో మహారాష్ట్రకు చెందిన సేజల్ మోనికర్, కర్నాటకకు చెందిన వెనిజుల అన్నె వరుసగా స్వర్ణ, రజత పకాలు కైవసం చేసుకున్నారు.



## మాస్టర్స్ కప్ ఛాంపియన్‌గా అర్జున్



**ఢిల్లీ:** ఆద్యాంతం అద్భుతంగా ఆడిన భారత్ నంబర్ వన్, తెలంగాణ గ్రాండ్ మాస్టర్ అర్జున్ డబ్ల్యూ ఆర్ చెస్ మాస్టర్స్ కప్ టోర్నీలో ఛాంపియన్‌గా అవతరించాడు. 16 మంది క్రీడాకారుల మధ్య నాకౌట్ పద్ధతిలో ఈ టోర్నీ జరిగింది. ఫైనల్లో అర్జున్ అర్మగెడాన్ గేమ్‌లో ఫ్రాన్స్ గ్రాండ్ మాస్టర్ మాక్సిమి లాషశ్రీర్ లగ్రేవ్‌పై విజయం సాధించాడు. అంతకు ముందు వీరిద్దరి మధ్య జరిగిన రెండు గేమ్‌లు డ్రాగా ముగిశాయి. తొలి గేమ్ 30 ఎత్తుల్లో, రెండో గేమ్ 38 ఎత్తుల్లో డ్రా అయ్యాయి. దాంతో విజేతను నిర్ణయించేందుకు అర్మగెడాన్ గేమ్‌ను నిర్వహించారు. ఈ టోర్నీ నిబంధనల ప్రకారం అర్మగెడాన్ గేమ్‌లో తెల్ల పావులతో ఆడే ప్లేయర్‌కు 10 నిముషాలు, నల్ల పావులతో ఆడే ప్లేయర్‌కు 6 నిముషాలు కేటాయిస్తారు. తెల్ల పావులతో ఆడే ప్లేయర్ కచ్చితంగా విజయం సాధించాల్సి ఉంటుంది. నల్ల పావులతో ఆడే ప్లేయర్ కనీసం డ్రా చేసుకున్నా విజేతగా ప్రకటిస్తారు. అర్మగెడాన్ గేమ్‌లో లగ్రేవ్ తెల్ల పావులతో, అర్జున్ నల్ల పావులతో ఆడారు. అయితే అర్జున్ ఈ గేమ్‌ను డ్రా చేసుకోకుండా 69 ఎత్తుల్లో లగ్రేవ్‌ను ఓడించాడు. కాగా సెమీ ఫైనల్లో అర్జున్ 1.5-0.5తో భారత్‌కే చెందిన ప్రజ్ఞానందపై, క్వార్టర్ ఫైనల్లో 1.5-0.5తో విదిత్ సంతోష్ గుజరాతిపై గెలిచాడు. విజేతగా నిలిచిన అర్జున్ 20 వేల యూరోలు (భారత్ కరెన్సీలో 18 లక్షల 25 వేల రూపాయలు) ప్రైజ్ మనీగా లభించాయి. ఈ టోర్నీలో చేసిన ప్రదర్శన ద్వారా అర్జున్ ఎలో రేటింగ్ 2796 పాయింట్లకు చేరుకుంది.

# ఒక్క మ్యాచ్‌తో కెరీర్ ఫినిష్

## టి20 తర్వాత క్రికెట్‌కు గుడ్ బై

### ప్లేయర్ల అంచనాలన్నీ తలకిందులు



**ఢిల్లీ:** ప్రస్తుతం టీ20 క్రికెట్‌కు ఎక్కువ మక్కువ ఉంది. ప్రధానంగా ఇండియన్ ప్రీమియర్ లీగ్ నుండి పలువురు ప్లేయర్లు టీమ్ ఇండియాలోకి అడుగుపెట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇప్పటికే చాలా మంది క్రికెటర్లు ఐపీఎల్‌లో రాణించి భారత్ జట్టులో మంచి అవకాశాలు కూడా పొందారు. అయితే ఒక్కోసారి టీ20 క్రికెట్‌లో ఒక్క మ్యాచ్‌తోనూ అంచనాలు తలకిందులు అవుతాయి. ఇండియన్ ప్రీమియర్ లీగ్, డొమెస్టిక్ క్రికెట్‌లో అదరగొట్టి అంతర్జాతీయ క్రికెట్‌లో అరంగేట్రం చేసిన కొందరు కేవలం ఒక్క మ్యాచ్‌కే పరిమితమయ్యారు. మళ్లీ టీమిండియా తరఫున టీ20 కోసం ఆడే అవకాశం రాలేదు. అటువంటి వారిలో స్వింగ్ బౌలర్ సందీప్ వారియర్ ఒకే అంతర్జాతీయ టీ20 మ్యాచ్ ఆడాడు. 2021లో లంకపై టీ20లో అరంగేట్రం చేశాడు. ఈ మ్యాచ్‌లో అతడు 3 ఓవర్లలో 23 పరుగులు ఇచ్చాడు. ఒక్క వికెట్ కూడా తీయలేకపోయాడు. ఆ తర్వాత అతడికి మళ్లీ అవకాశం రాలేదు. అలాగే ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో లెగ్ స్పిన్నర్ కరణ్ శర్మ అద్భుతంగా రాణించాడు. భారీ అంచనాలతో 2014లో ఇంగ్లండ్‌పై టీ20ల్లో అరంగేట్రం చేశాడు. ఈ మ్యాచ్‌లో 4 ఓవర్లలో కేవలం 28 పరుగులు ఇచ్చి ఒక్క వికెట్ తీశాడు. అతడి నైపుణ్యాలు ప్రదర్శించడానికి టీమిండియాలో మరో అవకాశమే లభించ లేదు. ఇక పేస్ బౌలర్ రిషి ధావన్ డొమెస్టిక్ క్రికెట్ ద్వారా వెలుగులోకి వచ్చాడు. భారీ అంచనాలతో టీ20లో అరంగేట్రం చేశాడు. అవకాశం లభించడంతో 2016లో జింబాబ్వేపై ఏకైక మ్యాచ్ ఆడాడు. ఇందులో 4 ఓవర్లలో 42 పరుగులు ఇచ్చి 1 వికెట్ పడగొట్టాడు. రెడ్ ఆర్మ్ లెగ్ బ్రేక్ బౌలర్ మయాంక్ మార్కండే ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో అద్భుత ప్రదర్శనలతో సెలక్టర్ల దృష్టిని ఆకర్షించడంతో 2019లో ఆస్ట్రేలియాపై అంతర్జాయతీ టీ20ల్లో అడుగు పెట్టాడు. ఇందులో 4 ఓవర్లలో 31 పరుగులు ఇచ్చి ఒక్క వికెట్ కూడా తీయలేకపోవడంతో మరో అవకాశం దక్క లేదు. కాగా స్టార్ బ్యాటర్ సుబ్రహ్మణ్యం బద్రీనాద్ టీ20ఐ అరగేట్రం చేసే సమయానికి డొమెస్టిక్ క్రికెట్‌లో సీనియర్ ప్లేయర్‌గా ఉన్నాడు. 2011లోనే వెస్టిండీస్‌పై టీ20ల్లో అరంగేట్రం చేశాడు. ఈ మ్యాచ్‌లో 37 బంతుల్లో 43 పరుగులు చేశాడు. యువ ప్లేయర్లకు ఎక్కువ అవకాశాలు లభించే టీ20లో బద్రీనాథ్ ఒకే మ్యాచ్‌కి పరిమితం కావాల్సి వచ్చింది.

## టెస్ట్ సిరీస్‌లో ముగిసిన భారత్ ఇన్నింగ్స్

### 106 పరుగుల ఆధిక్యంతో ఆలౌట్

### న్యూజిలాండ్ చివరి ఇన్నింగ్స్‌లో తేలనున్న ఫలితం





**ఢిల్లీ:** న్యూజిలాండ్‌తో స్వదేశంలో జరుగుతున్న టెస్ట్ సిరీస్‌లో భారత్ ఇన్నింగ్స్ ముగిసింది. తొలి టెస్టులో టీమిండియా కష్టాల్లో కూరుకుపోయింది. రెండో ఇన్నింగ్స్‌లో బ్యాటరులన విజృంభించినా వారి పోరాటం సరిపోయేలా కనిపించడం లేదు. భారతమంతా ఇప్పుడు బౌలర్లపైనే ఉంది. ఏదైనా అద్భుతం జరిగితేనే టీమిండియా ఈ మ్యాచ్ గెలుస్తుంది. లేదంటే రోహిత్ సేన వరుస విజయాలకు బ్రేక్ పడుతుంది. బెంగుళూరు చిన్న స్వామి స్టేడియంలో నాలుగో రోజు శనివారం నాటి మ్యాచ్‌లో భారత్ 462 పరుగులు చేసి ఆలౌట్ అయింది. భారత్ బ్యాటర్ సర్ఫరాజ్ ఖాన్ 150 పరుగులు చేసి భారీ శతకం, రిషబ్ పంత్ 99 పరుగుల విధ్వంసక బ్యాటింగ్‌తో కోలుకున్న టీమిండియా అనూహ్యంగా ఆఖరి సెషన్‌లో ఆలౌట్ అయ్యింది. మొత్తంగా 105 బంతులు ఎదుర్కొన్న పంత్, రూర్కే బౌలింగ్ 99 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద బౌల్డ్ అయ్యాడు. వీరిద్దరూ నిష్క్రమించిన తర్వాత టీమిండియా టపటపా వికెట్లు కోల్పోయింది. కేఎల్ రాహుల్ 12 పరుగులు, రవీంద్ర జడేజా 5 పరుగులు, రవిచంద్రన్ అశ్విన్ 15 పరుగులు, జస్‌ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్‌లు ఒక్క పరుగూ లేకుండానే పెవిలియన్‌కు క్యూ కట్టారు. కులదీప్ యాదవ్ 6 పరుగులతో అజేయంగా నిలవగా, టీమిండియా రెండో ఇన్నింగ్స్‌లో 462 పరుగులు చేసి ఆలౌట్ అయింది. న్యూజిలాండ్ పేసర్లు విలియం ఓ రూర్కే 9/23, మ్యాట్ హెన్రీ 102/3తో విజృంభణతో టీ సెషన్ తర్వాత 462 పరుగులకే రోహిత్ సేన కుప్పకూలింది. దీంతో న్యూజిలండ్‌పై 106 పరుగుల ఆధిక్యంలో టీమిండియా ఉంది. కాగా భారత్-కివీస్ మధ్య బుధవారం మొదలు కావాల్సిన మ్యాచన తొలి రోజు వర్షం కారణంగా టాస్ పడకుండానే ముగిసిపోయింది. ఈ క్రమంలో గురువారం వాన తెరిపివ్వగా టాస్ గెలిచిన భారత్ తొలుత బ్యాటింగ్ చేసి బోర్లా పడింది. పేసర్లకు అనుకూలిస్తునన పిచ్‌పై పరుగులు రాబట్ట లేక 46 స్కోరుకే ఆలౌట్ అయింది. అనంతరం న్యూజిలాండ్ తమ తొలి ఇన్నింగ్స్‌లో ఏకంగా 402 పరుగులు చేసి 356 స్కోరుతో ఆధిక్యంలో నిలిచింది. అయితే రెండో ఇన్నింగ్స్‌లో భారత్ బ్యాటర్లు మెరుగ్గా రాణించారు. ఓపెనర్లలో యశస్వి జైస్వాల్ 35 పరుగులతో ఫర్వాలేదనిపించగా, కెప్టెన్ రోహిత్ శర్మ 52 పరుగులు, వన్‌డౌన్ బ్యాటర్ కోహ్లీ 70 పరుగులతో అర్ధ శతకాలు చేశారు. ఈ క్రమంలో శనివారం నాటి నాలుగో రోజు ఆటలో టీమిండియా మిడిలార్డర్ బ్యాటర్ సర్ఫరాజ్ విశ్వరూపం ప్రదర్శించాడు. ఆట పూర్తయ్యే సరికి కివీస్ విజయానికి 107 పరుగులు, టీమిండియా 10 వికెట్ల దూరంలో నిలిచాయి.

# వాణిజ్యం

## టెక్ మహీంద్రా లాభం రూ.1,250 కోట్లు

**న్యూఢిల్లీ, అక్టోబరు 19:** ప్రముఖ ఐటి సంస్థ టెక్ మహీంద్రా రెండో త్రైమాసిక ఫలితాలను శనివారం ప్రకటించింది. లాభాల్లో అదరగొట్టింది. సెప్టెంబరుతో ముగిసిన త్రైమాసికంలో కంపెనీ ఏకీకృత నికర లాభం 153.1శాతం పెరిగి రూ.1,250 కోట్లుగా నమోదైంది. గతేడాది ఇదే త్రైమాసి కంలో కంపెనీ నికర లాభం రూ.493.9 కోట్లుగా ఉంది. ఆదా యం కూడా పెరిగిందని టెక్ మహీంద్రా తన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో తెలిపింది. సెప్టెం బర్‌తో ముగిసిన త్రైమాసికంలో కంపెనీఆదాయం రూ.13,313.2 కోట్లుగా నమోదైంది. గతేడాది ఇదే సమయంలో నమోదైన రూ.12,863.9 కోట్లతో పోలిస్తే 3.49శాతం వృద్ధి నమోదైంది. ఈ సందర్భంగా షేర్లపై మధ్యంతర డివిడెండ్‌ను కంపెనీ ప్రకటించింది. అర్హులైన షేర్‌హోల్డర్లకు ఒక్కో ఈక్విటీ షేరుకు రూ.15 చొప్పును డివిడెండ్ చెల్లించాలని బోర్డు నిర్ణయించింది. దీని రికార్డు తేదీని ఇంకా ప్రకటించలేదు. రానున్న త్రైమాకంలోనూ మెరుగైన వృద్ధి నమోదు చేయనున్నట్లు కంపెనీ సిఇఒ మోహిత్ జోషి ధీమా వ్యక్తంచేశారు. సమీక్షా త్రైమాసికంలో టెక్ మహీంద్రా పుణె ప్రధాన కార్యాలయంలో కొత్తగా 6,653 ఉద్యోగులను నియమించింది. దీంతో మొత్తం ఉద్యోగుల సంఖ్య 1,54,273కు చేరింది.




## గరిష్టాలను చేరిన అమెరికా ఆర్థిక లోటు!



**వాషింగ్టన్, అక్టోబరు 19:** అమెరికా దేశ బడ్జెట్ లోటు గరిష్టాలను చేరుకుంది. సెప్టెంబరు 30 నాటికి ఇది రూ.1,538 లక్షల కోట్లను చేరింది. కొవిడ్ మహమ్మారి కాలంతో పోల్చినా ఈ లోటు అధికంగా నమోదవ్వడం ఆందోళనలు కలిగిస్తుంది. రుణ వడ్డీ, విద్యార్థుల సంక్షేమానికి ఖర్చు వంటివి ఇందుకు కారణమని యుఎస్ ట్రెజరీ విభాగం తెలిపింది. అయితే ఫెడ్ ఇటీవల వడ్డీరేట్లను తగ్గించిన నేపథ్యంలో రానున్న రోజుల్లో ఈ లోటు తగ్గే అవకాశం ఉన్నట్లు పేర్కొంది. యుఎస్ అధికారిక ట్రెజరీ డేటా ప్రకారం, సెప్టెంబరు 30 నాటికి యుఎస్ ఆర్థిక లోటు 1.83 లక్షల కోట్ల డాలర్లకు చేరుకుంది. ఇది అంతకుముందు 2020-21 కాలంలో గరిష్టంగా 1.7 లక్షల కోట్ల డాలర్లుగా ఉండేది. 2023 మధ్యలో బైడెన్ ప్రభుత్వ ప్రతిపాదనలతో యుఎస్అత్యున్నత న్యాయ స్థానం విద్యార్థుల రుణాన్ని రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. దాంతో ఆర్థికలోటు మరింత పెరిగినట్లయింది. యుఎస్ ఆర్థిక లోటు స్థూల దేశీయోత్పత్తిలో 6శాతానికి మించిపోయింది. ఆర్థిక మాంద్యం, అంతర్జాతీయ యుద్ధ భయాల కారణంగా 2023లో 6.2శాతం, 2024 సెప్టెంబర్ 30 నాటికి 6.4శాతానికి చేరింది. వడ్డీ చెల్లింపులు కూడా భారీగా పెరిగాయి. గతేడాదితో పోలిస్తే ఈ సారి వడ్డీ ఖర్చులు 254 బిలియన్ డాలర్లు పెరిగి 1.1 లక్షల కోట్ల డాలర్లకు చేరాయి. ఇది గతంలో కంటే 29శాతంఅధికం. జిడిపిలో ఈ వడ్డీ చెల్లింపులు 3.93 శాతంగా ఉన్నాయి. అయితే ఈ ఆర్థిక సంవత్సరంలో ఆదాయాలు 11 శాతం పెరిగాయి. అమెరికా ఫెడరల్ రిజర్వ్ బ్యాంకు ఇటీవల కీలకవడ్డీరేట్లను 25బేసిస్ పాయింట్లు తగ్గించింది. దాంతో రానున్నరోజుల్లో కొంత వడ్డీఖర్చులు తగ్గేఅవకాశంఉంది. దేశీయంగా పెరుగుతున్న అప్పు ఆందోళనకరమే. అయితే ఆ అప్పు మౌలిక సదుపాయాల కల్పనకు వెచ్చిస్తే దాని ప్రతిఫలాలు సమీప భవిష్యత్తులోఉంటాయి. కాబట్టి దాంతో కంగారుపడాల్సిన అవసరంలేదు. దానికి సంబంధించి వడ్డీతో సహాభవిష్యత్తులో అప్పుతీర్చే ప్రణాళికలు ఉంటాయి. కానీ సంక్షేమ పథకాల పేరుతో ప్రభుత్వాలు ఒకవేళ అవినీతికిపాల్పడితే దాని కోసం ఇతర సంస్థల నుంచి తీసుకొచ్చిన అప్పు భారంగా మారుతుంది.

## ఇపిఎఫ్‌ఒ కార్మికశాఖ కీలక నిర్ణయం..

**న్యూఢిల్లీ, అక్టోబరు 19:** ఉద్యోగుల డిపాజిట్ లింక్డ్ ఇన్సూరెన్స్ పథకం కింద ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (ఇపిఎఫ్‌ఒ) సభ్యులందరికీ బీమా ప్రయోజనాలను పెంచుతున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. మెరుగు పరిచిన ఈ పథకం రూ.7 లక్షల వరకు జీవిత బీమా రక్షణను అందిస్తుంది. 1976లో ప్రారంభమైన ఈ పథకం ఇపిఎఫ్‌ఒ సభ్యులు మరణించినప్పుడు వారి కుటుంబాలకు ఆర్థిక రక్షణగా నిలుస్తోంది. ఈ స్కీమ్ కింద కనీసంగా రూ.1.5 లక్షలు, గరిష్టంగా రూ.6 లక్షల బీమా కవరేజీని 2018లో ప్రవేశ పెట్టారు. ఇది 2021 ఏప్రిల్ వరకు కొనసాగింది. మళ్లీ 2021 ఏప్రిల్ 28 నుంచి పొడిగిస్తూ కనీస బీమా ప్రయోజనాన్ని రూ.2.5 లక్షలకు, గరిష్ట కవరేజీని రూ.7 లక్షలకు పెంచారు. అంతేకాకుండా ఈ లబ్ధి పొందాలంటే చివరి 12 నెలలు ఒకే సంస్థలో పని చేసి ఉండాలన్న నిబంధనను కూడా ప్రభుత్వం సడలించింది. వేర్వేరు కంపెనీల్లో పనిచేసి ఉన్నా సరిపోతుంది. ఈ పథకం చెల్లుబాటు ఈ యేడాది ఏప్రిల్ 27తో ముగియగా ఈ ప్రయోజనాన్ని పొడిగిస్తున్నట్లు కేంద్ర కార్మిక మంత్రి మన్సుఖ్ మాండవియా ఇటీవల వెల్లడించారు. ఈ చొరవ ఇప్పుడు 6కోట్లకుపైగా ఇపిఎఫ్‌ఒ సభ్యులకు రూ.7 లక్షల వరకు జీవిత బీమాను అందిస్తుంది.





## సాఫ్ట్‌వేర్ సేవల ఎగుమతులు పెంపు

**ముంబై, అక్టోబరు 19:** దేశీయ సాఫ్ట్‌వేర్ కంపెనీల ఎగుమతులు పెరుగుతున్నాయి. 2023-24ఆర్థిక సంవత్సరంలో రూ.17.2 లక్షల కోట్ల విలువైన సాఫ్ట్‌వేర్ సేవలను ఇతర దేశాలకు ఎగుమతి చేశారు. దేశీయ కంపెనీలు విదేశాల్లోని వాటి అనుబంధ సంస్థలతో కలిసి ఈ ఘనత సాధించాయి. ఆర్‌బిఐ తెలిపిన వివరాల ప్రకారం, 2022-23 ఆర్థిక సంవత్సరంలో దేశీయ సాఫ్ట్‌వేర్ కంపెనీల సేవల ఎగుమతులు రూ.200.6 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. 2023-24లో ది రూ.17.2 లక్షల కోట్లకు పెరిగింది. దేశీయ కంపెనీలు విదేశాల్లోని తమ అనుబంధ సంస్థలతో కలిసి ఈ ఘనత సాధించాయి. రూ.17.2 లక్షల కోట్ల నుంచి విదేశీ అనుబంధ సంస్థల సేవలను మినహాయిస్తే కేవలం దేశీయ కంపెనీలే రూ.16 లక్షల కోట్ల విలువైన సేవలను ఎగుమతి చేశాయి. ఇది గతేడాదితో పోలిస్తే 2.8 శాతం ఎక్కువ. భారత కంపెనీలు అధికంగా అమెరికాకు ఈ సేవలను ఎగుమతి చేస్తున్నాయి. మొత్తం భారత కంపెనీల ఎగుమతుల్లో అమెరికా వాటా 53శాతం కాగా, యూరప్ వాటా 31శాతంగా ఉంది. అంతర్జాతీయ అనిశ్చితులు, భౌగోళిక ఉద్రిక్తతలు పెరగడం వల్ల యుద్ధ భయాలు నెలకొంటున్నాయి. దాంతో బ్యాంకింగ్ రంగ సంస్థలతో పాటు ఇతర కంపెనీలు సాఫ్ట్‌వేర్ సేవలను అప్‌డేట్ చేయడంలో కొంత వెనుకంజ వేస్తున్నట్లు నిపుణులు చెబుతున్నారు. ఇటీవల కాలంలో ప్రపంచ వ్యాప్తంగా పెరిగిన ద్రవ్యోల్బణం రేటు కొంత స్థిరంగా కదలాడుతోంది. దాంతో సెంట్రల్ బ్యాంకులు కీలక వడ్డీరేట్లను తగ్గిస్తున్నాయి. ఫలితంగా లోన్లు పెరిగి బ్యాంకింగ్ రంగ సంస్థలు తమ సాఫ్ట్‌వేర్ కేటాయింపులకు నిధులు పెంచే అవకాశం ఉంటుంది. దాంతో రానున్న రోజుల్లో సాఫ్ట్‌వేర్ ఎగుమతులు మరింత పెరుగుతాయని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.



## హిందుస్థాన్ జింక్ లాభాల్లో 35% వృద్ధి

**ముంబై, అక్టోబరు 19:** వేదాంత గ్రూప్ కంపెనీ అయిన హిందుస్థాన్ జింక్ తన సెప్టెంబర్ త్రైమాసిక ఫలితాలను విడుదల చేసింది. రెండవ త్రైమాసికంలో కంపెనీ నికరలాభం యేడాది ప్రాతిపదికన 34.5శాతం పెరిగి రూ.2,327 కోట్లకు చేరుకుంది. గత సంవత్సరం ఇదే సమయంలో కంపెనీ లాభం కేవలం రూ.1,729కోట్లుగా ఉంది. ఇదే క్రమంలో సెప్టెంబరు త్రైమాసికంలో కంపెనీ ఆదాయం యేడాది ప్రాతిపదికన రూ.7,014 కోట్ల నుంచి రూ.8,522 కోట్లకు పెరిగింది. ఈ క్రమంలో కంపెనీ వెండి ద్వారా రూ.1,550 కోట్ల ఆదాయాన్ని పొందగా, ఇతర ఖనిజాల ద్వారా రూ.6,403 కోట్లను ఆర్జించింది. కంపెనీ భారీ లాభాలను చూసిన తర్వాత బ్రోకరేజీలు కూడా ఈ కంపెనీ షేర్లపై దృష్టి సారించాయి. హిందుస్థాన్ కంపెనీ షేర్లు ఈ వారం చివరి రోజుల ఒక్కోటి రూ.507.50 రేటు వద్ద స్థిరపడ్డాయి. ఈ క్రమంలో దేశీయ బ్రోకరేజీ సంస్థ ఆనంద్ రాఠీ కంపెనీ షేర్లను దీపావళికి కొనుగోలు చేసేందుకు అనుకూలంగా ఉన్నాయంటూ బై సిఫార్సును అందించింది. ఈ క్రమంలో బ్రోకరేజ్ కంపెనీ షేర్ల టార్గెట్ ధరను రూ.680-750గా నిర్ణయించింది. ఇదే క్రమంలో షేర్లకు స్టాప్ లాస్ ధరను రూ.380గా ప్రకటించింది. ప్రస్తుతం కంపెనీ ప్రపంచంలో రెండవ అతిపెద్ద జింక్ ఉత్పత్తిదారుగా కొనసాగుతోంది. అలాగే వెండి ఉత్పత్తిలో ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఉత్పత్తిదారు స్థానాన్ని పొందింది. ఇదే క్రమంలో కంపెనీ బోర్డు సెరెంటికా రెన్యూవబుల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, దాని అనుబంధ సంస్థల్లో కనీసం 26శాతం వాటా కొనుగోలుకు రూ.327 కోట్లు పెట్టుబడి పెట్టేందుకు ఆమోదం తెలిపింది. హిందుస్థాన్ జింక్ దీర్ఘకాలిక విద్యుత్ అవసరాలను తీర్చడానికి పునరుత్పాదక ఇంధన విద్యుత్ ప్రాజెక్టును అమలు చేయడానికి సెరెంటికా రెన్యూవబుల్ స్థాపించబడింది.




## హెచ్‌డిఎఫ్‌సి నికర లాభం రూ.16,821 కోట్లు

**న్యూఢిల్లీ, అక్టోబరు 19:** ప్రైవేట్ రంగానికి చెందిన అతిపెద్ద బ్యాంకు హెచ్‌డిఎఫ్‌సి త్రైమాసిక ఫలితాలను ప్రకటించింది. జులై-సెప్టెంబరు త్రైమాసికంలో స్టాండలోన్ ప్రాతిపదికన రూ.16,821 కోట్ల నికర లాభాన్ని నమోదుచేసింది. గతేడాది ఇదే సమయంలో రూ.15,976 కోట్లతో పోలిస్తే ఇది 5శాతం మేర వృద్ధి చెందింది. సమీక్షా త్రైమాసికంలో బ్యాంకు మొత్తంఆదాయం కూడా రూ.78,406 కోట్ల నుంచి రూ.85,500కోట్లకు పెరిగినట్లు బ్యాంకు తన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో తెలిపింది. వడ్డీ ఆదాయం రూ.67,698 కోట్ల నుంచి రూ.70,017 కోట్లకు పెరిగినట్లు పేర్కొంది. నికరంగా రూ.30,110 కోట్లు వచ్చినట్లు తెలిపింది. బ్యాంకు స్థూల ఎన్‌పిఎలు 1.34 శాతం నుంచి 1.36శాతానికి పెరగ్గా, నికర ఎన్‌పిఎలు కూడా 0.35శాతం నుంచి 0.41శాతానికి చేరినట్లు తెలిపింది. ఏకీకృత ప్రాతిపదికన బ్యాంకు 6శాతం వృద్ధితో రూ.17,826 కోట్లు లాభాన్ని నమోదు చేసింది. అదేవిధంగా ప్రైవేట్ బ్యాంకు అయిన కోటాక్ మహీంద్రా బ్యాంకు రెండో త్రైమాసికంలో 5శాతం వృద్ధిని నమోదు చేసింది. స్టాండలోన్ ప్రాతిపదికన రూ.3,344 కోట్ల లాభాన్ని ఆర్జించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో బ్యాంకు లాభం రూ.3,191 కోట్లుగా ఉంది. మొత్తం ఆదాయం కూడా రూ.13,507 కోట్ల నుంచి రూ.15,900 కోట్లకుపెరిగినట్లు తెలిపింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.